సత్యమేవ జయతే
సాక్షి
WWW.SAKSHI.COM
పేజీలు: 16+6+16 వెల: ₹5.00
సంపుటి: 10
సంచిక: 145
మంగళవారం 15-8-2017
SIMULTANEOUSLY PRINTED AT KADAPA | VIJAYAWADA | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



'స్వచ్ఛమైన రక్షిత జలాలను అందిస్తేనే గోండు, చెంచు, ఆదివాసి గిరిజనులు ఆరోగ్యంగా ఉంటారు.'



కోహ్లి సేన కొత్త చరిత్ర

విదేశీ గడ్డపై మూడు టెస్టుల సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసిన టీమిండియా – స్పోర్ట్స్‌లో



మళ్లీ ధరాభారం

జూలైలో టోకు ద్రవ్యోల్బణం.. 1.88% ఐదు నెలల గరిష్ట స్థాయి – బిజినెస్‌లో


వందేమాతరం
GST
ఫ్రీ
సేల్
మొబైల్స్ పై
GST - 12%
సంగీతలో మొబైల్స్
పై GST - 0%*
MOTO G5
OPPO F3
REDMI NOTE 4
₹9,999*
VIVO V5S
LENOVO K6 POWER
₹7000
CASH BACK
IPHONE 7
GIONEE A1
ఎక్కడయినా చూడండి, వినండి;
తప్పక సంగీతలోనే కొని తీర్తారు
NOKIA 3
MICROMAX BHARAT 2
JioFi
worth ₹2000
FREE with
every smartphone*
make my trip
Get ₹2500 Instant Discount* on Domestic Hotels!
30 GB
DATA FREE*
with every phone
*Conditions apply
ఫోను ధర తగ్గిందా...?
జల్సా చేయండి... తగ్గిన మొత్తం మీ జేబుకే...
ఫోను డామేజ్ అయిందా?
నో వర్రీ... క్రొత్త ఫోను సగం రేటుకే!!
ఫోను దొంగలు కొట్టేశారా...?
నో వర్రీ... క్రొత్త ఫోను సగం రేటుకే!!
You can also shop at
www.sangeethamobiles.com
BAJAJ FINSERV
Sangeetha®
PIONEER THEN, LEADER NOW.
43 YEARS | 8 STATES | 375 STORES | 15 MILLION HAPPY CUSTOMERS
For feedback/suggestions write to us at support@sangeethamobiles.com or call us at 080 4939 7000 | Connect with us SangeethaMobilesIndia | For terms and conditions visit www.sangeethamobiles.com/gstsale
Now also at Nakkalagutta (Hanamkonda), Kadiri & Rayachoti

సత్యమేవ జయతే
సాక్షి
WWW.SAKSHI.COM
పేజీలు: 16+6+16 వెల: ₹ 5.00
సంపుటి: 10
సంచిక: 145
మంగళవారం 15-8-2017
SIMULTANEOUSLY PRINTED AT KADAPA | VIJAYAWADA | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



‘బీడుబడిన తెలంగాణ భూముల్లో జలయజ్ఞంతో ఆనందపు సిరులు పండాలి’



ప్రతి గ్రామానికి సొంత నర్సరీ

ముఖ్యమంత్రి చంద్రబాబు సూచన



సాక్షి, అమరావతి: రాష్ట్రంలో ప్రతి గ్రామ పంచాయతీకి సొంత నర్సరీ అభివృద్ధి చేసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. ఆయన సోమవారం తన నివాసం నుంచి నీరు–ప్రగతి పురోగతిపై సమీక్షించారు. ఖరీఫ్ సీజన్‌లో వర్షపాతం లోటు 6.7 శాతం ఉందంటూ భూగర్భ జలాలు 13.8 మీటర్లకు దిగువన ఉన్నాయని తెలిపారు. వర్షాకాలంలో మూడు మీటర్ల దిగువన భూగర్భజలం ఉండాలన్నదే లక్ష్యమన్నారు. పురుషోత్తపట్నం ఎత్తిపోతలను మంగళవారం లాంఛనంగా ప్రారంభిస్తున్నామని చెప్పారు. ప్రత్యామ్నాయ పంటల సాగు కింద వంద శాతం సబ్సిడీపై విత్తనాలు అందించాలన్నారు. ఇప్పటివరకు

మిగతా 8వ పేజీలో ▶

ఏపీ పోలీస్‌కు 67 సేవా పతకాలు

2లో

మరో ఒట్టిపోతల షో

- నేడు పురుషోత్తపట్నం ఎత్తిపోతల జాతికి అంకితం
- పది మోటార్లు పెట్టాల్సిన చోట ఒక్క మోటారుతో ఎత్తిపోత



నంద్యాలలోని గురురాఘవేంద్ర కోచింగ్ సెంటర్ వద్ద వేలాది మంది విద్యార్థులకు జగన్ అభివాదం

అవినీతి సొమ్ముతో నంద్యాల ప్రజలనూ

కొనాలనుకుంటున్నారు

తన దారుణమైన పాలన కప్పిపుచ్చుకోవడానికి ఓటర్లకు ప్రలోభాలు

చంద్రబాబుపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మండిపాటు

- అహంకారంతో బాబుకు కళ్లు నెత్తికెక్కాయి.. అభివృద్ధి చేశామని చెప్పే ధైర్యం లేదు
- ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో ఒక్కటీ నెరవేర్చలేదు
- ఓటుకు కోట్లు కేసు నుంచి బయట పడేందుకు మోదీకి సాష్టాంగపడ్డారు
- గెలిచాక ప్రతీ సామాజిక వర్గాన్నీ వెన్ను పోటు పొడిచారు
- రైతులు, డ్వాక్రా అక్క చెల్లెమ్మలు, విద్యార్థులను దారుణంగా మోసం చేశారు
- చంద్రబాబు దృష్టిలో అభివృద్ధి అంటే రోడ్డు విస్తరణ అంటూ భవనాలు కూల్చడమే
- నంద్యాల ప్రజలు ధర్మం వైపు నిలబడి శిల్పా మోహన్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలి
- ఆరవ రోజు రోడ్‌షోలో ప్రతిపక్ష నేత పిలుపు


6లో

“అల్లాహ్ సే దువా కరో మా... సబ్ అచ్ఛా హోజాతా”

- ఓ ముస్లిం విద్యార్థినికి ధైర్యం చెప్పిన వైఎస్ జగన్



మా తుఝే సలాం



ప్రజలు, ప్రభుత్వం కలిస్తేనే..

నవభారత నిర్మాణం

జాతినుద్దేశించి రాష్ట్రపతి రామ్‌నాథ్

“విధివిధానాలు–కార్యాచరణ, ఐకమత్యంపై విశ్వాసం, క్రమశిక్షణ, వారసత్వం, సైన్స్‌పై నమ్మకం ఉండాలి. న్యాయాన్ని, విద్యను ప్రోత్సహించాలి. ఇవన్నీ ప్రజలు, ప్రభుత్వ భాగస్వామ్యం వల్లే సాధ్యమవుతాయి. - కోవింద్

12లో



స్వరాజ్య సప్తతి

70 ఏళ్ల స్వతంత్ర భారత ప్రస్థానంపై ‘సాక్షి’ అనుబంధం..
ఫ్యామిలీకి బదులుగా..

ప్రజలకు గవర్నర్ స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు



సాక్షి, హైదరాబాద్: ఏపీ, తెలంగాణ ప్రజలకు గవర్నర్ నరసింహన్ స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మనకు స్వేచ్ఛా ఫలాలను అందించిన దేశభక్తులను స్మరించుకుంటూ ప్రజలందరూ ఆనందంగా స్వాతంత్య్ర వేడుకలు జరుపుకోవాలని గవర్నర్ నరసింహన్ సోమవారం ఓ ప్రకటనలో ఆకాంక్షించారు.

అమరవీరుల అడుగుజాడల్లో నడుద్దాం

తెలుగు ప్రజలకు జగన్ స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు



సాక్షి, అమరావతి: 71వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలుగు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్య్రం కోసం పోరాడిన అమరవీరుల అడుగుజాడల్లో నడుద్దామని ఆయన సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మహనీయుల నిబద్ధత, దేశభక్తి మనకు స్వాతంత్య్రం తెచ్చిపెట్టిందన్నారు. స్వాతంత్య్ర సమరయోధుల ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాల్సిన అవసరముందని ఉద్ఘాటించారు.

వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో స్వాతంత్య్ర వేడుకలు

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఆ పార్టీ ఘనంగా నిర్వహించనుంది. మంగళవారం ఉదయం 9.30 గంటలకు పార్టీ సీనియర్ నేత, ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేస్తారని పార్టీ కార్యాలయం సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపింది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరింది.

22 మంది ఉద్యోగులకు ప్రోత్సాహక పురస్కారాలు

నేడు తిరుపతిలో ప్రదానం

సాక్షి ప్రతినిధి, తిరుపతి: విధి నిర్వహణలో విశేష సేవలందించిన 22 మంది ప్రభుత్వ ఉద్యోగులకు స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రోత్సాహక పురస్కారాలను అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మంగళవారం తిరుపతిలో జరిగే రాష్ట్రస్థాయి జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో వీటిని ప్రదానం చేయనున్నారు. పురస్కారానికి ఎంపికైన వారికి రూ.20 వేల చొప్పున నగదు బహుమతి అందజేస్తారు. దీనికి ఎంపికైన అధికారుల జాబితాను సోమవారం ప్రభుత్వం విడుదల చేసింది. ఏపీఎస్పీఎఫ్ డైరెక్టర్ జనరల్ కార్యాలయంలో ఎస్సైగా పనిచేస్తున్న కె.రమేష్, స్కూల్ ఎడ్యుకేషన్ శాఖలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ పీ రవికుమార్, బీసీ వెల్ఫేర్‌లో డిప్యూటీ సెక్రెటరీ జీ రాజపుష్ప, ఏసీబీ డీఎస్పీలు ఏ. రమాదేవి, ఎస్‌వీవీ ప్రసాదరావు, ఏసీబీలో అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ ఏ.రవిశంకర్, ఏసీబీ ఇన్‌స్పెక్టర్ డీ. సుదర్శన్‌రెడ్డి, శ్రీకాకుళం రీజినల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీఈఈ ఆర్ఆర్ విద్యాసాగర్, కర్నూలు ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ఏడీ ఎస్. వెంకటేశ్వర్లు, సీసీఎల్ఏ మాజీ ప్రాజెక్టు డైరెక్టర్ పీ రంజిత్‌బాషా, జీఏడీ విభాగంలో పనిచేసే ఏఎస్‌వో పీ రామకృష్ణబాబు, సెక్షన్ ఆఫీసర్ ఎస్ఏ రషీద్, హోం శాఖలో పనిచేసే ఏఎస్‌వో వీ. బంగారం, వై.లీలా సరస్వతి, ఆర్థిక శాఖ డీఎఫ్ఏ మహ్మద్ ఇంతియాజ్, ఏఎస్‌వో ఎంఎస్ రంగశాయి శేషు, సీనియర్ అకౌంటెంట్ రంగా నాయక్, సెక్రెటేరియట్ సీనియర్ ఆడిటర్ వై. వరలక్ష్మి, పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ జాయింట్ కమిషనర్లు జీ. బాలసుబ్రహ్మణ్యం, ఎం. శివప్రసాద్, ప్రాజెక్టు డైరెక్టర్ ఏ. కల్యాణ చక్రవర్తి, సీఎం స్పెషల్ సెక్రెటరీ పీఏ కె. వరప్రసాద్‌లు ప్రోత్సాహక నగదు పురస్కారానికి ఎంపికైన వారిలో ఉన్నారు.

నదుల్లో 15-20% మధ్య ప్రవాహాలు తప్పనిసరి

అన్ని రాష్ట్రాలను ఆదేశించిన జాతీయ హరిత ట్రిబ్యునల్

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా నదుల్లో 15 నుంచి 20 శాతం మధ్య నీటి ప్రవాహాలు తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలని జాతీయ హరిత ట్రిబ్యునల్ (ఎన్జీటీ) అన్ని రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసింది. జీవనోపాధికి, పర్యావరణ పరిరక్షణ చర్యల నిమిత్తం నదుల్లో కొంత లోతు మేర స్వచ్ఛమైన నీటిని లభ్యమయ్యేలా 15 నుంచి 20 శాతం నదుల ప్రవాహాలు ఉండేలా చూసుకోవాలని అన్ని రాష్ట్రాలకు ఎన్జీటీ చైర్‌పర్సన్ జస్టిస్ స్వతంతర్ కుమార్ నేతృత్వంలోని ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిబంధనలకు ఏ రాష్ట్రమైనా కట్టుబడి ఉండటం సాధ్యం కాకపోతే ఆ రాష్ట్రం కేంద్ర పర్యావరణ అటవీ మంత్రిత్వ శాఖను కలవొచ్చని సూచించింది.

ఇదండీ జాతర



ఏపీకి 67 సేవా పతకాలు

సాక్షి, న్యూఢిల్లీ/సాక్షి, అమరావతి: విధి నిర్వహణలో అత్యుత్తమ సేవలందించినందుకు గాను ఏటా స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించే అత్యుత్తమ సేవా పతకాలు ఈ ఏడాది అత్యధికంగా ఆంధ్రప్రదేశ్ పోలీసులకు దక్కాయి. గత ఏడాది కేవలం 16 పతకాలతో సరిపెట్టుకున్న ఆంధ్రప్రదేశ్ పోలీసులు ఈ ఏడాది అత్యధికంగా 67 సేవా పతకాలు సాధించారు. ఇందులో 52 పోలీసు శౌర్య పతకాలు, 3 రాష్ట్రపతి విశిష్ట సేవ పతకాలు, 12 అత్యుత్తమ సేవా పతకాలు ఉన్నాయి. గత ఏడాది ఏపీకి రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలు 2, అత్యుత్తమ సేవా పతకాలు 14తో మొత్తం 16 పతకాలు దక్కాయి. ఈ ఏడాది మాత్రం ఇతర రాష్ట్రాలతో పోలిస్తే అత్యధికంగా ఏపీకి దక్కటం విశేషం. రాష్ట్రపతి శౌర్య పతకం ఈ ఏడాది ఒక్కరికే ప్రకటించగా ఛత్తీస్‌గఢ్‌కు చెందిన దివంగత ప్లాటూన్ కమాండర్ శంకర్‌రావుకు దక్కింది. దేశవ్యాప్తంగా 190 మందికి పోలీసు శౌర్య పతకాలు, 93 మందికి రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలు, 706 మందికి అత్యుత్తమ సేవా పతకాలు కలిపి మొత్తం 990 పతకాలను కేంద్రం ప్రకటించింది.

తెలంగాణకు 13 సేవా పతకాలు..

ఈ ఏడాది తెలంగాణకు 13 సేవా పతకాలు లభించాయి. ఇందులో 2 రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలు, 11 పోలీసు అత్యుత్తమ సేవా పతకాలు ఉన్నాయి. గత ఏడాది అన్ని విభాగాల్లో కలిపి తెలంగాణ మొత్తం 38 పతకాలు దక్కించుకోగా ఈ ఏడాది తగ్గాయి. సీవీ ఆనంద్ (హైదరాబాద్, కమిషనర్ సీఏఎఫ్ డిపార్ట్‌మెంట్), ఏ.బాలకృష్ణ (హైదరాబాద్ మెట్రో రైల్, అడిషనల్ డీఎస్పీ)లకు రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలు దక్కాయి. రాష్ట్రపతి కరెక్షనల్ సర్వీసు మెడల్ ఈ ఏడాది ఏ. ప్రమీలా బాయ్ (ప్రత్యేక మహిళా కారాగారం, చీఫ్ హెడ్ వార్డర్)కు దక్కింది.

52 పోలీసు శౌర్య పతకాలు

1. బి. బాలాజీ నాయక్–సీనియర్ కమాండో
2. బి. నరసింహారెడ్డి– జూనియర్ కమాండో
3. పి. మల్లేష్–జూనియర్ కమాండో
4. కె. హరికృష్ణ–జూనియర్ కమాండో
5. అబూబకర్ (దివంగతులు)– సీనియర్ కమాండో
6. జె. ఈశ్వర్‌రావు–అసిస్టెంట్ అసాల్ట్ కమాండో
7. వి. సుబ్బారావు–జూనియర్ కమాండో
8. కె. భానుప్రసాద్–జూనియర్ కమాండో
9. పి.నాగేంద్ర –జూనియర్ కమాండో
10. పి.రామకృష్ణరావు–సబ్‌ఇన్‌స్పెక్టర్
11. డి. సతీష్‌కుమార్–జూనియర్ కమాండో
12. ఎం.రామయ్య–సీనియర్‌కమాండో
13. పి.శ్రీరాములు–సీనియర్ కమాండో
14. ఎం.నారాయణరావు–అసిస్టెంట్ అసాల్ట్ కమాండో
15. వి.అరుణ్‌కిరణ్–సబ్ ఇన్‌స్పెక్టర్
16. ఏ.శివశంకర్– జూనియర్ కమాండో
17. కె.ఈశ్వరరావు–జూనియర్ కమాండో
18. ఆర్.అప్పలనాయుడు–జూనియర్ కమాండో
19. డి.హరికిరణ్–జూనియర్ కమాండో
20. బి.అప్పలనాయుడు–అసిస్టెంట్ అసాల్ట్ కమాండో
21. వై.అంజి–జూనియర్ కమాండో
22. వి.శివప్రసాద్–సీనియర్ కమాండో
23. ఏ. రామకృష్ణ–జూనియర్ కమాండో
24. వి. సతీష్‌కుమార్– జూనియర్ కమాండో
25. తిరుమల సేతిల్ అనిల్‌కుమార్–సీనియర్ కమాండో
26. డీవీ. మహేష్–జూనియర్ కమాండో
27. కె. సురేష్–జూనియర్ కమాండో
28. ఎంకె.నరసింహుడు–అసిస్టెంట్ అసాల్ట్ కమాండో
29. పి. దుర్గ ప్రసాద్–జూనియర్ కమాండో
30. బి. సతీష్– జూనియర్ కమాండో
31. ఆర్. లక్ష్మణరావు–జూనియర్ కమాండో
32. ఆర్. రమేష్–జూనియర్ కమాండో
33. ఆర్.అసిరితాత–అసిస్టెంట్.అసల్ట్ కమాండో
34. కె. గోవింద్– జూనియర్ కమాండో
35. కె. రఘుపతిరెడ్డి, ఐపీఎస్, ఎస్పీ
36. రాహుల్‌దేవ్ శర్మ, ఐపీఎస్, ఎస్పీ
37. ఏ. బాబూజీ, ఐపీఎస్, ఏఎస్పీ
38. కె. నారాయణరెడ్డి, ఏఎస్పీ
39. ఏ. భాస్కర్‌రావు–జూనియర్ కమాండో
40. సీహెచ్. శ్రీనివాసరావు–సీనియర్ కమాండో
41. సీహెచ్. మధుసూధన్‌రావు–జూనియర్ కమాండో
42. ఈ.శివనారాయణ–సీనియర్ కమాండో
43. కె. చిరంజీవీ– జూనియర్ కమాండో
44. ఆర్. దుర్గరావు–జూనియర్ కమాండో
45. కె.దొరబాబు–జూనియర్ కమాండో
46. పీ. సింహాచలం–జూనియర్ కమాండో
47. ఎస్. మెహెర్ వాసు–జూనియర్ కమాండో
48. ఆర్. సూరిబాబు–సీనియర్ కమాండో
49. జి.ఆదినారాయణ–జూనియర్ కమాండో
50. జి. వాసు–సీనియర్ కమాండో
51. బి. వెంకటేష్–జూనియర్ కమాండో
52. సీహెచ్.బి. భాస్కరరావు–జూనియర్ కమాండో

రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలు



లక్ష్మీనాయక్ (విజయవాడ ఏసీబీ జేడీ) | దొడ్లా నరహరి (కర్నూలు ఆర్ఐవో ఏఎస్పీ) | కొటారి ప్రసాద్‌రావు (విజయనగరం ఏఎస్ఐ)

12 అత్యుత్తమ సేవా పతకాలు

1. వినీత్ బ్రిజ్‌లాల్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ డైరెక్టర్ జనరల్, గ్రేహౌండ్స్, విశాఖపట్నం
2. ఎం. వెంకటసుబ్రహ్మణ్యేశ్వర స్వామి, ఏఎస్‌పీ, తిరుపతి
3. ఏ.నరసింహమూర్తి, ఏసీపీ, విశాఖపట్నం
4. ఏ.శంకర్‌రెడ్డి, డీఎస్పీ, ఏసీబీ తిరుపతి
5. తుళ్లూరు రాధేష్‌మురళి, డీఎస్పీ, సీఐ సెల్, విజయవాడ
6. ఎస్. సాయిప్రసాద్, ఏఎస్ఐ, ఆత్మకూరు
7. బి. తిరుపతిరావు, హెడ్ కానిస్టేబుల్, విజయనగరం
8. వై. శంకర్‌రెడ్డి, హెడ్ కానిస్టేబుల్, విశాఖపట్నం
9. ఎం. పద్మావతి, మహిళా హెడ్‌కానిస్టేబుల్, ఏలూరు
10. ఎన్‌వీ. మూర్తి, హెడ్ కానిస్టేబుల్, పాలసముద్రం
11. కె. మనోహర్‌వర్మ, హెడ్ కానిస్టేబుల్, కడప
12. పి. రంగయ్య, హెడ్ కానిస్టేబుల్, రేణిగుంట

63 మందికి ఇండియన్ పోలీస్ పతకాలు

- ఏడుగురికి రాష్ట్రపతి పోలీస్ సేవా పతకాలు
- నేడు తిరుపతిలో ప్రదానం

సాక్షి ప్రతినిధి, తిరుపతి: స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా మంగళవారం తిరుపతిలో నిర్వహించే రాష్ట్ర స్థాయి జాతీయజెండా ఆవిష్కరణ వేడుకల్లో ఏడుగురు పోలీస్ ఉన్నతాధికారులు రాష్ట్రపతి పోలీస్ సేవా పతకాలను అందుకోనున్నారు. మరో 63 మందికి ఇండియన్ పోలీస్ మెడల్స్, ఇద్దరికి ముఖ్యమంత్రి శౌర్య పతకాలను అందించనున్నారు. విజయవాడ సిటీ సీఐ కనుల్ల వెంకటేశ్వరరావుకు లైఫ్ సేవింగ్ మెడల్‌ను ప్రదానం చేయనున్నారు. గ్రేహౌండ్స్ డిప్యూటీ అసాల్ట్ కమాండర్ బొల్లా వేణుగోపాల్‌రెడ్డి, జూనియర్ కమాండో పెంకి శ్రీనివాసరావులు ముఖ్యమంత్రి శౌర్య పతకానికి ఎంపికయ్యారు. 2014–2016 వరకు వివిధ సందర్భాల్లో ప్రకటించిన శౌర్య పతకాలను స్వాతంత్య్ర వేడుకల్లో ప్రదానం చేయనున్నారు.

ఇండియన్ పోలీస్ మెడల్స్ వీరికే

కర్నూలు ఏపీఎస్పీ బెటాలియన్ డీఐజీ జల్లి ప్రసాద్‌బాబు, డీఐజీ ఎర్రమల్లె వెంకట సుబ్బారావు, అనంతపురం పీటీసీ ప్రిన్సిపల్ పొగాకు వెంకట రామిరెడ్డి, నెల్లూరు వీ అండ్ సీ ఎస్పీ పోచినేని రమేషయ్య, విశాఖ విజిలెన్సు ఎస్పీ డొక్కా కోటేశ్వరరావు, అనంతపురం అదనపు ఎస్పీ కరణం మాల్యాద్రి, విజయవాడ ఇంటలిజెన్స్ అదనపు ఎస్పీ సింధే రాజశేఖర్‌రావు, ఐఎస్‌డబ్ల్యు అదనపు ఎస్పీ బండి శ్రీనివాస్, ఏసీబీ అదనపు ఎస్పీ కరియప్పరెడ్డి జగన్నాథరెడ్డి, గుంటూరు సీఐడీ అదనపు ఎస్పీ దూదేకుల చిన హుస్సేన్, జీహెచ్ఎస్ కమాండెర్ ఎన్. శ్రీనివాసరావు, కాకినాడ ఏపీఎస్పీ బెటాలియన్ అదనపు కమాండెంట్ ముద్రగడ నాగేంద్రరావు, విశాఖ ఆర్ఐవో అదనపు ఎస్పీ బీ అచ్యుతరావు, కర్నూలు ఏపీఎస్పీ బెటాలియన్ అదనపు కమాండెంట్ షేక్ అల్లాభక్షు, విశాఖ ట్రాఫిక్ ఏసీపీ కింజరపు ప్రభాకర్, ఇంటిలిజెన్స్ డీఎస్పీ రజపు రమణ, ఏసీపీ మహ్మద్ ఆర్. సయ్యద్ ఆలీ, నర్సరావుపేట డీఎస్పీ పీవీ రామిరెడ్డి, విజయవాడ ఎయిర్‌పోర్టు ఏసీపీ గోపు రాజీవ్‌కుమార్, తిరుపతి ఈస్ట్ డీఎస్పీ ముప్పిశెట్టి మునిరామయ్య, గూడూరు డీఎస్పీ బడిపల్లి శ్రీనివాసులు, విశాఖ డీటీసీ డీఎస్పీ రెడ్డి శ్రీనివాస్, ఇంటిలిజెన్స్ డీఎస్పీ పిళ్లా సత్తిబాబు, సీఐ సెల్ డీఎస్పీ దేవేంద్రసింగ్, ఇంటిలిజెన్స్ డీఎస్పీ విట్టల విజయభాస్కర్‌రావు, విజయవాడ సీఐడీ డీఎస్పీ ఎన్. సత్యానందం, విజయవాడ డీఎస్పీ చింతాడ లక్ష్మీపతి, చిత్తూరు డీఎస్పీ ఎన్. సుబ్బారావు, కందుకూరు డీఎస్పీ కె. ప్రకాశరావు, ఏపీ అసెంబ్లీ చీఫ్ మార్షల్ గణేష్‌బాబు, విశాఖ స్పెషల్ బ్రాంచి ఇన్‌స్పెక్టర్ అన్నాబత్తుల వెంకటరావు, ఏలూరు జోన్ ఎస్ఐ గంధం సత్యనారాయణ, విశాఖ సిటీ ఎస్ఐ మైలవరపు శ్రీనివాసరావు, విజయవాడ సిటీ మహిళా ఎస్సై నత్తా రాజసులోచన, డీసీఆర్‌బీ ఎస్సై సూదాబత్తుల రమేష్‌బాబు, నెల్లూరు స్పెషల్ బ్రాంచి ఎస్సై ఎస్‌కే షఫీ అహ్మద్, తిరుపతి సీసీఎస్ ఎస్సై కరణం చంద్రశేఖర్ పిళ్లై, ప్రొద్దుటూరు ట్రాఫిక్ ఎస్సై బాలశెట్టి నరసయ్య, రాజమండ్రి మహిళా ఎస్సై మోటూరి సరోజ, అనంతపురం పీటీసీ ఆర్ఎస్సై ధనుంజయరెడ్డి, ఏపీఎస్పీ 9వ బెటాలియన్ ఆర్ఎస్సై టీ. పాల్‌రాజ్, గుంటూరు రిటైర్డ్ ఎస్సై వర్రా వెంకట నారాయణ, విజయవాడ ఏఆర్ఎస్సై కోట రామచంద్రరావు, పశ్చిమగోదావరి జిల్లా ఎఎస్ఐ బిపివివి కుమార్, చాగల్లు ఎఎస్ఐ మెరుగు మువ్వల ధనరాజు, ఎస్ఐబీ రిజర్వు సబ్ ఇన్‌స్పెక్టర్ రామచంద్రయ్య, విజయనగరం జిల్లా డీఏఆర్ సబ్ ఇన్‌స్పెక్టర్ మేదరమిట్ల గిరినివాసరావు, కడప డీఏఆర్ ఏఆర్ఎస్ఐ దూదేకుల చిన్నకుళాయప్ప, తిరుపతి పోలీసు ట్రెనింగ్ సెంటర్ ఎఆర్ఎస్ఐ బొదుగు లక్ష్మయ్య, విజయవాడ ఏసీబీ ఎఎస్ఐ మహ్మద్ హమీద్‌ఖాన్, విశాఖ సిటీ హెడ్ కానిస్టేబుల్ పులకల మాధవరావు, ఇంటెలిజెన్స్ హెడ్ కానిస్టేబుల్ అబ్బయ్య గారి మురళీమోహన్, ఏలూరు ఆర్మ్‌డ్ హెచ్‌సీ బొటమంచి వేణుగోపాలరావు, కుప్పం హెడ్ కానిస్టేబుల్ మురళీయార్ చక్రవర్తి, ఏపీఎస్పీ ఆరో బెటాలియన్ హెచ్‌సీ ఉన్నమట్ల సుందరబాబు, మరో హెచ్‌సీ రంగారెడ్డి, కడప హెడ్‌కానిస్టేబుల్ అగ్రహారం శ్రీనివాసశర్మ, ఏపీఎస్పీ ఐదవ బెటాలియన్ హెచ్‌సీ సీహెచ్ పాపారావు, పీసీఎస్అండ్ఎస్ హెడ్‌కానిస్టేబుల్ రామకోటినాయక్, హెడ్ కానిస్టేబుల్ పీఎం మోహన్ దాస్, విజయవాడ సీఏఆర్ హెచ్‌సీ జూటే నాగేశ్వర రావు, మూడవ బెటాలియన్ హెచ్‌సీ జడుల సుధారావు, విశాఖ సీఐడీ హెచ్‌సీ మందపాటి చంద్రశేఖర్‌రాజు, నెల్లూరు కానిస్టేబుల్ వేటగరి గోపాలయ్యలు ఇండియన్ పోలీసు మెడల్స్‌కు ఎంపికయ్యారు.

ఏడుగురికి రాష్ట్రపతి పోలీస్ మెడల్స్

దామోదర్ గౌతం సవాంగ్ (విజయవాడ పోలీస్ కమిషనర్)
కేఆర్ఎం కిషోర్‌కుమార్ (రైల్వే అదనపు డీజీ)
జి.సూర్యప్రకాశరావు (రిటైర్డ్ ఐజీ)
పి.హరికుమార్ (ఏలూరు రేంజి డీఐజీ)
పీవీ రాధాకృష్ణ (కౌంటర్ ఇంటెలిజెన్స్ ఎస్పీ)
జి.రాజకిషోర్‌బాబు (కడప 11వ బెటాలియన్ కమాండెంట్)
బి.చిట్టిబాబు ఆక్టోపస్ ఎస్పీ)

సదావర్తి సత్రం భూములపై అధికారుల రహస్య చర్చలు

సాక్షి, అమరావతి: సదావర్తి సత్రం భూముల వ్యవహారంపై చర్చించేందుకు దేవాదాయ శాఖ కమిషనర్ అనురాధ సెలవు రోజు అయినప్పటికీ సోమవారం కమిషనర్ కార్యాలయంలోని కొందరు శాఖ అధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. కమిషనర్ కార్యాలయంలో భూ వ్యవహారాలను పర్యవేక్షించే ఇద్దరు కీలక అధికారులతో దుర్గ గుడికి సమీపంలో జమ్మిదొడ్డి కార్యాలయంలో భేటీ అయ్యారు. గుంటూరు జిల్లా అమరావతిలోని సదావర్తి సత్రానికి చెన్నై నగర సమీపంలో ఉన్న విలువైన భూములను అతి తక్కువ ధరకే కొందరు టీడీపీ నేతలు కొనుగోలు చేసే ప్రయత్నాలు వివాదాస్పదమై, ఆ భూములకు తిరిగి బహిరంగ వేలం నిర్వహించాలని రాష్ట్ర హైకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. కోర్టు ఆదేశాల మేరకు ఆరు వారాల్లో భూములకు తిరిగి వేలం నిర్వహించాల్సిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ పెద్దల నుంచి ఉన్నతాధికారులకు కొన్ని సూచనలు అందినట్టు సమాచారం. ఈ నేపథ్యంలో కమిషనర్ కార్యాలయంలో కేవలం ఇద్దరు కీలక అధికారులు పాల్గొన్న ఈ సమావేశ వివరాలను బయటకు వెల్లడించడానికి ఇష్టపడడం లేదు.

'సర్వీస్ నుంచి తొలగించిన కాలానికి జీతమివ్వాలి'

సాక్షి, హైదరాబాద్: తప్పు చేశారన్న ఆరోపణలపై సర్వీస్ నుంచి తొలగించిన ఉద్యోగుల కేసుల్లోని ఆరోపణలు కోర్టులో నిరూపణ కానప్పుడు వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవడంతోపాటు తొలగింపు కాలానికి జీతం చెల్లించాల్సిందేనని హైకోర్టు తీర్పు చెప్పింది. ఒకవేళ ఆర్టీసీ తిరిగి విధుల్లోకి తీసుకున్నా తొలగింపు కాలానికి జీతం, ఇంక్రిమెంట్లు ఇవ్వాలని న్యాయమూర్తి జస్టిస్ పి.నవీన్‌రావు ఇటీవల తీర్పు వెలువరించారు. ఉద్యోగులపై ఆరోపణలు నిరూపణ కానప్పుడు సస్పెన్షన్ లేదా విధుల నుంచి తొలగించిన కాలానికి జీతం చెల్లించాలని సుప్రీంకోర్టు దిపాలి గుండు సుర్వేజ్ కేసులో తీర్పు చెప్పిందని న్యాయమూర్తి తన తీర్పులో ఉటంకించారు. గుంటూరు జిల్లా బాపట్ల డిపోలో పనిచేసే సీహెచ్ సురేష్‌బాబు 2001 అక్టోబర్ 3 నుంచి మెడికల్ లీవ్ పెట్టి వారం రోజులకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్, అనారోగ్యానికి గురైన మెడికల్ సర్టిఫికెట్లను సంబంధిత ఉన్నతాధికారులకు సమర్పించారు. ఆ తర్వాత రోజే విధులకు గైర్హాజరైనట్లుగా ఆయనకు చార్జిమెమో జారీ చేసి శాఖాపరమైన విచారణ చేసింది. ఆర్టీసీ యాజమాన్యం ఆయనను 2002 జూలై 23న విధుల నుంచి తొలగించింది. దాంతో సురేష్‌బాబు కోర్టును ఆశ్రయించారు.

మరో 'ఒట్టి'పోతల షో

- నేడు పురుషోత్తపట్నం ఎత్తిపోతల జాతికి అంకితం
- పది మోటార్లు పెట్టాల్సిన చోట ఒక్క మోటారుతో ఎత్తిపోత



ప్రారంభానికి సిద్ధమైన పురుషోత్తపట్నం లిఫ్ట్ ఇరిగేషన్

సాక్షి, అమరావతి/విశాఖపట్నం: అవినీతి, అక్రమాలు, ప్రచార ఆర్భాటం నేపథ్యంలో మరో ఎత్తిపోతల షోకు సీఎం చంద్రబాబు తెరలేపారు. తొలిదశ కూడా పూర్తిస్థాయిలో నిర్మాణం కాని పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకాన్ని సీఎం మంగళవారం అట్టహాసంగా ప్రారంభించనున్నారు. తూర్పు గోదావరి జిల్లా సీతానగరం వద్ద తలపెట్టిన పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకాన్ని 9 నెలల్లో పూర్తిచేసి కొత్త రికార్డులు సృష్టిస్తామని ఆర్భాటంగా చంద్రబాబు ప్రకటించడం తెలిసిందే. టెండర్ ఒప్పందం మేరకు మరో 20 రోజుల్లో గడువు ముగుస్తుంది. అయితే ఎత్తిపోతల పనులు కొలిక్కిరాకుండానే మంగళవారం నీళ్ల ఎత్తిపోసి పథకాన్ని ప్రారంభించడానికి సీఎం సిద్ధమయ్యారు. అయితే పది మోటార్లతో 3,500 కూసెక్కుల నీటిని ఎత్తిపోయాల్సిన చోట.. ఒక మోటారుతో 350 క్యూసెక్కులను పోలవరం ఎడమ కాలువలోకి ఎత్తిపోసి పథకాన్ని జాతికి అంకితం చేయనున్నారు. తొలిదశలో తాత్కాలికంగా ఒక మోటారు బిగించే పనుల్ని సోమవారానికి పూర్తి చేశారు. మంగళవారం దీన్నే సీఎం ప్రారంభించనున్నారు. అయితే ఈ జలాలు వెంటనే ఏలేరు జలాశయానికి చేరవు. పోలవరం ఎడమ కాలువలో 57.885 కి.మీ. వరకు మిగిలిపోయిన అరకొర పనుల్ని పూర్తి చేయకుండా.. ప్రత్యామ్నాయ మార్గాల(పైపుల) ద్వారా జలాలు తరలించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఆ పనులు కొలిక్కి వచ్చేటప్పటికి.. మోటార్లు సమకూరితే ఏలేరు జలాశయానికి ఎత్తిపోస్తారు. ఇవన్నీ అక్టోబర్ ఆఖరు నాటికి కొలిక్కొచ్చే వీలుంది. అప్పటికి గోదావరిలో నీటిమట్టం 14 మీటర్ల దిగువకు పడిపోతుంది. నిబంధనల మేరకు అప్పుడు నీటిని ఎత్తిపోయడానికి వీలుండదు. అంటే మరో ఏడాది వరకు పురుషోత్తపట్నం ఎత్తిపోతలద్వారా నీటిని తోడటానికి వీలుండదు. సాగునీటి నిపుణులు, జలవనరులశాఖ అధికారులు ఇదేఅంశాన్ని వివరించి.. పథకం పూర్తికి కనీసం 24 నెలల గడువు పెట్టాలని సూచించినా సీఎం పట్టించుకోలేదు. తక్కువ సమయంలోనే పూర్తి పేరుతో పనుల అంచనా వ్యయాన్ని రెట్టింపు చేశారు. 4.55 శాతం అదనపు ధరలకు అంటే రూ.1,712.52 కోట్లకు అప్పగించారు. ఈ వ్యవహారంలో వందలాది కోట్లు ముడుపులు చేతులు మారినట్టు ఆరోపణలొచ్చాయి. ఇప్పుడు పనుల గడువును పెంచి.. ధరల సర్దుబాటు కింద బిల్లుల రూపంలో కాంట్రాక్టర్‌కు మరిన్ని నిధులిచ్చి కమీషన్లు పొందే వ్యూహం రచించారు. కాగా, పట్టిసీమ తరహాలోనే హడావుడిగా పురుషోత్తపట్నం ఎత్తిపోతలను చంద్రబాబు జాతికి అంకితం చేసేందుకు సిద్ధమవడంపై అధికారవర్గాలే విస్తుపోతున్నాయి. ఇది మరో షోయేనని విమర్శిస్తున్నారు. మరోవైపు పోలవరం ఎడమకాల్వ నిర్మాణం పూర్తిచేయనిదే పురుషోత్తపట్నం పథకం వల్ల ప్రయోజనం ఏమీ ఉండబోదని నీటిపారుదలరంగ నిపుణులు తేల్చిచెబుతున్నారు.

ఉద్దేశమిదీ..

గోదావరి ఎడమగట్టుపై పురుషోత్తపట్నం ఎత్తిపోతల్ని చేపట్టి పోలవరం ఎడమ కాలువలోకి 1.8 కి.మీ. వద్ద 3,500 క్యూసెక్కుల్ని ఎత్తిపోసి 57.885 కి.మీ. వద్ద మరో ఎత్తిపోతల ద్వారా 1,400 క్యూసెక్కులను ఏలేరు రిజర్వాయర్‌లోకి ఎత్తిపోసి ఏలేరు ఆయకట్టును స్థిరీకరించడంతోపాటు పోలవరం ఎడమ కాలువ కింద 2.15 లక్షల ఎకరాలకు సాగునీరందించే ఉద్దేశంతో ఈ పథకాన్ని ప్రారంభించారు. ఏలేరు ఎడమకాలువ ద్వారా వెయ్యి క్యూసెక్కుల్ని తరలించి విశాఖపట్నం పారిశ్రామిక, తాగునీటి అవసరాలు తీర్చేందుకు ప్రణాళిక రచించారు. ఇందుకు రూ.1,712.52 కోట్లతో చేపట్టిన పురుషోత్తపట్నం ఎత్తిపోతలకు గత జనవరి 5న సీఎం శంకుస్థాపన చేశారు.

హడావుడే తప్ప పనేదీ?

ఎత్తిపోతల పథకం విషయంలో హడావుడి తప్ప పనులు కనిపించట్లేదు. గోదావరి ఎడమగట్టుపై పురుషోత్తపట్నం వద్ద 3,500 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోసేలా పది పంప్‌హౌస్‌లను నిర్మించాల్సి ఉంది. కాంట్రాక్టర్ తొలుత మూడు పంప్‌హౌస్‌ల నిర్మాణానికి డయాఫ్రమ్ వాల్ నిర్మాణ పనుల్ని ప్రారంభించారు. గత మే 29న పోలీసు పహారాలో రైతుల భూముల్ని ప్రభుత్వం దౌర్జన్యంగా ఆక్రమించుకోవడంతో మిగతా పంప్‌హౌస్‌ల డయాఫ్రమ్ వాల్ నిర్మాణ పనులను చేస్తున్నారు. కానీ ఏ ఒక్క పంప్‌హౌస్ పని పూర్తి కాలేదు. కనీసం రెండు పంప్‌హౌస్‌లను పూర్తిచేసి.. ఒక పంప్‌కైనా మోటారు బిగించాలని ప్రభుత్వం కాంట్రాక్టర్‌ను ఆదేశించింది. సర్కారు ఆదేశాల మేరకు హంద్రీ–నీవా నుంచి రెండు మోటార్లను పురుషోత్తపట్నంకు తరలించారు. ఇందులో ఒక పంప్‌నకు మోటారును బిగించారు. మరో పంప్‌నకు సోమవారం రాత్రి మోటార్ బిగించడానికి కసరత్తు చేస్తున్నారు. ఈ పంప్‌హౌస్ మోటార్లు పనిచేయాలంటే 222/11 కేవీ సబ్‌స్టేషన్ నిర్మించాలి. ఇప్పటికీ పనులు ప్రాథమిక దశను కూడా దాటలేదు. మరోవైపు పోలవరం ఎడమ కాలువ 1.8 కిమీ వద్దకు ఎత్తిపోయడానికి 10.1 కి.మీ.ల పొడవున ఐదు వరుసల పైపులైన్ (మొత్తం 50.5 కిమీ) వేయాలి. ప్రస్తుతం ఒక వరుసనే తాత్కాలికంగా సిద్ధం చేశారు.

నిర్లక్ష్యానికి పరాకాష్ట..

టీడీపీ ప్రభుత్వం అధికారంలోకొచ్చాక దాదాపు 32 నెలలపాటు పోలవరం ఎడమకాలువ పనులపై దృష్టి సారించలేదు. ఎడమకాలువ పనుల్ని 57.885 కి.మీ. వరకూ పూర్తి చేస్తేనే పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి జలాల్ని తరలించవచ్చు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలోనే 52 కి.మీ.ల మేర కాలువ లైనింగ్‌తో సహా పూర్తయింది. మిగతా 5.885 కి.మీ.ల కాలువ కూడా పాక్షికంగా పూర్తయింది. మిగిలిపోయినచోట్ల కాలువను 80 మీటర్ల వెడల్పు నుంచి 30 మీటర్లకు కుదించి.. పూర్తి చేసే పనుల్ని గత ఫిబ్రవరిలో ప్రారంభించారు.

- ఎన్‌హెచ్–16(కోల్‌కత–చెన్నై)ను పోలవరం ఎడమకాలువ మల్లేపల్లి(3.559 కి.మీ), గండేపల్లి(41.56 కి.మీ), బూరుగుపూడి(55.41 కి.మీ) వద్ద మూడుచోట్ల క్రాస్ చేస్తుంది. ఈ మూడుచోట్ల పదివరుసల రహదారికి సరిపోయేలా బ్రిడ్జిలు నిర్మించాలి. వీటి నిర్మాణాన్ని జలవనరులశాఖకే జాతీయ హైవే అథారిటీ అప్పగించింది. ఈ బ్రిడ్జిల నిర్మాణానికి ఆర్నెల్లక్రితమే టెండర్లు పిలిచి పనుల్ని కాంట్రాక్టర్లకు అప్పగించారు. ఆ బ్రిడ్జిల డిజైన్ల రూపకల్పన బాధ్యతను చెన్నై ఐఐటీకి అప్పగించారు. కానీ బ్రిడ్జిల డిజైన్‌లపై ఇప్పటివరకూ స్పష్టత లేదు.
- ఎడమ కాలువపై 5.98 కి.మీ. వద్ద వినుకొండ వాగుపై, 13.26 కి.మీ. వద్ద బురదవాగుపై భారీ సూపర్ పాసేజ్‌లు నిర్మించాలి. ఈ రెండు నిర్మాణాల డిజైన్లు ఇప్పటివరకూ ఖరారవలేదు. ఇవి ఒకసీజన్‌లో పూర్తి చేయలేమని జలవనరుల శాఖ అధికారులు సర్కార్‌కు చెబుతున్నారు. హడావుడిగా పనులు చేస్తే కుడికాలువపై తమ్మిలేరు, రామిలేరు అక్విడెక్టులు కుప్పకూలిన పరిస్థితులే పునరావృతం కావడం ఖాయమంటున్నారు. ఈ నేపథ్యంలో ఎన్‌హెచ్–16ను క్రాస్ చేసే ప్రాంతంలోనూ.. వినుకొండ వాగు, బురదవాగుపై ప్రత్యామ్నాయమార్గాలు అంటే పైపులద్వారా నీటిని తరలించే ఏర్పాట్లు చేస్తున్నారు.

మోటార్లు వచ్చేదెన్నడో?

రెండోదశలో పోలవరం ఎడమ కాలువపై 57.88 కి.మీ. వద్ద 1,400 క్యూసెక్కుల నీటిని ఏలేరు రిజర్వాయర్‌లోకి ఎత్తిపోసేందుకు 8 పంప్‌హౌస్‌లను నిర్మించాలి. పంప్‌హౌస్‌ల నిర్మాణ పనుల్లో 70 శాతం పనులు పూర్తయ్యాయి. ఏలేశ్వరం నుంచి ఏలేరు రిజర్వాయర్‌లోకి 13.2 కి.మీటర్ల మేర రెండు వరుసల పైపులైన్ ద్వారా తరలిస్తారు. అంటే 26.4 కి.మీ.ల పొడవున పైపులైన్ వేయాలి. ఇందులో 20 కి.మీ.ల మేర పైపులైన్ నిర్మాణం పూర్తయింది. కానీ, పంపుల నుంచి నీటిని తోడటానికి మోటార్లు లేవు. నెలాఖరుకు మోటార్లను బీహెచ్ఈఎల్ సరఫరా చేస్తుందని అధికారులు చెబుతున్నారు. కానీ ఎప్పటిలోగా మోటార్లు వస్తాయనే అంశంపై స్పష్టత లేదు.

అపర జ్ఞానమూర్తి శ్రీకృష్ణుడు


స్వరూపానందేంద్ర సరస్వతి


గీతాచార్యునికి అభిషేకం చేస్తున్న స్వామీజీ

పెందుర్తి: రాజవంశంలో జన్మించి యాదవ కులంలో పెరిగిన శ్రీకృష్ణ పరమాత్ముడు అపర జ్ఞానమూర్తి అని శ్రీ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి అన్నారు. చాతుర్మాస దీక్షలో ఉన్న స్వామీజీ రుషికేష్ గంగానది తీరంలోని శ్రీ శారదాపీఠం శాఖలో సోమవారం జరిగిన శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్నారు. గీతాచార్యునికి విశేష అభిషేకాలు జరిపారు. ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ తనను ఆరాధించే వారిని అక్కున చేర్చుకునే దయాహృదయుడు వాసుదేవుడు అన్నారు. మహావిష్ణువు దశావతారాల్లో విలక్షణమైంది.. జ్ఞాన సంస్కృతి ఉన్న అవతారం శ్రీకృష్ణుడిదన్నారు. పూజల్లో ఉత్తర పీఠాధిపతి బాలస్వామి, భక్తులు పాల్గొన్నారు.

బస్సులో బూడిదయ్యాడనుకుంటే.. 8 నెలలకు ప్రత్యక్షం

సంభ్రమంలో బంధుమిత్రులు


నింగరాజు

సాక్షి, బెంగళూరు (హావేరి): ఎనిమిది నెలల క్రితం చనిపోయాడని భావించిన వ్యక్తి సోమవారం హఠాత్తుగా ప్రత్యక్షమవడంతో వ్యక్తి కుటుంబ సభ్యులు, స్థానికులు షాక్‌కు గురయ్యారు. కర్ణాటకలో హావేరి జిల్లాలోని రాణిబెన్నూరు కేఎస్‌ఆర్టీసీ బస్‌డిపోలోని ఒక బస్సులో ఈ ఏడాది జనవరి 1న అగ్నిప్రమాదం జరిగి ఒక బస్సు పూర్తిగా కాలిపోయింది. బస్సులో కాలిపోయిన ఒక మృతదేహం కనిపించింది. ఆ సమయంలో సెక్యూరిటీ గార్డు నింగరాజు మాత్రమే డిపోలో ఉండగా, అతడే మరణించి ఉంటాడని అంతా భావించారు. అప్పటి నుంచి అతని ఆచూకీ కూడా లేదు. అయితే నింగరాజు సోమ వారం అకస్మాత్తుగా ఇంటికి రావడంతో అతని బంధు మిత్రులు అమిత సంభ్రమాశ్చర్యాలకు గురయ్యారు. దీంతో ఆనాటి బస్సు ప్రమాదంపై పోలీసులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఆ రోజు బస్సులో లభించిన మృతదేహం ఎవరిది, ఇన్ని రోజులూ నింగరాజు ఎక్కడున్నాడని విచారించనున్నారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

పది బోర్లు వేసినా దక్కని పంట
- ఒక్క ఏడాదే రుణ మాఫీ..
- పెరిగిన అప్పుల ఒత్తిడి
- మనస్తాపంతో పురుగుమందు తాగి ఆత్మహత్య

బత్తలపల్లి

వ్యవసాయం కోసం చేసిన అప్పులు తీర్చే మార్గం కనిపించక అనంతపురం జిల్లా బత్తలపల్లి మండలం అనంతసాగరం గ్రామానికి చెందిన రైతు కుంటాల ఈశ్వరయ్య (60) పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఆలస్యంగా ఈ ఘటన వెలుగు చూసింది. కుటుంబ సభ్యులు తెలిపిన మేరకు... అనంత సాగరం గ్రామానికి చెందిన పోతలయ్యకు కాటమయ్య, ఈశ్వరయ్య అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈశ్వరయ్య భాగానికి వచ్చిన ఎనిమిది ఎకరాల భూమిని తన కుమారుడు శివప్రసాద్ పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించాడు. ఇందులో ఆరు ఎకరాల్లో అరటి, రెండు ఎకరాల్లో టమోట పంట సాగు చేశాడు. పంటను కాపాడుకునేందుకు దాదాపు పది బోర్లు వేయించాడు. ఒక్క బోరులో ఒక ఇంచు నీరు వస్తోంది. బోర్ల కోసం ఈశ్వరయ్య ప్రైవేట్ వ్యక్తుల వద్ద రూ.6.70 లక్షలు అప్పు చేశాడు. కుమారుడు శివప్రసాద్ బత్తలపల్లిలోని కార్పొరేషన్ బ్యాంకులో లక్ష రూపాయల పంట రుణం, బ్యాంకు ఆఫ్ బరోడా బ్యాంకులో రూ.54 వేలు బంగారంపై రుణం తీసుకున్నాడు. అప్పులు మొత్తం రూ.10 లక్షలు దాటాయి. వాతావరణం అనుకూలించకపోవడం, బోర్లులో నీరు అడుగంటిపోవడంతో దిగుబడిపై ప్రభావం చూపింది. బ్యాంకులో మొదటి విడతగా రూ.29 వేలు మాత్రమే రుణమాఫీ అయింది. తరువాత ఎలాంటి రుణమాఫీ కాలేదు. దీంతో అప్పుల భారం పెరిగిపోతుండడంతో ఈశ్వరయ్య మానసికంగా కుంగిపోయాడు. ఈ నేపథ్యంలో బ్రహ్మంగారిమఠం వెళ్లి స్వామిని దర్శించుకుని వస్తానని ఇంటి నుంచి శుక్రవారం వెళ్లిన ఈశ్వరయ్య ఆదివారం పెద్దపప్పూరు మండలం ముచ్చుకోట అటవీప్రాంతంలో విగతజీవిగా కనిపించాడు. పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు గుర్తించారు. దీంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. కుంటాల ఈశ్వరయ్యకు భార్య, ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.


ఈశ్వరయ్య (ఫైల్)

అప్పులే ప్రాణం తీశాయి

పది బోర్లు వేస్తే ఒక్కదానిలోనే అరకొరగా నీళ్లు పడ్డాయి. అరటి, టమాట పంట దెబ్బతినడం.. అప్పుల వారి నుంచి ఒత్తిళ్లు పెరగడంతో నా భర్త ఈశ్వరయ్య ఆందోళనకు గురయ్యాడు. అప్పులు ఎలా తీర్చాలోనని ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపాడు. చివరకు స్వామివారిని దర్శించుకుంటానని వెళ్లి ఆత్మహత్య చేసుకున్నాడు.

– లింగమ్మ, రైతు ఈశ్వరయ్య భార్య

విజయవాడ నుంచి నేడు అదనంగా 150 బస్సులు

సాక్షి, అమరావతి: విజయవాడ నుండి హైదరాబాద్, చెన్నై, బెంగుళూరు, విశాఖపట్నంతో పాటు రాయలసీమ జిల్లాల రూట్లలో షెడ్యూల్ బస్సులకు అదనంగా మరో 150 బస్సులు నడుపుతున్నట్లు చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ నాగేంద్ర బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని బస్సుల సంఖ్యను మరిన్ని పెంచేందుకు కూడా సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రత్యేక బస్సులకు అడ్వాన్స్ రిజర్వేషన్ సౌకర్యం కూడా కల్పించామని, టిక్కెట్లను ఏటీబీ ఏజెంట్ల ద్వారా లేదా ఆన్‌లైన్ ద్వారా రిజర్వ్ చేసుకోవచ్చన్నారు. ప్రత్యేక బస్సుల కొరకు విజయవాడ బస్టాండు ఎరైవల్ బ్లాక్‌లో 53 నుండి 59 ప్లాట్‌ఫారంల వద్ద రాత్రి 8 గంటల నుంచి అదనపు సర్వీసులు అందుబాటులో ఉంటాయని, ఈ సౌకర్యాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

భాషా, సాహిత్య వికాసం కోసం కృషి

సాహిత్య అకాడమీ కార్యదర్శి వెల్లడి

విజయవాడ కల్చరల్: భాషా, సాహిత్య వికాసం కోసం కృషి చేస్తామని సాహిత్య అకాడమీ కార్యదర్శి కె.శ్రీనివాసరావు తెలిపారు. అకాడమీ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్‌లో రెండు రోజులపాటు నిర్వహించిన ఈశాన్య, దక్షిణ రచయితల సమాగమం కార్యక్రమం సోమవారం ముగిసింది. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. మరుగున పడివున్న భాషా, సాహిత్యాలను వెలికితీసే దిశగా అకాడమీ కృషి చేస్తోందన్నారు. వందలాది సాహిత్య గ్రంథాలను అనువదించి పాఠకులకు అందుబాటులోకి తీసుకువస్తోందని పేర్కొన్నారు. ఐదుగంటల పాటు నిర్వహించిన సమావేశంలో కథానిక పఠనం, సమకాలీన సాహిత్య ధోరణులు, కవి సమాగమం, కవితా పఠనం కార్యక్రమాలను అకాడమీ నిర్వహించింది. కార్యక్రమంలో కథకుడు, విశ్రాంత ఆచార్యులు కొలకలూరి ఇనాక్, సాహిత్య అకాడమీ తెలుగు విభాగం సలహాదారులు పాపినేని శివశంకర్, విమర్శకురాలు మృణాళిని, శతావధాని పాలపర్తి శ్యామలానంద ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

రాత్రంతా అడవిలోనే చిన్నారి

- దారితప్పి 17గంటల పాటు ఒంటరిగా..
- అడవినంతా జల్లెడ పట్టిన పోలీసులు, గ్రామస్తులు
- ఉదయం 11 గంటలకు ఆచూకీ లభ్యం


చిన్నారి హారతిని ఎత్తుకున్న డీఎస్పీ. చిత్రంలో తల్లిదండ్రులు, ఎస్‌ఐ,

పోరుమామిళ్ల: ఏడేళ్ల చిన్నారి దారితప్పి అడవిలోకి వెళ్లిపోయింది. రాత్రంతా అక్కడే ఒంటరిగా ఉండిపోయింది. పోలీసులు, గ్రామస్తులు అడవినంతా జల్లెడ పట్టారు. ఎట్టకేలకు 17 గంటల తరువాత చిన్నారి ఆచూకీ లభించడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. వైఎస్సార్ జిల్లా పోరుమామిళ్ల మండలం ముసల్‌రెడ్డిపల్లెలో ఆదివారం ఈ ఘటన జరిగింది. గ్రామానికి చెందిన పాములూరి క్రిష్ణారెడ్డి ఆదివారం పొలంలో బోరు వేస్తున్నారు. దీంతో కుటుంబమంతా బోరు వద్దే ఉంది. అయితే సాయంత్రం 5 గంటల సమయంలో ఇంటికి వెళ్తున్నానని చెప్పి క్రిష్ణారెడ్డి కూతురు హారతి ఊరి దారిపట్టింది. అయితే దారి తప్పి అడవిలోకి వెళ్లిపోయింది. చిన్నారి కనిపించలేదని గుర్తించిన తల్లిదండ్రులకు ఎవరో అడవివైపు వెళ్లిందని చెప్పడంతో అందరూ అడవి దారిపట్టారు. రాత్రి 9 గంటలకు పోలీసులకు సమాచారమిచ్చారు. ఎస్సై పెద్ద ఓబన్న సిబ్బందితో రంగంలోకి దిగారు. విషయం మైదుకూరు డీఎస్పీకి తెలియడంతో ఆయన కలసపాడు, బి.కోడూరు, మైదుకూరు, బద్వేలు పోలీసు సిబ్బందితో గాలింపు చేపట్టారు. డాగ్ స్క్వాడ్‌ను కూడా తెప్పించారు. పరిసర గ్రామ ప్రజలు కూడా గాలింపులో పాల్గొన్నారు. ఉదయం 11 గంటల సమయంలో వాసుదేవాపురం పైభాగంలో కొండ దిగువన పొదల వద్ద మూలుగుతూ ఉన్న చిన్నారిని గుర్తించారు. రాత్రంతా దోమలు, పురుగులు కుట్టడంతో బాలిక శరీరమంతా ఎర్రగా కంది దద్దుర్లు లేచాయి. బాలిక ఆచూకీ లభించడంతో తల్లిదండ్రులు, గ్రామస్తుల్లో ఆనందం వెల్లివిరిసింది. ఏం జరిగిందని చిన్నారిని అడగగా, ఊర్లోకి దారికోసం రాత్రంతా తిరుగుతూనే ఉన్నట్లు చెప్పింది.

ఫేస్ బుక్ మాయగాడు అరెస్ట్

- సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌నంటూ యువతులకు వల
- ప్రేమ, పెళ్లి పేరుతో మాయ
- డబ్బులు గుంజి మాయం
- ఇలా పది మంది అమ్మాయిలను మోసగించిన వైనం


పోలీసుల అదుపులో నిందితుడు వరప్రసాద్

రాయచోటి టౌన్: ప్రేమ పేరుతో ఫేస్‌బుక్‌లో చాటింగ్ చేస్తూ అమ్మాయిలను మోసగిస్తున్న ఓ మాయగాడిని వైఎస్సార్ జిల్లా రాయచోటి పోలీసులు అరెస్టు చేశారు. రాయచోటి అర్బన్ సీఐ మహేశ్వరరెడ్డి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. నెల్లూరు జిల్లా పొదలకూరు మండలం ఇనుకుర్తి గ్రామానికి చెందిన కై తేపల్లె పెంచల వరప్రసాద్ పాలిటెక్నిక్‌లో డిప్లొమా పూర్తి చేసి బెంగళూరులోని ఒక సంస్థలో పని చేస్తున్నాడు. వచ్చే జీతం తన జల్సాలకు సరిపోకపోవడంతో ఫేస్‌బుక్ ఖాతాను తెరిచి దాని ద్వారా అడ్డదారిలో డబ్బులు సంపాదించాలనుకున్నాడు. ఫేస్‌బుక్ ద్వారా అమ్మాయిలకు ఫ్రెండ్ రిక్వెస్ట్ పెడతాడు... తాను సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అంటూ నమ్మిస్తాడు. చాలా పెద్ద సంస్థలో పనిచేస్తున్నానని మంచి జీతం ఇస్తారని.. తనకు ఇంకా పెళ్లి కాలేదంటూ రకరకాలుగా మెసేజులు పెట్టి మొదట పరిచయం చేసుకుంటాడు. ఆ తర్వాత ప్రేమ.. పెళ్లి అంటూ వారిని ఊబిలోకి దించుతాడు. మధ్యలో తాను ఇబ్బందుల్లో ఉన్నానని కాస్త డబ్బులు సర్దితే మళ్లీ త్వరలోనే చెల్లిస్తానంటూ మాయమాటలు చెబుతాడు. ఇలా ఒకరిద్దరిని కాదు..ఏకంగా పది మంది అమ్మాయిల్ని మోసం చేసి వారి వద్ద డబ్బులు లాగేసుకున్నాడు. అమ్మాయిల వద్ద నుంచి డబ్బులు తీసుకొని ఆ తరువాత పత్తా లేకుండా పోతాడు. ఇలా చేస్తూ రాయచోటికి చెందిన అమ్మాయికి ఇలాగే వల వేశాడు. ఆమె నుంచి డబ్బులు కూడా తీసుకున్నాడు. అనంతరం అతను ఆమెతో మాట్లాడటం మానేశాడు. తాను మోసపోయానని తెలుసుకున్న ఆ యువతి పోలీసులకు సమాచారం ఇచ్చింది. ఆమె ఇచ్చిన ఆధారాలతో పోలీసులు ఈ మోసగాడికి అమ్మాయిల పేరుతో ఫ్రెండ్ రిక్వెస్ట్ పెట్టి వల పన్ని పట్టుకున్నారు. సోమవారం రాయచోటిలోని నేతాజీ సర్కిల్ వద్ద అరెస్టు చేసి కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచారు. కాగా, ఇతనికి భార్య, కొడుకు ఉండటం గమనార్హం. ఈ ఫేస్ బుక్ మాయగాడిని పట్టుకోవడంలో నేర్పును ప్రదర్శించిన ఎస్‌ఐ మైనుద్దీన్ సిబ్బంది శ్రీనివాసులు, బర్కత్, ఫయాజ్‌లను ఆయన అభినందించారు.



కృష్ణా జలాల వివాదంపై విచారణ వాయిదా

సాక్షి, న్యూఢిల్లీ: కృష్ణా నదీ జలాల వివాదంపై సుప్రీంకోర్టులో విచారణ నవంబరు 1వ తేదీకి వాయిదా పడింది. జస్టిస్ దీపక్ మిశ్రా నేతృత్వంలోని ధర్మాసనం వద్దకు సోమవారం ఈ కేసు విచారణకు రాగా నవంబర్ 1న పూర్తిస్థాయిలో విచారిస్తామని వాయిదా వేసింది.


సాక్షి
మంగళవారం, ఆగస్టు, 15

జెండా పండుగ వేళ...

ఈ దేశం పర పాలన దాస్య శృంఖలాలు తెంచుకుని స్వతంత్ర భారతిగా ఆవిర్భవించి అప్పుడే ఏడు దశాబ్దాలయింది. ఆ ముహూర్తం ఆగమించిన వేళ గానీ, ఆ తర్వాత మరికొన్ని నెలలపాటుగానీ దేశం ఎలా ఉన్నదో ఒక్కసారి స్ఫురణకు తెచ్చుకుంటే ఎలాంటివారికైనా గుండె చెరువవుతుంది. ఇది తిరిగి మామూలు స్థితికి చేరుకుంటుందా... ఈ దేశ ప్రజానీకం మునుపటిలా మనుగడ సాగించగలరా...కలిసికట్టుగా ముందుకెళ్లగలరా అన్న సందేహాలు ప్రపంచమంతటా ఆనాడు తలెత్తాయి. హిందూ–ముస్లిం ఐక్యత కోసం స్వాతంత్ర్యోద్యమ సారథి మహాత్ముడు తన ప్రాణాలనే బలిపెట్టవలసి వచ్చింది. తాత్కాలికంగా ఎదురైన అవరోధాలన్నిటినీ అధిగమించి కుల, మత భేదాలు మరిచి పౌరులంతా ఒక్కటిగా నిలిచారు. మునుముందుకు సాగారు. బ్రిటిష్ వలసపాలకులు ఈ దేశం విడిచి వెళ్లేనాటికి ఇది 565 సంస్థానాల సమాహారం. ఈ సంస్థానాధీశులంతా తమ తమ ప్రాంతాల్లోని సహజ వనరులనూ... అక్కడి రైతాంగం, కూలీలు, చేతివృత్తులవారు రెక్కలు ముక్కలు చేసి సృష్టిస్తున్న సంపదనూ ఆ పాలకులకు దోచిపెట్టారు. వారిచ్చే బిరుదులకూ, పురస్కారాలకూ, మర్యాదలకూ అమ్ముడుపోయారు. స్వాతంత్ర్య భానూదయం అయినా వీరిలో కొందరు ఆ మత్తు నుంచి బయటపడలేదు. కొందరు కొత్తగా ఏర్పడిన పాకిస్తాన్ పంచన చేరాలనుకుంటే మరికొందరు ఘనులు బ్రిటిష్ పాలకులతో మంతనాలు జరిపారు. వీరిలో ట్రావెన్కూర్ దివాన్ సీపీ రామస్వామి అయ్యర్ మొదలుకొని నిజాం నవాబు మీర్ ఉస్మాన్ అలీ వరకూ ఉన్నారు. ఇలాంటి ధూర్త సంస్థానాధీశుల్ని దారికి తెచ్చే కర్తవ్యాన్ని అత్యంత చాకచక్యంగా పరిపూర్తి చేయాల్సివచ్చింది. మొండికేసిన నిజాం నవాబును లొంగదీసుకునేందుకు యూనియన్ సైన్యాన్ని 'ఆపరేషన్ పోలో' పేరిట నడిపించాల్సివచ్చింది. ఇలా అడుగడుగునా అడ్డుపడిన ఎన్నో సంక్లిష్ట సమస్యలను అధిగమించి ఈ దేశాన్ని ఒక్కటిగా రూపొందించిన ఘనత స్వతంత్ర భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ నాయకత్వంలోని ప్రభుత్వానిదే.

మన సమాజం పోత పోసినట్టుండే ఏకశిల కాదు. ఇది అనేక రకాల భాషల, మతాల, ప్రాంతాల సమాహారం. ఈ వైవిధ్యత అభివృద్ధికి అవరోధం కాలేదు. దీన్నొక శక్తిగా మలుచుకొనడంలో ఇక్కడి ప్రజ విజయం సాధించబట్టే ఇది సాధ్యమైంది. స్వాతంత్ర్య వెలుగులు ప్రసరించిన సమయంలో 34 కోట్లమంది భారతీయులకు కళ్లముందు అన్నీ సమస్యలే. దేశ జనాభాలో 83 శాతంమంది నిరక్షరాస్యులు. సగటు ఆయుః ప్రమాణం 32 ఏళ్లు. ఆహార ధాన్యాల కొరత అంతా ఇంతా కాదు. తలసరి ఆదాయమూ తీసికట్టే. అది ఇప్పటి ధరలతో పోలిస్తే రూ. 247 మించి లేదు. మరి నేడో... అక్షరాస్యత 73 శాతం. సగటు ఆయుఃప్రమాణం 68.34 ఏళ్లు. ఆహార ధాన్యాల్లో స్వయంసమృద్ధి సాధించగలిగాం. తలసరి ఆదాయం రూ. లక్ష పైమాటే. స్వాతంత్ర్యం వచ్చేనాటికి అంతంతమాత్రంగా ఉన్న శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ఊహకందని ప్రగతి సాధించాం. ఎన్నో ప్రాజెక్టులు, కర్మాగారాలు నిర్మాణమయ్యాయి. ప్రపంచశ్రేణి విద్యాలయాలనదగ్గవి ఆవిర్భవించాయి. సంపద పెరిగింది. వృద్ధి రేటు బాగుంది. ఎక్కడెక్కడికో రహదారులు పరుచుకున్నాయి. పలు సామాజిక రుగ్మతలను తరిమికొట్టడం, బ్యాంకుల జాతీయాకరణ, స్థానిక స్వపరిపాలన వ్యవస్థ వంటివి సాధ్యమయ్యాయి. అత్యవసర పరిస్థితి లాంటి నియంతృత్వ చీకటి ఘట్టం ఎదురైనప్పుడు ప్రజలంతా ఎక్కడికక్కడ పోరాడి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకున్నారు.

కానీ అంతా బాగుందనుకుని సంబరపడటానికి లేదు. చిత్తగించాల్సిన సమస్యలు చాలానే ఉన్నాయి. కొత్తవి వచ్చిపడుతున్నాయి. ప్రజల్లో చీలిక తెచ్చేందుకు, వారి ఐక్యతను భగ్నం చేసేందుకు, విధ్వంసం సృష్టించేందుకు ఎన్నో శక్తులు కాచుక్కూర్చున్నాయి. ఆకలి, అనారోగ్యం, నిరుద్యోగం పూర్తిగా తొలగిపోలేదు. పల్లె నానాటికీ పరాధీనమవుతోంది. వ్యవసాయోత్పత్తులకు గిట్టుబాటు ధర లభించక, చేసిన అప్పులు తీర్చే దోవ దొరక్క రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కూలి కోసం వలసపోతున్నారు. అరకొరగానైనా భూసంస్కరణలు అమలు చేసిన దేశమే కార్పొరేట్‌లకు వందల ఎకరాలు కట్టబెట్టడం, సహజ వనరులను దోచుకోవడానికి ఆస్కారమీయడం ఒక వైచిత్రి. ప్రజా ప్రయోజనాలను విస్మరించి కుదుర్చుకున్న అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాలు రైతాంగాన్ని, చేతివృత్తులవారిని తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. స్వచ్ఛమైన గాలి, నీరూ దొరకడం గగనమైంది. పర్యావరణం తీవ్రంగా దెబ్బతింటున్నది. నదుల్ని కన్న తల్లుల్లా, దేవతామూర్తులుగా కొలిచే చోట అవి కాలుష్యం బారిన పడుతున్నా పట్టని స్థితి నెలకొంది. కలుషిత జలాలు ఏటా వేలాదిమందిని బలిగొంటున్నాయి. అకాల వర్షాలు, ఎడతెగని కరువులు సవాలుగా మారాయి. విశాఖ, పూణే, బరోడా, మదురై వంటి నగరాల్లోని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఉండే హృద్రోగం, శ్వాసకోశ వ్యాధి, కేన్సర్ వ్యాధి చికిత్స విభాగాలను 30 ఏళ్లపాటు కార్పొరేట్ వైద్య సంస్థలకు లీజుకివ్వాలన్న నీతిఆయోగ్ ప్రతిపాదనలు గమనిస్తే మనం ఎక్కడి నుంచి ఎక్కడకు పోతున్నామన్న సందేహం కలుగుతుంది. దేశంలో సంభవిస్తున్న వార్షిక మరణాల్లో ఈ వ్యాధుల వాటా 35 శాతం అని గుర్తుంచుకుంటే ఈ ప్రతిపాదన ఎంత ప్రమాదకరమైనదో అర్థమవుతుంది. ఈ వ్యాధుల సంగతలా ఉంచి ఆక్సిజెన్‌లాంటి ప్రాణావసర సదుపాయం కరువై యూపీలోని ఒక ఆస్పత్రిలో పదులకొద్దీమంది పసిపిల్లలు ప్రాణాలు కోల్పోయారు. కులమూ, మత విశ్వాసాలు, తినే తిండి, కట్టే బట్ట కూడా మూక దాడులకు లక్ష్యాలవుతున్నాయి. ఇలా ఎన్నో సంక్లిష్ట సమస్యలున్నాయి. మరెన్నో దిగుళ్లున్నాయి. కానీ 125 కోట్లమంది విజ్ఞత, వారి నిరంతర అప్రమత్తత, కష్టించే స్వభావమూ, కలలుగనే... వాటిని సాకారం చేసుకునే గుణమూ సమాజంలో అశాంతిని, ద్వేషాన్ని, వివక్షను, అసమానతలను అంతమొందిస్తాయి. అందుకు పునరంకితమవుతామని దీక్ష బూనడమే దేశం కోసం సర్వస్వం త్యాగం చేసిన యోధులకు అర్పించే సరైన నివాళి అవుతుంది.




స్వాతంత్ర్యం కంటే అమూల్యమైనది మరొకటి లేదు.. అది జీవన శ్వాస. మనిషి జీవించడానికి చెల్లించాల్సిన మూల్యం.

– మహాత్మా గాంధీ

గ్రహం అనుగ్రహం

శ్రీ హేవిళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్ష ఋతువు శ్రావణ మాసం, తిథి బ.అష్టమి ప.3.49 వరకు, తదుపరి నవమి, నక్షత్రం కృత్తిక రా.1.45 వరకు, తదుపరి మృగశిర, వర్జ్యం ప.2.30 నుంచి 4.01 వరకు దుర్ముహూర్తం ఉ.8.17 నుంచి 9.07 వరకు, తదుపరి రా.10.56 నుంచి 11.41 వరకు, అమృతఘడియలు రా.11.30 నుంచి 1.01 వరకు.


సూర్యోదయం	: 5.46	4.30 వరకు
సూర్యాస్తమయం	: 6.24	యమగండం :
రాహుకాలం :		ఉ.9.00 నుంచి
ప 3.00 నుంచి		10.30 వరకు



నమాజ్ వేళలు

ఫజర్	: 4.43	మగ్రీబ్	: 6.42
జొహర్	: 12.21	ఇషా	: 7.58
అసర్	: 4.48		

స్వాతంత్ర్య స్ఫూర్తిని మరిచారా?



ఏబీకే ప్రసాద్
సీనియర్ సంపాదకులు

బీజేపీ పాలకులు సెక్యులర్ రాజ్యాంగం భారత ప్రజలకు హామీ పడిన ప్రజాస్వామ్యపు పునాదులకు, అందులో భాగంగా హామీ పడిన భావప్రకటనా స్వేచ్ఛ, సమావేశ స్వేచ్ఛ వగైరా సప్త స్వాతంత్ర్యాలకు తూట్లు పొడుస్తున్నారు. గాంధీజీ నిర్వచించిన స్వేచ్ఛా వాయువుల్ని పీల్చగల రాజకీయ వాతావరణం నేడు దేశంలో ఉన్నట్లు అనిపించడం లేదు. ఈ పరిస్థితుల్లో పాలక వర్గం క్విట్ ఇండియా, ఆగస్టు 15 చారిత్రక పరిణామాల పేరిట ఎన్ని హామీలు, ప్రకటనలు జారీ చేసినా అవి కంటి నీళ్ల తుడుపే అవుతాయి.

''1942 నాటి క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తి మళ్లీ దేశాన్ని ఆవరించాలి. విదేశీ పాలన నుంచి దేశ విముక్తి కోసం ఆనాటి నినాదం 'చావో, రేవో' తెగబడమని (డూ ఆర్ డై)''. కానీ ఆ నినాదాన్ని నేడు 'మేం చేస్తాం, ప్రగతిని సాధిస్తాం' అన్నది మన లక్ష్యంగా పెట్టుకోవాలి. నేటి నుంచి రాబోయే ఐదేళ్లను (2017–2022) ఈ లక్ష్య సాధనకు సంకల్ప సిద్ధ సంవత్సరాలుగా ప్రకటించుకోవాలి. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత పౌరులు బాధ్యతలు మరచి హక్కుల సాధనపై కేంద్రీకరించారు. చివరికి పౌరులు ప్రాథమిక చట్టాలు కూడా ఉల్లంఘిస్తున్నారు, చట్టానికి బద్ధులై ఉండే బాధ్యతను మరచిపోతున్నారు. దేశంలో మార్పులు రావాలంటే, ప్రజల మనస్తత్వం మారాలి''.

– ప్రధాని మోదీ, లోక్‌సభ ప్రసంగం (9.8.17)

''ఈ రోజున మన దేశంలో అన్ని వర్గాల, మతాల, భాషా మైనారిటీల, దళిత మైనారిటీ ముస్లింల క్షేమ సౌభాగ్యాలు చూసే జాతీయతా భావాన్ని గురించి మనం మాట్లాడటం మానేశాం. ఇపుడు మనం ఏ స్థితిలో ఉన్నాం? జాతీయత ముసుగులో 'సాంస్కృతిక జాతీయ వాదాన్ని' (మూకుమ్మడిగా ఒకే సంస్కృతి–కల్చరల్ నేషనలిజం) బలవంతంగా రుద్దే దశలో ఉన్నాం. 'గోరక్షణ' ముసుగులో పలుచోట్ల దాడులు, హత్యలు జరుగుతున్నాయి. ఒక్కమాటలో చెప్పాలంటే, ఈ పరిణామాలు చాలా ఆందోళన కలిగిస్తున్నాయి. విశ్వ విద్యాలయ కేంద్రాలపై దండయాత్రలు స్వతంత్ర ఆలోచనా శక్తినే చంపేసే పరిణామాలు''.

– అజిత్ ప్రకాశ్ షా, కేంద్ర లా కమిషన్ చైర్మన్ (8.8.2017)

క్విట్ ఇండియా ఉద్యమం గురించి మోదీ ఎంతవరకు చదువుకుని ఉంటారో తెలియదుగానీ, ఆ మహోద్యమ 75వ వార్షికోత్సవం నాడు ఆయన... ఇండియాను దోచుకుని, బికారిగా విడిచిపోయిన బ్రిటిష్ సామ్రాజ్యవాదులను ముప్పుతిప్పలు పెట్టి, మూడు చెరువుల నీళ్లు తాగించిన ప్రజలకు నాడు నాయకత్వం వహించిన నాయకులు, త్యాగధనులు ఎవరో మాట మాత్రంగా ప్రస్తావించలేదు. అసలు క్విట్ ఇండియా నినాదాన్ని తీర్మానంగా రూపొందించి, ఆలిండియా కాంగ్రెస్ కమిటీలో ఆమోదింపజేసి ఉద్యమ స్ఫూర్తికి దోహదం చేసిన ఇరువురిలో ఒకరైన గాంధీనే తప్ప, నెహ్రూను పేర్కొనలేదు. ఇది, ఒక చారిత్రక సత్యాన్ని కనుమరుగు చేయాలన్న తలంపు మాత్రమే. క్విట్ ఇండియా తీర్మానం తర్వాత ఐదేళ్లకు పలు వివాదాస్పద పరిణామాల మధ్య, ప్రజల అశేష త్యాగాల ఫలితమైన స్వాతంత్ర్య భానూదయ శుభ ఘడియల ఆవిష్కరణలో మోదీ తెలివిగా తమ పార్టీ బీజేపీకి గురు స్థానంలో నిలిచిన ఆర్‌ఎస్‌ఎస్ నాయకుల పాత్ర ప్రస్తావనను కూడా తప్పించేశారు.

చారిత్రక సత్యాన్ని దాచే యత్నం

ఈ దేశ రాజకీయ చరిత్ర మొత్తంలో అత్యంత కీలక దశలైన క్విట్ ఇండియా, ఆగస్టు 15 సందర్భాలలో మోదీ తన మాతృ సంస్థల విభీషణ పాత్రను ప్రస్తావించ సాహసించలేక పోయారు ఎందుకు? అలా చేయడమంటే తన మాతృ సంస్థల కార్యకలాపాల్ని బయట పెట్టుకున్నట్టు అవుతుంది కాబట్టి. ఈ రెండు మహోద్యమాలలో అవి నిర్వహించిన విద్రోహ పాత్రను, గాంధీజీ హత్యకు కారకులుగా అవి దేశ ప్రజల ముందు నిలవడాన్ని చరిత్ర అక్షర సత్యంగా లిఖించింది. మోదీ ఆశావహ ప్రసంగంలో ఆర్‌ఎస్‌ఎస్ లాంటి బీజేపీ మాతృ సంస్థల పాత్ర ప్రస్తావనకు రాకపోవడానికి కారణం–అవి క్విట్ ఇండియా నినాదాన్ని, ఉద్యమాన్ని పూర్తిగా వ్యతిరేకించడమే గాక, బ్రిటిష్ పాలకులకు మద్దతు ప్రకటించి, అండదండలు అందించటమే. ఆగస్టు 15 స్వాతంత్ర్యం తర్వాత గాంధీజీని హత్య గావించిన వెంటనే స్వీట్లు పంచారు. క్విట్ ఇండియా ఉద్యమాన్ని వ్యతిరేకించిన నాటి హిందూ మహాసభ, ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ, గోల్వాల్కర్, సావర్కార్ స్వాతంత్ర్యాన్ని గేలి చేసి, బ్రిటిష్ పాలకులకు వత్తాసుగా నిలిచారు. మరొక నాయకుడు హెగ్డేవర్, క్విట్ ఇండియా ఉద్యమానికి, ఆగస్టు 15 స్వాతంత్ర్య లబ్ధి కార్యక్రమానికి దూరంగా ఉండమని ఆదేశించినట్టు ఆ సంస్థ చరిత్ర రాసిన సి. పి. భిషికార్ వెల్లడించాడు. అవిభక్త బెంగాల్ కృషక్ ప్రజా పార్టీ నాయకుడు ఫజుల్ హక్ సంకీర్ణ ప్రభుత్వంలో హిందూ మహాసభ నాయకుడు శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ ఉన్నారు. ఆ ప్రభుత్వం క్విట్ ఇండియా ఉద్యమాన్ని వ్యతిరేకిస్తూ బ్రిటిష్ పాలకులకు మద్దతు పలికింది. గోల్వాల్కర్ రాసిన ''మేము'' (ఉయ్ 1939) అనే మత వైషమ్యాన్ని రెచ్చగొట్టే గ్రంథంలో ప్రకటించిన సిద్ధాంతం: ''ఇటలీ, జర్మనీ (ముస్సోలినీ, హిట్లర్ 1939)లో ప్రాచీన ఆర్యజాతి తిరిగి తలెత్తుతుంది... ఈ స్ఫూర్తితో ఆర్యజాతికి వ్యతిరేకులైన అన్యమతస్తుల్ని దేశం నుంచి తరిమి వేయాలి''. ఈ స్ఫూర్తితోనే ఆర్‌ఎస్‌ఎస్ 1946–47లో కాంగ్రెస్ నాయకులపై దారుణంగా దాడులు చేసింది. హిందూ–ముస్లిం ఐక్యత లేకుండా స్వరాజ్యం లేదని అన్నందుకు గాంధీజీని కడతేర్చారు.

రెండో మాట



గాంధీ కోరిన స్వేచ్ఛ ఏదీ?

ఈనాడు బీజేపీ హయాంలో సెక్యులర్ రాజ్యాంగం భారత ప్రజలకు హామీ పడిన ప్రజాస్వామ్యపు పునాదులకు, అందులో భాగంగా హామీ పడిన భావ ప్రకటనా స్వేచ్ఛ, సమావేశ స్వేచ్ఛ వగైరా సప్త స్వాతంత్ర్యాలకు తూట్లు పొడుస్తున్నారు. ప్రపంచంలో ఎక్కడైనా మత రాజకీయాలపై ఆధారపడిన పార్టీలకు రాజకీయార్థిక వ్యవస్థ (పొలిటికల్ ఎకానమీ) గురించిన పరిజ్ఞానం శూన్యం కావడమే ఇందుకు ప్రధాన కారణం. కేంద్ర మంత్రి సుష్మా స్వరాజ్‌కు విదేశాంగ విధానంలో పాటించాల్సిన పంచసూత్రాలకూ, బాండుంగ్ మహాసభకు మధ్య ఉన్న అవినాభావ సంబంధంగానీ లేదా ఆసియా–ఆఫ్రికా మహాసభ, బాండుంగ్ మహాసభ ఒకటేననిగానీ తెలియకపోవడం ఒక ఉదాహరణ. క్విట్ ఇండియా ఉద్యమానికి 20 ఏళ్ల ముందటి సహాయ నిరాకరణోద్యమం సందర్భంగా గాంధీజీ 'స్వరాజ్యం' అన్న పదాన్ని ఇలా నిర్వచించారు: ''మన జాతీయ లక్ష్యాలను సాధించడంలో మరింతగా ముందడుగు వేసే ముందు మనం మొట్టమొదట చేయవలసిన పని–భావ ప్రకటనా స్వేచ్ఛ, సమావేశ స్వేచ్ఛలకు మనకు గల హక్కును ముందు స్థాపించుకోవడం. మన జీవితాలతో ముడివడిన ఈ అత్యంత ప్రాథమిక హక్కుల్ని మనం సదా రక్షించుకోవాలి, చివరకు మన ప్రకటనలు, ఉపన్యాసాలు ఇతరులను బాధపెట్టినా సరే. అదే భావ ప్రకటనా స్వేచ్ఛకు అర్థం''. అంతేగాదు, పత్రికలు తీవ్ర విమర్శలు చేసినా లేదా కొన్ని సందర్భాలలో వార్తల్ని తప్పుగా రాసినా కూడా పత్రికా స్వేచ్ఛను గౌరవించాలి. అంతేగాదు, గుమిగూడి లేదా సమావేశమై చర్చించుకోడానికి, చివరికి మిరుమిట్లు గొలిపే క్రియాశీలమైన కార్యక్రమాలను చర్చించుకునేందుకు ప్రజలకున్న సమావేశ స్వేచ్ఛను గౌరవించి తీరాలి. స్వరాజ్యాన్ని అనుభవించడానికి తొలిమెట్టు పౌర స్వేచ్ఛ, అదే స్వాతంత్ర్య సౌధానికి పునాది. ఈ విషయంలో పౌర స్వేచ్ఛను కుదించడానికి లేదా ఆ విషయంలో రాజీపడటానికి లేదా సడలింపులకూ వీల్లేదు. ఎందుకంటే, భావ స్వేచ్ఛే జీవ జలం, అదే సజీవ స్రవంతి'' (గాంధీ కలెక్టెడ్ వర్క్స్, వాల్యూం 69, పే.356).

నేడు, గాంధీజీ నిర్వచించి, హెచ్చరించిన ఆ స్వేచ్ఛా వాయువుల్ని పీల్చగల రాజకీయ వాతావరణం దేశంలో ఉన్నట్లు అనిపించడం లేదు. పలు రాష్ట్రాల్లో గత మూడేళ్లుగా సాగుతున్న పరిణామాలు దాన్నే రుజువు చేస్తున్నాయి. ఈ వాతావరణంలో పాలక వర్గం క్విట్ ఇండియా, ఆగస్టు 15 చారిత్రక పరిణామాల పేరిట ఎన్ని హామీలు, ప్రకటనలు జారీ చేసినా అవి కంటి నీళ్ల తుడుపే అవుతుంది. విద్యావేత్త, దౌత్య వ్యవహర్త హమీద్ అన్సారీ భారత ఉపరాష్ట్రపతిగా పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా ప్రధాని మోదీ చేసిన వ్యంగ్య ప్రసంగం ఈ వాస్తవాన్ని మరింత ఖాయపరిచేదిగా ఉంది. అన్సారీ, భావ ప్రకటనా స్వేచ్ఛ గురించి మాట్లాడటం, విశ్వవిద్యాలయాల్లో విద్వత్ గోష్ఠులను స్వేచ్ఛగా, పది రకాల అభిప్రాయాలను గౌరవించే విధంగా నిర్వహించే వాతావరణం ఉండాలని అనడం పాలకులకు నచ్చినట్లు లేదు. మోదీ, అన్సారీ మీద నర్మగర్భంగానూ, వెకిలిగానూ విరుచుకుపడ్డానికి అసలు కారణం బహుశా ఆయన చివరి ప్రసంగ వచనాలే కావాలి: ''పాలక విధానాలను తగు రీతిలో, స్వేచ్ఛగా, నిర్మొహమాటంగా విమర్శించడానికి ప్రతిపక్షాలను అనుమతించకపోతే ఈ దేశంలో ప్రజాస్వామ్యం కాస్తా నియంతృత్వం కింద దిగజారిపోతుంది'' అన్నారు. అంతేగాదు, నేడు ఒక పౌరుడి భారతీయతను ప్రశ్నించడం ఆందోళనకర అంశమని కూడా అన్సారీ భావించారు. ఈ అభద్రతా ధోరణిని పౌరులలో వ్యాపింపచేస్తున్నవారిదని, పొద్దస్తమానం దేశ పౌరులు జాతీయతను నిరూపించుకోనక్కర్లేదనీ, 'నేను భారతీయుడ్ని' అన్న ప్రకటనే వ్యక్తిత్వానికి ఏడుగడ'' అన్నారు.

జ్ఞానోదయం అయ్యేనా?

దేశవిభజన అంశంపై గాంధీజీని వ్యతిరేకించిన కాంగ్రెస్ నాయకత్వం, ఆగమేఘాలమీద అధికారంలోకి రావాలని బ్రిటిష్ ఇండియా వైస్రాయ్ ఎక్కడ ముద్రలు వేయమంటే అక్కడల్లా వేసింది. ఫలితం, 70 ఏళ్లుగా ముగిసిపోని కల్లోల సముద్రంగా మిగిలిన ఇండియా–పాకిస్తాన్ ఘర్షణ. ఈ భావి పరిణామాన్ని కూడా ఊహించిన గాంధీజీ దేశ విభజన కోసం బ్రిటిష్ పార్లమెంటులో ప్రతిపాదించిన బిల్లు గురించి 1947 జూలై 5 నాటి తన ప్రార్థన సమావేశంలో ఈ ప్రకటన చేశారు: ''ఈ బిల్లులో విషం ఉంది. ఈ విషాన్ని మనం మింగాం, కాంగ్రెసూ మింగింది. బ్రిటన్ 150 ఏళ్లపాటు ఇండియాను ఏలింది. రాజకీయంగా భారతదేశమంతా ఒకే దేశమని బ్రిటిష్ ప్రభుత్వం అంగీకరించింది. అయినా దేశాన్ని ఐక్యంగా ఉంచిన బ్రిటన్ తన చేతుల్తోనే చీల్చేయడం కొరగాని పని. అటు కాంగ్రెసు, ఇటు ముస్లింలీగ్ ఆ బిల్లుకు అంగీకరించాయి. కానీ, ఒక చెడును అంగీకరించడాన్ని మంచిపని కాజాలదు గదా!'' భారత్, పాకిస్తాన్‌లు రెండూ ఒక దానిపైకి మరొకటి సాయుధ దళాలను సన్నద్ధం చేస్తుండటాన్ని గమనించిన గాంధీజీ ఆ మరునాడే భవిష్యత్తు గురించి ఇలా హెచ్చరించారు: ''ఈ మోహరింపుల పర్యవసానం యుద్ధం. ఇంతకూ అసలు ప్రశ్న– మన వనరులను మన పిల్లలను విద్యావంతుల్ని చేయడానికి వినియోగిద్దామా లేక తుపాకీ మందుపైనా తుపాకులపైనా ఖర్చుపెడుతూ కూర్చుందామా? ఈ వరస చూస్తుంటే భవిష్యత్తు శూన్యంగా కనిపిస్తోంది సుమా!'' అన్నారు గాంధీజీ. ఇప్పటికీ మన పాలకులకు బుద్ధి రావడం లేదు, ఏం చేద్దాం? జ్ఞానోదయం కోసం వేచిచూద్దాం!

abkprasad2006@yahoo.co.in

భుజం భుజం కలిపి...

చరిత్ర పుటల్ని చూస్తే, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ముస్లింలు ఎలా ముందుండి పోరాడారో, ఆంగ్ల మూకల ఫిరంగులకు ఎలా తమ గుండెల్ని అడ్డుపెట్టి ప్రాణత్యాగం చేశారో, ఉరికంబాలను పూలదండలుగా ఎలా స్వీకరించారో మనకు అర్థమవుతుంది.

సందర్భం



యండి. ఉస్మాన్ ఖాన్


స్వాతంత్ర్య పోరాటంలో తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన ముస్లిం త్యాగధనుల పాత్రను నామమాత్రం చేసే ప్రయత్నాలు నాడూ జరిగాయి, నేడూ జరుగుతున్నాయి. దేశంలో కాంగ్రెస్ ఉనికికూడా లేని సమయంలో ముస్లింలు దేశస్వాతంత్ర్యం కోసం పోరాడారు.

మొట్టమొదటి స్వాతంత్ర్యోద్యమం 1857 సిపాయిల తిరుగుబాటుతో ప్రారంభమైందని చెబుతారు. కానీ అంత కంటే వందేళ్ళముందే ముస్లింలు స్వాతంత్ర్య పోరాటం ప్రారంభించారు. 1757లో బెంగాల్ పాలకుడైన నవాబ్ సిరాజుద్దౌలా ఆంగ్లేయులకు వ్యతిరేకంగా ఉద్యమానికి బీజం వేశాడు. కాని మీర్ జాఫర్ అనే ద్రోహి కారణంగా నవాబ్ అమరగతి పొందాడు. 1780లో ఆంగ్లేయులకు వ్యతిరేకంగా సుబేదార్ షేఖ్ అహ్మద్ తిరుగుబాటు బావుటా ఎగురవేశాడు. విశాఖపట్నంలోని ఈస్టిండియా కంపెనీలో సుబేదారుగా పనిచేస్తున్న షేఖ్ అహ్మద్‌ను మైసూరుపై దాడి చేయవలసిందిగా ఆంగ్ల సైనికాధికారులు ఆదేశించారు. ఈ ఆదేశాన్ని ధిక్కరించిన షేఖ్ అహ్మద్ తన మద్దతుదారులతో కలసి ఈస్టిండియా కంపెనీ సైన్యంపైనే మెరుపుదాడి చేశాడు. ఆంగ్లమూక ఖంగుతిని పలాయనం చిత్తగించింది. ఆపై షేఖ్ అహ్మద్‌ను ఆయన అనుచరులను క్రూరంగా హింసించి హతమార్చారు.

తరువాత ఆంగ్లమూక మైసూరును వశం చేసుకోవాలని మాయోపాయాలు పన్నింది. అప్పటి మైసూరు పాలకుడు సయ్యద్ హైదర్ అలీ అత్యంత సాహసంతో ఆంగ్ల బలగాలను అడ్డుకున్నాడు. ఈయన మరణం తరువాత, అతని కుమారుడు టిప్పుసుల్తాన్ ఆంగ్లమూకలకు సింహస్వప్నమై నిలిచాడు. కాని మీర్ జాఫర్ ఆత్మ మీర్ సాదిఖ్‌లో ప్రవేశించిన ఫలితంగా 'టిప్పు' కూడా అమరుడయ్యాడు. బ్రిటిష్ బలగాలతో వీరోచితంగా పోరాడుతూ, 1799లో రణరంగంలోనే దేశం కోసం ప్రాణాలర్పించిన మొట్టమొదటి దేశభక్తుడిగా టిప్పుచరిత్ర అజరామరంగా నిలిచింది.

తరువాత 1820లో వహాబీ ఉద్యమం మొదలైంది. షా ఇస్మాయిల్ షహీద్, షా అహ్మద్ బరేల్వీ దీనికి ఆద్యులు. స్వాతంత్ర్యం కోసం జరిగిన ఈ ఉద్యమంలో కూడా వందలాది ముస్లింలు ప్రాణత్యాగం చేశారు. 1857లో తిరుగుబాటు ఉద్యమం ఉగ్రరూపం దాల్చింది. స్వాతంత్ర్య కాంక్షతో రగిలిపోతూ స్వేచ్ఛాపతాకను చేబూని అగ్రభాగంలో నిలిచినవారిలో మౌలానా ఇనాయతుల్లాహ్ సాదిక్‌పురి, మౌలానా ఖాసిం నానోత్ వీలు అగ్రగణ్యులు.

1884లో ప్రథమ కాంగ్రెస్ సమావేశం కొంతమంది మేధావులు ఆధ్వర్యంలో జరిగింది. తరువాత నాల్గవ సమావేశం 1887లో సయ్యద్ బద్రుద్దీన్ తయ్యబ్ జీ అధ్యక్షతన మద్రాసులో జరిగింది. ఈ సభకు కూడా అందరి కంటే అధిక సంఖ్యలో ముస్లిములు హాజరయ్యారు. ఆనాటి కాంగ్రెస్ ప్రముఖుల్లో జౌహర్ అలీ, షౌకత్ అలీ (అలీ బ్రదర్స్) హస్రత్ మోహానీ, డా. రఫీ అహ్మద్ కిద్వాయ్, మౌలానా సయ్యద్ హుసైన్ అహ్మద్ మదనీ, మౌలానా అబుల్ ఖాసిం సైఫ్ బనారసీ తదితరులు ముఖ్యులు.



అలాగే ఉత్తర ప్రదేశ్ లోని మొరాదాబాద్‌కు చెందిన ఆబాదీ బానో దేశ స్వాతంత్ర్యం కోసం సర్వస్వాన్నీ త్యాగం చేసిన ధన్యురాలు. 25 ఏళ్ళ పిన్న వయసులోనే భర్తను కోల్పోయినా పునర్వివాహం చేసుకోకుండా దేశసేవకు అంకితమైంది. తన ఇద్దరు కుమారులకు ఉగ్గుపాలతోనే స్వాతంత్ర్య బీజాలను నూరిపోసింది. ఆ స్ఫూర్తితో స్వాతంత్ర్య సమర రంగంలో దూకిన భరతమాత ముద్దుబిడ్డలే మౌలానా ముహమ్మద్ అలీ, మౌలానా షౌకత్ అలీలు. ఆబాదీ బానోను మహాత్మాగాంధీ అమ్మా అని పిలిచేవారట. ఆకారణంగానే ఆమె బీబీ అమ్మాన్ గా ప్రసిద్ధి చెందింది. అంతేకాదు ఆమె గాంధీజీకి ఆర్థికంగా కూడా సహాయపడ్డారు.

దేశస్వాతంత్ర్యం కోసం ఉరితాడును ముద్దాడుతూ, భారతదేశ ముద్దుబిడ్డ, అమరజీవి అష్ఫాఖుల్లాహ్ ఖాన్ పలికిన మాటలు ఈ సందర్భంగా గమనార్హమైనవి. 'ఒకే ఒక్క కోరిక. అదితప్ప నాకు మరే కోరికా లేదు. నా కఫన్‌లో నాజన్మభూమి మట్టిని కాస్త ఉంచండి, అంతేచాలు.' అన్నాడా దేశభక్తుడు.

నిజానికి ముస్లింలు దేశస్వాతంత్ర్యం కోసం అనుపమానమైన, అసాధారణ పాత్రను పోషించారు. శతాబ్దాలుగా దేశం కోసం పోరాడారు. ఇళ్ళూ, వాకిళ్ళు వదిలిపెట్టారు. దేశ బహిష్కారానికి గురయ్యారు. చెరసాలల పాలయ్యారు. ఉరికంబాలను కౌగిలించుకున్నారు. చీకటి గుయ్యారాల్లో నిర్బంధాలకు గురయ్యారు. రకరకాలుగా హింసల పాలయ్యారు. కుటుంబాలను, అసంఖ్యాక మంది బంధుమిత్రుల్ని త్యాగం చేశారు.

కాని ఆశ్చర్యకర విషయం ఏమిటంటే, దేశస్వాతంత్ర్యం కోసం తమ సర్వస్వాన్నీ ధారపోసి, ఇన్నిత్యాగాలు చేసిన ముస్లింలను ఈనాడు అనుమానపు దృక్కులతో చూస్తున్నారు. సొంతగడ్డపైనే పరాయి వారుగా పరిగణిస్తున్నారు. దేశద్రోహ ముద్ర వారి తలపై కత్తిలా వేలాడుతోంది. స్వతంత్ర భారతావనిలో వారి హక్కులను అతి దారుణంగా హరిస్తున్నారు. వారిని విదేశీయులని, విదేశీ ఏజెంట్లనీ నిందిస్తున్నారు. వారిని దేశం విడిచి వెళ్ళమని కూడా బెదిరిస్తున్నారు.

ప్రాణాలను ధారపోసి సాధించుకున్న స్వతంత్ర స్వేచ్ఛా భారతంలో, స్వాతంత్రోద్యమంతో నామమాత్రపు సంబంధం కూడా లేని పరివార్ శక్తులు ముస్లింల దేశభక్తిని శంకించడం అతి పెద్ద విషాదం. ఇలాంటి దుష్ప్రచారాలకు సమాధానంగా ముస్లింలు, న్యాయదృష్టి కలిగిన, భావసారూప్యత కలిగిన ఇతర మేధావి వర్గంతో కలసి చరిత్రను ప్రచారం చెయ్యవలసిన అవసరం ఉంది. కనీసం ముందు తరాలకైనా వాస్తవ చరిత్రను పరిచయం చేయడం ఇప్పుడు మనముందున్న కర్తవ్యం.

వ్యాసకర్త అక్షర సాహితి అధ్యక్షులు । 99125 80645

ఏడు పదుల సౌరభం

స్వాతంత్ర్యం వచ్చాక మొదటి దశాబ్దాన్ని వదిలేస్తే తర్వాత ఆరు దశాబ్దాలలో భారతీయ సాహిత్యం అపూర్వంగా వృద్ధి చెందింది. అన్ని భాషా సాహిత్యాలలో నిర్దిష్టత ప్రవేశించింది. ఒక స్థానికమైన రంగూ రుచీ కేరక్టర్ అబ్బాయి.

సందర్భం



కె.శివారెడ్డి


త్రిపురనేని మధుసూదన రావు అంటూ వుండేవారు: 'అభ్యుదయ కవిత్వం భావకవిత్వం మీద తిరుగుబాటుగా వచ్చిందనుకుంటాం, కానీ కాదు – అది జాతీయవాద కవిత్వానికి కొనసాగింపు'. గురజాడ ఇచ్చిన ఆధునికత తర్కం తాత్వికతని కాదని భావకవిత్వం ఎలా వచ్చింది? గురజాడ ఇచ్చిన ఆధునిక ఆలోచనని బూర్జువా ప్రజాస్వామిక దృక్పథాన్ని భావకవిత్వం అందుకొని విశాలం చేసి వుండాల్సింది. భావకవిత్వం ఆకాశం నుంచి ఊడిపడలేదు. పశ్చిమాన ఫ్రెంచి విప్లవంతో ప్రభావితమైన కవులు రొమాంటిక్ పొయిట్రీ మూవ్‌మెంట్‌ని ప్రారంభిస్తే (ప్రకృతి కవిత్వం అని కూడా అన్నారు), ఆ ప్రభావం నుంచి కొంత ఇక్కడ నెలకొన్న పరిస్థితుల వల్ల పరిపూర్ణమైన హద్దుల్లేని స్వేచ్ఛ కావాలనే భావన మూలంగా భావకవిత్వం వచ్చింది. భావకవిత్వంలో అనేక పాయలున్నాయి. అది కేవలం ప్రేయసీ ప్రియులకు సంబంధించినది కాదు. ఒక బంధన నుంచి ఒక విముక్తి. గురజాడ దోవన నడిచివచ్చిన వాళ్ళు, దాన్ని విశాలం చేసిన వాళ్ళు అభ్యుదయ కవులు.

స్వతంత్రం తరువాత వచ్చిన అన్ని కవిత్వ ధోరణులలో ఆనాటి కాలాల చారిత్రక పరిస్థితులు, మార్పులు, సంక్షోభాలు, పరివర్తనలు భాగమయ్యాయి. ఏ ధోరణి కవిత్వం అయినా ప్రారంభంలో ఒకానొక స్థలం వద్ద ఒకానొక నిర్దిష్ట ఆదర్శంతో మొదలయినా రానురాను అది బలపడే క్రమంలో స్థలకాలాలు, సామాజిక స్థితులు, రాజకీయాలు అంతర్భాగమై, ఆధునికత అంతర్వాహినిగా అభివృద్ధి చెందాయి. అన్ని భాషల కవిత్వం ఈ స్థితికి లోనయ్యింది. హిందీలో వచ్చిన నయా కవితా ఇత్యాదులు ఉదాహరణ.

ఈ డెబ్బై ఏళ్ళలో భారతీయ సమాజం అనేక మార్పులకు లోనయింది. కల్లోల స్థితులను ఎదుర్కొంది. అటు రాజకీయాలలోనూ ఇటు సమాజంలోనూ విస్తృతి జరిగిందా అంటే, ఏదీ మూసుకోదు. ఓపెన్ అప్ అవుతుంది. అన్ని భాషల బృందాల సాహిత్యాల్లోనూ ఇది ప్రతిఫలించింది.

స్వతంత్రం వచ్చాక మొదటి దశాబ్దాన్ని వదిలేస్తే తర్వాత ఆరు దశాబ్దాలలో భారతీయ సాహిత్యం అపూర్వంగా అనన్యంగా అభివృద్ధి చెందింది. పశ్చిమాన వచ్చిన అన్ని సాహిత్య మార్పులను, శిల్ప రీతుల్ని, కవిత్వ విధానాలను అది అందుకొంది. గర్భీకరించుకొని ముందుకెళ్ళింది. పాతదాన్ని ప్రశ్నించడం, నిలవనీటి సిద్ధాంతాల మీద తిరుగుబాటు వేయడం మొదలయ్యింది.

కొత్త చైతన్యం నుంచి కొత్త ఎరుకనుంచి అనేక ప్రశ్నలు వచ్చాయి. కేంద్రాన్ని బద్దలు కొట్టడం ఒక ఐడియల్ అయింది. మహాకథనాలు నశించాయని ఇక రావని – అనేక ప్రపంచ సాహిత్యాల అధ్య యనం వల్ల సంపర్కం వల్ల ఇక్కడి సమాజాన్ని ఇక్కడ ప్రజల జీవనాన్ని రికార్డు చేయడం జరిగింది. ఏదీ పరిపూర్ణ సిద్ధాంతం కాదు. అందువల్ల అనేక ప్రశ్నలు అనేక సమాధానాలు అనేక వాదాలు అన్ని ప్రాంతాల్లోనూ అన్ని భాషల్లోనూ కొత్త సాహిత్యం రావడానికి దోహదం చేశాయి.



అన్ని భాషా సాహిత్యాలలో నిర్దిష్టత ప్రవేశించింది. ఆ నిర్దిష్టత నుంచి అస్తిత్వాన్ని గురించి ఆలోచనలు, అనేక రకాల అస్తిత్వాల మధ్య అస్తిత్వపు సమస్యను అర్థం చేసుకోవడం, ఆ దిశగా ఆలోచించడం, సాహిత్య సృజన చేయడం అన్ని భాషలలో జరుగుతూ వచ్చింది. కొత్త పరికరాలు, ఒక టెక్నలాజికల్ రెవల్యూషన్ వల్ల చోటు చేసుకున్న కొత్త సంక్షోభ స్థితులు, మానవ సంబంధాలలో శిథిలాలు. రాజకీయాలలో ఒక లంపెనైజేషన్, క్రిమినలైజేషన్, శిథిలమవుతున్న విలువలు, కొత్త సమీకరణలు దుష్ఫలితాలు–అన్నింటినీ స్వాతంత్ర్యానంతర భారతీయ సాహిత్యం అందుకుంది.

అన్ని ప్రాంతాల్లోనూ అన్ని రాష్ట్రాల్లోనూ స్థానిక సమస్యల వివక్షల నేపథ్యంలో ఉనికిలోకి వచ్చిన పోరాటాలు, ఆ వెలుగులో వచ్చిన సాహిత్యం బలమైనది. ఒక స్థానికమైన రంగూ రుచీ కేరక్టర్ దానికబ్బాయి. ఈశాన్య రాష్ట్రాల సాహిత్యం దీనికి ఉదాహరణ. వామపక్ష ఉద్యమాలు సాయుధ పోరాటాలు ఒక ప్రత్యామ్నాయ ఆదర్శ పరిపాలన – రాజ్యంతో భీకర పోరాటం ఇవన్నీ సమీప గతం నుంచి గొప్ప సాహిత్యం రావటానికి దోహదం చేశాయి. అన్ని పోరాటాల నుంచి అన్ని వాదాల నేపథ్యం నుంచి వచ్చిన సృజన నిర్దుష్టమై సాధారణీకరణ చెందుతూ వచ్చింది. ఒక భౌతిక స్థితి నుంచి ఒక ఆంతరిక కల్లోల పరిజ్ఞానంతో గొప్ప సాహిత్యం వస్తున్న దశ ఇది.

వ్యాసకర్త ప్రముఖ కవి, విమర్శకుడు,
కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత
మొబైల్ : 95021 67764

ముఖ్వన్నెల సైకత స్థూపాలు

మైపాడు బీచ్‌లో 1,126 సైకత నిర్మాణాలు



నెల్లూరు మైపాడు సముద్రతీరాన 1,126 జాతీయ జెండా సైకత శిల్పనిర్మాణాలను తయారు చేసిన విద్యార్థులు

ఇందుకూరుపేట: భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గురుకుల విద్యార్థినులు తమ దేశభక్తిని చాటారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని మైపాడు బీచ్‌లో 1,126 సైకత స్థూపాలు నిర్మించి వాటికి జాతీయ జెండా రంగులను అద్దారు. సైకత శిల్పి మంచాల శనత్‌కుమార్ పర్యవేక్షణలో కొత్తకోడూరు, ముత్తుకూరు గురుకులాలకు చెందిన 200 మంది విద్యార్థినులు సోమవారం ఈ కార్యక్రమం చేపట్టారు. లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం కోసం ప్రయత్నిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల జిల్లా కో–ఆర్డినేటర్ టి.హేమలత, కోడూరు, ముత్తుకూరు గురుకులాల ప్రిన్సిపాల్స్ ఎం.మంజులాదేవి, కె.రమాదేవి, ఉపాధ్యాయులు శేషఫణి, డి.బలరామ్‌రెడ్డి, పీవీ కృష్ణారావు, ఎస్తేరమ్మ, హరిప్రసాద్, పాల్గొన్నారు.

వారెవ్వా.. ఆచారీ!

- గసగసాల గింజ బద్దపై ఇండియా పటం
- తలవెంట్రుకలో 15వ వంతు బ్రష్‌తో ఆయిల్ పెయింటింగ్



చిన్నయాచారి



యలమంచిలి రూరల్: అరచేతిపై ఓ గసగసాల గింజ ఉంచుకుంటే స్పష్టంగా కనిపించడమే కష్టం. అలాంటిది గసగసాల గింజ బద్దపై ఏకంగా భారతదేశ చిత్ర పటమే రూపొందించాడు విశాఖ జిల్లా ఏటికొప్పాకకు చెందిన హస్త కళాకారుడు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత, సూక్ష్మ చిత్రాల రూపశిల్పి శ్రీశైలపు చిన్నయాచారి. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వారం రోజులు కష్టపడి గసగసాల బద్దపై భారతదేశ చిత్రపటం వేయడమే కాకుండా, దానికి తలవెంట్రుకలోని పదిహేనో వంతు బ్రష్‌తో ఆయిల్ పెయింటింగ్ కూడా వేసి ఔరా అనిపించాడు. గతంలో 1.5 మిల్లీమీటరు సైజులో గుండుసూదిపై తాజ్‌మహల్, ఒక మిల్లీమీటరు సైజులో 32 పావులతో సహా చదరంగం బోర్డు, అసలు కోడిగుడ్డులో పట్టే మరో 50 పలుచని చెక్కకోడిగుడ్లు, తలవెంట్రుకపై రెండు చిలుకలు, తలవెంట్రుకపైనే కొంగ–రెండు పిల్లలు, బియ్యపు గింజపై శ్రీరామపట్టాభిషేకం, బియ్యపు గింజపై బ్రహ్మజెముడు ముల్లుతో వీణను చిత్రించాడు. ఇప్పటి వరకు తాను రూపొందించిన వాటిలో 0.5 మిల్లీమీటర్ల వ్యాసార్థంలో ఉన్న గసగసాల బద్దపై భారతదేశ పటమే అతి సూక్ష్మమైనదని చిన్నయాచారి వెల్లడించారు.

సుబ్బలక్ష్మికి మాలతీ చందూర్ పురస్కారం

పెదవాల్తేరు (విశాఖ తూర్పు): ప్రముఖ కథ, నవలా రచయిత్రి, చిత్రకారిణి శివరాజు సుబ్బలక్ష్మికి 2017 సంవత్సరానికి మాలతీ చందూర్ పురస్కారాన్ని ప్రదానం చేయనున్నట్లు ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ తెలిపారు. లోక్‌నాయక్ ఫౌండేషన్‌లో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఈ నెల 21న హైదరాబాద్ శ్రీ పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయంలోని ఎన్టీ రామారావు కల్యాణ మండపంలో సుబ్బలక్ష్మికి అవార్డును ప్రదానం చేస్తామన్నారు.

స్వాతంత్ర్య వేడుకలకు సర్వం సిద్ధం

- 71వ జెండా పండగకు ముస్తాబైన తిరుపతి
- తారకరామ స్టేడియంలో ఏర్పాట్లు పూర్తి
- తిరుపతి చేరుకున్న సీఎం



వర్షం కురవడంతో తడిసి ముద్దయిన తిరుపతి ఎస్వీయూ స్టేడియం

సాక్షి ప్రతినిధి, తిరుపతి: స్వాతంత్ర్య దినోత్సవానికి తిరుపతి ముస్తాబైంది. తారక రామ స్టేడియంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. కలెక్టర్ పీఎస్ ప్రద్యుమ్న, కార్పొరేషన్ కమిషనర్ హరికిరణ్, జిల్లా అధికారులు వేడుకల నిర్వహణను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఆరు వేల మందికి పైగా వేడుకలను నేరుగా తిలకించేలా ఏర్పాట్లు చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సోమవారం సాయంత్రమే తిరుపతి చేరుకుని ఏర్పాట్లను పర్యవేక్షించారు. సోమవారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షం ఏర్పాట్లను దెబ్బతీయడంతో అధికార యంత్రాంగం హుటాహుటిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో నిమగ్నమైంది. మంగళవారం ఉదయం 8 గంటలకు సీఎం చంద్రబాబునాయుడు, మంత్రులు, ఐఏఎస్ అధికారులు తారక రామా స్టేడియానికి చేరుకుంటారు. సుమారు 3 వేల మందికి పైగా విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించనున్నారు. తిరుపతి, పశ్చిమగోదావరి, అమరావతి ప్రాంతాలకు చెందిన కళాశాలల విద్యార్థులు 30 నిమిషాల పాటు వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు ఇవ్వనున్నారు. పోలీస్, మాజీ సైనికుల నుంచి గౌరవ వందనం స్వీకరించాక సీఎం చంద్రబాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రసంగించనున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ శాఖలకు చెందిన 12 అభివృద్ధి శకటాలు ప్రదర్శనలో పాల్గొంటున్నాయి. ఇందులో టీటీడీ శకటం ప్రత్యేకంగా సందర్శకులను ఆకట్టుకోనుంది. ఈ సందర్భంగా 2014 నుంచి 2016 మధ్య కాలంలో ప్రభుత్వం వివిధ సందర్భాల్లో ప్రకటించిన శౌర్య పతకాలను పోలీసులకు ప్రదానం చేయనున్నారు. మొత్తం 74 మందికి రాష్ట్రపతి, ఇండియన్ పోలీస్ సేవా పతకాలను ప్రదానం చేయనున్నారు.

నగర మంతా పటిష్ట బందోబస్తు..

స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకుని తిరుపతి నగరంలో పటిష్ట పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. ప్రధాన కూడళ్లు, స్టేడియం ప్రాంగణంలోనూ 30 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. నగరం చుట్టూ 1600 మంది పోలీస్‌లను వలయంగా ఏర్పాటు చేశారు. ఎనిమిది చోట్ల వాహనాల చెక్ పాయింట్లను ఏర్పాటు చేశారు. అనంతపురం రేంజి డీఐజీ ప్రభాకరరావు, తిరుపతి అర్బన్ ఎస్పీ మొహంతి స్వయంగా బందోబస్తును పర్యవేక్షిస్తున్నారు.

అపోలోలో అరుదైన చికిత్స



అపోలో హాస్పిటల్‌లో జరిగిన అరుదైన శస్త్ర చికిత్స గురించి వివరిస్తున్న డాక్టర్ సూర్య ప్రకాశరావు. చిత్రంలో కుడివైపు చివరన రోగి ప్రభాకర్(80)

- ఛాతిపై కత్తిగాటు లేకుండానే గుండెవాల్వ్ రీప్లేస్‌మెంట్
- 80 ఏళ్ల వృద్ధుడికి విజయవంతంగా చికిత్స
- దేశంలోనే ఈ తరహా చికిత్స తొలిదని వైద్యుల వెల్లడి

సాక్షి, హైదరాబాద్: కొంత కాలంగా హృద్రోగ సమస్యతో బాధపడుతున్న 80 ఏళ్ల వృద్ధునికి ఛాతిపై కత్తిగాటు పెట్టకుండా గుండె వాల్వ్‌ను విజయవంతంగా మార్చారు హైదరాబాద్‌లోని హైదర్‌గూడ అపోలో ఆస్పత్రి వైద్యులు. అంతే కాదు చికిత్స తర్వాత రెండో రోజే ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ సూర్యప్రకాశ్‌రావు, డాక్టర్ పీఎస్ఎన్ కపర్ధి, డాక్టర్ శ్రీవాస్తవ్, డాక్టర్ విశ్వనాథ్, డాక్టర్ కాంతిలాల్ షా, డాక్టర్ సత్యజిత్ మహేత్రి, సీటీ సర్జన్ డాక్టర్ వెంకట్‌రెడ్డి, అనెస్తీషియన్ డాక్టర్ శ్యామ్ చికిత్సకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. హైదరాబాద్ గాంధీనగర్‌కు చెందిన ప్రభాకర్ కొంతకాలంగా తీవ్ర హృద్రోగ సమస్యతో బాధపడుతున్నాడు. ఇప్పటికే ఒకసారి బైపాస్ సర్జరీ కూడా జరిగింది. ఇటీవల ఆయనకు శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా మారడంతో హైదర్‌గూడ అపోలో ఆస్పత్రిలో చేర్పించారు.

కార్డియాలజీ విభాగాధిపతి డాక్టర్ సూర్యప్రకాశ్ రావు నేతృత్వంలోని వైద్య బృందం ఆయన్ను పరీక్షించింది. కాల్ స్పిక్‌స్టెనోసిస్ బైకస్పిడ్ అరోటిక్ వాల్వ్(కాల్షియంతో నిండిన బృహద్ధమని గుండె కవాటం గట్టిపడి కుంచించుకు పోవడం)వంటి సమస్యతో బాధపడుతున్నట్లు గుర్తించారు. అప్పటికే ఆయనకు ఒకసారి బైపాస్ సర్జరీ చేయడం, వయసు పైబడటం, కిడ్నీ, ఊపిరితిత్తుల సంబంధిత సమస్యలతో బాధపడుతుండటంతో మళ్లీ సర్జరీ చేయడం ఆయన ఆరోగ్యానికి శ్రేయస్కరం కాదని భావించారు. దీంతో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం 'పర్క్యుటినియస్ టెక్నిక్'(సూదితో తొడ భాగంలో రంధ్రం చేయడం ద్వారా) సాయంతో బాధితుడికి విజయవంతంగా అరోటిక్ వాల్వ్‌ను మార్చారు. తక్కువ కోత, మత్తు మందును ఉపయోగించి చికిత్స చేయడం జరిగిందన్నారు. ఈ తరహా చికిత్స దేశంలోనే తొలిదని కపర్ధి వెల్లడించారు.

'జీఎస్టీ మినహాయించకుంటే 21 నుంచి టూల్‌డౌన్'

బీచ్‌రోడ్డు (విశాఖ తూర్పు): జూన్30కి ముందు వేసిన టెండర్లకు జీఎస్టీ మినహాయిస్తున్నట్లు ఈ నెల 20లోగా కేంద్రం నుంచి ప్రకటన రాకపోతే 21 నుంచి టూల్ డౌన్ చేస్తామని ఇండియన్ రైల్వే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడర్ అసోసియేషన్ హెచ్చరించింది. సోమవారం విశాఖలో జరిగిన అసోసియేషన్ వాల్తేరు డివిజన్ రైల్వే కాంట్రాక్టర్ల సమావేశంలో ఈ తీర్మానంచేశారు. అనంతరం వారు మాట్లా డుతూ జూన్ 30కి ముందు వ్యాట్‌ను దృష్టిలో ఉంచుకొని టెండర్లు వేశామని. ఇప్పుడు జీఎస్టీ వల్ల తాము సుమారు 20% నష్టపోయే అవకాశం ఉందన్నారు.

అవినీతి సొమ్ముతో నంద్యాల ప్రజలనూ

కొనాలనుకుంటున్నారు

సీఎం చంద్రబాబుపై విపక్షనేత జగన్ ధ్వజం

నంద్యాల నుంచి సాక్షి ప్రత్యేక ప్రతినిధి

‘చంద్రబాబు అధికారంలోకి వచ్చాక ఎవరినీ వదల్లేదు. ఇరిగేషన్ ప్రాజెక్టుల నుంచి మద్యం షాపుల దాకా.. మట్టి నుంచి ఇసుక దాకా.. గుడి భూముల నుంచి విశాఖ, రాజధాని భూముల దాకా.. దేనినీ వదిలిపెట్ట లేదు. ఇలా మూడున్నరేళ్ల కాలంలో రూ.లక్షల కోట్లు దోచుకున్నాడు. ఇప్పుడా డబ్బులో కొంత నంద్యాల ఉప ఎన్నిక కోసం ఖర్చు చేయడానికి వస్తున్నాడు. అవినీతి డబ్బుతో ఏదైనా చేయొచ్చనుకుంటున్నాడు. ప్రతిపక్ష పార్టీకి చెందిన ఎమ్మెల్యేలను కొనుగోలు చేసినట్టే.. నంద్యాల ప్రజలనూ కొనుగోలు చేయొచ్చులే అన్న అహంకారం చంద్రబాబులో కనిపిస్తోంది. అందుకే ప్రతి సామాజిక వర్గానికి ఎర వేస్తున్నాడు. బుజ్జగింపులకు దిగుతున్నాడు. మాట వినని నాయకులపై బెదిరింపులకూ వెనకాడటం లేదు. ఎలాగైనా గెలవాలని కుయుక్తులు పన్నుతున్నాడు. ఓటుకు రూ.5 వేలు ఇస్తానంటున్నాడు..’ అని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. నంద్యాల ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా ఆరవ రోజు సోమవారం రోడ్‌షో పద్మావతి నగర్ ఆర్చి నుంచి ప్రారంభమై 15వార్డులోని మార్కెట్ యార్డు, 17వ వార్డులోని ఎస్‌బీఐ కాలనీ, టెక్కె, 16వ వార్డులోని సుద్దులపేట, గిరినాథ్ సెంటర్, గోపాల్‌నగర్, 18వ వార్డులోని విశ్వనగర్, గాయత్రీనగర్, నివర్తినగర్, ఎన్‌జీఓస్ కాలనీ వరకు సాగింది. ఈ సందర్భంగా టెక్కె, గిరినాథ్ సెంటర్ల వద్ద జగన్ ప్రజలనుద్దేశించి మాట్లాడారు. న్యాయానికి, అన్యాయానికి.. ధర్మానికి, అధర్మానికి మధ్య జరుగుతున్న ఈ ఎన్నికలో నంద్యాల ప్రజలు న్యాయం, ధర్మం వైపు నిలిచి వైఎస్సార్‌సీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు. ప్రసంగం ఆయన మాటల్లోనే..

బుజ్జగింపులు.. బెదిరింపులు..

‘‘అధికారం కోసం అన్ని వర్గాల ప్రజలను చంద్రబాబు మోసం చేశాడు. కర్నూలు జిల్లాకు ముఖ్యమంత్రి హోదాలో వచ్చి కర్నూలులో ఎయిర్‌పోర్టు, స్విమ్స్ స్థాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, మైనింగ్ కళాశాల, ఉర్దూ విశ్వవిద్యాలయం, అవుకులో ఇండస్ట్రియల్ హబ్, ఆదోని, ఎమ్మిగనూరులో టెక్స్‌టైల్, అపెరల్ పార్కులు, బెంగళూరు – హైదరాబాద్ పారిశ్రామిక కారిడార్, గుండ్రేవుల ప్రాజెక్టు పూర్తి చేస్తానంటూ ఇలా అనేక హామీలు ఇచ్చాడు. వాటిలో ఒక్కటీ అమలు చేసిన పాపాన పోలేదు. బాబు చేసిన మోసాల పట్ల ప్రజలందరూ రగిలిపోతున్నారు. కాబట్టి ఓట్లు అడిగే ధైర్యం చేయలేక అధికార బలాన్ని ఉపయోగించి ఎన్నికల్లో గెలవాలని కుయుక్తులు పన్నుతున్నాడు. నేతలను బుజ్జగించే యత్నాలు చేస్తున్నాడు. మాట వినని వారిపై బెదిరింపులకూ దిగుతున్నాడు. ఇందులో భాగంగా మూటలు మూటలు డబ్బులతో వస్తున్నాడు. ఈ మూడున్నరేళ్ల కాలంలో విపరీతంగా సంపాదించిన ఆ అవినీతి డబ్బులతో ఓటర్లను కొనుగోలు చేసే కార్యక్రమం చేస్తాడు. ఎమ్మెల్యేలను ఏ విధంగా కొనుగోలు చేశాడో... మళ్లీ ప్రజలను అదేమాదిరిగా కొనుగోలు చేయడానికి యత్నిస్తున్నాడు.

అందుకే ఈ హడావుడి..

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కదాన్నీ అధికారంలో ఉన్న ఈ మూడున్నరేళ్లలో చంద్రబాబు నెరవేర్చలేదు. గెలిచాక ప్రతీ సామాజిక వర్గ ప్రజలను వెన్నుపోటు పొడిచాడు. రాష్ట్రంలో ఎక్కడా అభివృద్ధి చేయలేదు. పేదలకు ఇళ్లు కట్టించామని చెప్పే ధైర్యం లేదు. ఉప ఎన్నిక రాగానే చంద్రబాబుకు ప్రజలు గుర్తొచ్చారు. మళ్లీ అరిగిపోయిన టేప్ రికార్డర్‌ను ఆన్ చేశారు. మళ్లీ అవే వాగ్దానాలు.. అవే మోసాలు వల్లె వేస్తున్నాడు. నంద్యాల ప్రజలను మళ్లీ మోసం చేసే కార్యక్రమం చేస్తున్నాడు. ఉప ఎన్నికలో వైఎస్సార్‌సీపీ పోటీ ఉంది కాబట్టే నంద్యాలకు రూ.కోట్ల నిధులు గుమ్మరిస్తున్నాడు. ప్రజలపై కపట ప్రేమ చూపిస్తున్నాడు. లేకుంటే ఒక్క రూపాయి కూడా విదిల్చేవాడు కాదు. ఒక్క శంకుస్థాపన చేసే వాడు కాదు. వైఎస్సార్‌సీపీ బరిలో నిలిచింది కాబట్టే ఇవాళ నంద్యాలలో టీడీపీ నేతలు హడావుడి చేస్తున్నారు. ముఖ్యమంత్రి, ఆయన కుమారుడుతో సహా కేబినెట్ అంతా ఇవాళ నంద్యాల రోడ్లపై తిరుగుతున్న పరిస్థితి కనిపిస్తోంది. చంద్రబాబు దృష్టిలో అభివృద్ధి అంటే రోడ్ల వెడల్పు పేరుతో భవనాలను కూల్చడమే.

ఒక్క మాటా నిలబెట్టుకోలేదు..

ఇదే చంద్రబాబు ఎన్నికలకు ముందు ఇచ్చిన ఏ వాగ్దానాన్నీ అమలు చేయలేదు. ఇవాళ చంద్రబాబు ఇది చేశానని గొప్పగా చెప్పుకునే కార్యక్రమం ఒక్కటంటే ఒక్కటి లేదు. రైతుల రుణాలన్నీ బేషరతుగా మాఫీ చేస్తానని ఎన్నికల ముందు చెప్పాడు. ఒక్క రుపాయి మాఫీ కాలేదు. ఏటా 15 వేల కోట్ల అపరాధ వడ్డీ కడుతున్నారు. మూడేళ్లుగా రూ.45 వేల కోట్లు అపరాధ వడ్డీ కట్టే పరిస్థితి వచ్చింది. డ్వాక్రా అక్కచెల్లెమ్మల రుణాలన్నీ మాఫీ చేస్తానన్నాడు. ఎన్నికల తర్వాత వెన్నుపోటు పొడిచాడు. వారికి వచ్చే ‘జీరో’ వడ్డీ రుణాన్ని కూడా రాకుండా చేశాడు. బ్యాంకుల్లో ఉన్న బంగారం ఇంటికి రావాలంటే బాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. బ్యాంకుల్లో పెట్టిన బంగారం ఇంటికి రాలేదు. జాబు రావాలంటే బాబు ముఖ్యమంత్రి కావాలని గోడల మీద రాతలు రాయించాడు. హోర్డింగులు పెట్టి వాటికి లైట్లు కూడా పెట్టించాడు. జాబు ఇవ్వకపోతే ఇంటింటికీ రూ.2 వేల నిరుద్యోగ భృతి ఇస్తానన్నాడు. వీటిలో చంద్రబాబు ఏ మాటా నిలబెట్టుకోలేదు.

> చంద్రబాబు రాష్ట్రంలో ప్రతి పేద వాడికి ఇల్లు కట్టిస్తానన్నాడు. కానీ ఒక్క ఇల్లు కట్టించలేదు. ఇప్పుడు నంద్యాలలో అదే హామీని వల్లె వేస్తూ వచ్చాడు. రూ.3 లక్షల విలువజేసే ఇంటిని రూ.6 లక్షలకు అమ్ముతాడట. చదరపు అడుగుకు రూ.1,000 ఖర్చవుతుంటే.. తన బినామీ కాంట్రాక్టర్‌తో చదరపు అడుగుకు రూ.2078 చొప్పున ఒప్పందం చేసుకున్నాడు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరో రూ.1.50 లక్షల చొప్పున సబ్సిడీ ఇస్తే.. మిగిలిన సొమ్ము రూ.3 లక్షలు బ్యాంకుల్లో అప్పుగా ఇచ్చినట్లు రాసుకుంటారట. 20 ఏళ్లు నెలకు రూ.3 వేల చొప్పున పేదవాడు చెల్లించాలట. లంచం తీసుకునేది చంద్రబాబు.. కంతులు కట్టేది పేదవాడా. అభివృద్ధి అంటే ఇదేనా?

పేదల సరుకులకు ఎసరు

దివంగత నేత రాజశేఖరరెడ్డి హయాంలో పేదలకు రేషన్‌షాపులో కిరోసిన్, చక్కెర, గోధుమ పిండి, కంది పప్పు, పామాయిల్ ఇలా.. తొమ్మిది రకాల సరుకులు లభించేవి. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక పేదలకు అందే సంక్షేమ పథకాలకు తూట్లు పొడిచే చర్యలు చేపట్టాడు. ఇందులో భాగంగా పేదలకు రేషన్ దుకాణాల్లో ఇచ్చే సరుకుల్లో ఒక్కొక్కటిగా కోత విధిస్తూ వచ్చి.. నేడు కేవలం బియ్యం తప్ప ఏదీ ఇచ్చే పరిస్థితి లేదు. ఆ బియ్యం కూడా వేలిముద్రలు సరిగా పడటం లేదంటూ సాంకేతిక కారణాలు చూపుతూ పేదలకు దూరం చేస్తున్నాడు.

మీ దీవెనలే నా ఆస్తి..

చంద్రబాబు మాదిరిగా నా దగ్గర డబ్బుల్లేవు. నా దగ్గర ముఖ్యమంత్రి పదవి లేదు. పోలీసుల బలం నా దగ్గర లేదు. చంద్రబాబు మాదిరిగా లేనిది ఉన్నట్టుగా.. ఉన్నది లేనట్టుగా చూపించే టీవీ చానళ్లు నా దగ్గర లేవు.. అలా రాసే పేపర్లూ నా దగ్గర లేవు. చంద్రబాబు మాదిరిగా నా దగ్గర దుర్బుద్ధి లేదు. అధికారం కోసం ఎంతకైనా దిగజారిపోయే మనస్తత్వం అంతకన్నా లేదు. ఆ ప్రియతమ దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి ఇచ్చిన ఇంత పెద్ద కుటుంబమే నాకున్న ఆస్తి. నాన్న గారు చేసిన ఆ సంక్షేమ పథకాలు ఇంకా మీ గుండెల్లో బతికే ఉండటమే నాకున్న ఆస్తి. జగన్ అబద్ధం ఆడడు.. జగన్ మోసం చేయడు.. జగన్ మాట ఇస్తే తప్పడు.. జగన్ ఏదైనా చెబితే చేస్తాడు.. అన్న విశ్వసనీయతే నాకున్న ఆస్తి. విలువలతో కూడిన రాజకీయాలు చేయడమే నా ఆస్తి. నవరత్నాలతో జగన్ కూడా ప్రతీ పేదవాడి ఇంట్లో వెలుగులు నింపుతాడు వాళ్ల నాన్న మాదిరిగానే అన్న ప్రజల నమ్మకమే నాకున్న ఆస్తి. దేవుడి దయ, మీ దీవెనలే నాకున్న ఆస్తి’’ అని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రియతమ నేత వైఎస్ రాజశేఖరరెడ్డి బతికి ఉన్న రోజుల్లో బుడగ జంగాల ప్రజలు ఎస్సీల జాబితాలోనే ఉన్నారని, ఆ తర్వాత వారి ఫైల్‌పై సంతకం పెట్టే తీరిక చంద్రబాబుకు లేకుండా పోయిందన్నారు. వారి సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తానని, అన్ని రకాలుగా వారికి తోడుగా ఉంటానని జగన్ చెప్పారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మూడు నెలల్లోగా వారికి న్యాయం చేస్తానన్నారు.



సోమవారం నంద్యాలలో రోడ్ షో సందర్భంగా చేతులు ఊపుతున్న విద్యార్థులకు అభివాదం చేస్తున్న ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



నంద్యాలలో కిక్కిరిసిన ఓ భవనం పైనుంచి ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఉత్సాహంగా సెల్‌ఫోన్లలో ఫొటోలు తీస్తున్న విద్యార్థులు

మోసగాళ్లకు బుద్ధి చెప్పాలి..

‘‘అధికారం కోసం ఎవరినైనా వంచించే మోసగాడు చంద్రబాబు. తెలంగాణ ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తూ ఆడియో, వీడియోలో అడ్డంగా దొరికిపోయిన చంద్రబాబు.. ఆ కేసు నుంచి బయట పడటానికి కేంద్రానికి, ప్రధాన మంత్రి మోదీకి సాష్టాంగపడ్డాడు. ప్రత్యేక హోదా ఐదేళ్లు కాదు.. పదిహేనేళ్లు కావాలన్న బాబు.. ఓటుకు నోటు కేసు కోసం హోదాను తాకట్టు పెట్టి ప్రజలను మోసం చేశాడు. రైతులు, విద్యార్థులను దారుణంగా వంచించాడు. డ్వాక్రా అక్క చెల్లెమ్మలను ఏడిపించాడు. అందుకే రాష్ట్రంలో మూడేళ్లుగా వర్షాలు కురవడం లేదు. ఇప్పుడు నంద్యాల ఉప ఎన్నిక సందర్భంగా మళ్లీ ప్రజలను మోసం చేయడానికి వస్తున్నాడు. న్యాయానికి అన్యాయానికి మధ్య జరుగుతున్న ఈ ధర్మ యుద్ధంలో మోసగాళ్లకు నంద్యాల ప్రజలు బుద్ధి చెప్పాలి. న్యాయం, ధర్మం వైపు నిలిచి వైఎస్సార్‌సీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డిని గెలిపించాలి. ఓటు వేసే ముందు చంద్రబాబు నైజాన్ని, మూడున్నరేళ్లలో ఆయన చెప్పిందేమిటి.. చేసిందేమిటన్నది పరిగణనలోకి తీసుకోవాలి. రాజకీయ నాయకులు మోసం చేస్తే చూస్తూ ఊరుకోబోమన్న సంకేతం ఇవ్వాలి. అప్పుడే రాజకీయాల్లో మార్పు వస్తుంది.



నంద్యాల రోడ్‌షోలో పార్టీ గుర్తు ఫ్యాన్‌ను చూపుతున్న వైఎస్ జగన్. చిత్రంలో పార్టీ అభ్యర్థి శిల్పామోహన్‌రెడ్డి

> చంద్రబాబు మీ చేతిలో రూ.5 వేలు పెట్టి.. ఆ తర్వాత జేబులో నుంచి దేవుడి పటం తీసి చేతిలో పెట్టి.. ప్రమాణం చేయించుకుని మరీ డబ్బులు ఇచ్చే కార్యక్రమం చేస్తాడు. మీ అందరికీ నేను ఒక్కటే చెబుతున్నా. ఏ దేవుడు కూడా పాపానికి ఓటు వేయమని చెప్పలేదు. పాపానికి ఓటెయ్యండి అని చెప్పేది దెయ్యాలు మాత్రమే. రాబోయే రోజుల్లో ఆ దెయ్యాలు మీ ఇంటికి వస్తాయి. దెయ్యాలతో గొడవ పడాల్సిన అవసరం లేదు. మనసులో దేవుడిని తలచుకోండి. ధర్మంవైపే మేముంటామని అనుకుని లౌక్యంగా వీరికి బుద్ధి చెప్పండి.

అల్లాహ్‌సే దువా కరోమా... సబ్ అచ్ఛా హోజాతా

- ఓ ముస్లిం విద్యార్థినికి ధైర్యం చెప్పిన జగన్
- జననేతకు అడుగడుగునా ఘన స్వాగతం
- బుడగజంగాల సమస్య పరిష్కరిస్తామని హామీ



వైఎస్ జగన్‌కు రాఖీ కడుతున్న ముస్లిం యువతి

నంద్యాల నుంచి సాక్షి ప్రత్యేక ప్రతినిధి

‘‘అల్లాహ్‌సే దువా కరోమా.. సబ్ అచ్ఛా హోజాతా... ఇన్షా అల్లాహ్.. ఆప్‌కే పూరే తక్లీఫా.. దూర్ హో జాతే’’ (ఆ దేవుడిని ప్రార్థించమ్మా.. అంతా మంచే జరుగుతుంది.. ఆయన దయదలిస్తే మీ ఇబ్బందులన్నీ తొలగిపోతాయి) అని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తనను కలిసిన ఓ ముస్లిం విద్యార్థినికి ధైర్యం చెప్పారు. నంద్యాల ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా సోమవారం జగన్.. రోడ్‌షో నిర్వహిస్తూ పలు ప్రాంతాల్లో కాలినడకన కూడా వెళ్లారు. ఇదే సమయంలో ఎస్‌బీఐ కాలనీలో తన కోసం పెద్ద సంఖ్యలో ఎదురు చూస్తున్న మహిళల వద్దకు వెళ్లారు. గుంపులో నుంచి ఓ ముస్లిం యువతి రాఖీతో ముందుకు వచ్చి జగన్‌ను పలుకరించింది. ఆమెతో రాఖీ కట్టించుకున్నాక, ఆమెతో మాట కలుపుతూ ఏమ్మా... ఎలా ఉన్నారు... అని ప్రశ్నించారు. ఆమె తన సర్టిఫికెట్లను చూపిస్తూ... ‘అన్నా.. నేను బీఎస్సీ, బీఈడీ పూర్తి చేసి రెండేళ్లయింది. ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్నా. డీఎస్సీ నిర్వహిస్తే రాద్దామని అనుకుంటూంటే ఇంత వరకూ అవకాశం రాలేదు’ అని ఉర్దూలో తన ఆవేదనను వ్యక్తం చేసింది. జగన్ ఆమె ఆవేదనలో పాలు పంచుకుంటూ ‘దువా కరోమా... సబ్ అచ్ఛా హోజాతా.. అచ్ఛే దిన్ జరూర్ ఆతే...’ (దేవుణ్ని ప్రార్థించమ్మా... మనకు మంచి రోజులు తప్పక వస్తాయి’ అని సముదాయించారు. బుడగ జంగం రాష్ట్ర అధ్యక్షుడు యలమర్తి మధు.. జగన్‌ను రోడ్‌షోలో కలుసుకుని తమను ఎస్సీల జాబితాలో చేరుస్తామని చంద్రబాబునాయుడు ఎన్నికలప్పుడు హామీ ఇచ్చి ఆ తర్వాత పట్టించుకోలేదన్నారు. అందుకు జగన్ స్పందిస్తూ చంద్రబాబు ఎప్పుడైనా మాట నిలబెట్టుకున్నాడా? అని ప్రశ్నిస్తూ.. తాము అధికారంలోకి రాగానే సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

అన్నా.. మా ఇంట్లోకి రండి

జగన్‌ను దారి పొడవునా కొందరు అభిమానులు ఆప్యాయంగా తమ ఇంట్లోకి రావాల్సిందిగా ఆహ్వానించారు. రోడ్ షో ప్రారంభిస్తున్నపుడే పి.దస్తగిరిరెడ్డి అనే ఓ విద్యా సంస్థ అధినేత కుటుంబ సభ్యులతో బయట నిల్చొని చిన్న పిల్లల ద్వారా తమ ఇంట్లోకి రావాల్సిందిగా జగన్‌ను ఆహ్వానించారు. జగన్ చిన్న పిల్లలను ఆప్యాయంగా దగ్గరకు తీసుకుని వెనుదిరుగుతుండగా దస్తగిరిరెడ్డి సతీమణి వచ్చి ‘అన్నా... మా ఇంట్లోకి రండన్నా... అలా ఒక్క అడుగు పెట్టి వెళ్లన్నా...’ అని పిలిచారు. లేదమ్మా సమయం లేదని చెప్పగా, ఆమె బతిమాలడంతో ఇంటి లోపలికి వెళ్లి కొద్ది సేపు మాట్లాడి వెనుదిరిగారు. మరో చోట వెంకట్రామిరెడ్డి అనే వ్యక్తి ఇంటి వద్ద కూడా ఇదే పరిస్థితి ఎదురైంది. ఇంటి గడప వరకూ వస్తానమ్మా అంటూ జగన్ కిందకు దిగారు. వెంటనే ఆయన సతీమణి బయటకు వచ్చి లేదన్నా ఇంట్లోకి రావాల్సిందేనని పట్టుపట్టడంతో కాదనలేక లోపలికి వెళ్లి కుటుంబ సభ్యులతో ఫొటో దిగి వెనుదిరిగారు. బలిజ సంఘం నేత రంగయ్య ఇంటి వద్ద కూడా ఇలాంటి అనుభవమే ఎదురైంది. మా ఇంట్లో అడుగు పెట్టన్నా అంటూ వారు కోరడంతో కాదనలేక లోనికి వెళ్లి కుశల ప్రశ్నలు వేసి వచ్చారు. జగన్ రోడ్‌షోలో దారి పొడవునా మహిళలు, యువకులు కదం తొక్కారు. ‘జగనన్నా... జగనన్నా... ఇటు చూడు...’ అంటూ కేకలు వేశారు. ఉదయం 10.15 గంటలకు ప్రారంభమైన రోడ్‌షో రాత్రి సుమారు 9 గంటల వరకూ ఏకబిగిన 11 గంటల పాటు సాగింది.

ఆశలన్నీ అల్పపీడనంపైనే

సాక్షి, అమరావతి/విశాఖపట్నం: రాష్ట్రంలో వర్షాలపై పెట్టుకున్న ఆశలన్నీ బంగాళాఖాతంలో ఏర్పడనున్న అల్పపీడనంపైనే ఆధారపడి ఉన్నాయి. దాదాపు 20 రోజులుగా నైరుతి రుతుపవన ద్రోణి హిమాలయాల వద్దనే ఉండిపోయింది. దీంతో ఉత్తర, పశ్చిమ భారతదేశమంతటా తూర్పు గాలులకు బదులు పశ్చిమ, నైరుతి గాలులే వీస్తున్నాయి. బంగాళాఖాతంలో అల్పపీడనాలు, వాయుగుండాలు ఏర్పడితేనే నైరుతి రుతుపవనాలు బలపడి రాష్ట్రంలో మూడు, నాలుగు రోజుల ఏకధాటిగా వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం డైరెక్టర్ వైకే రెడ్డి, రిటైర్డు వాతావరణ అధికారి రాళ్లపల్లి మురళీకృష్ణ ‘సాక్షి’కి తెలిపారు. ప్రస్తుతం పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడిందని, ఇది బలపడి అల్పపీడనంగా మారితే రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని తెలిపారు.

నేడు, రేపు అక్కడక్కడ భారీ వర్షాలు

నైరుతి రుతుపవనాలు, ఉపరితల ఆవర్తనాల ప్రభావంతో మంగళ, బుధవారాల్లో రాష్ట్రంలో పలుచోట్ల తేలికపాటి నుంచి ఓ మోస్తరు, అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం వెల్లడించింది. గడచిన 24 గంటల్లో వరరామచంద్రపురంలో 11 సెంటీమీటర్లు, భీమడోలు 8, తిరువూరు 7, వేలేరుపాడు, తుని, మెంటాడ, కైకలూరు 6, చీపురుపల్లి, చింతూరు, పలాసలో 5, తణుకులో 4 సెం.మీల చొప్పున వర్షపాతం నమోదైంది.

విశాఖ భూముల ట్యాంపరింగ్ నిందితుడి అరెస్ట్

- డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ గణేష్ అరెస్టు
- రూ.3,928.50 కోట్ల విలువైన 393.35 ఎకరాల ప్రభుత్వ రికార్డులు ట్యాంపరింగ్



గణేష్

సాక్షి, విశాఖపట్నం: విశాఖ భూ రికార్డుల ట్యాంపరింగ్ కేసులో కీలక నిందితుడిని సిట్ అరెస్ట్ చేసింది. సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ విభాగంలో విజయనగరం జిల్లాలో డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్‌గా పనిచేస్తున్న జి.ఎల్.గణేశ్వరరావు (గణేష్)ను పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. నిందితునితో పాటు అతని వద్ద స్వాధీనం చేసుకున్న వందల కోట్ల విలువైన రికార్డులను, ఫోర్జరీ డాక్యుమెంట్లను నగర పోలీస్ కమిషనర్ టి.యోగానంద్ మీడియా ముందు ప్రదర్శించారు. సీపీ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... విశాఖ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ కార్యాలయంలో ఇన్‌స్పెక్టర్‌గా పని చేసిన సమయంలో గణేష్ ఈ భూబాగోతానికి తెరతీశాడు. పరదేశిపాలెం, మధురవాడ ప్రాంతాల్లో ప్రభుత్వ భూములను గుర్తించి వాటికి ఫోర్జరీ డాక్యుమెంట్లు సృష్టించి కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువుల పేరిట రిజిస్ట్రేషన్లు చేయించేందుకు ప్రయత్నించేవాడు. ఆ భూములన్నీ ప్రభుత్వ భూముల జాబితా (22ఏ)లో ఉన్నాయని సంబంధిత సబ్‌రిజిస్ట్రార్లు తిరస్కరించడంతో హైకోర్టులో రిట్ వేసి కోర్టు ఆర్డర్లు తెచ్చుకొని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించేవాడు. ఇలా పరదేశిపాలెం ప్రాంతంలో రూ.550 కోట్ల విలువైన 55.35 ఎకరాల ప్రభుత్వ భూములను రికార్డ్స్ ఆఫ్ రైట్స్ యాక్టు కింద 12 మంది పేరిట అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేయించగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారిలో ఐదుగురిని గుర్తించారు. అదే ప్రాంతానికి చెందిన మరో 18 ఎకరాల ప్రభుత్వ భూములను 55 మంది పేరిట అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించగా, వీరిలో 12 మందిని గుర్తించారు. ఇక మధురవాడ, కొమ్మాది ప్రాంతాల్లో 323 ఎకరాలను 38 మంది పేరిట ఇదే రీతిలో రిజిస్ట్రేషన్ చేయించగా వీరిలో 20 మందిని గుర్తించారు. గణేష్ తప్పుడు డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్ చేయించిన భూముల విలువ రూ.3,928.50 కోట్లకు పైగా ఉంటుందని లెక్కతేల్చారు. ఇదంతా 2016లో రూరల్ తహసీల్దార్ ఎం.శంకర్రావు హయాంలోనే జరిగిందని నిర్ధారణకు వచ్చారు. తహసీల్దార్ శంకర్రావుకు గణేష్ రూ.కోటి విలువైన త్రీ బెడ్ రూమ్ హౌస్‌తో పాటు షిఫ్ట్ కారు బహుమతిగా ఇచ్చినట్టు సీపీ తెలిపారు.

భారీగా రికార్డులు స్వాధీనం...


గణేష్ డ్రైవర్ శ్రీనివాసరావు ఇంట్లో భారీగా రికార్డులు, డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నారు. 145 పట్టాదారు పాస్ పుస్తకాలు (90 ఖాళీగా ఉండగా, 55 వివిధ ఆసాముల పేరిట ఉన్నాయి), 40 టైటిల్ డీడ్స్, 27 మంది ప్రైవేటు వ్యక్తులతో ఉన్న 1బీ–రిజిస్టర్, విజయనగరం మాన్సాస్‌కు చెందిన ట్రస్టీ డీడ్–1931, సెటిల్‌మెంట్ ఫసలీ రిజిస్టర్, డి.ఫాం పట్టాలు, సర్వే అండ్ సెటిల్‌మెంట్ రిజిస్ట్రార్, 59 మంది ఖాళీ మహారాజా పట్టాలు, 98 నైన్ డీ నమూనా పట్టాలు, 30 ఖాళీ హౌస్ ఎలాట్‌మెంట్ పట్టాలు, విశాఖ జిల్లాలో పనిచేసిన 50 మంది తహసీల్దార్ల ఒరిజనల్ సంతకాలతో కూడిన ఆల్బమ్, 200 మంది ప్రైవేటు వ్యక్తులకు చెందిన పాస్‌పోర్టు ఫొటోలతో ఆల్బమ్ స్వాధీనం చేసుకున్నామని సీపీ వివరించారు. గణేష్‌ను హైదరాబాద్‌లో అరెస్ట్ చేసి విశాఖకు తీసుకొచ్చామని, ఏసీబీ స్పెషల్ కోర్టులో ప్రవేశపెడుతున్నట్టు సీపీ తెలిపారు. అక్రమంగా ప్రభుత్వ భూములు రిజిస్ట్రేషన్ చేయించుకున్న 38 మందిని త్వరలోనే పట్టుకుంటామని చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

జలసిరికి హారతి

71 వ స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తితో....ప్రజా శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని రాష్ట్రప్రభుత్వం ఏడాదిలోగా 28 ప్రాజెక్టుల ప్రయోజనాలను రైతుకు అందించాలనే లక్ష్యంతో ముందుకు వెళుతోంది.

28 ప్రాజెక్టులు



పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం 1
ఈ పథకం ద్వారా గోదావరి-ఏలేరు నదుల అనుసంధానం గావించి, 30 టీఎంసీల గోదావరి నీటిని రెండు దశల్లో ఎత్తిపోయుటమే లక్ష్యంగా ఉద్దేశించబడింది. ఏలేరు రిజర్వాయర్, పిఠాపురం బ్రాంచి కెనాల్ క్రింద 2.15 లక్షల ఎకరాలకు సాగునీరు. విశాఖపట్నానికి త్రాగు & పరిశ్రమలకు నీరు.

పోగొండ రిజర్వాయర్ 2
పాపికొండల మధ్యనున్న బైనేరుపై ఏర్పాటుచేసిన బండకట్టు ఆనికట్టుకు ఎగువన పోగొండ రిజర్వాయర్ ఏర్పాటుచేసి, పశ్చిమగోదావరి జిల్లాలో 3,652 ఎకరాలకు సాగునీరు.

ఎర్రకాలువ ఆధునికీకరణ 3
పశ్చిమ గోదావరి జిల్లాలోని ఎర్రకాలువ పథకం ఆధునికీకరణ. వలన 6 మండలాల్లో 34,364 ఎకరాల ఆయకట్టుకు వరదముంపు నుంచి రక్షణ.

4 అడవిపల్లి రిజర్వాయర్
హంద్రి-నీవా పథకం ఫేజ్-2లో భాగమైన అడవిపల్లి రిజర్వాయర్ నిర్మాణం ద్వారా చిత్తూరు జిల్లాలోని వాయల్పాడు, పీలేరు, పుంగనూరు నియోజకవర్గాల్లోని 60 వేల ఎకరాలకు సాగునీరు.

5 మారాల రిజర్వాయర్
హంద్రి-నీవా ప్రధాన కాలువ ఆధారంగా మారాల రిజర్వాయర్ నిర్మాణం. తద్వారా అనంతపురం జిల్లాలో 18 వేల ఎకరాలకు సాగునీరు.

6 చెర్లోపల్లి రిజర్వాయర్
హంద్రి-నీవా ప్రధాన కాలువ ఆధారంగా చెర్లోపల్లి రిజర్వాయర్ నిర్మాణం. తద్వారా అనంతపురం జిల్లాలో 5,500 ఎకరాలకు సాగునీరు.

7 మడకశిర బ్రాంచి కెనాల్
హంద్రి-నీవా ప్రధానకాలువ నుండి మడకశిర బ్రాంచి కెనాల్ త్రవ్వి అనంతపురం జిల్లాలో హిందూపురం, మడకశిర ప్రాంతాల్లోని 264 చెరువులకు నీరందించి, ఆ చెరువుల క్రింద వున్న ఆయకట్టుకు సాగునీరు అందించటం.

కండలేరు ఎత్తిపోతల పథకం 8
కండలేరు రిజర్వాయర్‌పై లిఫ్ట్ ఏర్పాటు, నెల్లూరుజిల్లాలోని పొదలకూరు, చేజెర్ల, వెంకటాచలం మండలాల్లోని 20,700 ఎకరాలకు సాగునీరు.

నెల్లూరు బ్యారేజి 9
నెల్లూరు జిల్లాలో పెన్నా డెల్టా కాలువ వ్యవస్థ క్రింద వున్న లక్ష ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ.

సంగం బ్యారేజి 10
నెల్లూరు జిల్లాలో పెన్నా డెల్టా కాలువ వ్యవస్థ క్రింద వున్న 2,59,387 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ.

గండికోట రిజర్వాయర్ 11
కడప, చిత్తూరు జిల్లాల్లో సాగు, త్రాగునీరు అందించటానికి గండికోట రిజర్వాయర్‌లో 26.08 టీఎంసీలు నిల్వచేయడానికి రూ.479.36 కోట్లతో పునరావాస పనులు.

గండికోట సిబిఆర్ లిఫ్టులు 12
గండికోట రిజర్వాయర్ నుంచి 5 దశల లిఫ్టుల ద్వారా చిత్రావతి రిజర్వాయర్‌కు 8.3 టీఎంసీల సాగునీరు. తద్వారా అనంతపురం జిల్లాకు లబ్ధి.

రాష్ట్ర రహదారి నెం.31 13
గండికోట రిజర్వాయర్ ముంపుకు గురైన రాష్ట్ర రహదారికి ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసి రిజర్వాయర్‌లో గరిష్ఠంగా 26.85 టీఎంసీలు నిల్వచేయడం.

సిద్దాపురం ఎత్తిపోతల పథకం 14
వెలిగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి 2 టీఎంసీలు వినియోగించు కుని, ఆత్మకూరు, పాములపాడు మండలాల్లోని 21,300 ఎకరాలకు సాగునీరు.

వంశధార ప్రాజెక్టు 28
వంశధార నదిపై ఒక సైడ్‌వియర్ నిర్మించి, 33.70 కి.మీ. వరద కాలువ ద్వారా సింగిడి, పారాపురం రిజర్వాయర్లను నింపి, 19.05 టీఎంసీలు హిరమండలం రిజర్వాయర్‌కు అందించి, 45 వేల ఎకరాల నూతన ఆయకట్టు, కుడికాలువ కింద 62,280 ఎకరాలకు సాగునీరు. ఎడమ కాలువ క్రింద 1.48 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ.

వంశధార-నాగావళి అనుసంధానం 27
హిరమండలం రిజర్వాయర్ నుండి హైలెవల్ కెనాల్ ద్వారా వంశధార-నాగావళి నదులను అనుసంధానించి, 5 వేల ఎకరాల నూతన ఆయకట్టు, 37 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణతో శ్రీకాకుళం జిల్లాలో 4 మండలాలకు లబ్ధి.

చినసాన ఎత్తిపోతల పథకం 26
శ్రీకాకుళం జిల్లాలో వంశధార ప్రాజెక్టు ఎడమకాలువపై లిఫ్ట్ పెట్టి, 2,200 ఎకరాలకు సాగునీరు అందించేందుకు చేపట్టబడిన పథకం. దీనివల్ల 9 మండలాలకు లబ్ధి.

25 శారదా నదిపై ఆనకట్ట
విశాఖపట్నం జిల్లాలో కశింకోట గ్రామం వద్ద ప్రాజెక్టు నిర్మాణం. 3,480 ఎకరాలకు సాగునీరు. దీనివలన కశింకోట, యలమంచిలి మండలాలలో 12 గ్రామాలకు లబ్ధి.

పులిచింతల ప్రాజెక్టు 24
పులిచింతల జలాశయంలో పూర్తిస్థాయిలో 45.77 టీఎంసీలు నిల్వచేసి కృష్ణాడెల్టాలోని 13.08 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ.

పెదపాలెం ఎత్తిపోతల పథకం 23
గుంటూరుజిల్లా అచ్చంపేటవద్ద కృష్ణానదిపై లిఫ్ట్ పెట్టి, చిగురుపాడు, చామర్రు, పెదపాలెం గ్రామాల్లోని 1,830 ఎకరాలకు సాగునీరు.

కొండవీటివాగు పంపింగ్ స్కీమ్ 22
కొండవీటి వాగు నుండి 5 వేల క్యూసెక్కుల వరదనీటిని ప్రకాశం బ్యారేజికి ఎత్తిపోస్తూ ప్రజా రాజధాని అమరావతికి వరద ముంపు లేకుండా చేయడం.

21 గుండ్లకమ్మ రిజర్వాయర్
ప్రకాశం జిల్లాలో 80,060 ఎకరాలకు సాగునీరు మరియు ఒంగోలు పట్టణంతో పాటు ఇతర గ్రామాలకు త్రాగునీరు.

20 కొరిశపాడు ఎత్తిపోతల పథకం
గుండ్లకమ్మ రిజర్వాయర్‌పైన లిఫ్ట్ పెట్టి సూక్ష్మ సేద్య పద్ధతుల్లో ప్రకాశం జిల్లాలో కొరిశపాడు, నాగులుప్పలపాడు మండలాల్లోని 20 వేల ఎకరాలకు సాగునీరు.

కుప్పం బ్రాంచి కెనాల్ 19
హంద్రి-నీవాలో భాగమైన కుప్పం బ్రాంచి కెనాల్ ద్వారా కుప్పం, పలమనేరు నియోజకవర్గాల్లో 4 లక్షల జనాభాకు త్రాగునీరు, 110 చెరువుల క్రింద 6,300 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ

18 ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం
శ్రీశైలం రిజర్వాయర్ 787 అడుగుల నుండి నీటిని ఎత్తిపోసి హంద్రి-నీవా పథకానికి నీటినందించటం.

17 గోరుకల్లు రిజర్వాయర్
12 టీఎంసీల సామర్థ్యం గల ఈ రిజర్వాయర్‌లో ఖరీఫ్ సీజన్‌లో 9 టీఎంసీలు నిల్వచేసి గాలేరు-నగరి సుజల స్రవంతి పథకానికి, శ్రీశైలం కుడిగట్టు కాలువ పథకానికి సాగునీరు సరఫరా.

16 అవుకు టన్నెల్
ఈ ఖరీఫ్ సీజన్‌లో 5 వేల క్యూసెక్కుల నీటిని అవుకు బైపాస్ టన్నెల్ ద్వారా కడపజిల్లాలోని గండికోట రిజర్వాయర్‌కు అందించుట.

15 పులికనుమ & పులికుర్తి ఎల్ఐఎస్
పులికనుమ & పులికుర్తి ఎత్తిపోతల పథకాల ద్వారా కర్నూలు జిల్లాలోని 36,200 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ.

జలవనరుల శాఖ

జారీచేసినవారు: కమీషనర్, సమాచార పౌరసంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము.

కిలిమంజారోపై ఇద్దరు ఏపీ విద్యార్థులు

- ఆఫ్రికాలోకెల్లా అత్యంత ఎత్తయిన శిఖరం కిలిమంజారో అధిరోహణ
- బృందంలో మరో ఏడుగురు తెలంగాణ విద్యార్థులూ..



కిలిమంజారోపై 100 అడుగుల జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న విద్యార్థి బృందం

సాక్షి, హైదరాబాద్: ఆఫ్రికాలోకెల్లా అత్యంత ఎత్తయిన కిలిమంజారో పర్వత శిఖరాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు విద్యార్థులు సోమవారం అధిరోహించారు. శిఖరాగ్రాన వంద అడుగుల జాతీయ పతాకాన్ని ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కిలిమంజారోను అధిరోహించిన ఈ బృందంలో తెలంగాణకు చెందిన ఏడుగురు విద్యార్థులు ఉన్నారు. మొత్తం 15 మందితో కూడిన భారత బృందం ఈ నెల 10న పర్వతారోహణకు శ్రీకారం చుట్టింది. పర్వతారోహకుడు శేఖర్‌బాబు నేతృత్వంలో సోమవారం సాయంత్రానికల్లా 5,895 మీటర్లు ఎక్కి శిఖరాగ్రాన్ని చేరి విజయపతాక ఎగురవేసింది. బృందంలో తమిళనాడు నుంచి నలుగురు, పశ్చిమ బంగ, మహారాష్ట్రల నుంచి ఒక్కొక్కరు ఉన్నారు. ఏపీ నుంచి సత్యారావు(డిగ్రీ విద్యార్థి, బంగారుపాళెం, విశాఖపట్నం), రఘునీథ్ (మౌంటెనీరింగ్ గైడ్, తాడేపల్లి, గుంటూరు) ఈ ఘనతను సాధించారు. తెలంగాణ విద్యార్థుల బృందంలో వనపర్తి సాంఘిక సంక్షేమ పాఠశాలలో చదువుతున్న సబావత్ సునీత అనే విద్యార్థినితోపాటు నాయిని మల్లేశ్(ఆసిఫాబాద్ గిరిజన ఆశ్రమ పాఠశాల), ఆనంద్‌కుమార్, శ్రీకుమార్, అరుణ్‌కుమార్ (నల్లగొండ), చరణ్‌రాజ్ (కింగ్ కోఠీ బీసీ సంక్షేమ హాస్టల్ డిగ్రీ విద్యార్థి), రాఘవేంద్ర (మహబూబ్‌నగర్) ఉన్నారు.

రీజినల్ హబ్‌గా తిరుపతి

ముఖ్యమంత్రి చంద్రబాబు

తిరుపతి: తిరుపతిని రీజినల్ హబ్‌గా అభివృద్ధి చేయనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ఆయన తిరుపతి పర్యటనలో భాగంగా మొదటిరోజు పలు నూతన భవనాలను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్రంలో తిరుపతి, వైజాగ్, రాజధాని ప్రాంతాన్ని ప్రాంతీయ హబ్‌లుగా తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు. అందులో భాగంగానే తిరుపతిలో అవినీతి నిరోధకశాఖ ఇంటలిజెన్స్, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్సుమెంట్ ప్రాంతీయ కార్యాలయాలను ప్రారంభించినట్లు తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని అరికట్టేందుకు తీసుకొచ్చిన 1100 కాల్ సెంటర్‌ను అవినీతి నిరోధకశాఖ పరిధిలోకి తీసుకురానున్నట్లు చెప్పారు. అంతకుముందు సబ్‌కలెక్టర్ కార్యాలయం వెనుక నిర్మించిన ఇంటలిజెన్స్ కార్యాలయాన్ని , విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్సుమెంట్ రీజనల్ కార్యాలయాలను సీఎం ప్రారంభించారు. గత ప్రభుత్వ ఐదేళ్ళ పాలనలో 48లక్షల ఇళ్ళు మంజూరైతే అందులో 15 లక్షల ఇళ్ళు ఎక్కడా కన్పించడంలేదని జిల్లా ఇన్‌చార్జ్‌మంత్రి కె. అచ్చెన్నాయుడు విమర్శించారు. ఈ సందర్భంగా ఎంపీ శివప్రసాద్, తిరుపతి ఎమ్మెల్యే సుగుణమ్మ, తుడా ఛైర్మన్ నరసింహాయాదవ్, మాజీ మంత్రి గల్లా అరుణకుమారి మాట్లాడారు. కార్యక్రమంలో జెడ్పీఛైర్మన్ గీర్వాణి, ఎమ్మెల్యేలు సత్యప్రభ, శంకర్, మాజీ మంత్రి గోపాలకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, కలెక్టర్ ప్రద్యుమ్న, నగర పాలక సంస్థ కమిషనర్ సీహెచ్ హరికిరణ్‌లు పాల్గొన్నారు.

కమిషనర్ వివాదస్పద వ్యాఖ్యలు: కమ్యూనిటీ గృహ ప్రవేశ సభాకార్యక్రమంలో తిరుపతి నగర పాలక సంస్థ కమిషనర్ సీహెచ్ హరికిరణ్ వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. పాత ప్రభుత్వ పాపాలు ఇక్కడితో కడిగేసి, ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చే పెద్ద ఇళ్ళ నిర్మాణాలు చేపట్టనున్నట్లు ఆయన వ్యాఖ్యానించారు. ప్రస్తుతం నిర్మాణాలు పూర్తిచేసుకుని అవిలాల ప్రాంతంలో కేటాయించిన ఇళ్ళు చిన్నవిగా ఉన్నాయని విమర్శించారు. కమిషనర్ వ్యాఖ్యలపై ప్రభుత్వ ఉద్యోగులతోపాటు అక్కడున్న వారంతా అవాక్కయ్యారు.

వైఎస్సార్‌సీపీ నాయకుడిపై హత్యాయత్నం

- నంద్యాలలో ఓటమి భయంతో టీడీపీ బరితెగింపు
- న్యాయవాది సుబ్బరాయుడికి బెదిరింపులు, దాడి
- ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడు
- పరామర్శించిన శిల్పా చక్రపాణిరెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డి



టీడీపీ నాయకుల చేతిలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సుబ్బరాయుడు



బాధితుణ్ని పరామర్శిస్తున్న శిల్పా చక్రపాణిరెడ్డి, శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి, ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

నంద్యాల: నంద్యాల ఉప ఎన్నికలో ఓటమి భయంతో అధికార పార్టీ అరాచకాలకు తెరలేపింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలపై దాడులు జరపడం ద్వారా భయానక వాతావరణం సృష్టించి ఎన్నికల్లో అడ్డదారుల్లో గెలుపొందేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా సోమవారం సాయంత్రం పట్టణంలోని పొన్నాపురం కాలనీ వైఎస్సార్‌సీపీ నాయకుడు, న్యాయవాది సుబ్బరాయుడుపై టీడీపీ నాయకులు హత్యాయత్నం చేశారు. సుబ్బరాయుడు మొదటి నుంచి శిల్పా మోహన్‌రెడ్డితో కలిసి కొనసాగుతున్నారు. ఈ వార్డులో వైఎస్సార్‌సీపీకి మెజార్టీ వస్తుందని భావించిన టీడీపీ నాయకులు ఇటీవల సుబ్బరాయుడిని జాగ్రత్తగా ఉండాలంటూ బెదిరించారు. వీరి బెదిరింపులకు లొంగకుండా వైఎస్సార్‌సీపీకి గట్టి మద్దతు ఇస్తూ ప్రచారం చేస్తుండటంతో జీర్ణించుకోలేక పోయారు. సుబ్బరాయుడు సోమవారం ఉదయం కాలనీలో నడుచుకుంటూ వెళుతుండగా టీడీపీ నాయకులు నాగ నరసింహులు గౌడ్, మరో వ్యక్తి బైక్‌పై వచ్చి.. 'శిల్పా తరపున ప్రచారం చేయవద్దని చెబుతున్నా పట్టించుకోవా? మేమంటే భయంలేదా?' అంటూ బెదిరించారు. మా ప్రచారం మేం చేసుకుంటాం.. మీ ప్రచారం మీరు చేసుకోండని సుబ్బరాయుడు స్పష్టం చేశారు. దీంతో వారు రాడ్లు, రాళ్లతో దాడి చేసి హత్య చేసేందుకు ప్రయత్నించారు. స్థానికులు అక్కడికి చేరుకోవడంతో పారిపోతూ.. 'నువ్వు ఏజెంట్‌గా కూర్చుంటే చంపేస్తామ'ని గట్టిగా కేకలు వేశారు. తీవ్రంగా గాయపడిన సుబ్బరాయుడును స్థానికులు హుటాహుటినా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు తాలూకా పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే, ఇప్పటివరకు అధికారపార్టీ నేతలను అరెస్టు చేయకపోవడం వెనుక ఒత్తిళ్లు ఉన్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

బాధితుడిని పరామర్శించిన శిల్పా చక్రపాణిరెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డి

తెలుగుదేశం పార్టీ నాయకుల చేతిలో గాయపడ్డ సుబ్బరాయుడును వైఎస్సార్‌సీపీ నాయకుడు శిల్పాచక్రపాణిరెడ్డి, శిల్పా రవిచంద్ర కిషోర్‌రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి సోమవారం రాత్రి ఆసుపత్రిలో పరామర్శించారు. సంఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శిల్పా చక్రపాణిరెడ్డి, ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ... ఎన్నికలో ఎదుర్కొనే ధైర్యం లేక టీడీపీ నాయకులు దాడులకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నంద్యాలలో ఉన్న ప్రశాంత వాతావరణాన్ని చెడగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి సంస్కృతిని నంద్యాల ప్రజలు తిప్పికొడతారన్నారు. ఆళ్లగడ్డ రాజకీయాలను నంద్యాలలో చేస్తే సహించేది లేదని, తమ కార్యకర్తలకు ఎలా కాపాడుకోవాలో తెలుసునని చెప్పారు.

వరుసగా దాడులు

ఉప ఎన్నికలు ప్రారంభమైన తర్వాత అధికార పార్టీ వరుసగా పోలీసులతో సోదాలు, దాడులతో పాటు నేరుగానూ వైఎస్సార్‌సీపీ నేతలపై దాడులకు తెగబడుతోంది. కౌన్సిలర్లు సుబ్బరాయుడు, మురళి, అనిల్ అమృతరాజ్ ఇళ్లపై పోలీసులు అర్ధరాత్రి సమయంలో సోదాలు చేసి భయకంపితులు చేశారు. ఆర్యవైశ్య నాయకుడు, వ్యాపారి రమేష్ ఇంట్లో పోలీసులు సోదాలు చేసి నానా బీభత్సం సృష్టించారు. గతంలోనూ సర్పంచ్ తులసీరెడ్డిపై భూమా అనుచరులు హత్యాయత్నానికి పాల్పడ్డారు. మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలో గంగిశెట్టి విజయ్‌కుమార్‌పై దాడి చేశారు. నీళ్లు సరిగ్గా వదలడం లేదంటూ భూమా అనుచరుడు జేవీసీ ప్రసాద్ దాడి చేసే ప్రయత్నం చేశాడు. దీంతో మనోవేదనకు గురై బాషా అనే మునిసిపల్ కార్మికుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ప్రసాద్ వేధింపులు భరించలేకే ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు సూసైడ్ నోట్‌లో పేర్కొన్నాడు. తాజాగా దళితవర్గానికి చెందిన సుబ్బరాయుడుపై హత్యాయత్నానికి పాల్పడ్డారు.

ప్రతి గ్రామానికి సొంత నర్సరీ

▶ మొదటి పేజీ తరువాయి

పంటల బీమా 77 శాతం, ఇన్‌పుట్ సబ్సిడీ 82 శాతం చెల్లించారని, మిగతా మొత్తాన్ని వెంటనే చెల్లించాలన్నారు. పంట రుణాల పంపిణీ 65 శాతం చేశారని, వంద శాతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతు బజార్ల ద్వారా కిలో ఉల్లి 22 రూపాయలకే విక్రయించాలని సూచించారు. వీలైతే ప్రతీ మేజర్ పంచాయతీకి రైతు బజారు ఏర్పాటు చేయాలని చెప్పారు.

పోలవరం పనుల్లో అలసత్వాన్ని సహించను

పోలవరం ప్రాజెక్టు పనుల విషయంలో అలసత్వాన్ని అసలు సహించనని సీఎం చంద్రబాబు అధికారులు, కాంట్రాక్టర్లకు స్పష్టం చేశారు. ఆయన సోమవారం ఉదయం తన నివాసంలో పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో పురోగతిపై అధికారులతో సమీక్షించారు. నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా పనులు జరగాలన్నారు. ప్రణాళిక ప్రకారం పనులు సాగితేనే చెప్పిన సమయంలోగా పోలవరం ప్రాజెక్టు నుంచి గ్రావిటీతో నీళ్లు ఇవ్వగలుగుతామని చెప్పారు. పనుల విషయంలో అలసత్వం ప్రదర్శించే సిబ్బంది విషయంలో కఠిన చర్యలు తీసుకోవడానికి వెనుకాడనని హెచ్చరించారు. పోలవరానికి సంబంధించి పూర్తయిన పనులకు వెంటనే కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాలని ఆదేశించారు.

తెలుగు నేల భాగస్వామ్యం చిరస్మరణీయం

రాష్ట్ర ప్రజలకు, దేశవిదేశాల్లోని తెలుగువారికి సీఎం స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. నాడు మద్రాసు ప్రెసిడెన్సీలో ఉన్న తెలుగు నేల జాతీయోద్యమంలో, స్వాతంత్ర్య పోరాటంలో కీలకపాత్ర పోషించిందని చెప్పారు. తినడానికి తిండి, ఉండటానికి ఇళ్లు, కట్టుకోవడానికి దుస్తులు లేకపోతే స్వాతంత్ర్యానికి అర్థం లేదన్నారు.

కమిషన్ నివేదిక రాగానే కేంద్రానికి పంపుతాం

తెలుగుదేశం పార్టీ కాపు నేతల ఆత్మీయ సమ్మేళనంలో సీఎం



రామానుజయ మాట్లాడుతుండగా అడ్డుకుంటున్న హోంమంత్రి చినరాజప్ప. (ఇన్‌సెట్‌లో) మైక్ లాక్కుంటున్న దృశ్యం

సాక్షి, అమరావతి: బీసీ రిజర్వేషన్‌ల కోసం నియమించిన మంజునాథ కమిషన్ నివేదిక అందగానే మంత్రిమండలి ఆమోదించి కేంద్రానికి పంపిస్తామని సీఎం చంద్రబాబు చెప్పారు. ఉప ముఖ్యమంత్రి చినరాజప్ప ఆధ్వర్యంలో టీడీపీ కాపు నాయకుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం విజయవాడలోని వెన్యూ కన్వెన్షన్ హాలులో జరిగింది. పార్టీ కాపు నాయకులు పాల్గొన్న సభకు సీఎం ముఖ్య అతిథిగా హాజయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాపులను బీసీల్లో చేరుస్తామని ఎన్నికల ప్రణాళికలో చేర్చిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదే నన్నారు. సాధ్యమైనంత త్వరలో ప్రభుత్వానికి మంజునాథ కమిషన్ నివేదిక అందుతుందని చెప్పారు. బీసీల్లో ఉన్న భయాన్ని తొలగిస్తూ కేవలం విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కోరడం హర్షణీయమని, రాజకీయ రిజర్వేషన్ల విషయంలో అన్యాయం జరగనివ్వనని తెలిపారు. బీసీలకు ఉన్న రిజర్వేషన్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండానే కాపులకు రిజర్వేషన్లు అమలు చేస్తానని హామీ ఇచ్చారు. కాపులను బీసీల్లో చేర్చడమనేది తెలుగుదేశం ప్రభుత్వం తోనే సాధ్యమని చినరాజప్ప చెప్పారు. రాజకీయ లాభం కోసం ముద్రగడ ఉద్యమం అంటూ హడావిడి చేస్తున్నారని విద్యుత్ శాఖ మంత్రి కళావెంకట్రావు విమర్శించారు. కార్పొరేషన్ ద్వారా కాపులను చంద్రబాబు ఆర్థికంగా ఆదుకున్నారని కాపు కార్పొరేషన్ చైర్మన్ చలమలశెట్టి రామానుజయ కొనియాడారు. ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి నారాయణ కూడా మాట్లాడారు. అయితే ఈ సమావేశానికి మంత్రి గంటా శ్రీనివాసరావు గైర్హాజరవ్వడం చర్చనీయాంశమైంది.

కాపు కార్పొరేషన్ చైర్మన్ నుంచి మైక్ లాక్కున్న హోం మంత్రి

కాపు కార్పొరేషన్ చైర్మన్ రామానుజయ మాట్లాడుతుండగా సభలో హోం మంత్రి చినరాజప్ప మైక్ లాక్కున్నారు. మాట్లాడుతుండగా మైక్ లాక్కోవడంతో రామానుజయ ఏమి మాట్లాడాలో అర్థంకాక ఖిన్నుడయ్యాడు. జరిగిన పరిణామాలను చూస్తున్న టీడీపీ కాపు నాయకులు సైతం కిమ్మనలేదు. రామానుజయ, చినరాజప్పల మధ్య ఉన్న స్పర్థలే ఇందుకు కారణమని సమ్మేళనానికి వచ్చిన వారు చర్చించుకున్నారు.

నంద్యాలలో మంత్రులపై నిఘా పెంచండి



సాక్షి, హైదరాబాద్: నంద్యాల శాసనసభ ఉప ఎన్నికలో అధికార తెలుగుదేశం పార్టీ చేస్తున్న అధికార దుర్వినియోగాన్ని అడ్డుకోవాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి శైలజా కిరణ్ ఎన్నికల అధికారి భన్వర్‌లాల్‌కు విజ్ఞప్తి చేశారు. ప్రజాభిమానాన్ని అడ్డదారిలో కొనుగోలు చేసేందుకు ఏపీ క్యాబినెట్ మొత్తం నంద్యాలలోనే ఉందని చెప్పారు. వారి పర్యటనలు, పంపకాలపై పూర్తి స్థాయి నిఘా పెంచాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఏపీ మంత్రి ఆదినారాయణరెడ్డి మహిళా ఎమ్మెల్యే రోజాపై చేసిన అనుచిత వ్యాఖ్యలు తెలుగుదేశం పార్టీ నేతల మానసిక స్థితికి అద్దపడుతున్నాయని మండిపడ్డారు. హైదరాబాద్‌లో స్థిరపడ్డ నంద్యాల వాసులంతా పోలింగ్ రోజున వెళ్లి సీమ పౌరుషాన్ని చాటిచెప్పాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

వైఎస్సార్ సీపీలోకి రిటైర్డ్ జడ్జి కిష్టప్ప

కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన వైఎస్ జగన్



వైఎస్ జగన్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరుతున్న జిల్లా మాజీ జడ్జి కిష్టప్ప

నంద్యాల నుంచి సాక్షి ప్రత్యేక ప్రతినిధి

రిటైర్డ్ జడ్జి, ఆంధ్రప్రదేశ్ కురుబ సంఘం అధ్యక్షుడు మారెక్క గారి కిష్టప్ప సోమవారం వైఎస్సార్ సీపీలో చేరారు. నంద్యాల ఉపఎన్నిక ప్రచారంలో ఉన్న వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కిష్టప్ప కలుసుకుని తన అభీష్టాన్ని వెల్లడించారు. జగన్ ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. 'మీలాంటి న్యాయమూర్తులు మా పార్టీ సంక్షేమ విధానాల పట్ల ఆకర్షితులై చేరుతున్నందుకు సంతోషంగా ఉంది' అని చెప్పారు. వైఎస్సార్ సీపీ శాసనసభాపక్ష ఉపనేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి, రాప్తాడు పార్టీ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, అనంతపురం జిల్లా నేతలు మీసాల రంగన్న , ఎం.ఆదినారాయణరెడ్డి, ప్రముఖ న్యాయవాది శ్రీరాములు, జిల్లా కల్లుగీత కార్మికుల సంఘం అధ్యక్షుడు అనిల్‌కుమార్ గౌడ్, ఇతర నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నెల్లూరు జిల్లా జడ్జిగా కొంతకాలం క్రితం పదవీ విరమణ చేసిన కిష్టప్ప రాష్ట్రంలో బీసీల సంక్షేమం కోసం ముఖ్యంగా కురుబల అభ్యున్నతి కోసం పాటుపడుతున్నారు. ఆయన చేరిక పార్టీకి మరింత బలం చేకూరుస్తుందని భావిస్తున్నారు.

ఆరోగ్యశ్రీ,, ఫీజు రీయింబర్స్‌మెంట్ అద్భుత పథకాలు

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, ఫీజుల చెల్లింపు పథకాలు అద్భుతమైనవని మాజీ జడ్జి కిష్టప్ప ప్రశంసించారు. ఈ పథకాల వల్ల పేద, బడుగు, బలహీనవర్గాల ప్రజలు, విద్యార్థులు ఎంతో లబ్ధి పొందారని, నిరుపేదలు సైతం కార్పొరేట్ వైద్యం చేయించుకోగలుగుతున్నారని, పేద విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించగలుగుతున్నారని మీడియాతో పేర్కొన్నారు. ఈ సంక్షేమ పథకాలను ఇంకా ముందుకు తీసుకువెళ్లాలనే సదాశయంతో తాను పార్టీలో చేరానన్నారు. నంద్యాల ఎన్నికల్లో ప్రజలు తాత్కాలిక ప్రలోభాలకు లోను కాకుండా విచక్షణతో వైఎస్సార్ సీపీ మద్దతునివ్వాలని విజ్ఞప్తి చేశారు.

అది టీడీపీ ప్రేరేపిత సమావేశం

- వైఎస్సార్ సీపీ నేతలు అంబటి, ఉమ్మారెడ్డి ధ్వజం
- ఒకవైపు ముద్రగడను వేధిస్తూ మరోవైపు ఆత్మీయ సమావేశమా?
- నంద్యాల ఉపఎన్నిక, కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో కాపు, బలిజల ఓట్ల కోసం చంద్రబాబు గాలం



సమావేశంలో మాట్లాడుతున్న అంబటి, చిత్రంలో ఉమ్మారెడ్డి

సాక్షి బృందం, నంద్యాల: ఎన్నికల నేపథ్యంలో సీఎం చంద్రబాబు కాపులు, బలిజల్లో భ్రమలు కల్పించేందుకే కాపుల ఆత్మీయ సమావేశం నిర్వహించారని వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి అంబటి రాంబాబు, ఎమ్మెల్సీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు వ్యాఖ్యానించారు. సోమవారం కర్నూలు జిల్లా నంద్యాల వైఎస్సార్ సీపీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. చంద్రబాబు విజయవాడలో నిర్వహించింది కాపు ఆత్మీయ సమావేశం కాదని, టీడీపీ కాపు నాయకుల సమావేశమని ఎద్దేవా చేశారు. ఒకవైపు కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభంను వేధిస్తూ, కాపు యువతపై రౌడీషీట్లు తెరుస్తూ, పళ్లాలు మోగించి మద్దతు తెలిపిన వారిపై ఉక్కుపాదం మోపుతూ.. మరోవైపు కాపులతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం హాస్యాస్పదమన్నారు. ఇది కేవలం టీడీపీ నాయకుల ప్రేరేపిత సమావేశమని స్పష్టం చేశారు. నంద్యాల ఉపఎన్నిక, కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో కాపులు, బలిజల ఓట్లు రాబట్టుకునేందుకు చంద్రబాబు మరోసారి వారిని మోసగించే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు.

పొంతన లేని చంద్రబాబు మాటలు

'కాపులను బీసీల్లో చేర్చేందుకు మంజునాథ కమిషన్ ఏర్పాటు చేశామని, త్వరలో ఆ కమిషన్ నివేదిక ఇవ్వబోతోందని చంద్రబాబు అంటున్నారు. మంజునాథ మాత్రం తమ కమిషన్‌కు, కాపులకు ఎలాంటి సంబంధమూ లేదని, ఇది కేవలం బీసీల అభ్యున్నతి కోసం మాత్రమే పరిశీలన చేస్తుందని చెప్పారు' అని అంబటి, ఉమ్మారెడ్డి పేర్కొన్నారు. మంజునాథ కమిషన్ నివేదిక ఇవ్వకుండానే చంద్రబాబు కాపుల గురించి ఎందుకు మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. ఇదంతా కాపులను బీసీల్లో చేర్చబోతున్నామని ఒక భ్రమ కల్పించి నంద్యాలలో బలిజలతో, కాకినాడలో కాపులతో ఓట్లు వేయించుకునే పన్నాగమన్నారు. నిజంగా కాపులపై ప్రేమ ఉంటే ముద్రగడతో ఎందుకు సంప్రదింపులు జరపలేదని ప్రశ్నించారు. ఆయన్ను 18 రోజులుగా గృహ నిర్బంధం చేసి మానసికంగా, శారీరకంగా వేధిస్తూ మరోవైపు చంద్రబాబు కాపులతో ఆత్మీయ సమావేశం అంటే ఎవరూ నమ్మరన్నారు. తునిలో కాపు గర్జనకు పిలుపునిచ్చే రోజు వరకు కాపు కార్పొరేషన్ గురించి చంద్రబాబు మాట్లాడలేదన్నారు. గర్జన జరిగిన తర్వాతే కాపు కార్పొరేషన్, మంజునాథ్ కమిషన్ అంశాలు గుర్తుకు వచ్చాయన్నారు. చంద్రబాబు కపట నాటకాలు తిప్పి కొట్టేందుకు కాపులందరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. సమావేశంలో వైఎస్‌ఆర్‌సీపీ నేత రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

4వ వార్డులో మంత్రుల ప్రచారం



ప్రచారం చేస్తున్న మంత్రులు అఖిలప్రియ, శిద్ధా, అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి

సాక్షి బృందం, నంద్యాల: నంద్యాలలోని 4వ వార్డు పరిధిలో గల కోటా వీధి, సత్యనారాయణస్వామి ఆలయం పరిసరాల్లో రాష్ట్ర మంత్రులు అఖిలప్రియ, శిద్ధా రాఘవరావు, టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఫరూక్‌లు సోమవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. ఉప ఎన్నికలో టీడీపీ విజయం సాధిస్తుందన్నారు. ఈ సందర్భంగా మంత్రుల దృష్టిలో పడేందుకు కర్నూలు మాజీ మేయర్ బంగి అనంతయ్య హల్‌చల్ చేశారు. పెద్ద పెద్ద జెండాలను పట్టుకొని వారిని ఆకర్షించే ప్రయత్నం చేశారు. అలాగే కొత్త బస్టాండ్ పరిసరాల్లో టీడీపీ రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్, ఎంపీ ఎస్పీవై రెడ్డి అల్లుడు శ్రీధర్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు.

రఘువీరా ఎన్నికల ప్రచార పాదయాత్ర



ప్రచారం నిర్వహిస్తున్న రఘువీరారెడ్డి

నూనెపల్లె (నంద్యాల): నంద్యాల ఉప ఎన్నికలో భాగంగా పీసీసీ చీఫ్ రఘువీరారెడ్డితో కలసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అబ్దుల్ ఖాదర్ సోమవారం ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచార పాదయాత్ర పేరిట రఘువీరాతో కలసి టెక్కె, పద్మావతినగర్, ఎస్‌బీఐ కాలనీ, సరస్వతినగర్ ప్రాంతాల్లో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా రఘువీరా, అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ.. అవినీతి పాలన సాగిస్తున్న టీడీపీకి గట్టిగా గుణపాఠం నేర్పాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక హోదా అంశాన్ని కేంద్ర ప్రభుత్వానికి తాకట్టు పెట్టారని విమర్శించారు.



దర్జాగా డబ్బు మూటల తరలింపు!

సాక్షి ప్రతినిధి, కర్నూలు: నంద్యాల ఉప ఎన్నికలో అధికార పార్టీ నగదు మూటలను యథేచ్ఛగా తరలిస్తోంది. ప్రధానంగా నాలుగు వాహనాల ద్వారా నగదు సరఫరా అవుతోంది. రెండు బ్లాక్ స్కార్పియోలు, ఒక తెల్ల స్కార్పియో, మరో వాహనంలో మూటల కొద్దీ నగదు కట్టలను అధికార పార్టీ నేతలు నంద్యాలలోని ఒక హోటల్‌కు తరలిస్తున్నారు. అక్కడి నుంచి అవసరమైన మేరకు ఇతర ప్రాంతాలకు పంపిణీ చేస్తున్నారు. ఈ నాలుగు వాహనాలు ప్రతి రోజూ రెండు, మూడు మార్గాల్లో నంద్యాల పట్టణంలోకి నగదు మూటలను తరలిస్తున్నాయి. ప్రతి రోజూ ఈ వాహనాలు పదే పదే తిరుగుతున్నప్పటికీ ఇప్పటి వరకు చెక్‌పోస్టుల్లో తనిఖీ చేయలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పక్క జిల్లా మంత్రికి చెందిన అనుచరులు ఈ నాలుగు వాహనాల్లో వేర్వేరు మార్గాల్లో డబ్బులు తీసుకొస్తూ.. తుదకు నంద్యాల్లోని ఒకే హోటల్ వద్ద ఆగుతుండటం గమనార్హం. ప్రస్తుతం గ్రామాలకు నగదు పంపిణీ ప్రారంభమైంది. డబ్బు మూటలను తీసుకెళ్లేందుకు ఈ హోటల్ ఎదుట చిన్నా చితక కార్లు బారులు తీరుతున్నాయి. కాగా, అధికార పార్టీ యథేచ్ఛగా నగదు పంపిణీ చేస్తుండటంపై ఇప్పటికే ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు అందినట్టు తెలుస్తోంది.

చంద్రబాబుది కుటిల బుద్ధి

- వైఎస్సార్‌సీపీ నేత పార్థసారథి ధ్వజం
- రుణమాఫీ పేరిట రైతులను నట్టేట ముంచాడు
- ప్రజలు బాబు మోసాన్ని గుర్తించారు



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి కొలుసు పార్థసారథి

సాక్షి బృందం, నంద్యాల: సీఎం చంద్రబాబుది ఎన్నికల సమయంలో ఓట్ల కోసం ఏమైనా చేసే కుటిల బుద్ధి అని వైఎస్సార్ సీపీ సీనియర్ నేత కొలుసు పార్థసారథి విమర్శించారు. సోమవారం నంద్యాలలోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్నికలు రాగానే చంద్రబాబుకు అన్నీ గుర్తుకొస్తాయని విమర్శించారు. కల్లుగీత కార్మికులకు రూ.20 లక్షల నుంచి రూ.30 లక్షలు, గొర్రెల కాపరులకు రుణాలు ఇస్తామని బలహీన వర్గాలకు చెందిన మంత్రులు చెబుతున్నారని, గత మూడేళ్లుగా ఇవన్నీ గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. 'వాల్మీకులను ఎస్టీల్లో, రజకులను ఎస్సీల జాబితాలో చేరుస్తామన్న హామీపై చంద్రబాబు అసెంబ్లీలో తీర్మానం చేశారా? ఎన్డీఏలో ఉంటూ కనీసం కేంద్ర మంత్రితోనైనా చర్చించారా? వైఎస్సార్ సీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి దీనిపై కేంద్రమంత్రిని కలసి విన్నవించారు. బడుగు, బలహీనవర్గాల కోసం కేటాయించిన రూ.10 వేల కోట్ల సబ్‌ప్లాన్ నిధులు ఏమయ్యాయో చంద్రబాబు చెప్పాలి' అని పేర్కొన్నారు. రుణమాఫీ పేరుతో చంద్రబాబు రైతులను నట్టేట ముంచారన్నారు. సొంత నియోజకవర్గ ప్రజలకు తాగు, సాగునీరు ఇవ్వడం చేతకాని మంత్రి దేవినేని ఉమా రాయలసీమకు నీరిచ్చామని చెబుతుండటం హాస్యాస్పదమన్నారు. నంద్యాల ప్రజలు చంద్రబాబు మోసాన్ని గుర్తించారని చెప్పారు.

జీవోలిచ్చాక పనులు ఆపే హక్కు మీకెక్కడిది?: ఎమ్మెల్యే కోన రఘుపతి

నంద్యాలలో రోడ్లన్నీ తవ్వేసి టీడీపీకి ఓటు వేయకపోతే పనులు ఆగిపోతాయని బెదిరిస్తున్నారని బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి ఆగ్రహం వ్యక్తం చేశారు. 'జీవోలు ఇచ్చిన తర్వాత పనులను ఆపే హక్కు మీకు ఉందా?' అని ప్రశ్నించారు. నంద్యాలను జిల్లా చేయాలనే ఆకాంక్షను వైఎస్ జగన్ నెరవేరుస్తారన్నారు. రూ.500 కోట్లతో బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని చెప్పిన చంద్రబాబు ఇప్పటివరకు రూ.135 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని, అందులో కూడా రూ.40 కోట్లు కార్పస్ ఫండ్ కింద పెట్టారని తెలిపారు.

వైఎస్సార్‌సీపీ నేతలపై ఖాకీల కన్ను

మఫ్టీలో వెంట తిరుగుతూ ఉన్నతాధికారులకు సమాచారం

నంద్యాల నుంచి సాక్షి బృందం: ఎలాగైనా నంద్యాల ఉప ఎన్నికలో గెలవాలన్న దుర్బుద్ధితో ప్రభుత్వ పెద్దలు వైఎస్సార్‌సీపీ అభ్యర్థి, ఆ పార్టీ నేతలపై ప్రత్యేక నిఘా ఉంచారు. ఇందు కోసం భారీ స్థాయిలో పోలీసులను వినియోగిస్తున్నారు. వీరంతా మఫ్టీలో ఆ పార్టీ నేతల వెంట తిరుగుతూ సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులు, టీడీపీ నేతలకు చేరవేస్తున్నారు. సోమవారం వైఎస్సార్‌సీపీ అభ్యర్థి శిల్పా మోహన్ రెడ్డి ఇంటి వద్ద ఉదయం నుంచి రాత్రి వరకు ఒక విజిలెన్స్ సీఐతో పాటు నలుగురు కానిస్టేబుళ్లు మఫ్టీలో ఉన్నారు. అక్కడ జరుగుతున్న ప్రతి అంశాన్ని సేకరించి వాట్సప్ ద్వారా ఉన్నతాధికారులకు పంపారు. సాధారణ వ్యక్తుల్లా వైఎస్‌ఆర్‌సీపీ కార్యకర్తలతో కలసిపోయి వారితో మాటలు కలిపి.. తమకు కావాల్సిన సమాచారాన్ని సేకరించే పనిలో వీరు నిమగ్నమయ్యారు. ఆ పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకుల ఇళ్ల వద్ద.. గ్రామ స్థాయిలో కూడా ఇదే రీతిలో నిఘా ఏర్పాటైంది. ఈ విధులు నిర్వర్తించడానికి రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి ఇంటెలిజెన్స్ విభాగానికి చెందిన 14 మంది డీఎస్పీలు, 30 మంది సీఐలు, 400 మంది కానిస్టేబుళ్లు నంద్యాలకు వచ్చారు.



సాధారణ దుస్తులతో వైఎస్సార్ సీపీ కార్యకర్తల్లో కలసి పోయిన సీఐ. (ఇన్‌సెట్‌లో) వాట్సాప్ ద్వారా వివరాలు పంపుతున్న దృశ్యం

వారసులతో ప్రారంభం

సాక్షి ఫ్యామిలీ సినిమా
వైఎస్ఆర్ జిల్లా
మంగళవారం
15-8-2017







● మనవడు ఆరాన్ష్‌తో దిల్ రాజు, వంశీ పైడిపల్లి, అశ్వనీదత్, ఆద్య, గౌతమ్, సితార, నమ్రత, హన్షిత, దేవిశ్రీప్రసాద్, హరి ▲

కెమెరా స్విచాన్ చేస్తున్న బేబీ సితార, క్లాప్ ఇస్తున్న మాస్టర్ గౌతమ్ ►

మహేశ్‌బాబు హీరోగా నటించనున్న 25వ సినిమా సోమవారం పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. వంశీ పైడిపల్లి దర్శకత్వంలో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్, వైజయంతి మూవీస్ సంస్థలపై 'దిల్' రాజు, సి. అశ్వనీదత్ ఈ సినిమా నిర్మిస్తున్నారు. ముహూర్తపు సన్నివేశానికి మహేశ్ తనయుడు గౌతమ్ క్లాప్ ఇవ్వగా, తనయ సితార కెమెరా స్విచాన్ చేశారు. దేవుని పటాలపై చిత్రీకరించిన తొలి సన్నివేశానికి వంశీ పైడిపల్లి తనయ ఆద్య గౌరవ దర్శకత్వం వహించారు. నిర్మాతలు శిరీష్, లక్ష్మణ్, అశ్వనీదత్ కుమార్తె స్వప్నాదత్, 'దిల్' రాజు కుమార్తె హన్షితారెడ్డి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మహేశ్ సతీమణి నమ్రతా మహేశ్, నిర్మాతలు 'జెమిని' కిరణ్, నవీన్ ఎర్నేని, రవిశంకర్, సునీల్ నారంగ్, దర్శకులు సురేందర్‌రెడ్డి, హరీష్ శంకర్, సతీష్ వేగేశ్న, చిత్రసంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ తదితరులు ఈ వేడుకలో పాల్గొన్నారు. ఈ చిత్రానికి కథ: వంశీ పైడిపల్లి–హరి–సాల్మన్, కెమెరా: పీయస్ వినోద్.

సాక్షి బిజినెస్
మంగళవారం 15-8-2017
WWW.SAKSHIBUSINESS.COM

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు		
సెన్సెక్స్	31,449	▲ 235
నిఫ్టీ	9,794	▲ 83

మరిన్ని వార్తలు, స్టాక్ అప్‌డేట్స్ కోసం... www.sakshibusiness.com చూడండి


విదేశీ సూచీలు (పై రెండూ సూచీలు రాత్రి 11.30)		
నాస్‌డాక్	6,340	▲ 83
డోజోన్స్	22,007	▲ 149
ఎఫ్‌టీఎస్ఈ 100	7,354	▲ 44
డాక్స్	12,165	▲ 151
షాంఘై	3,237	▲ 28
నికాయ్	19,537	▼ 193

● అమెరికా ● బ్రిటన్ ● జర్మనీ ● చైనా ● జపాన్

ఫారెక్స్ రేట్లు రూ. లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	ఎస్‌బీఐ	63.21	64.88
£	బ్రిటన్ పౌండ్	ఎస్‌బీఐ	82.01	84.83
€	యూరో	ఎస్‌బీఐ	74.43	77.05
¥	జపాన్ ఎన్ (100)	ఎస్‌బీఐ	57.54	59.55
AU$	ఆస్ట్రేలియా డాలర్	ఎస్‌బీఐ	49.78	51.58
S$	సింగపూర్ డాలర్	ఎస్‌బీఐ	46.31	47.88
SAR	సౌదీ రియాల్	థామస్‌కుక్	15.48	18.35
UAE D	యూఏఈ దిర్హామ్	థామస్‌కుక్	15.84	18.52
¥	చైనా యువాన్	థామస్‌కుక్	6.80	11.03

సహారా యాంబీ వేలీ వేలం ప్రక్రియ షురూ



రిజర్వ్ ధర రూ. 37,000 కోట్లు

ముంబై: సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సహారా గ్రూప్‌నకు చెందిన యాంబీ వేలీ రిసార్ట్ టౌన్ వేలం ప్రక్రియ సోమవారం ప్రారంభమైంది. రిజర్వ్ ధర రూ. 37,392 కోట్లుగా నిర్ణయిస్తూ అధికారిక లిక్విడేటర్ బిడ్లను ఆహ్వానిస్తున్నట్లు ప్రకటించారు. అయితే, ప్రాజెక్ట్ మార్కెట్ విలువ రూ. లక్ష కోట్ల పైగా ఉంటుందని సహారా గ్రూప్ పేర్కొంది. బిడ్లను ఆహ్వానించడం, నో యువర్ క్లయింట్స్ మార్గదర్శకాలు ధృవీకరించుకునే రెండు ప్రక్రియలను మాత్రమే లిక్విడేటర్ ప్రారంభించారని తెలిపింది. తదుపరి విచారణ తేదీకి ముందే రూ. 1,500 కోట్లు డిపాజిట్ చేసిన పక్షంలో వేలం ప్రక్రియను ఉపసంహరిస్తారని సహారా వివరించింది. ఆధునిక విల్లాలు, గోల్ఫ్ కోర్స్, పాఠశాల, విమానాశ్రయం మొదలైన సదుపాయాలన్నీ ఉన్న అల్ట్రా ఎక్స్‌క్లూజివ్ నగరంగా ప్రకటనలో లిక్విడేటర్ పేర్కొన్నారు. పుణెలోని లోనావాలా దగ్గర దాదాపు 6,761.6 ఎకరాల విస్తీర్ణంలో ఈ టౌన్‌షిప్ ఉంది.

మారిషస్‌కి చెందిన రాయల్ పార్ట్‌నర్స్ ఇన్వెస్ట్‌మెట్ ఫండ్ సుమారు 1.67 బిలియన్ డాలర్లు(దాదాపు రూ. 10,700 కోట్లు) ఇన్వెస్ట్ చేస్తామంటూ గత వారం ముందుకొచ్చినా.. వేలం ప్రక్రియ యథాప్రకారం ప్రారంభం కావడం గమనార్హం. వేలం పూర్తి కావడానికి ముందు అనేక దశలు ఉంటాయని సహారా గ్రూప్ తరఫు న్యాయవాది గౌతమ్ అవస్తి తెలిపారు. యాంబీ వేలీ ప్రాజెక్టులోకి 1.67 బిలియన్ డాలర్లు సమకూర్చుకునే దిశగా ఆర్‌పీఐఎఫ్, విక్టర్ కోనిగ్ యూకేతో ఒప్పందాలు కుదుర్చుకునేందుకు అనుమతించాలంటూ సుప్రీం కోర్టుకు విజ్ఞప్తి చేసినట్లు ఆయన వివరించారు. ఇన్వెస్టర్లతో చర్చలు జరిపేందుకు అనుమతించిన సుప్రీం కోర్టు.. తదుపరి విచారణ తేదిలోగా రూ. 1,500 కోట్లు కడితే వేలం ప్రక్రియను ఉపసంహరిస్తామని పేర్కొంది. గ్రూప్ సంస్థలు అక్రమంగా సమీకరించిన నిధులను వాపస్ చేయాల్సిన కేసులో జైలు శిక్ష ఎదుర్కొంటున్న సహారా చీఫ్ సుబ్రతా రాయ్ ప్రస్తుతం బెయిల్‌పై ఉన్నారు.

ట్రింగ్ ట్రింగ్ @ 121 కోట్లు

జూన్‌లో భారీగా పెరిగిన జియో యూజర్లు



న్యూఢిల్లీ: దేశంలో టెలికం సబ్‌స్క్రైబర్ల సంఖ్య జూన్ నెల చివరకు 121 కోట్ల మార్క్‌ను అధిగమించింది. మే నెల చివరిలో 120.49 కోట్లుగా ఉన్న టెలికం యూజర్ల సంఖ్య జూన్ చిరవకు 121.08 కోట్లకు పెరిగింది. అంటే నెలవారి వృద్ధి 0.49 శాతంగా ఉంది. టెలికం రెగ్యులేటర్ ట్రాయ్ ఈ విషయాలను వెల్లడించింది. 11 టెలికం ఆపరేటర్లకు గానూ రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్, బీఎస్ఎన్ఎల్, వొడాఫోన్, ఐడియా సంస్థలు మాత్రమే కొత్త యూజర్లను జతచేసుకోగలిగాయి. టాటా టెలిసర్వీసెస్, ఆర్‌కామ్, టెలినార్, ఎయిర్‌సెల్, సిస్టెమా శ్యామ్, ఎంటీఎన్ఎల్ కంపెనీలు సబ్‌స్క్రైబర్లను కోల్పోయాయి. మొబైల్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య నికరంగా 60 లక్షలకుపైగా పెరుగుదలతో 118.6 కోట్లకు చేరింది. వీరిలో 102.27 కోట్ల మంది యాక్టివ్‌గా ఉన్నారు. మొబైల్ ఆపరేటర్లు మొత్తంగా కోటి వరకు కొత్త యూజర్లను ఆకర్షించగలిగాయి. జియో యూజర్ల సంఖ్య కొత్తగా 60 లక్షలకుపైగా పెరిగింది. ఎయిర్‌టెల్‌కు కొత్తగా 20.47 లక్షలకుపైగా యూజర్లు జతయ్యారు. బీఎస్ఎన్ఎల్, వొడాఫోన్ యూజర్ల సంఖ్య వరుసగా 9.95 లక్షలు, 9.88 లక్షలు పెరిగింది. ఐడియా కొత్తగా కేవలం 35,541 మంది యూజర్లను మాత్రమే జతచేసుకోగలిగింది. టాటా టెలిసర్వీసెస్ 17.25 లక్షలు, ఆర్‌కామ్ 10 లక్షలు, టెలినార్ 6.82 లక్షలు, ఎయిర్‌సెల్ 4.1 లక్షలు, సిస్టెమా శ్యామ్ 2.48 లక్షలు, ఎంటీఎన్ఎల్ 250 చొప్పున మొబైల్ సబ్‌స్క్రైబర్లను కోల్పోయాయి. ఇక ల్యాండ్‌లైన్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య 2.4 కోట్లకు క్షీణించింది.

లాభాల్లో టాటా 'పవర్'

రూ.163 కోట్లు... 126 శాతం వృద్ధి



న్యూఢిల్లీ: జూన్ త్రైమాసికంలో టాటా పవర్ మెరుగైన ఫలితాలను ప్రకటించింది. కంపెనీ లాభం 126 శాతం వృద్ధితో రూ.163.78 కోట్లుగా నమోదైంది. అంతకుముందు ఏడాది ఇదే కాలంలో లాభం రూ.72.49 కోట్లుగా ఉంది. ఆదాయం సైతం రూ.6,790 కోట్ల నుంచి రూ.7,000 కోట్లకు చేరింది. ప్రధానంగా పునరుత్పాదక వనరులు, బొగ్గు విభాగం మంచి పనితీరు చూపించడం కలిసొచ్చింది. వీటి ద్వారా వచ్చిన ఆదాయం రూ.415 కోట్ల నుంచి రూ.1,041 కోట్లకు పెరిగింది. విద్యుత్ విభాగం ద్వారా వచ్చిన ఆదాయం రూ.6,164 కోట్ల నుంచి రూ.6,344 కోట్లకు వృద్ధి చెందింది. ఇండోనేసియాకు చెందిన బొగ్గు కంపెనీలు టాటా పవర్‌సోలార్ వాల్వన్ రెన్యువబుల్ ఎనర్జీ, టాటా పవర్ సోలార్, టాటా పవర్ ఎనర్జీ చక్కని వృద్ధిని, మెరుగైన నిర్వహణ పనితీరును ప్రదర్శించాయని టాటా పవర్ తెలిపింది. అలాగే, అంతకుముందు ఏడాది ఇదే కాలంతో పోలిస్తే సమీక్షా త్రైమాసికంలో ఎంపీఎల్, టీపీడీడీఎల్ సైతం అధిక లాభాలను నమోదు చేసినట్టు పేర్కొంది. ఎన్నో సవాళ్లతో కూడిన పరిస్థితుల్లోనూ టాటా పవర్ అంతర్జాతీయంగా తన వ్యాపారాలను విస్తరించిందని, లాభసాటి వ్యాపార అవకాశాలను అన్వేషిస్తూనే ఉంటామని కంపెనీ ఎండీ, సీఈవో అనిల్ సర్దానా తెలిపారు.

మళ్లీ ధరాభారం!

జూలైలో టోకు ద్రవ్యోల్బణం 1.88 శాతం

- ఐదు నెలల గరిష్ఠ స్థాయి
- ఇక ఇదే నెల్లో రిటైల్ ధరల పెరుగుదల స్పీడ్ 2.36%
- కూరగాయల ధరలు రయ్...
- జీఎస్‌టీ అమలు ప్రారంభ నేపథ్యం...



న్యూఢిల్లీ: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) నిర్దేశిత అంచనాల పరిధిలోనే ఉన్నప్పటికీ ద్రవ్యోల్బణం జూలై గణాంకాలు కొంత ఆందోళనకు కారణమయ్యాయి. టోకు ధరల సూచీ (డబ్ల్యూపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం, వినియోగ ధరల సూచీ (సీపీఐ) ఆధారిత రిటైల్ ద్రవ్యోల్బణం ఎగువబాట పట్టాయి. టోకు ద్రవ్యోల్బణం జూలైలో 1.88 శాతంగా నమోదయ్యింది. అంటే 2016 జూలైతో పోల్చితే 2017 జూలైలో టోకున ఉత్పత్తుల బాస్కెట్ ధర 1.88 శాతం పెరిగిందన్నమాట. గడచిన ఐదు నెలల్లో ఈ స్థాయిలో ద్రవ్యోల్బణం నమోదుకావడం ఇదే తొలిసారి. 2017 జూన్‌లో ఈ రేటు 0.90 శాతం కాగా, 2016 జూలైలో ద్రవ్యోల్బణం రేటు 0.63 శాతం. ఇక రిటైల్ ద్రవ్యోల్బణం పెరుగుదల స్పీడ్ కూడా ఈ ఏడాది జూన్‌లో 1.46 శాతం ఉంటే, జూలైలో ఇది 2.36 శాతానికి ఎగసింది. ప్రత్యేకించి కూరగాయల ధరలు పెరిగాయి. ప్లస్ 2 లేదా మైనస్ 2తో ద్రవ్యోల్బణం 4 శాతంగా ఉండాలని ఆర్‌బీఐ నిర్దేశిస్తున్న సంగతి తెలిసిందే. టోకు సూచీని విభాగాల వారీగా వార్షిక రీతిన పరిశీలిస్తే...

టోకున 'ఫుడ్' ఓకే...!

- **ప్రైమరీ ఆర్టికల్స్:** ఫుడ్ ఆర్టికల్స్, నాన్-ఫుడ్ ఆర్టికల్స్‌తో కూడిన ఈ విభాగంలో ద్రవ్యోల్బణం వార్షికంగా 6.03 శాతం నుంచి 0.46 శాతానికి తగ్గింది. ఇక్కడ ఫుడ్ ఆర్టికల్స్‌లో ధరల పెరుగుదల స్పీడ్ 8 శాతం నుంచి 2.15 శాతానికి తగ్గితే, నాన్ ఫుడ్ ఆర్టికల్స్‌లో ద్రవ్యోల్బణ రేటు 8.96 శాతం నుంచి ఏకంగా -6.32 క్షీణతలోకి జారింది.
- **ఇంధనం, విద్యుత్:** వార్షికంగా చూస్తే ఈ విభాగం -9.70 శాతం క్షీణ రేటు నుంచి 4.37 శాతం పెరుగుదలకు మారింది. ఈ ఏడాది జూన్ నెలలో ఈ విభాగంలో ద్రవ్యోల్బణం రేటు 5.28 శాతం.
- మొత్తం సూచీలో దాదాపు 60% వాటా కలిగిన తయారీ రంగంలో ద్రవ్యోల్బణం రేటు 0.36 శాతం నుంచి 2.18 శాతానికి పెరిగింది. 2017 జూన్‌లో ఈ రేటు కొంచెం ఎక్కువగా 2.27 శాతంగా ఉంది.

కూరగాయల ధరలు పైకి...

వార్షికంగా మొత్తం ఆహార ఉత్పత్తుల బాస్కెట్ ధరల స్పీడ్ తగ్గినట్లు కనిపించినప్పటికీ, కొన్ని నిత్యావసరాల ఉత్పత్తుల ధరలు మాత్రం ఆకాశాన్నంటాయి. ప్రత్యేకించి కూరగాయల ధరలు భారీగా పెరిగాయి. 2017 మే, జూన్ నెలల్లో కూరగాయల ధరల బాస్కెట్ ధరల్లో (2016 మే, జూన్ నెలల ధరలతో పోల్చి) క్షీణత కనిపించింది. అయితే 2017 జూలైలో మాత్రం కూరగాయల ధరల స్పీడ్ భారీగా పెరిగింది. జూన్‌లో కూరగాయల ధరల్లో అసలు పెరుగుదల లేకపోగా - 21.16 శాతం క్షీణిస్తే, జూలైలో ఈ రేటు భారీగా 21.95 శాతం ఎగిసింది. గుడ్లు, మాంసం, చేపల ధరలు 3.30 శాతం పెరిగితే, పండ్ల ధరలు 2.71 శాతం, తృణ ధాన్యాల ధరలు 0.63 శాతం, ధాన్యం ధర 3.47 శాతం ఎగిశాయి. చక్కెర ధర 8.44 శాతం పెరిగింది. కాగా బంగాళదుంపల ధరలు 42.45 శాతం తగ్గాయి. పప్పుల ధరలు 32.56 శాతం దిగివచ్చాయి.

రిటైల్‌గా చూస్తే...

జూలైలో చక్కెర, తీపి పదార్థాల ఉత్పత్తులు (8.27 శాతం), పాన్, పొగాకు, ఇతర మత్తు ప్రేరిత ఉత్పత్తుల (6.39 శాతం) ధరలు పెరిగాయి. ఆహార ధరల ద్రవ్యోల్బణం క్షీణతలోనే ఉన్నప్పటికీ, ఇది -2.12 శాతం (జూన్) నుంచి -0.29 శాతానికి (జూలై) చేరింది. హౌసింగ్ వ్యయాలు 4.98 శాతం ఎగిశాయి. ఫ్యూయల్, లైట్ విభాగంలో పెరుగుదల రేటు 4.86 శాతంగా ఉంది. దుస్తులు, పాదరక్షల ధరలు 4.22 శాతం ఎగిశాయి. ఇక పప్పు దినుసుల ధరలు -24.75 శాతం తగ్గాయి. ఇక వేర్వేరుగా చూస్తే... గ్రామీణ ప్రాంతాల్లో ద్రవ్యోల్బణం రేటు 1.52 శాతం నుంచి 2.41 శాతానికి పెరిగింది. పట్టణ ప్రాంతాల్లో రేటు 1.41 శాతం నుంచి 2.17 శాతానికి ఎగిసింది.

నష్టాల్లోనే ఐడీబీఐ బ్యాంకు

క్యూ1లో రూ.853 కోట్ల నష్టం



ముంబై: భారీగా మొండి బకాయిల (ఎన్‌పీఏ) భారాన్ని మోస్తున్న ప్రభుత్వరంగ ఐడీబీఐ బ్యాంకు వరుసగా మూడో త్రైమాసికంలోనూ నష్టాల బాటలోనే పయనించింది. జూన్ త్రైమాసికంలో రూ.853 కోట్ల నష్టాన్ని ప్రకటించింది. అంతకుముందు ఏడాది ఇదే కాలంలో బ్యాంకు రూ.241 కోట్ల లాభాన్ని ఆర్జించడం గమనార్హం. ఎన్‌పీఏలకు చేసిన అధిక కేటాయింపుల వల్లే ఇంత భారీ నష్టాన్ని చవిచూసింది. మొత్తం ఆదాయం రూ.6,730 కోట్లుగా నమోదైంది. అంతకుముందు ఏడాది ఇదే కాలంలో ఆదాయం రూ.8,219 కోట్లతో పోలిస్తే 18% తగ్గింది. స్థూల ఎన్‌పీఏలు మొత్తం రుణాల్లో 24 శాతానికి చేరి రూ.50,173 కోట్లుగా ఉన్నాయి. 2016 జూన్ త్రైమాసికంలో స్థూల ఎన్‌పీఏలు రూ.27,275 కోట్లు మాత్రమే. నికర ఎన్‌పీఏలు సైతం 7.47% నుంచి 15.8%కి ఎగిశాయి.

కోల్ ఇండియాకు వ్యయాల దెబ్బ

జూన్ క్వార్టర్లో లాభం రూ.2,351 కోట్లు



న్యూఢిల్లీ: దేశంలో బొగ్గు ఉత్పత్తిలో అతి పెద్ద సంస్థ అయిన కోల్ ఇండియా లాభం జూన్ త్రైమాసికంలో వ్యయాల కారణంగా 23% తగ్గింది. రూ.2,351 కోట్ల లాభాన్ని కంపెనీ ఆర్జించింది. ఆదాయం 5% పెరిగి రూ.21,774కోట్లుగా నమోదైంది. అంతకుముందు ఏడాది ఇదే కాలంలో లాభం రూ.3,065 కోట్లుగా ఉండటం గమనార్హం. వ్యయాలు అంతకుముందు ఏడాది ఇదే కాలంలో పోల్చి చూస్తే రూ.16,197 కోట్ల నుంచి రూ.17,836 కోట్లకు పెరిగాయి. బొగ్గు ఉత్పత్తి కూడా కొంత మేర తక్కువగా నమోదు కావడం గమనార్హం.

51% పడిపోయిన అపోలో లాభం

జూన్ క్వార్టర్లో రూ.35కోట్లు ● వడ్డీ వ్యయాలు, తరుగుదల ప్రభావం



న్యూఢిల్లీ: అపోలో హాస్పిటల్స్ లాభం జూన్ త్రైమాసికంలో ఏకంగా 51 శాతం క్షీణించింది. ఈ కాలంలో కంపెనీ లాభం రూ.35.21 కోట్లుగా నమోదైంది. అంతకుముందు ఏడాది ఇదే కాలంలో లాభం రూ.72.17 కోట్లుగా ఉండటం గమనార్హం. ఆదాయం రూ.1,684 కోట్లుగా నమోదైంది. అంతకుముందు ఏడాది ఇదే క్వార్టర్లో ఆదాయం రూ.1,465 కోట్లతో పోలిస్తే 14 శాతం పెరిగింది. పన్ను అనంతరం లాభాలు తరిగిపోవడానికి ప్రధానంగా అధిక తరుగుదలకుతోడు... కొత్తగా పెరిగిన పేషెంట్ల బెడ్లపై వడ్డీ వ్యయాలే కారణమని అపోలో హాస్పిటల్స్ తెలిపింది. గత మూడేళ్లలో 2,000 బెడ్లు ఏర్పాటు చేసినట్టు సంస్థ తెలిపింది. వీటికి సంబంధించి ప్రయోజనాలు వచ్చే రెండు మూడేళ్ల కాలంలో ప్రతిఫలిస్తాయని పేర్కొంది. హాస్పిటల్స్ విభాగంలో ప్రముఖ సంస్థగా అపోలో కొనసాగుతుందని, ఆంకాలజీ, న్యూరోసైన్స్, ఆర్థోపెడిక్, ట్రాన్స్‌ప్లాంట్ విభాగాల్లో తమ సేవలను మరింత విస్తరించేందుకు స్పష్టమైన ప్రణాళికలతో ఉన్నట్టు కంపెనీ చైర్మన్ ప్రతాప్ సి రెడ్డి తెలిపారు. మరోవైపు ఐటీ కంపెనీ సైయంట్ వ్యవస్థాపకులు బీవీఆర్ మోహన్‌రెడ్డిని అడిషనల్ డైరెక్టర్‌గా నియమించగా, ఇండిపెండెంట్ డైరెక్టర్లు అయిన హబీబుల్లా బాద్షా, రాజ్‌కుమార్ మీనన్, రఫీఖ్ అహ్మద్‌ల రాజీనామాలను అమోదించినట్టు అపోలో హాస్పిటల్స్ బీఎస్ఈకి సమాచారం ఇచ్చింది.

నేటి నుంచి 'నోకియా-5' స్మార్ట్‌ఫోన్ విక్రయాలు

ధర రూ.12,499



న్యూఢిల్లీ: నోకియా బ్రాండ్ అధికారాలను చేజిక్కించుకున్న హెచ్ఎండీ గ్లోబల్ తాజాగా భారత్‌లో 'నోకియా-5' స్మార్ట్‌ఫోన్ విక్రయాలను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. దీని ధర రూ.12,499. 'నోకియా-5' స్మార్ట్‌ఫోన్స్ నేటి(ఆగస్ట్ 15) నుంచి ప్రధాన నగరాల్లో లభిస్తాయని కంపెనీ తెలిపింది. ఆండ్రాయిడ్ 7.1.1 నుగోట్ ఓఎస్‌పై పనిచేసే ఈ స్మార్ట్‌ఫోన్‌లో 5.2 అంగుళాల హెచ్‌డీ డిస్‌ప్లే, 2 జీబీ ర్యామ్, 16 జీబీ ఇంటర్నల్ మెమరీ, 13 ఎంపీ రియర్ కెమెరా, 8 ఎంపీ ఫ్రంట్ కెమెరా, ఫింగర్‌ప్రింట్ స్కానర్ వంటి పలు ప్రత్యేకతలున్నాయని వివరించింది.

వాణిజ్యలోటు.. ఆందోళన!

జూలైలో భారీగా 11.44 బిలియన్ డాలర్లు

- భారీ పసిడి దిగుమతుల ప్రభావం
- ఎగుమతులు 8 నెలల కనిష్ఠ స్థాయి
- భారీగా పెరిగిన దిగుమతుల విలువ



న్యూఢిల్లీ: ఎగుమతులు, దిగుమతుల మధ్య నికర వ్యత్యాసం... వాణిజ్యలోటు జూలైలో భారీగా పెరిగింది. ఈ మొత్తం భారీగా 11.44 బిలియన్ డాలర్లుగా నమోదయ్యింది. అధిక పసిడి దిగుమతుల ప్రభావం దీనికి ప్రధాన కారణం. అయితే 2017 జూన్‌తో (12.96 బిలియన్ డాలర్లు) పోల్చితే వాణిజ్యలోటు తక్కువ.

ఎగుమతులను 3.94 శాతం అప్...

జూలైలో ఎగుమతుల వృద్ధి కేవలం 3.94 శాతంగా నమోదయ్యింది. ఈ రేటు ఎనిమిది నెలల కనిష్ఠ స్థాయి. విలువ రూపంలో 2016 జూలైలో 21.68 బిలియన్ డాలర్లయితే, 2017 జూలైలో ఈ విలువ కేవలం 22.54 బిలియన్ డాలర్లకు పెరిగింది. జూలై నెలలో ఫార్మా, రత్నాలు, ఆభరణాలు, రెడీ-మేడ్ దుస్తుల ఎగుమతుల్లో వృద్ధి నమోదుకాకపోగా, క్షీణత నెలకొంది. ఈ కీలక రంగాల్లో ఎగుమతులు తగ్గడం ఆందోళన కలిగిస్తోందని భారత ఎగుమతుల సంఘాల సమాఖ్య అధ్యక్షుడు గణేష్ గుప్తా పేర్కొన్నారు. అయితే ఇంజనీరింగ్ గూడ్స్, పెట్రోలియం, రసాయనాలు, సముద్ర ఉత్పత్తుల రంగాలు సానుకూల ఫలితాన్ని ఇచ్చాయి.

దిగుమతులు 15.42 శాతం పెరుగుదల

ఇక దిగుమతులు భారీగా 15.42 శాతం పెరిగాయి. విలువ రూపంలో 29.45 బిలియన్ డాలర్ల నుంచి 34 బిలియన్ డాలర్లకు ఎగశాయి. దీనితో వాణిజ్యలోటు 11.44 బిలియన్ డాలర్లుగా నమోదయ్యింది.

పసిడి దిగుమతులు 95 శాతం పైకి...

ఇక పసిడి దిగుమతులు 95 శాతం పెరిగాయి. వార్షికంగా ఈ విలువ 1.07 బిలియన్ డాలర్ల నుంచి 2,19 బిలియన్ డాలర్లకు ఎగసింది. ఇది కరెంట్ అకౌంట్‌లోటు (దేశానికి వచ్చీ-పోయే విదేశీ మారక ద్రవ్యం నిల్వల మధ్య నికర వ్యత్యాసం)పై ప్రతికూల ప్రభావం చూపే అంశం.

చమురు దిగుమతులూ భారీనే..

ఇక జూలైలో క్రూడ్ దిగుమతులు భారీగా జరిగాయి. వార్షికంగా 15 శాతం వృద్ధితో 7.84 బిలియన్ డాలర్లుగా ఈ విలువ నమోదయ్యింది. ఇక మిగిలినవి పసిడిసహా చమురు యేతర దిగుమతులు.

నాలుగు నెలల్లో చూస్తే...

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి జూలై మధ్య కాలంలో చూస్తే... ఎగుమతులు 8.91 శాతం వృద్ధితో 94.75 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. దిగుమతుల విలువ 28.30% వృద్ధితో 146.25 బిలియన్ డాలర్లగా ఉంది. దీనితో వాణిజ్య విలువ ఈ కాలంలో 51.5 బిలియన్ డాలర్లుగా నమోదయ్యింది.

వృద్ధిని ఊహించటం కష్టమవుతోంది

ప్రభుత్వ విధానాలతో ఊహించని పరిణామాలు

- 2008లో ఆర్థిక సంక్షోభంతో వృద్ధి తల్లకిందులు
- తయారీ మినహా అన్ని రంగాలూ ప్రతికూలంలోనే
- ఉద్యోగ నైపుణ్యాల కొరత కొట్టొచ్చినట్లు కనబడుతోంది
- ఆర్‌బీఐ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు వ్యాఖ్యలు



సమావేశంలో మాట్లాడుతున్న దువ్వూరి సుబ్బారావు

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ''పలు ప్రభుత్వ విధానాల కారణంగా దేశ ఆర్థికాభివృద్ధిని ముందే ఊహించడం కష్టం. ఎందుకంటే 2003-08 మధ్య దేశ జీడీపీ 9 శాతం. కానీ, 2008లో ప్రపంచ ఆర్థిక సంక్షోభంతో మొత్తం తల్లకిందులైంది. జీడీపీ 5 శాతానికి పడింది. పెట్టుబడులూ తగ్గాయి. అభివృద్ధికి ప్రధానమైనవి పెట్టుబడులు, ఉత్పాదకత. అవి పెరిగితేనే అభివృద్ధిని అంచనా వేయొచ్చు'' అని రిజర్వ్ బ్యాంక్ మాజీ గవర్నర్ డాక్టర్ దువ్వూరి సుబ్బారావు చెప్పారు. రోటరీ క్లబ్, ఫ్యాప్సీ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారమిక్కడ జరిగిన స్వాతంత్ర్య దినోత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. ''పెద్ద నోట్ల రద్దు తర్వాత వ్యవసాయ, సేవలు, ఐటీ రంగంలో ఉద్యోగాలు పడిపోయాయి. తయారీ రంగంలో పెట్టుబడులు పెరగాలి. అప్పుడే ఉద్యోగాలు వస్తాయి'' అని చెప్పారాయన. దేశంలో ఏటా వేల మంది ఇంజనీర్లు బయటకు వస్తున్నా వీరిలో సగానికి పైగా విద్యార్థులకు నైపుణ్యం ఉండట్లేదని, అమెరికా, జపాన్, యూరప్ వంటి దేశాల్లోనూ ఇదే పరిస్థితి ఉందని చెప్పారాయన. నైపుణ్యమున్న ఉద్యోగుల కోసం ప్రపంచం ఎదురుచూస్తోందంటూ... దీన్ని మనం అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ''ప్రైవేట్ సంస్థల డబ్బులు, ప్రభుత్వం విధానాలు రెండూ కలిస్తేనే పీపీపీ విధానంలో నిపుణులు వస్తారు. ఈ విషయంలో చైనా నుంచి మనం నేర్చుకోవాలి. అక్కడి పీపీపీ విధానాలను అవలంభించాలి'' అని దువ్వూరి సూచించారు. మన విద్యార్థుల్లో నైపుణ్యం, పరిశోధన రెండూ కొదవేనని అభిప్రాయపడ్డారు.

పరిణతి చెందిన మార్కెట్ ఏదీ?

దేశంలో పరిణతి చెందిన మార్కెట్ లేదని దువ్వూరి అభిప్రాయపడ్డారు. వ్యవసాయ రంగంలోని సవాళ్లను గుర్తించి, వాటి పరిష్కారం దిశగా ప్రభుత్వం, బ్యాంకులూ దృష్టిసారించాలని సూచించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అంటే స్థలం, విద్యుత్, నీళ్ల వంటి మౌలిక వసతులు, రాయితీలు అందించడంతోనే పెట్టుబడులు రావని.. కట్టుదిట్టమైన చట్టాలు కూడా ఉంటేనే పారదర్శక పెట్టుబడులొస్తాయని చెప్పారాయన. పెద్ద నోట్ల రద్దు, జీఎస్‌టీతో వృద్ధి నత్తనడకన సాగుతోందని, ఇది మరికొద్ది కాలమేనని చెప్పారు. దీర్ఘకాలంగా బ్రిక్స్‌లోని ఇతర దేశాల కంటే మన దేశ జీడీపీ రెండింతలు వృద్ధి చెందుతుందని చెప్పారాయన. కార్యక్రమంలో రోటరీ క్లబ్ తరఫున జె. అబ్రహం, ఎఫ్‌టాప్సీ అధ్యక్షుడు గౌర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఇక తెలుగులోనూ గూగుల్ సెర్చ్



న్యూఢిల్లీ: టెక్నాలజీ దిగ్గజ కంపెనీ 'గూగుల్' తాజాగా తన వాయిస్ సెర్చ్ ఫీచర్‌కు తెలుగు భాషను యాడ్ చేసింది. దీంతో ఇక తెలుగులో చెబుతూనే గూగుల్‌లో కంటెంట్‌ను సెర్చ్ చేయవచ్చు. తెలుగుతోపాటు ఇకనుంచి తమిళ్, మలయాళం, బెంగాలి, గుజరాతి, కన్నడ, మరాఠి, ఉర్దూ భాషల్లోనూ గూగుల్‌ను జల్లెడ పట్టొచ్చు. కాగా ఇదివరకు కేవలం ఆంగ్లం, హిందీలో మాత్రమే గూగుల్ వాయిస్ సెర్చ్ అందుబాటులో ఉంది. స్మార్ట్‌ఫోన్ యూజర్లు తెలుగులో చెబుతూ గూగుల్ సెర్చ్ చేయాలనుకుంటే.. గూగుల్ యాప్‌లోకి వెళ్లి సెట్టింగ్స్‌లో ఉన్న 'సెర్చ్ లాంగ్వేజ్' ఆప్షన్‌లో ఆంగ్లం బదులుగా తెలుగును ఎంపిక చేసుకోవాల్సి ఉంటుంది.

నిత్యావసరాల ధరలు (హోల్‌సేల్/క్వింటాలుకు)

సరుకు	ధర
పత్తి (వరంగల్, ?) (వ్యాపారుల)	రూ.4,600 (కనిష్ఠం) రూ.5,015 (గరిష్ఠం) (11న ముగింపు)
మిర్చి (వరంగల్, తేజ)	రూ.1,800 (కనిష్ఠం) రూ.4,700 (గరిష్ఠం)
పసుపు (నిజామాబాద్, కొమ్ము)	రూ.3,200 (కనిష్ఠం) రూ.7,871 (గరిష్ఠం) (11న ముగింపు)
ఉల్లి (కర్నూలు)	రూ.260 (కనిష్ఠం) రూ.840 (గరిష్ఠం) (20న ముగింపు)
చక్కెర	రూ.4,080
బియ్యం (కరీంనగర్)	రూ.3,600
కందిపప్పు	రూ.7,300
సుబాబులు (కృష్ణా)	రూ.4,400 (టన్నుకు)
ఆయిల్ పామ్ (పశ్చిమ గోదావరి)	రూ.6,781

గుంటూరులో 'బి న్యూ మొబైల్స్' షోరూమ్



హైదరాబాద్: మొబైల్ రిటైల్ రంగంలో ఉన్న 'బి న్యూ మొబైల్స్' తాజాగా గుంటూరులో కొత్త మొబైల్ షోరూమ్‌ను ఏర్పాటు చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో సంస్థ ఇది 29వ షోరూమ్. సినీ తార కేథరిన్ థెరిస్సా సోమవారం ఈ షోరూమ్‌ను ప్రారంభించారు. గుంటూరు జిల్లాలో ఇది అతిపెద్ద మల్టీ బ్రాండ్ మొబైల్స్ షోరూమ్ అని సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. కాగా ఈ షోరూమ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో యాంకర్ శ్రీముఖి కూడా పాల్గొన్నారు.

స్టాక్ మార్కెట్లో తగ్గిన విదేశీ ఇన్వెస్టర్ల పెట్టుబడులు

న్యూఢిల్లీ: భారత ఈక్విటీ మార్కెట్లో విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్ల (ఎఫ్‌పీఐలు) పెట్టుబడులు ఏప్రిల్–జూన్ క్వార్టర్లో గణనీయంగా తగ్గాయి. ఈ ఏడాది జనవరి– మార్చి క్వార్టర్లో వీరి ఈక్విటీ పెట్టుబడులు 6 బిలియన్ డాలర్లుగా, జూన్ త్రైమాసికంలో అవి 2.12 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. అయితే స్టాక్ మార్కెట్లో విదేశీ ఇన్వెస్టర్ల పెట్టుబడుల విలువ మాత్రం జూన్ క్వార్టర్లో 366 బిలియన్ డాలర్ల నుంచి 383 బిలియన్ డాలర్లకు పెరిగినట్లు మార్నింగ్‌స్టార్ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వయిజర్ విడుదల చేసిన నివేదిక పేర్కొంది. అంతర్జాతీయంగా పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, దేశీయంగా జీఎస్టీ అమలు వంటి అనిశ్చిత అంశాలు విదేశీ పెట్టుబడులు నెమ్మదించడానికి కారణమని మార్నింగ్‌స్టార్ వివరించింది.

సెన్సెక్స్ 235 పాయింట్ల ర్యాలీ

నిఫ్టీ 83 పాయింట్లు అప్

- అమెరికా – ఉత్తరకొరియాల మధ్య ఉద్రిక్తతలు తగ్గిన ప్రభావం



ముంబై: అమెరికా– ఉత్తరకొరియాల మధ్య ఉద్రిక్తతలు తాత్కాలికంగా చల్లబడటంతో సోమవారం ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు ముందుకు వచ్చారు. దాంతో బీఎస్‌ఈ సెన్సెక్స్ 235 పాయింట్ల ర్యాలీతో 31,449 పాయింట్ల వద్ద ముగిసింది. అనుమానాస్పద షెల్ కంపెనీలపై సెబీ ట్రేడింగ్ నిషేధం విధించడం, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల కారణంగా గత వారం సెన్సెక్స్ 1,112 పాయింట్లు పతనమైన సంగతి తెలిసిందే. భౌగోళిక ఉద్రిక్తతలు పెంచే చర్యలకు పాల్పడవద్దంటూ చైనా అధ్యక్షుడు అమెరికా, ఉత్తర కొరియాలను సూచించడం, ఉత్తర కొరియాతో ప్రస్తుతం యుద్ధంచేసే యోచన లేదంటూ అమెరికా అధికారులు ప్రకటించడం వంటి అంశాలు ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్లకు ఊరటనిచ్చాయి. దాంతో పలు దేశాల స్టాక్ సూచీలు ర్యాలీ జరిపాయి. ఈ క్రమంలోనే సెన్సెక్స్‌తోపాటు ఎన్ఎస్‌ఈ నిఫ్టీ 83 పాయింట్లు పెరిగి 9,794 పాయింట్ల వద్ద క్లోజయ్యింది. తాజా మార్కెట్ ర్యాలీలో మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ షేర్లు అధికంగా పెరిగాయి. అమెరికాలో ద్రవ్యోల్బణం తగ్గినట్లు గణాంకాలు వెలువడటంతో ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లు పెంచే అవకాశాలు సన్నగిల్లడం కూడా సెంటిమెంట్ బలపడేందుకు దోహదపడిందని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ రీసెర్చ్ హెడ్ వినోద్ నాయర్ చెప్పారు.

సిప్లా 5 శాతం అప్...

జూన్ త్రైమాసికంలో నికరలాభం 24 శాతం పెరగడంతో ఔషధ కంపెనీ సిప్లా షేరు 5 శాతం ఎగసి రూ. 570 వద్ద ముగిసింది. సెన్సెక్స్–30లో అధికంగా పెరిగిన షేరు ఇదే. మరో ఫార్మా కంపెనీ సన్‌ఫార్మా 4.7 శాతం ర్యాలీ జరిపింది. టాటా స్టీల్ 4.21 శాతం, అదాని పోర్ట్స్ 3 శాతం, హీరో మోటో కార్ప్ 2.87 శాతం, లుపిన్ 2.2 శాతం చొప్పున పెరిగాయి. టీసీఎస్, హెచ్‌డీఎఫ్‌సీ, భారతి ఎయిర్‌టెల్, కొటక్ బ్యాంక్‌లు 1 శాతంపైగా క్షీణించాయి. వివిధ రంగాల సూచీల్లో ఎక్కువగా బీఎస్‌ఈ రియల్టీ సూచీ 5.95 శాతం పెరిగింది. ఈ సూచీలో భాగమైన డీఎల్‌ఎఫ్ 16.5 శాతం ర్యాలీ జరపడం విశేషం. మెటల్, కన్సూమర్ డ్యూరబుల్స్, పవర్ సూచీలు కూడా ఎగిశాయి. అయితే ఐటీ ఇండెక్స్ నష్టాల్లో ముగిసింది.

నేడు మార్కెట్లకు సెలవు

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం ఎన్ఎస్‌ఈ, బీఎస్‌ఈలకు సెలవు. తిరిగి బుధవారం ట్రేడింగ్ పునఃప్రారంభమవుతుంది.

స్టాక్ మార్కెట్ డేటా

టర్నోవర్ (రూ. కోట్లలో)

బీఎస్‌ఈ	3,132
ఎన్ఎస్‌ఈ (క్యాష్)	23,897
ఎన్ఎస్‌ఈ (డెరివేటివ్స్)	3,68,608
ఎఫ్ఐఐ	-1,639
డీఐఐ	1,619

నిషేధం తొలగింపు తర్వాత 20% పతనం

షెల్ కంపెనీల్లో ఇన్వెస్టర్ల అమ్మకాలు



న్యూఢిల్లీ: అనుమానాస్పద షెల్ కంపెనీలపై సెబీ విధించిన ట్రేడింగ్ నిషేధాన్ని సవాలు చేయడం ద్వారా శాట్ నుంచి ఊరటపొందిన షెల్ కంపెనీల షేర్లు 20 శాతం వరకూ పతనమయ్యాయి. పార్శ్వనాథ్ డెవలపర్స్, పిన్‌కాన్ స్పిరిట్, సిగ్నెట్ ఇండస్ట్రీస్‌లతో పాటు మరో మూడు కంపెనీలు సెబీ ఉత్తర్వులపై శాట్‌ను ఆశ్రయించగా, వాటి నిషేధంపై స్టే మంజూరయ్యింది. దాంతో ఈ కౌంటర్లలో సోమవారం ట్రేడింగ్ పునఃప్రారంభంకాగా, పార్శ్వనాథ్ షేరు 9.81 శాతం క్షీణించి లోయర్ సర్క్యూట్ రూ. 21.15 వద్ద ఫ్రీజ్ అయ్యింది. పిన్‌కాన్ స్పిరిట్ 19.96 శాతం పతనమై లోయర్ సర్క్యూట్ రూ. 57.35 వద్ద ముగిసింది. సిగ్నెట్ ఇండస్ట్రీస్ 19.96 శాతం క్షీణించి రూ. 8.94 వద్ద, ఎస్‌క్యూఎస్ ఇండియా 15.86 శాతం తగ్గుదలతో రూ. 422 వద్ద క్లోజయ్యాయి. బీఎస్‌ఈలో మాత్రమే లిస్టయిన కవిట్ ఇండస్ట్రీస్, కల్పన ఇండస్ట్రీస్ షేర్లు 4.90 శాతం క్షీణతతో లోయర్ సర్క్యూట్ పరిమితి రూ. 36.80, రూ. 30.35 వద్ద ఫ్రీజ్ అయ్యాయి.

ఐవీఆర్‌సీఎల్‌కు పెరిగిన నష్టాలు

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: జూన్ త్రైమాసికం స్టాండలోన్ ఫలితాల్లో ఐవీఆర్‌సీఎల్ నష్టాలు క్రితంతో పోలిస్తే రూ.153 కోట్ల నుంచి రూ.245 కోట్లకు చేరాయి. టర్నోవరు రూ.452 కోట్ల నుంచి రూ.522 కోట్లకు పెరిగింది.

మూడు రెట్లు పెరిగిన గాయత్రి లాభం..

గాయత్రి ప్రాజెక్ట్స్ స్టాండలోన్ ఫలితాల్లో నికరలాభం క్రితంతో పోలిస్తే సుమారు మూడు రెట్లు అధికమై రూ.45 కోట్లు నమోదు చేసింది. టర్నోవరు రూ.440 కోట్ల నుంచి రూ.660 కోట్లకు చేరింది.

గాయత్రి షుగర్స్‌కు నష్టం..

జూన్ క్వార్టరులో గాయత్రి షుగర్స్‌కు రూ.9 కోట్ల నష్టం వాటిల్లింది. అంత క్రితం ఏడాది ఇదే కాలంలో రూ.15 కోట్ల నికరలాభం ఆర్జించింది. టర్నోవరు రూ.132 కోట్ల నుంచి రూ.15 కోట్లకు పడింది.

ఎన్‌సీఎల్ లాభం రూ.16 కోట్లు..

జూన్ క్వార్టరు స్టాండలోన్ ఫలితాల్లో ఎన్‌సీఎల్ ఇండస్ట్రీస్ నికరలాభం రూ.9 కోట్ల నుంచి రూ.16 కోట్లకు ఎగిసింది. టర్నోవరు రూ.192 కోట్ల నుంచి రూ.227 కోట్లకు చేరింది.

సువెన్‌లైఫ్ లాభం రూ.29 కోట్లు..

త్రైమాసికం స్టాండలోన్ ఫలితాల్లో సువెన్‌లైఫ్ నికరలాభం క్రితంతో పోలిస్తే సుమారు 9% తగ్గి రూ.29 కోట్లు నమోదు చేసింది. టర్నోవరు రూ.137 కోట్ల నుంచి రూ.146 కోట్లకు చేరింది.

స్వల్పంగా తగ్గిన గ్రాన్యూల్స్ లాభం..

గ్రాన్యూల్స్ ఇండియా జూన్ క్వార్టరు కన్సాలిడేటెడ్ ఫలితాల్లో నికరలాభం క్రితంతో పోలిస్తే రూ.40 కోట్ల నుంచి రూ.37 కోట్లకు చేరింది. టర్నోవరు రూ.353 కోట్ల నుంచి రూ.386 కోట్లకు ఎగిసింది. రూ.1 విలువ కలిగిన ఒక్కో షేరుపై 25 పైసల తొలి మధ్యంతర డివిడెండు చెల్లించాలని నిర్ణయించింది.

30 శాతం పెరిగిన పెన్నార్ లాభం..

జూన్ త్రైమాసికం కన్సాలిడేటెడ్ ఫలితాల్లో పెన్నార్ ఇండస్ట్రీస్ నికరలాభం క్రితంతో పోలిస్తే 30 శాతం పెరిగి రూ.13 కోట్లు నమోదు చేసింది. టర్నోవరు రూ.338 కోట్ల నుంచి రూ.460 కోట్లకు చేరింది.

పన్ను రేటు తగ్గించరూ..!

జీఎస్‌టీ కౌన్సిల్‌కు వినతుల వెల్లువ

- 133 ఉత్పత్తులపై అభ్యర్థనలు



న్యూఢిల్లీ: ఉత్పత్తులపై పన్నులు తగ్గించాలని కోరుతూ జీఎస్టీ కౌన్సిల్ ముందుకు భారీగా దరఖాస్తులు వచ్చి చేరుతున్నాయి. హెల్మెట్ల నుంచి హైబ్రిడ్ కార్ల వరకు మొత్తం 133 ఉత్పత్తులకు సంబంధించి వినతులు ఇందులో ఉన్నట్టు అధికార వర్గాలు తెలిపాయి. జూలై 1 నుంచి జీఎస్టీ అమల్లోకి వచ్చిన విషయం తెలిసిందే. జీఎస్టీలో భాగంగా 5, 12, 18, 28 శాతం చొప్పున నాలుగు రకాల పన్ను శ్లాబుల్లో అన్ని వస్తువులు, సేవలను సర్దుబాటు చేశారు. అంతకుముందుతో పోలిస్తే కొన్నింటిపై రేట్లు తగ్గగా, కొన్నింటిపై పెరిగిపోయాయి. దీంతో నూతన పన్ను రేట్లపై కొన్ని రంగాలు సంతృప్తికరంగా లేవని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఐటీ రంగం భారీ సంఖ్యలో ఉపాధి అవకాశాలు కల్పిస్తుండటంతో ఈ రంగానికి చెందిన ఉత్పత్తులు, సేవలపై పన్నును ప్రస్తుతమున్న 18 శాతం నుంచి 12 శాతానికి తగ్గించాలన్నది ఇందులో ఒకటి. అలాగే, ఐటీ హార్డ్‌వేర్‌పై 28 శాతం పన్నును 18 శాతానికి తగ్గించాలన్న డిమాండ్ కూడా ఉంది. ఇక జీఎస్టీలో హెల్మెట్లపై పన్నును 18 శాతం వేశారు. దాన్ని 5 శాతానికి తగ్గించాలని ఈ రంగం కోరుతోంది. అలాగే, టెక్స్‌టైల్స్‌పై 5 శాతం పన్ను రేటును పూర్తిగా ఎత్తేయాలని ఈ రంగం డిమాండ్ చేస్తోంది. ట్రాక్టర్లపై పన్నును 12 శాతం నుంచి 5 శాతానికి, గ్రానైట్ శ్లాబులపై 28 శాతం నుంచి 18 శాతానికి, నమ్కీన్, భూజియాస్, ఆలుగడ్డ చిప్స్‌పై 12 నుంచి 5 శాతానికి, కుల్ఫీ, వేరుశనగ చక్కీలపైనా పన్ను రేటును సవరించాలన్న డిమాండ్లు జీఎస్టీ కౌన్సిల్ ముందుకు వచ్చాయి. ఇక సేమ్యాపై 5 శాతం పన్ను ఉండగా, అదే తరహా ఉత్పత్తులైన మాక్రోనీ/పాస్తా/నూడుల్స్‌పై 18 శాతం పన్ను అమలవుతోంది. దీంతో వీటిపైనా పన్నును 5 శాతానికి తగ్గించాలన్న వినతులు వచ్చాయి.

తాగేనీరు, మోటారుసైకిళ్లపైనా...

20 లీటర్ల మంచి నీటి క్యాన్లు, పౌచుల్లో విక్రయించే తాగే నీరుపై 18% పన్ను విధిస్తున్నారు. వీటితోపాటు హెయిర్‌పిన్, ఎల్పీజీ స్టవ్‌లు, గొడుగులు, రాసే పరికరాలు, వెట్ గ్రైండర్లు, బరువు తూచే యంత్రాలు, నమిలే పొగాకు ఉత్పత్తులు, ప్రింటర్లు, చేతి తయారీ కార్పెట్లు, టెక్స్‌టైల్ యంత్రాలపైనా పన్ను తగ్గించాలని అభ్యర్థనలు వచ్చాయి. 350సీసీ సామర్థ్యానికి మించిన మోటారు సైకిళ్లపై 28% పన్ను రేటుకు అదనంగా 3% సెస్సు అమలవుతోంది. రాయల్ ఎన్‌ఫీల్డ్ ఉత్పత్తులన్నీ ఈ సామర్థ్యం ఉన్నవే. దేశీయ తయారీని ప్రోత్సహించే చర్యల్లో భాగంగా ఈ సెస్సును తీసేయాలన్న డిమాండ్ కూడా ఉంది. హైబ్రిడ్ కార్లపై 15% సెస్సును 3 శాతానికి తగ్గించాలని, పర్యావరణానికి అనుకూలమైనవి కనుక వీటిని ప్రోత్సహించాలన్న సూచనలు కూడా ఉన్నాయి. ఇంకా పన్ను తగ్గించాలంటూ వచ్చిన దరఖాస్తుల్లో ఎండుచేపలు, ప్లాస్టిక్ తుక్కు, చేపల వలలు, ఫర్నిచర్, ముడి గ్రానైట్, ఫినిష్డ్ గ్రానైట్, ఫ్లైయాష్ బ్రిక్స్ కూడా ఉన్నాయి. ఈ వినతుల్లో కొన్నింటిని ఫిట్‌మెంట్ కమిటీకి ప్రతిపాదించడం జరిగిందని, కమిటీ సూచనలకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని అధికార వర్గాలు తెలిపాయి.

కార్పొ బ్రీఫ్

జీఎంఆర్: జీఎంఆర్ రాజమండ్రి ఎనర్జీలో ఉన్న 55 శాతం వాటా విక్రయానికి ఐడీబీఐ బ్యాంకు నేతృత్వంలోని కన్సార్షియంకు గడువు ఇచ్చేందుకు ఆర్‌బీఐ నిరాకరించింది.

బులియన్ రూ.లలో

ముంబై			
బంగారం (99.9, 10గ్రా)	29,020	▼	190
బంగారం (99.5, 10గ్రా)	28,870	▼	190
వెండి (కిలో)	38,810	▼	300
చెన్నై			
బంగారం (24 క్యారెట్లు)	--		
బంగారం (22 క్యారెట్లు)	27,690	▼	140
వెండి (కిలో)	--		
హైదరాబాద్			
బంగారం (24 క్యారెట్లు)	29,680	▼	90
బంగారం (22 క్యారెట్లు)	27,750	▼	80
వెండి(కిలో)	39,670		0
ప్రొద్దుటూరు			
బంగారం (24 క్యారెట్లు)	29,900	▼	50
బంగారం (22 క్యారెట్లు)	27,780		0
వెండి(కిలో)	40,000		0
విశాఖపట్నం			
బంగారం (24 క్యారెట్లు)	30,060	▼	140
బంగారం (22 క్యారెట్లు)	27,650	▼	130
వెండి(కిలో)	40,500		0
విజయవాడ			
బంగారం (24 క్యారెట్లు)	30,000		
బంగారం (22 క్యారెట్లు)	27,900		
వెండి(కిలో)	40,200		
ఏపీ బులియన్ అసోసియేషన్			
బంగారం (24 క్యారెట్లు)	30,000		
బంగారం (22 క్యారెట్లు)	27,780		
వెండి(కిలో)	40,100		

గమనిక: గిట్టుబాటు, నిల్వ, పోటీ వంటి పలు అంశాల ప్రాతిపదికన షాపుల మధ్య పసిడి ధరల్లో కొంత వ్యత్యాసం ఉండవచ్చు.

వడ్డీ రేట్లు

బేస్‌రేట్ రేంజ్	9.00 – 9.55
డిపాజిట్ రేట్ రేంజ్ (ఏడాది)	6.25 – 6.75
డాలర్ లిబార్ (6 నెలలు)	1.45

అంకెలు శాతాల్లో

ముడిచమురు... (బ్యారెల్)

నైమెక్స్ లైట్ స్వీట్	47.94 (రాత్రి 11.30కు)	$48.82 (శుక్రవారం ముగింపు)
బ్రెంట్	51.06 (రాత్రి 11.30కు)	$52.10 (శుక్రవారం ముగింపు)

కోడిగుడ్లు (హోల్‌సేల్ -నెక్ /100కు రూ.లలో) 15-8-2017

విశాఖ	360–00
చిత్తూరు	390–00
వరంగల్	353–00
ముంబై	396–00
చెన్నై	397–00
విజయవాడ	357–00
గోదావరి	357–00
నమక్కల్	384–00
14-8-2017 ఫామ్ ధర...	
హైదరాబాద్	351–00
రిటైల్ (ఒక గుడ్డుకు)	4.10
బెంగళూరు	375–00
ఢిల్లీ	370–00
కోల్‌కతా	390–00

ఎన్ఎస్‌ఈ నగదు విభాగంలో ట్రేడైన షేర్లు

కంపెనీ పేరు	ముగింపు ధర	క్రితం ముగింపు
ACC LIMITED	1784.8	1760.55
ADANI PORT	396.2	382.75
AMBUJA CEME	265.1	263.35
ASIAN PAINT	1154	1143.9
AXIS BANK L	491.75	489.7
BAJAJ AUTO	2831.6	2788.2
BANK OF BAR	142.25	142.25
BHARTI AIRT	408.55	414.55
BOSCH LIMIT	22138.1	22623.2
BHARAT PETR	478.35	484.3
CIPLA LTD	570.05	541.4
COAL INDIA	238.15	235.9
EICHER MOTO	30385.6	29627.35
GAIL (INDIA	372.5	368.95
HCL TECHNOL	860.1	872.3
HDFC LTD	1713.95	1695.35
HDFC BANK L	1757.2	1749.05
HERO MOTOCO	3957.05	3840.9
HINDALCO I	229.15	221
HIND.Unilever	1155.7	1152.8
INDIABULLS	1175.75	1149.9
ICICI BANK	291.8	286.95
INDUSIND BA	1624.7	1625.35
BHARTI INFR	379.85	382.3
INFOSYS LIM	981.45	987.7
INDIAN OIL	419.45	411.8
ITC LTD	271.25	271.5
KOTAK MAHIN	982.6	992.2
LARSEN & TO	1146.9	1131.95
LUPIN LIMIT	966.85	940.9
MAHINDRA &	1355.75	1348.05
MARUTI SUZU	7608.45	7457.4
NTPC LTD	171.75	168.85
OIL AND NAT	161.7	159.65
POWER GRID	222.75	218.9
RELIANCE IN	1573.05	1546.25
STATE BANK	278.2	280.15
SUN PHARMAC	471.8	450
TATA MOTORS	375.4	374.5
TATA MOTORS	226.45	223.2
TATA POWER	79.55	76.55
TATA STEEL	623.75	596.75
TATA CONSUL	2469.4	2496.05
TECH MAHIND	402.2	402.8
ULTRATECH C	3960.5	3922.55
VEDANTA LIM	289.15	279.1
WIPRO LTD	288.5	289.7
YES BANK LI	1778.5	1739.4
ZEE ENTERTA	517.2	504.9

నిఫ్టీ నెక్స్ ఫిఫ్టీ

ABB INDIA L	1349.95	1343.05
ASHOK LEYLA	104.75	102.65
BAJAJ FINSE	5222.05	4992
BAJAJ FINAN	1710.9	1695.4
BHARAT ELEC	176.25	171.15
BHEL	126.45	125
BRITANNIA I	4160	4101.95
CADILA HEAL	485.05	482.5
COLGATE PAL	1047.1	1047.25
CONTAINER C	1170.05	1157.95
CUMMINS IND	886.8	892
DABUR INDIA	307.1	303.4
DLF LIMITED	181.65	155.55
EMAMI LIMIT	1113.25	1075.8
GLAXOSMITHK	2402.75	2380.9
GLENMARK PH	629.8	616.6
GODREJ CONS	917.45	899.8
GLAXOSMITHK	5366.3	5324.9
HAVELLS IND	476.1	458.65
HIND.Petroleum	438.6	429.05
HIND.Zinc	281	270.5
ICICI PRU L	433.05	427.35
IDEA CELLUL	86.3	86.2
INTERGLOBE	1284.95	1242.35
JSW STEEL L	232.35	223.5
LIC HOUSING	657.2	651.8
MARICO LIMI	318.35	319.95
UNITED SPIR	2474.95	2418.8
MOTHERSON S	323.55	323.25
NHPC LTD	31.15	30.3
NMDC LTD.	120.95	117.65
ORACLE FIN	3591.1	3457
OIL INDIA L	280.05	278.95
PIRAMAL ENT	2759.55	2701.85
PETRONET LN	217.4	210.95
POWER FIN C	119	117.65
P&G HYGIENE	8131.55	7955.35
PIDILITE IN	812.8	790.3
PUNJAB NATI	143.2	140.35
RURAL ELEC	166.85	165.2
STEEL AUTHO	58.05	56.5
SHREE CEMEN	17544.15	17524.1
SIEMENS LTD	1289.15	1282.65
SHRIRAM TRA	973.4	952.05
SUN TV NETW	750.7	706.9
TITAN COMPA	630.4	607
TORRENT PHA	1220.2	1216.05
UNITED BREW	797.45	787.6
UPL LIMITED	858.45	811.35

A B C D

3M INDIA LI	13860.65	13590.05
63 MOONS TE	62.55	64.3
8K MILES SO	486.25	491.5
AARTI DRUGS	513.15	515.05
AARTI INDUS	874.95	864.75
ABAN OFFSHO	163.95	162.7
ABBOTT INDI	4317.55	4337.2
ACCELYA KAL	1350.2	1372.6
ACCORD SYNE	55.5	59.75
ACTION CONS	63.95	60.25
ADANI ENTER	116.65	113.7
ADANI TRANS	109.85	107.85
ADF FOODS L	212.2	216.95
ADITYA BIRL	84.8	80.8
ADITYA BIRL	164.15	162.25
ADLABS ENTE	59.05	58.05
ADOR WELDIN	374.5	365.2
ADVANCED EN	291.3	278.2
ADVANI HOT.	58.85	54.9
AEGIS LOGIS	189.05	181.35
AGRI-TECH (	66.45	60.45
AGRO TECH F	510.35	511.7
AHLUWALIA C	265.25	260.95
AIA ENGINEE	1406.05	1388.25
AIRAN LIMIT	143.05	138.95
AJANTA PHAR	1238.35	1224.3
AJMERA REAL	184.9	180.45
AKASH INFRA	79	78
AKSHARCHEM	730.6	696.35
AKZO NOBEL	1783.35	1770.05
ALBERT DAVI	304.05	299.05
ALEMBIC PHA	521	515
ALICON CAST	529.8	527.85
ALKALI META	58.3	58.25
ALKEM LABOR	1749.4	1705.75
ALKYL AMINE	376.7	364.8
ALLAHABAD B	65.2	64.6
ALLCARGO LO	165.9	162.25
ALLSEC TECH	345	345.1
ALPHAGEO (I	804.75	794.3
AMBIKA COTT	1330.2	1295.1
AMRUTAJAN H	603.4	590.75
ANANT RAJ L	53.65	51.5
ANJANI PORT	206.55	200.05
APAR INDUST	749.95	721.1
APCOTEX IND	408.4	400.1
APL APOLLO	1526.3	1556.15
APOLLO HOSP	1191.25	1217.25
APOLLO SIND	708.65	738.25
APOLLO TYRE	262.9	257.05
APTECH LIMI	211.05	205.5
ARCHIDPLY I	86.35	85.75
ARCOTECH LI	84.95	85
ARIHANT SUP	175.2	172.8
ARMAN FIN S	186.05	183
ARO GRANITE	61.25	59.45
ARROW GREEN	529.95	538.15
ARSHIYA LIM	66.85	65.05
ARTEM GLOBA	123.05	121.7
ARVIND LIMI	370.95	365.5
ARVIND SMAR	133.4	128.1
ASAHI INDIA	300.45	284.2
ASAHI SONGW	285.55	277.4
ASHAPURA IN	397.6	395.2
ASHIANA HOU	171.75	172.15
ASHOKA BUIL	188.3	176.4
ASIAN GRANI	399.2	399.8
ASIAN HOTEL	128.15	127.15
ASIAN HOTEL	169.1	173.25
ASIAN HOTEL	273.15	269.45
ASTEC LIFES	571.35	556
ASTRA MICRO	123.25	120.3
ASTRAL POLY	651.7	641.9
ASTRAZENECA	900.2	900.15
ATLANTA LIM	87.05	85.5
ATUL AUTO L	440.2	420.35
ATUL LTD	2100.55	2056.75
AU SMALL FI	540.4	541.5
AURIONPRO S	118.65	114.95
AUTOLINE IN	78.3	76.85
AUTOLITE (I	60.55	56.05
AUTOMOTIVE	71.85	67.7
AUTOMOTIVE	746.85	734.85
AVANTI FEED	1898.5	1646.8
AVENUE SUPE	902.45	890.1
AXISCADES E	140.2	133.75
AYM SYNTEX	60.15	63.4
BAJAJ CORP	410.95	402.25
BAJAJ ELECT	304.75	306.7
BAJAJ HOLDI	2555.7	2515.65
BAL PHARMA	94.1	91.6
BALAJI TELE	154.35	152.8
BALKRISHNA	81.75	80.05
BALKRISHNA	1531.25	1509.9
BALMER LAWR	229.5	228.05
BALRAMPUR C	169.3	165.15
BANARAS BEA	51.05	52.15
BANCO PRODU	204.45	205.6
BANK OF IND	144.95	143.05
BANNARI AM	303.05	295.7
BANNARI AMM	1902.75	1903.95
BANSWARA SY	137.6	138.45
BASF INDIA	1422.5	1393.3
BATA INDIA	659.75	635.5
BAYER CROPS	4251.85	4248.85
BEARDSELL L	52.35	50.5
BEML LIMITE	1749.7	1556.2
BERGER PAIN	247.4	238.2
BF INVESTME	161.8	154.45
BF UTILITIE	337.2	326.8
BGR ENERGY	128.75	126.55
BHAGERIA IN	263.75	235.25
BHANSALI EN	76.55	75.85
BHARAT BIJL	1192.35	1177.1
BHARAT FIN	802.75	785.9
BHARAT FORG	1180.8	1158.9
BHARAT GEAR	139.05	133.65
BHARAT RASA	3082.9	3025.85
BHARAT WIRE	84.3	79.1
BHARTIYA IN	572.5	559.4
BHUSHAN STE	65.65	63.7
BIGBLOC CON	84.15	86.85
BINANI INDU	71.9	68.4
BIOCON LIMI	349.3	340.55
BIRLA CORPO	946.75	928.5
BLISS GVS P	163.15	160.8
BLS INTL SE	179.65	179.8
BLUE DART E	3943.9	3926.45
BLUE STAR L	705.6	672.8
BODAL CHEMI	167.6	166.05
BOMBAY BURM	889.2	884.15
BOMBAY DYEI	74.85	70.6
BOMBAY RAYO	131.3	129.4
BPL LTD	56.9	55.4
BRIGADE ENT	263.8	251.4
BROOKS LAB	105.75	102.2
BSE LIMITED	997.55	997.1
BSL LTD	59.7	58.35
BTRFLY GAND	163.25	161.2
CAMBRIDGE T	66.9	66.5
CAMLIN FINE	78.85	76.55
CAN FIN HOM	2930.6	2882.3
CANARA BANK	330.3	325.9
CANTABIL RE	67.95	64.65
CAPITAL FIR	730.6	705.45
CAPITAL TRU	447.4	451.15
CAPLIN POIN	688.5	678.5
CAPRI GLOBA	61.8	58.8
CARBORUNDUM	340.55	327.75
CARE RATING	1557.9	1571.2
CAREER POIN	95.1	94.3
CASTROL IND	378.6	374.5
CCL PRODUCT	277.7	279.5
CCL PRODUCT	290.5	288
CEAT LIMITE	1698.1	1693.35
CENTRAL BAN	77.05	73.2
CENTRAL DEP	316	304.55
CENTUM ELEC	600.85	587.1
CENTURY ENK	306.85	306.8
CENTURY PLY	261.4	254.45
CENTURY TEX	1210.7	1176.95
CERA SANITA	2775.05	2730.45
CESC LTD	941.25	918.15
CG POWER AN	81.45	77.05
CHAMBAL FER	137.65	132.95
CHENNAI PET	378.05	386.7
CHOLAMANDAL	1150.9	1143.45
CIGNITI TEC	180.55	164.15
CIMMCO LIMI	82.6	79.35
CINELINE IN	69.4	67.9
CITY UNION	156.1	155.2
CL EDUCATE	384.9	375.25
CLARIANT CH	589.95	574.1
CMI LIMITED	197.85	197.1
COCHIN SHIP	542.3	528.15
COFFEE DAY	238.4	237.4
CONSO. FIN.	61.75	62.1
CONTROL PRI	394.45	385.6
CORAL INDIA	62.6	63.05
CORDS CABLE	107.9	105.75
COROMANDEL	425.35	406.25
COSMO FILMS	370.8	380.3
COX & KINGS	270.05	265.7
CREATIVE PE	108.05	108
CREST VENTU	160.25	157.1
CRISIL LTD	1844.65	1828.05
CROMPT GREA	225.15	224.1
CUPID LIMIT	270.65	269.85
CYIENT LIMI	490.9	492.95
D-LINK INDI	92.35	89.9
D.B.CORP LT	372.55	366.7
DALMIA BHAR	159.15	154.95
DALMIA BHAR	2554.65	2493.35
DAMODAR IND	82	77
DATAMATICS	99.75	97.65
DCB BANK LI	181.15	173.85
DCM LTD	122.95	116.25
DCM SHRIRAM	384.45	368.8
DE NORA IND	262.4	253.3
DECCAN CEME	1128.45	1091.9
DEEP INDUST	209.95	200.15
DEEPAK FERT	345.65	336.15
DEEPAK NITR	149.6	145.65
DELTA CORP	167.95	164.1
DEN NETWORK	81.55	76.7
DEWAN HOUSI	438.75	416.8
DFM FOODS L	1383.95	1394.45
DHAMPUR SUG	256.75	240.05
DHANUKA AGR	754.45	730.6
DHUNSERI IN	386.65	332.05
DHUNSERI PE	81.9	78.65
DHUNSERI TE	285	277.6
DIC INDIA L	523.6	502.95
DILIP BUILD	523.55	521.45
DISH TV IND	73.4	71.25
DOLLAR INDU	2093.5	2055.35
DOLPHIN OFF	78.55	76
DONEAR IND.	60.1	55.05
DR. LAL PAT	806.35	807
DWARIKESH S	68.35	67.7
DYNAMATIC T	2144.05	2140.55
DYNEMIC PRO	117.7	114.7

E F G H

ECE INDUSTR	213.85	205.65
ECLERX SERV	1279.6	1252.3
EDELWEISS F	239.8	236.9
EID PARRY I	308.95	299.4
EIH ASSOCIA	320	321.5
EIH LIMITED	130.3	131.35
EIMCO ELECO	506.9	496.35
ELGI EQUIPM	223.4	218.95
EMAMI INFRA	145.55	133.55
EMKAY TAP &	450	450
EMMBI INDUS	182.9	181.15
ENDURANCE T	1002.1	973.2
ENGINEERS I	150.7	149.6
ENTERTAIN N	810.05	797.3
EQUITAS HOL	155.95	155.75
ERIS LIFESC	541.2	528.25
EROS INTL M	193.4	189.75
ESAB INDIA	681.7	678.35
ESCORTS IND	611.55	592.4
ESSEL PROPA	259.8	246.95
EURO (I) FR	141.2	137.8
EVEREADY IN	304.75	301
EVEREST IND	324.35	317.6
EXCEL CROP	1740.05	1765.65
EXCEL INDUS	421.75	403.15
EXIDE INDUS	207.95	203
FAIRCHEM SP	421.85	426.35
FDC LIMITED	169.55	171
FEDDERS ELE	65.4	62.55
FEDERAL BAN	108.8	105.65
FEDERAL-MOG	522.8	534.2
FIEM INDUST	893	875.45
FILATEX IND	133.05	131.3
FINOLEX CAB	510.4	495.05
FINOLEX IND	585.9	574.4
FLEXITUFF I	82.45	80.15
FORTIS HEAL	150	151.95
FORTUNE FIN	286.45	293.25
FOSECO INDI	1351.9	1339.3
FUT LIFESTY	315.3	311.9
FUTURE MKT	70.35	67.6
FUTURE RETA	466.4	445
G M BREWERI	400.55	396.95
GABRIEL IND	174.75	166.65
GANDHI SPL.	291.55	288.5
GANESH HOUS	129.4	123.4
GANESHA ECO	339.2	331.35
GARWARE-WAL	877.6	875.7
GATEWAY DIS	247.3	247.9
GAYATRI PRO	161.15	153.5
GE POWER IN	673.25	666.6
GE T&D INDI	383.85	387.7
GEECEE VENT	116.4	113.05
GENESYS INT	233.3	220.55
GEOJIT FINA	99.95	97.1
GHCL LIMITE	226.1	225
GIC HOUSING	488.65	475.2
GILLANDERS	61.35	60.05
GILLETTE IN	5320	5138.55
GITANJALI G	61.65	55.85
GKW LIMITED	421	427.3
GLOBAL EDUC	220	220
GLOBAL VEC	131.35	128
GLOBUS SPIR	66.55	64.8
GNA AXLES L	261.4	257.75
GOCL CORPOR	517.65	491.9
GODAWARI PO	117.7	127.65
GODFREY PHI	909.75	895.55
GODREJ INDU	576.3	559.3
GODREJ PROP	509.85	498.55
GOKALDAS EX	86.65	83.15
GOLDIAM INT	78.25	76.3
GOODLUCK IN	80.8	80.7
GP PETROLEU	83.25	76.95
GPT INFRAPR	144.4	136.6
GRAPHITE IN	241.05	235.6
GRASIM INDU	1108.65	1060.75
GRAVITA IND	93.85	93.3
GREAVES COT	149.25	150.75
GREENLAM IN	875	828.7
GREENPLY IN	274.9	269.2
GRINDWELL N	386.8	380.6
GRP LIMITED	1349.95	1345.7
GRUH FINANC	463.8	465.7
GTPL HATHWA	141.25	141.95
GUFIC BIOSC	70.55	68.95
GUJ IND POW	117.7	114.1
GUJ NAR VAL	268.5	267.45
GUJ STATE F	127.05	123.6
GUJ. APOLLO	185.8	179.95
GUJARAT ALK	389.2	390.75
GUJARAT AMB	106.45	104.15
GUJARAT FLU	748	744.55
GUJARAT GAS	764	772.65
GUJARAT MIN	137.45	132.55
GUJARAT PIP	140.35	137.95
GUJARAT STA	183.95	180.1
GULF OIL LU	819.1	810.75
GULSHAN POL	82.6	86.6
HARITA SEAT	743.3	732.3
HARRISON MA	75.95	72.75
HATSUN AGRO	631.5	633.45
HEALTHCARE	271.05	269.35
HEG LTD	476.85	468.85
HEIDELBERGC	118.1	115.7
HERCULES HO	132.6	127.45
HESTER BIOS	888.5	883.1
HEXAWARE TE	263.5	254.5
HI-TECH PIP	168	164.75
HIKAL LIMIT	206.35	201.7
HIL LIMITED	1088.45	1025.55
HIMADRI SPE	80.65	79.15
HIMATSINGKA	332.25	311
HIND NATL G	83.55	81.85
HIND RECTIF	81.75	79.05
HINDUJA GLO	506.55	519.3
HINDUJA VEN	448.8	441.95
HIND.Copper	62	59.9
HIND.Composites	549.55	534.9
HIND.Media	267.05	263.8
HIND.Oil explo	71.7	68.7
HITECH CORP	191.2	189.1
HONDA SIEL	1427.25	1405.15
HONEYWELL A	12803.15	12597.75
HOUSING DEV	63.05	58.45
HPL ELECTRI	121.3	118.3
HSG & URBAN	78.6	77.25
HSIL LIMITE	350.75	346.85
HT MEDIA LI	86.65	84.1
HUBTOWN LIM	102.6	100.65
HUHTAMAKI P	226.75	233

I J K L

ICRA LIMITE	3912.9	3892.4
IDBI BANK L	52.3	52.65
IDFC BANK L	54.45	53.25
IDFC LIMITE	54.7	53.6
IFB AGRO IN	406.1	403.4
IFB INDUSTR	666.95	639.6
IFGL REFRAC	240.1	239.2
IGARASHI MO	994.35	993.05
IIFL HOLDIN	585.55	563.8
IL&FS TRANS	78.05	77.6
IMP POWERS	85	82
IND MOTOR P	798.75	805.15
IND TERRAIN	202.45	195
INDIA GLYCO	161.45	158.9
INDIA GRID	96.34	95.84
INDIA NIPPO	768.05	783
INDIA TOUR.	477.6	443.4
INDIABULLS	187.85	180.45
INDIABULLS	227.75	224.9
INDIAN BANK	293.9	279.85
INDIAN CARD	181.1	182.45
INDIAN HUME	519.45	503.25
INDIAN META	488.65	480.8
INDO COUNT	112.45	115.1
INDO TECH T	188.3	181.3
INDOCO REME	191.95	192.75
INDRAPRASTH	53.3	52.55
INDRAPRASTH	1295.65	1215.5
INDUSTRIAL	75	72.15
INEOS STYRO	849.35	846.3
INFIBEAM IN	1431.1	1375.15
INFINITE CO	201.5	203.4
INFO EDGE (	969.05	956.25
INFOBEANS T	64	62.6
INGERSOLL-R	795.1	778.6
INOX LEISUR	248.9	232.1
INOX WIND L	110.85	110.1
INSECTICIDE	794.75	761.8
INTELLECT D	102.55	99.55
INTENSE TEC	85.45	84.6
INTERNATION	292.45	285.4
INTRASOFT T	410.9	402.6
IOL CHEM AN	57.35	56.05
IPCA LABORA	417.6	409.45
IRB INFRA D	208.9	203.05
IRB INVIT F	96.83	96.02
ITD CEMENTA	156.6	158.05
ITI LTD	85.4	80.2
IVP LTD	149.1	144.45
IZMO LIMITE	51.1	50.05
J & K BANK	75.2	72.25
J B CHEMICA	296.5	294.45
JAGRAN PRAK	168.5	172.1
JAI CORP LI	71.95	69.7
JAIN DVR EQ	61.7	59.6
JAIN IRRIGA	95.25	91.7
JAMNA AUTO	244.4	258.4
JAY BHARAT	549.4	517.2
JAYANT AGRO	495.35	493.3
JAYSHREE TE	102.75	96.4
JBF INDUSTR	170.2	161.25
JBM AUTO LI	323.65	308.15
JET AIRWAYS	564.7	557.3
JET FREIGHT	98	96.75
JET KNITWEA	63	58.1
JHS SVEND.	66.4	64.05
JIND POL IN	65.05	58.95
JINDAL DRIL	156.7	153.95
JINDAL PHOT	66.7	65.9
JINDAL POLY	365.15	358.55
JINDAL SAW	92.55	88.55
JINDAL STAI	80.75	78.4
JINDAL STAI	166.1	164.25
JINDAL STEE	136.65	127.65
JINDAL WORL	796.75	788.65
JK CEMENT L	1037.4	1030.7
JK LAKSHMI	421.2	418.3
JK PAPER LI	90.8	89.9
JK TYRE & I	151.7	147
JKUMAR INFR	187.25	227.35
JM FINANCIA	120.4	117.95
JMC PROJECT	346.7	336.65
JOCIL LIMIT	170	175.5
JOHNSON CON	2012.75	1926.9
JSW ENERGY	64.2	63.75
JSW HOLDING	1735.7	1740.45
JUBILANT FO	1370.7	1296.6
JUBILANT IN	221.35	209.2
JUBILANT LI	678.25	680.9
JULLUNDUR M	216.25	215.1
JUSTDIAL LT	346.6	341.55
JYOTHY LABS	380.25	376.1
KABRA EXTRU	128.05	125.45
KAJARIA CER	623.8	623.25
KALPATARU P	351.45	343.6
KALYANI INV	1760.3	1760.55
KALYANI STE	410.45	394.2
KAMAT HOTEL	58.65	56.2
KAMDHENU LI	122.3	114.8
KANORIA CHE	73.55	71.2
KANSAI NERO	457.95	443.55
KARNATAKA B	142.7	138.5
KARUR VYSYA	135.55	131.2
KAVERI SEED	537.5	524.1
KAYA LIMITE	897.5	898.6
KDDL LIMITE	190.05	183.45
KEC INTL. L	286	281.55
KEI INDUSTR	215.4	209.4
KELLTON TEC	91.65	88.75
KESAR ENTER	70.6	68.85
KESAR TER &	195.7	191.4
KESORAM IND	127.85	128.05
KEWAL KIRAN	1659.95	1650
KILITCH DRU	51.1	53.2
KINGFA SCI	647.15	647.85
KIOCL LIMIT	74.9	71.95
KIRI INDUST	281.25	266.05
KIRLOSKAR B	246.6	244.6
KIRLOSKAR I	1409.2	1387
KIRLOSKAR O	388.2	384.85
KITEX GARME	231.7	227.65
KOHINOOR FO	61.75	60.05
KOKUYO CAML	91.7	90.1
KOLTE PATIL	162	147.1
KOPRAN LTD	67.5	66.1
KOTHARI PRO	170.1	169
KPIT TECHNO	111.65	109.8
KPR MILL LT	770.05	765.5
KRBL LIMITE	447.65	450.15
KRIDHAN INF	82.75	80.3
KSB PUMPS L	669.95	678.95
KWALITY LIM	136.75	139.85
L&T FINANCE	172.2	163.8
L&T INFOTEC	738.05	737.5
L&T TECHNOL	732.05	731.65
LA OPALA RG	467.4	466.7
LAKSHMI MAC	6176.25	5807.05
LAKSHMI VIL	170.9	169.95
LAMBODHARA	60.45	57.2
LAURUS LABS	549.25	543.05
LEEL ELECTR	175.2	169.35
LG BALAKRIS	724.45	691.3
LIBAS DESIG	67	62
LIBERTY SHO	175.2	172.5
LINC PEN &	251.5	249.9
LINCOLN PHA	160.95	158.7
LINDE INDIA	423.4	411.75
LOVABLE LIN	225.65	220.05
LT FOODS LI	60.4	57.95
LUMAX AUTO	489	489.35
LUMAX INDUS	1325.4	1314.8
LUX INDUSTR	1121.2	1118.4
LYKA LABS L	52.95	50.65

M N O P

M K PROTEIN	76.45	76.25
M&M FIN. SE	425.15	411.4
MAAN ALUMIN	80.75	73.45
MADHAV COPP	260	256
MADHAV MARB	57.55	56.3
MADHYA BHAR	63.35	66
MAGMA FINCO	175.6	176.15
MAHAMAYA ST	88.2	84.4
MAHANAGAR G	1033.1	985.75
MAHARASHTRA	402.55	386.8
MAHARASHTRA	2295.35	2135.05
MAHINDRA CI	238.7	231.55
MAHINDRA HO	354.8	342.25
MAHINDRA LI	413.7	414.95
MAITHAN ALL	463.45	445.2
MAJESCO LIM	349.6	342.05
MAN INDUSTR	86.9	81.25
MAN INFRA L	62.95	61.9
MANAKSIA LT	71.85	69.85
MANAPPURAM	88.55	85.85
MANG.CHEM.F	62	61.7
MANGALAM CE	356.1	350.8
MANGALAM DR	133.9	132.35
MANPASAND B	802.5	792.3
MARATHON NX	283.25	282.25
MASTEK LTD	276.9	267.7
MAWANA SUGA	90.2	89.9
MAX FINANCI	601.2	610.75
MAX INDIA L	144.05	140.1
MAX VENTURE	86.5	80.05
MAYUR UNIQU	340.15	325.7
MAZDA LIMIT	349.35	345
MCLEOD RUSS	174.1	169.75
MEGHMANI OR	57.1	54.7
MENON BEARI	76	74.2
MEP INFRA.	119.45	107.25
MERCK LIMIT	1127.6	1114.55
MINDA CORPO	106.75	103.15
MINDA INDUS	782.15	755.1
MINDTECK (I	67.85	66.65
MINDTREE LI	467.25	457.15
MIRZA INTER	156.85	152.3
MM FORGINGS	570	555.85
MMTC LIMITE	55.45	54.15
MOHIT INDUS	58.25	55.9
MOIL LIMITE	355.15	340.55
MOLD-TEK PA	277.15	271.4
MOMAI APPAR	128.9	125
MONSANTO IN	2485.05	2500.05
MONTE CARLO	446.45	434.2
MOTILAL OSW	1083.15	1086
MPHASIS LIM	591.1	571.45
MPS LIMITED	556.45	562.55
MRF LTD	63770.65	63922
MRPL	121.1	118.6
MT EDUCARE	62.2	59.7
MUKAND LTD.	78.9	76.65
MUKTA ARTS	84.95	81.8
MULTI COMMO	1061.6	1040.55
MUNJAL AUTO	63.65	62.7
MUNJAL SHOW	214.7	209.75
MUSIC BROAD	365.75	346.3
MUTHOOT CAP	511.3	497.25
MUTHOOT FIN	453.9	442.85
N R AGARWAL	260.9	250.85
N.B.I. IND.	3317.2	3291
NAGA DHUNSE	546.3	549.9
NAHAR CAP &	108.55	106.15
NAHAR INDS	93.75	94.7
NAHAR POLY	50.65	51.95
NAHAR SPINN	105.65	112.15
NALWA SONS	1114.95	957.15
NANDAN DENI	130.25	134.3
NARAYANA HR	299.95	300.45
NATH BIO-GE	345.45	330.3
NALCO	66.15	62.5
NATIONAL FE	63.7	62.5
NAVIN FLUOR	699	680.3
NAVKAR CORP	195.75	179.5
NAVNEET EDU	154.6	150.95
NBCC (INDIA	206.55	199.65
NCC LIMITED	86.25	83.05
NELCAST LIM	63.65	61.65
NELCO LTD	88.35	86.25
NESCO LTD.	2395.35	2354.85
NESTLE INDI	6652.45	6544.3
NETWORK18 M	51.55	51.05
NIIT LIMITE	86.75	86
NIIT TECHNO	485.7	479.6
NILKAMAL LI	1584.15	1568.05
NITCO LIMIT	59.5	57.9
NITIN SPINN	112.45	111.2
NITIRAJ ENG	82.9	75
NLC INDIA L	96.95	94.9
NOCIL LIMIT	132.5	128.1
NRB BEARING	117.45	112.3
NUCLEUS SOF	278.4	271.6
OBEROI REAL	372.95	367.35
OCL INDIA L	1200.35	1162.45
OM METALS I	54.75	54.3
OMAX AUTOS	67.9	65.05
OMAXE LIMIT	203.95	200
OMKAR SPL C	80.45	75.95
ONMOBILE GL	60.15	54.15
ONWARD TECH	96.35	91.7
OPTIEMUS IN	52.5	54
ORBIT EXPOR	140.55	140.25
ORICON ENTE	55.5	54.3
ORIENT BELL	247.75	235.7
ORIENT CEME	154.95	153
ORIENT PAPE	94.8	90.4
ORIENT PRES	80	77
ORIENT REFR	130.5	133
ORIENTAL BA	118.6	118
ORIENTAL CA	1170.15	1171.75
ORISSA MIN	1706	1673.85
PAGE INDUST	16687.65	15869.15
PALRED TECH	88.35	87
PANACEA BIO	144.5	133.7
PANACHE DIG	100.75	98
PANAMA PETR	190.8	177.75
PARAG MILK	237.65	236.1
PATEL ENGIN	71.15	69
PATEL INT.	75.4	74.2
PC JEWELLER	330.4	297.1
PDS MULTINA	248.5	245
PEARL GLOBA	147.4	144.4
PENNAR ENG	97.75	108.05
PERSISTENT	610.35	610.5
PFIZER LTD	1799.25	1791.95
PG ELECTROP	328.6	301
PHILIPS CAR	626.2	611.65
PHOENIX LAM	205.1	197
PI INDUSTRI	712.35	692.25
PINCON SPIR	57.5	71.85
PLASTIBLEND	252.4	253.65
PNB GILTS L	51.95	50.55
PNB HOUSING	1509.4	1490.6
PNC INFRATE	139.2	138.85
PODDAR HOUS	1019.55	981.6
PODDAR PIGM	257.7	254
POKARNA LIM	1227.95	1189.35
POLY MEDICU	215.1	214.4
POLYPLEX CO	438.55	434.75
PONNIE SUGA	177.65	173.6
POWER MECH	569.15	546
PPAP AUTOMO	336.5	321.35
PRABHAT DAI	132.05	131
PRAJ INDUST	66.75	66.05
PRAKASH IND	103.3	111.45
PRECISION C	108.05	106.75
PRECISION W	136.4	134.15
PRECOT MERI	73.9	71.75
PREMIER EXP	461.6	446
PRESSMAN AD	58.95	61.35
PRESTIGE ES	259.95	254.4
PRICOL LIMI	82	82.25
PRIME FOCUS	105.2	105.1
PSP PROJECT	309.6	307.7
PTC INDIA L	113.25	108.6
PUNJAB CHEM	351.95	347.45
PURAVANKARA	70.05	67.8
PUSHPA REAL	60.9	53.85
PVR LIMITED	1288	1285.9
QUESS CORP	899	866
QUICK HEAL	182.8	190.6

R S T U

R R MOHOTA	151.65	147.75
R. S. SOFTW	62.3	61.05
R.P.P INFRA	247.35	235.45
RADICO KHAI	144.3	139.75
RAIN INDUST	119.85	115.75
RAJ TV NETW	60.85	59.65
RAJESH EXPO	709.35	709.05
RAJSHREE SU	54.2	52.65
RALLIS INDI	229.9	233.45
RAMA STEEL	123.95	122.25
RAMCO INDUS	232.85	227.65
RAMCO SYSTE	360.9	345.1
RAMKRISHNA	538.1	525.85
RAMKY INFRA	81.65	82.7
RANE (MADRA	483.9	488.35
RANE BRAKE	1172.7	1142.15
RANE ENG VA	588.8	559.45
RANE HOLDIN	1603.5	1594.7
RASHTRIYA C	94.55	92.85
RATNAMANI M	805.05	822.3
RAYMOND LTD	731.45	718.15
RBL BANK LI	497.75	490.3
REDINGTON (	149.05	143.4
RELAXO FOOT	491.5	485.75
RELIANCE CA	774.2	748.9
RELIANCE DE	52.6	51.2
RELIANCE IN	409.55	397.7
RELIANCE IN	489.55	469.2
RELIGARE EN	82.65	87.4
REMSONS IND	66.4	65.55
RENAISSANCE	187.5	191.5
REPCO HOME	667.95	634.7
REPRO INDIA	496.2	476.8
RESPONSIVE	51.7	52.65
REVATHI EQU	705.05	683
RICO AUTO I	69.1	67.15
ROLTA INDIA	53.5	51.9
ROSSELL IND	97.1	94
ROYAL ORCHI	108.1	105.7
RPG LIFE SC	309.1	307.25
RSWM LIMITE	336.4	332.85
RUCHIRA PAP	153.45	151.6
RUPA & COMP	415.45	405.35
RUSHIL DECO	766.05	759.7
S CHAND AND	485.35	468.6
S H KELKAR	259.15	252.8
S. P. APPAR	410	418.4
S.E. INVEST	195.5	172.05
SADBHAV ENG	274.15	269.05
SADBHAV INF	102.45	101.25
SAKSOFT LIM	196.4	191.3
SAKUMA EXPO	98.8	95.3
SALASAR TEC	229	216.75
SALONA COTS	55	58.35
SALZER ELEC	191	176.4
SANDESH LTD	869.8	838.35
SANGAM (IND	262.75	257.6
SANGHVI MOV	154.75	154.45
SANOFI INDI	4125.6	4103.05
SARDA ENERG	358.7	342
SAREGAMA IN	375.6	371.25
SASKEN TECH	451.25	433.8
SATIN CREDI	264.9	265.45
SAVITA OIL	1075.95	1045.85
SCHAEFFLER	4413.1	4322.55
SCHNEIDER E	119.3	119.05
SEAMEC LIMI	164.35	159.25
SECURITY IN	802.85	769.85
SELAN EXPLO	162.45	164.65
SEQUENT SCI	114.8	109.65
SESHASAYEE	703.05	689.45
SHAKTI PUMP	471.35	454.05
SHANKARA BL	1019.3	997.7
SHANTHI GEA	133.65	131.05
SHARDA CROP	445.8	445.15
SHARDA MOTO	2616.25	2604.8
SHEELA FOAM	1249.95	1267.6
SHEMAROO EN	364.25	365.85
SHILPA MEDI	580.2	569.25
SHIPPING CO	83.1	82.4
SHIRPUR GOL	137.75	135.35
SHIVA TEXYA	361.8	345.05
SHIVAM AUTO	64.95	62.95
SHOPPERS ST	339.05	344.7
SHRE PUSH C	204.3	195.8
SHRENIK LIM	81.2	83.45
SHREYANS IN	145.15	147.25
SHREYAS SHI	304.8	296.7
SHRIRAM CIT	2101.85	2077
SICAL LOGIS	236.8	238.85
SIL INVESTM	165	158.55
SIMPLEX INF	466.9	449.1
SIYARAM SIL	2049.2	1971.45
SKF INDIA L	1529.15	1523.25
SKIPPER LIM	211.95	199.6
SKM EGG PRO	67.25	68.1
SMARTLINK N	87.9	86.55
SML ISUZU L	950.4	959
SMS PHARMAC	72.05	69.1
SOBHA LIMIT	380.15	370.8
SOLAR INDUS	874.35	870.05
SOM DIST &	139.75	136.25
SOMANY CERA	765.2	756
SONA KOYO S	109.55	103.3
SONATA SOFT	153.3	150
SORIL INFRA	103.65	93.35
SPECIALITY	112.2	112.45
SPML INFRA	164.3	160.7
SQS INDIA B	477.75	500.55
SREI INFRAS	118.8	110.5
SRF LTD	1466.7	1479.8
SRI ADHIKAR	224.1	220
SRIKALAHAST	360.05	349.65
STAR CEMENT	116.65	117.15
STAR PAPER	176.6	171.15
STEEL CITY	90	86.25
STEEL EXCHA	82.95	81.75
STEEL STRIP	818.9	805.6
STEL HOLDIN	74.4	70.05
STERLING TO	245	238.4
STERLITE TE	219.85	218.6
STRIDES SHA	910.35	874.8
SUBROS LIMI	233.9	219.05
SUDARSHAN C	361.35	361
SUMMIT SECU	560.15	551.5
SUN PHARMA	335.1	337.55
SUNDARAM BR	506.25	491.65
SUNDARAM CL	4343.6	4297.4
SUNDARAM FI	1639.6	1622.45
SUNDRAM FAS	386.55	373.15
SUNTECK REA	249.6	247.8
SUPERHOUSE	144.8	143.15
SUPRAJIT EN	280.8	261.6
SUPREME IND	1073.45	1031.55
SUPREME INF	76.3	73.7
SUPREME PET	325.15	330.2
SURYA ROSHN	254.65	250.5
SUTLEJ TEXT	833.15	824.1
SWAN ENERGY	118.95	117.9
SWARAJ ENGI	1950.4	1997.05
SWELECT ENE	536	516.3
SYMPHONY LI	1237.55	1221.7
SYNDICATE B	63.35	62.4
SYNGENE INT	451.75	449.35
TAINWALA CH	76	73.55
TAKE SOLUTI	140.15	139.3
TALBROS AUT	186.25	181.1
TALWALKAR F	300.35	288.65
TAMILNADU N	343.2	345.45
TAMILNADU P	52.4	52.55
TASTY BITE	5592.15	5175.55
TATA CHEMIC	592	578.35
TATA COFFEE	125.85	119.15
TATA COMMUN	628.4	587.95
TATA ELXSI	1646.9	1605.1
TATA GLOBAL	178.75	164.2
TATA INVEST	783.15	770.25
TATA METALI	653.85	628.35
TATA SPONGE	827.2	795.9
TCI DEVELOP	368	368
TCI EXPRESS	531.3	509.95
TD POWER SY	216.75	205.8
TEAMLEASE S	1427.6	1424.15
TECHNO ELT	372.8	346.45
TECHNOCRAFT	424.8	423.9
TECHNOFAB E	240.05	243.15
TEJAS NETWO	325.6	330.8
TERA SOFTWA	66.95	65
TEXMACO RAI	85.7	86
THANGAMAYIL	324.7	316.15
THE BYKE HO	196.55	191.4
THE GE SHPG	382	368.25
THE GROB TE	282.6	294.65
THE HI-TECH	343.5	330.05
THE INDIA C	184.45	176.45
THE INDIAN	125.05	122.4
THE MANDHAN	149.3	149.5
THE P K TEA	144.05	145
THE PHOENIX	509.3	496.35
THE RAMCO C	673.8	661.4
THE RUBY MI	306.85	305.15
THE STATE T	150.85	147.35
THE TINPLAT	133	127.5
THEJO ENGIN	350	355
THEMIS MEDI	457.8	484.45
THERMAX LTD	882.25	865.1
THIRU AROOR	55.6	54.95
THIRUMALAI	1152.6	1120.9
THOMAS COOK	218.6	219.75
THYROCARE T	706.15	696.8
TIDE WATER	5659.3	5685.4
TIL LTD	407.45	401.65
TIME TECHNO	175.6	164.35
TIMKEN INDI	684.35	677.2
TIPS INDUST	62.55	62
TITAGARH WA	108.7	107.55
TOKYO PLAST	114.9	122.6
TORRENT POW	203.05	194.1
TOURISM FIN	100.55	93.5
TPL PLASTEC	447.6	444.9
TRANS & REC	311.15	297.45
TRENT LTD	276.85	266.3
TRF LIMITED	199.05	194.15
TRIB BHIMJI	99.05	94.95
TRIDENT LIM	75.9	75.2
TRIVENI ENG	91.35	85.25
TRIVENI TUR	134.1	133.5
TTK HEALTHC	720.35	704.75
TTK PRESTIG	6280.1	6272.7
TUBE INVEST	796.6	766.3
TV TODAY NE	245.75	247.7
TV VISION L	223.05	223.45
TVS ELECTRO	181.4	171.8
TVS MOTOR C	553.85	536.8
TVS SRICHAK	3300.3	3300.9
UCAL FUEL S	188	184.4
UFLEX LIMIT	401.4	387.85
UFO MOVIEZ	336.6	331
UJJIVAN FIN	315.35	310.05
UMANG DAIRI	69.3	71
UNICHEM LAB	242.65	240.7
UNION BANK	128.25	127.3
UNIPHOS ENT	85.5	83.9
UNIPLY INDU	272.85	271.5
UNITED NILG	306	290
UNIVERSAL C	105.65	101.15
UTTAM SUGAR	198.45	184.35

V W Y Z

V-GUARD IND	181.25	173.4
V2 RETAIL L	328.6	306.85
VA TECH WAB	620.95	620.6
VADILAL IND	849.2	852.65
VADIVARHE S	111.4	105
VAIBHAV GLO	512.05	492.45
VAKRANGEE L	448.65	442.95
VARDHMAN HO	2980.75	2994.35
VARDHMAN SP	127.85	121.45
VARDHMAN TE	1162.35	1173.6
VARUN BEVER	514.05	514.95
VENKY'S (IN	1976.4	1719.4
VENUS REMED	93.9	91.1
VESUVIUS IN	1340.65	1314.65
VETO SWITCH	204.55	198.9
VIDHI SPCLT	58.75	55.85
VIJAYA BANK	66.95	66.35
VINATI ORGA	1017.55	962.05
VINDHYA TEL	1043.7	1022.6
VINYL CHEMI	73.5	71.9
VIP CLOTHIN	55.25	53.3
VIP INDUSTR	195.45	188.55
VIPUL LIMIT	83.55	80.2
VISHNU CHEM	248.95	253.3
VLS FINANCE	61.6	58.85
VMART RETAI	1164.35	1073.25
VOLTAMP TRA	1081.6	1070.15
VOLTAS LTD	554.2	517.2
VRL LOGISTI	326.9	323.65
VST TILLERS	2000	1976.55
WABCO INDIA	5626.8	5371.1
WALCHANDNAG	137.8	136.75
WEBSOL ENER	114.7	109.7
WEIZMANN FO	745.45	707.85
WELSPUN COR	120.75	116.9
WELSPUN ENT	125.9	116.25
WELSPUN IND	73.15	69
WENDT (INDI	2380.7	2337.1
WEST COAST	186.6	178.35
WHEELS INDI	1458.25	1448.75
WHIRLPOOL O	1166.3	1150.15
WINDSOR MAC	54.25	52.35
WOCKHARDT L	564.7	555.65
WONDERLA HO	339.25	337.4
XCHANGING S	56.65	55.9
ZANDU REALT	1188	1170.95
ZENSAR TECH	787.15	793.3
ZODIAC CLOT	194.45	186.65
ZOTA HEALTH	132	130.4
ZUARI AGRO	355.05	341.4
ZUARI GLOBA	122.25	118.65
ZYDUS WELLN	863.8	859.35

బీఎస్‌ఈలో ఏపీ,టీఎస్ స్టాక్స్

కంపెనీ పేరు	ముగింపు ధర	క్రితం ముగింపు
AditSpin	9.07	8.64
Alphageo	809	794.15
Alu Flouride	54.5	51.65
Amar Raja Bat	810.65	800.75
And Bank	49.95	49.75
And Cemen	9.18	8.79
And Paper	294.8	285.65
And Petro	28.3	24.1
Anjani Portl	207.75	203.05
Aries Agro Ltd	139.65	133.35
Aurobindo Ph	715.15	704.8
Avantel Soft	210	219.75
Avanti Feeds	1901.1	1645.1
AvonOrg	4.8	5.62
BN Rathi Sec	32.45	29.65
Balaji Amin	313	308.55
Bambino Agro	175	175
Bartronics	14.35	14.05
Bhagira Chem	171	174.95
Bhagya Nag	21.95	22.2
Bhagya Wood	23.75	25
Brilliant Sec	7.39	7.25
CIL Securi	34.6	38.4
Color Chip	50.2	48.45
Cont Coffee	280.25	279.85
CoroFert	423.4	407.05
Cosboard Ind	43.95	36.65
Country Club	13.18	13.01
Cubex Tub	16.65	15.9
DR Reddy	2001.75	2011.35
Danlaw Tec	48.2	48.9
DecCement	1120.3	1089.65
Divi's Lab	639	626.85
Divya Granit	96.15	97.25
Dredgin Corp	574.55	548
Empee Sugars	5.5	5.4
Everest Org	98.9	96.7
Fortune Info	85.25	84.55
Four Soft	88.5	85.65
GMR Ferro	3.85	3.67
GMR Infra	16.1	15.5
GVK Power	12.55	12.19
Gati Corpn	109.8	105.95
Gayatri Proj	160.05	155.15
Gayatri Sugrs	8.97	9.07
Gennex Lab	3.97	3.99
GodavDru	35	34.35
Goldstn Tele	112.65	107.3
Goldstone Tech	10.49	11.04
Granules (I)	116.45	109.35
HBL Nife Pow	45.1	43.55
HYDIndus	1091	1025.7
Heritage Food	1260	1217.5
HindFlurocarb	14.5	14.65
ICSA Ltd	2.7	2.68
IDL Industrs	522	497.45
IQMS Soft	15.75	15.85
IVRCL Infras	5.24	5.3
Incap	55.9	53.25
IndoNationl	878	848.15
Infotech En	491	493.1
Innaredy Com	2.7	2.68
Integrat Ther	4.58	4.37
Invinex Lab	118.3	124.5
JSTL	41.9	39
KCP LTD	101.65	97.4
KNR Constructio	221	202.95
Kabsons Indu	3.8	3.99
KakatiCem	345	319.95
Kallam Spg	28	27.6
Kernex Micro	33	32.7
Krebs Bio	92	91.1
LGS Global	6.85	6.59
LancoIndus	358.5	348.4
Lokesh Mach	79.25	77.65
Lotus Choc	31	32.6
MIC Elec	7.24	7.06
Madhucon Proje	27.6	28.4
Maytas Infra	41.75	39.6
Mold-tek	51.2	49.8
Moldtek Plastic	277.95	271.85
Moschip Semi	44.1	41.65
NCLInd	211.8	195.55
NETTLINX	102.85	99.95
NMDC Ltd	120.95	117.6
NagarAgrich	32.1	31.9
NagarConst	86.25	82.85
Natco Pharma	739.3	702.5
Nava Bh Ventur	128.95	125.3
Neha Inter	5.6	5.64
Neocure Ther	3.4	3.26
Neuland Lab	1285.9	1241.05
Nihar Info Glo	15.1	15.7
Nile	584	591.8
Oil Country	40.6	41.5
Ortin labs	16.95	15
Padmalaya Tele	7.5	7.79
Pankaj Poly	11.5	11.03
Panyam Cemen	58	57.95
PennInd	53.4	49.1
Phytochem I	50.75	51.5
Pitti Lamin	50.25	48.6
Pokarna	1236.9	1195.3
Prajay Engs	8	8.17
PremiExpl	458.75	445.7
Prism Cement	112.3	112.1
Rain Industries	120.15	115.8
Raj Packagin	58.9	54.75
Ram Informat	46.5	39.15
RavilFin	6.86	7.22
Reg.Ceramic	5.79	5.67
Restile Cer	5.35	4.74
Roopa Indus	11.84	11.85
Sagar Cem	823	816.15
Samkrg Pist	258.1	250.25
Sampre Nutri	41.5	40
SangInd	77.5	73.3
Satvah. Ispat	38.2	36.75
Saven Techno	22.3	22
Sibar Auto	14.49	13.8
Softsol	35.15	37
South Bio Tech	3.58	3.37
SrRayAlk	26.9	26.05
Srinivasa Ship	57.5	57.85
Starchik Sp	15.4	16
Sujana Metal	1.76	1.64
Sujana Towers	4.25	4.09
Sujana Univers	1.04	0.96
Surana Strip	2.3	2.3
Surana Tele	4.65	4.56
Suryachakra Pow	1.18	1.1
Suryalata Sp	124	128.7
Suryava Spin	8.57	9
SuvarCem	157.85	154.95
Suven Pharma	160.2	155.95
TCI Finance	21.35	20.85
Taj Gvk Hotel	161.45	159
Tanla Solutions	31.85	30.2
Trans Biotek	2.18	2.08
Transport Co	282.3	276.6
Trendy Knit	0.19	0.2
Ushakiran Fi	4.77	4.55
Usher Agro	6.76	6.6
V&K Soft	4.35	4.5
VBC Ferro	40.7	39.6
VST Indus	2728	2622.35
Vamshi Rubb	61.5	57
Viceroy Hotels	16.55	16.55
VijayTextil	56.2	55.05
Vimta Labs	129.75	134.05
Virat Crane	36.6	35.05
Virinchi Con	81.05	79.05
VisakaInd	511.5	440.2
Vision Tech	1.47	1.54
Vista Pharma	27.05	28.35
Vivimed Labs	101.55	106.45
ZenoTech Lab	46	45.45



స్వాతంత్య్ర సంబరం
సోమవారం ముంబైలోని ఓ కాలేజీలో జాతీయ జెండా రంగుల్లో సెల్ఫీ దిగుతున్న విద్యార్థినులు



అల్లరి గోపాలం
శ్రీకృష్ణజన్మాష్టమి సందర్భంగా సోమవారం భోపాల్‌లోని ఓ పాఠశాలలో వెన్న తింటున్న చిన్నికృష్ణులు



ఘాటు లక్ష్యం
నిమిషంలో 15 ఘాటైన పండు మిర్చీలు తినే పోటీ ఇది. గెలిచిన వ్యక్తిని చైనాలో 'ఘాటు' వంటలకు పేరొందిన హునాన్స్ ప్రావిన్సులో పర్యాటక రాయబారిగా నియమిస్తారు.

మోదీకి ట్రంప్ శుభాకాంక్షలు

న్యూఢిల్లీ: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోమవారం భారత ప్రధాని నరేంద్ర మోదీకి ఫోన్ చేశారు. 71వ స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ విషయాన్ని ప్రధాని మోదీ ట్వీటర్ ద్వారా వెల్లడించారు. 'అమెరికా అధ్యక్షుడు సాయంత్రం ఫోన్ చేశారు. స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ట్రంప్‌కు ధన్యవాదాలు' అని మోదీ ట్వీట్ చేశారు.

ప్రియాంకపై తప్పుడు వార్తలు: కాంగ్రెస్



న్యూఢిల్లీ: కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ కుమార్తె ప్రియాంక క్రియాశీల రాజకీయాల్లోకి అడుగుపెట్టనున్నారన్న వార్తలను కాంగ్రెస్ పార్టీ ఖండించింది. ఇవి నిరాధారమైన తప్పుడు వార్తలని ఏఐసీసీ మీడియా విభాగం చీఫ్ రణ్‌దీప్ సుర్జేవాలా తెలిపారు. కల్పిత వార్తలను మీడియా సీరియస్‌గా తీసుకోవడం హాస్యాస్పదమని పార్టీ సీనియర్ నేత ఆనంద్ శర్మ అన్నారు. ప్రజల ఇబ్బందులు, ప్రభుత్వ వైఫల్యాల నుంచి దృష్టిని మళ్లించడానికే కేంద్రం ఇలాంటి తప్పుడు వార్తలను వ్యాపింపజేస్తోందని శర్మ ఆరోపించారు.


ఉ.కొరియా దిగుమతులను నిలిపేసిన చైనా

బీజింగ్: ఐక్యరాజ్యసమితి కొత్త ఆంక్షల నేపథ్యంలో.. మిత్రదేశం ఉత్తరకొరియా నుంచి దిగుమతులను తాత్కాలికంగా నిషేధిస్తున్నట్లు చైనా ప్రకటించింది. బొగ్గు, ఇనుము, ముడి ఇనుము, సముద్ర ఆహార ఉత్పత్తుల దిగుమతులను మంగళవారం నుంచి నిషేధిస్తున్నామని వెల్లడించింది. గత ఫిబ్రవరి నుంచే బొగ్గు దిగుమతిని నిలిపివేయగా.. తాజాగా ఇనుము తదితరాలను నిలిపివేస్తున్నమని చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ తమ వెబ్‌సైట్‌లో పేర్కొంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉ.కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ మధ్య మాటల యుద్ధం తీవ్రమైన నేపథ్యంలో చైనా ఈ నిర్ణయం తీసుకుంది. తాజా ఆంక్షలను అమలు చేయడం వల్ల చైనాకు సుమారు రూ.6,500 కోట్ల రెవెన్యూ నష్టం వాటిల్లనుందని అంచనా.

కశ్మీర్‌లో హిజ్బుల్ కొత్త సారథిగా ఖాసిమ్

శ్రీనగర్: కశ్మీర్‌లో క్షేత్రస్థాయి వ్యవహారాల కమాండర్‌గా మొహమ్మద్ బిన్ ఖాసిమ్‌ను నియమిస్తున్నట్లు ఉగ్రసంస్థ హిజ్బుల్ ముజాహిదీన్ ప్రకటించింది. ఆదివారం షోపియాన్ జిల్లాలో భద్రతా బలగాలకు, ఉగ్రవాదులకు మధ్య జరిగిన ఎన్‌కౌంటర్‌లో కశ్మీర్ చీఫ్ యాసిన్ ఇట్టూ దుర్మరణం చెందడంతో అతని స్థానంలో ఖాసిమ్‌ను నియమించారు. పాక్ ఆక్రమిత కశ్మీర్(పీవోకే)లోని ముజఫరాబాద్‌లో హిజ్బుల్ చీఫ్ సయ్యద్ సలాహుద్దీన్ అధ్యక్షతన సమావేశమైన కమాండ్ కౌన్సిల్ ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. మరోవైపు భారత ఏజెంట్లు, దేశ ద్రోహుల వల్లే తమ వారు వరుస ఎన్‌కౌంటర్లలో మరణిస్తున్నారని సమావేశంలో సలాహుద్దీన్ ఆరోపించారు.

భారత విస్తరణ కాంక్షతోనే సమస్య!: పాక్



ఇస్లామాబాద్: భారత విస్తరణ కాంక్షే ఇరుదేశాల మధ్య నిర్మాణాత్మక, ద్వైపాక్షిక చర్చలకు ప్రధాన అడ్డంకిగా మారిందని పాకిస్తాన్ ప్రధాని షాహిద్ అబ్బాసీ విమర్శించారు. భారత్ కారణంగానే ఈ చర్చల్లో ప్రతిష్టంభన ఏర్పడిందన్నారు. 71వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా పాకిస్తాన్ ప్రజలనుద్దేశించి ప్రసంగించిన అబ్బాసీ.. తామెప్పుడూ భారత్‌తోపాటు మిగిలిన దేశాలతోనూ సానుకూల, నిర్మాణాత్మక సంబంధాల కోసమే ప్రయత్నించామన్నారు. చైనా ఉపాధ్యక్షుడు వాంగ్ యాంగ్ ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరయ్యారు.

శరద్‌యాదవ్ మద్దతుదారులపై వేటు

పట్నా: బిహార్ రాజకీయాలు రోజురోజుకూ వేడెక్కుతున్నాయి. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారంటూ శరద్‌యాదవ్ వర్గానికి చెందిన 21 మంది నేతలపై సస్పెన్షన్ వేటు వేసింది. ఆ నాయకులను పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుంచి తొలగిస్తున్నట్లు ఆ పార్టీ బిహార్ శాఖ అధ్యక్షుడు వశిష్ట నారాయణ్ సింగ్ ప్రకటించారు. జేడీయూ ఈనెల 19న నిర్వహించే పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశంలో శరద్ యాదవ్ భవితవ్యాన్ని నిర్ణయించే అవకాశముంది. తమ పార్టీలో చీలికేమీలేదని.. శరద్ యాదవ్ స్వచ్ఛందంగానే పార్టీని వదిలిపెట్టారని జేడీయూ స్పష్టం చేసింది. పార్టీలోని ప్రతి పదాధికారి, ఎమ్మెల్యే.. సీఎం నితీశ్ కుమార్‌తోనే ఉన్నారని జేడీయూ అధికార ప్రతినిధి కేసీ త్యాగి వెల్లడించారు. శరద్ యాదవ్ సోషలిస్టు భావనల కోసం చాలా త్యాగం చేశారని.. ఆయనపై పార్టీలో అందరికీ గౌరవం ఉందన్నారు.


రాజ్యాంగ ధర్మాసనానికి ఆర్టికల్ 35ఏ!

న్యూఢిల్లీ: జమ్మూ కశ్మీర్ పౌరులకు ప్రత్యేక హక్కులు కల్పించే ఆర్టికల్ '35ఏ'ను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను రాజ్యాంగ ధర్మాసనం విచారించాల్సిన అవసరముందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. ఈ ఆర్టికల్ లింగ వివక్షకు అనుకూలంగా ఉందా? రాజ్యాంగ ప్రాథమిక స్వరూపాన్ని ఉల్లంఘిస్తుందా? అన్న అంశాల్ని ఆ ధర్మాసనం పరిశీలించవచ్చని జస్టిస్ దీపక్ మిశ్రా, జస్టిస్ ఏఎం ఖాన్విల్కర్ ధర్మాసనం పేర్కొంది. ఆర్టికల్ 35ఏ ను వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్‌ను.. అదే తరహా పెండింగ్ పిటిషన్‌లకు జతచేస్తూ వాటన్నింటిని ముగ్గురు సభ్యుల ధర్మాసనానికి సిఫార్సు చేసింది. 1954లో రాష్ట్రపతి ఉత్తర్వుల ద్వారా ఆర్టికల్ 35ఏను రాజ్యాంగంలో చేర్చారు.

ప్రజలు, ప్రభుత్వం కలిస్తేనే..!

నవభారత నిర్మాణం సాధ్యం

- మన డీఎన్‌ఏలోనే మానవతావాదం
- పథకాలు ప్రజలకు చేరేలా చేద్దాం
- నోట్లరద్దు సమయంలో సహనశీలత కనిపించింది
- జాతినుద్దేశించి రాష్ట్రపతి కోవింద్



జాతినుద్దేశించి ప్రసంగిస్తున్న రాష్ట్రపతి కోవింద్

న్యూఢిల్లీ: 2022 నాటికల్లా నవభారత నిర్మాణం సాధించాలంటే.. ప్రజలు, ప్రభుత్వ భాగస్వామ్యం చాలా ముఖ్యమని రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ పేర్కొన్నారు. భారత డీఎన్‌ఏలో ఉండే మానవతావాదంతో కూడిన సుహృద్భావ సమాజనిర్మాణమే నవభారతమని ఆయన అన్నారు. భారత 71వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా సోమవారం దేశప్రజలనుద్దేశించి తొలిసారి రాష్ట్రపతి హోదాలో ప్రసంగించిన కోవింద్.. బ్రిటిషర్ల నుంచి దేశానికి విముక్తి కల్పించటంలో పోరాడిన యోధులందరనీ గుర్తుచేసుకున్నారు. నాటి వీరుల పోరాట స్ఫూర్తితో జాతినిర్మాణంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని కోరారు. 'విధివిధానాలు–కార్యాచరణ, ఐకమత్యంపై విశ్వాసం, క్రమశిక్షణ, వారసత్వం, సైన్స్‌పై నమ్మకం ఉండాలి. న్యాయాన్ని, విద్యను ప్రోత్సహించాలి. ఇవన్నీ ప్రజలు, ప్రభుత్వ భాగస్వామ్యం వల్లే సాధ్యమవుతాయి' అని కోవింద్ తెలిపారు. ప్రజలు–ప్రభుత్వం, వ్యక్తి–సమాజం, కుటుంబం–సంఘం సంబంధాల మధ్యే దేశం నిర్మితమైందన్నారు.

సమాజసేవ స్ఫూర్తితో..
'నేడు పెద్ద నగరాల్లో పొరుగువారు కూడా మనకు తెలియదు. నగరమైనా, గ్రామమైనా.. ఒకరినొకరు ప్రేమించుకోవటం, సాధకబాధకాలను పంచుకోవటం చాలా ముఖ్యం. దీని ద్వారా సంతోషకరమైన సమాజం ఏర్పడుతుంది. ఒకరినొకరం బాగా అర్థం చేసుకునేందుకు వీలుంటుంది' అని కోవింద్ తెలిపారు. సానుభూతి, సమాజసేవ, స్వచ్ఛంద సేవల స్ఫూర్తి భారత్‌లో ఇంకా ఉంది. 'దేశంలో చాలా మంది వ్యక్తులు, సంస్థలు నిశ్శబ్దంగా, జాగరూకతతో పేదలు, అభాగ్యులకోసం పనిచేస్తున్నాయి. ప్రభుత్వ పథకాలు సమాజంలోని అన్ని వర్గాలకు చేరేలా మనం కూడా ఐకమత్యంగా పనిచేయాల్సిన అవసరం ఉంది' అని రాష్ట్రపతి పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రారంభించిన ప్రతిష్టాత్మక పథకాలైన స్వచ్ఛంద ఎల్పీజీ సబ్సిడీ వదులుకోవటం, నోట్లరద్దు, జీఎస్టీ అమలుతోపాటుగా బేటీ బచావో, బేటీ పఢావో, స్వచ్ఛ భారత్ వంటి పథకాలు విజయవంతంగా అందరికీ చేరటంలో ప్రజలు, ప్రభుత్వ భాగస్వామ్యం చాలా కీలకమన్నారు.

సహనశీలత కనిపించింది
భారతీయుల సహనశీలత, అర్థం చేసుకునేతత్వం.. అవినీతి, నల్లధనంపై పోరాటమైన పెద్దనోట్లరద్దు సమయంలో మరోసారి ప్రదర్శితమైందన్నారు. బాధ్యతాయుతమైన సమాజాన్ని చూపించిందని పేర్కొన్నారు. ఎల్పీజీ సబ్సిడీ వదులుకున్న కుటుంబాలను కోవింద్ ప్రశంసించారు. ఏ ఒక్క చిన్నారినీ విస్మరించకుండా అందరికీ సంక్షేమ పథకాలు అందితేనే దేశ నిర్మాణం సాధ్యమవుతుందన్నారు. మన సమాజంలోని ప్రతి అణగారిన చిన్నారీ చదువుకునేలా మనం సాయమందించాలని రాష్ట్రపతి పేర్కొన్నారు. 'నవభారత లక్ష్యాలను చేరుకోవటంలో ప్రభుత్వ, ప్రజల భాగస్వామ్యం అవసరమని పునరుద్ఘాటిస్తున్నాను. జీఎస్టీ అమలు చాలా ప్రశాంతంగా జరిగింది. మనం కడుతున్న పన్నులు దేశ నిర్మాణం కోసం పేద, అణగారినవర్గాల అభ్యున్నతికి, గ్రామీణ, పట్టణ మౌలికవసతుల కల్పనకు, సరిహద్దు రక్షణను మెరుగుపరచుకునేందుకు వినియోగమవుతుండటానికి మనమంతా గర్వపడాల'ని కోవింద్ అన్నారు. 'మన దేశాన్ని, నాగరికతను నిర్వచించిన, మన డీఎన్‌ఏలో ఉన్న సమగ్ర మానవతాభావం తప్పనిసరిగా నవభారత నిర్మాణంలో ఉండాలి. భవిష్యత్తు వైపు దూసుకెళ్లేలా, ఇతరులపై జాలిచూపే సమాజ నిర్మాణంగా నవభారతం ఉండాలి' అని రాష్ట్రపతి చెప్పారు.

కార్తీకి సుప్రీంలో చుక్కెదురు

- సీబీఐ విచారణకు హాజరవకుండా విదేశాలకు వెళ్లొద్దని ఆదేశాలు
- లుకౌట్ నోటీసుల అంశంలో హైకోర్టు ఉత్తర్వులపై స్టే



న్యూఢిల్లీ: కేంద్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రి పి.చిదంబరం కుమారుడు కార్తీ చిదంబరానికి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. అవినీతి కేసుల్లో సీబీఐ విచారణకు హాజరు కాకుండా విదేశాలకు వెళ్లవద్దని కోర్టు ఆదేశించింది. అలాగే కార్తీపై కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన లుకౌట్ నోటీసుల్ని నిలిపివేస్తూ మద్రాసు హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై స్టే విధించింది. 'అతను దోషి అవునా.. కాదా! అన్న అంశం జోలికి మేం పోలేదు. కార్తీ విచారణకు హాజరై సహకరిస్తాడా? లేదా? అన్న అంశాన్ని పరిగణనలోకి తీసుకున్నాం. విచారణకు హాజరుకావాలని సీబీఐ కోరింది. మీరు హాజరు కాలేదు. మొదట విదేశాల్లో ఉన్నానని చెప్పారు. అక్కడి నుంచి వచ్చాక కూడా విచారణకు సహకరించలేదు' అని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జేఎస్ ఖేహర్, జస్టిస్ డీవై చంద్రచూడ్‌ల ధర్మాసనం పేర్కొంది. విచారణకు హాజరై కార్తీ తన విశ్వసనీయతను నిరూపించుకోవాలంది. కార్తీ తరపు న్యాయవాది గోపాల్ సుబ్రమణియంపై ధర్మాసనం ప్రశ్నల వర్షం కురిపించింది. 'కార్తీ అరెస్టుకు ఎలాంటి ఉత్తర్వులు లేవు. అతన్ని అరెస్టు చేసే ఆలోచన కూడా లేదు. అయినా విచారణకు ఎందుకు దూరంగా ఉన్నారు.? అలాగే ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయాలని మాత్రమే మద్రాసు హైకోర్టును ఆశ్రయించారు. సాధారణంగా ముందస్తు బెయిల్ కోసం దరఖాస్తు చేస్తారు. కానీ మీరు అలా చేయలేదు. అంటే అరెస్టు గురించి మీరు భయపడడం లేదు' అని పేర్కొంది. విచారణకు ఎప్పుడు హాజరవుతారో సమయం తెలపాలని సుప్రీం ఆదేశించింది. ఈ కేసులో కార్తీకి, మరో నలుగురికి నోటీసులు జారీ చేస్తూ విచారణను ఆగస్టు 18కి వాయిదా వేసింది. ముందస్తు బెయిల్ కోసం కోర్టును ఆశ్రయించవచ్చని ధర్మాసనం పేర్కొంది.

విదేశాలకు అనుమతిలో...
కక్షిదారు నుంచి వివరాలు తీసుకుని కోర్టుకు సమర్పిస్తానని, అదే సమయంలో కార్తీ రక్షణ విషయంలో సుప్రీంకోర్టు భరోసా ఇవ్వాలని సుబ్రమణియమ్ కోరారు. ఈ సందర్భంగా ధర్మాసనం వ్యాఖ్యానిస్తూ.. 'కొందరు ప్రముఖ వ్యక్తులకు విదేశాలకు వెళ్లేందుకు అనుమతి విషయంలో కోర్టుకు చాలా చేదు అనుభవాలు ఉన్నాయి. వెళ్లిన వారు ఇంకా తిరిగి రాలేదు' అని పేర్కొంది. ఎయిర్‌సెల్–మ్యాక్సిస్ కేసును ఉదహరిస్తూ.. మలేసియా వెళ్లేందుకు అనుమతించిన వ్యక్తులు తిరిగి రాలేదని ధర్మాసనం తెలిపింది. ఈ సందర్భంగా కార్తీ, ఇతరులపై జారీ చేసిన లుకౌట్ నోటీసులపై మద్రాసు హైకోర్టు ఉత్తర్వుల్ని నిలిపివేస్తూ.. ఎఫ్ఐఆర్ రద్దు పిటిషన్‌ను చట్ట పరిధికి లోబడి పరిష్కరించాలని సూచించింది. ఎఫ్ఐఆర్ రద్దు పిటిషన్‌పై తుది ఉత్తర్వుల కోసం కార్తీ ప్రయత్నాలు కొనసాగించాలని, ఒకవేళ అతను విజయం సాధిస్తే విచారణను నిలిపివేస్తామని సుప్రీం తెలిపింది. అయినా అతను విదేశాలకు వెళ్లకూడదని స్పష్టం చేసింది.

బుర్కినాఫాసో రెస్టారెంట్‌పై ఉగ్రదాడి

18 మంది మృతి

వాగాడౌగౌ: పశ్చిమ ఆఫ్రికా దేశం బుర్కినా ఫాసో రాజధాని వాగాడౌగౌలోని ఇస్తాంబుల్ రెస్టారెంటుపై ఉగ్రవాదులు దాడి చేశారు. విదేశీయులు అధికంగా వచ్చే ఈ రెస్టారెంటులోకి చొరబడి విచక్షణారహితంగా జరిపిన కాల్పుల్లో 18 మంది మరణించారు. 12 మంది గాయపడ్డారు. భద్రతా దళాలు జరిపిన ఎదురు కాల్పుల్లో వారిలోని ఇద్దరు దుండగులు హతమయ్యారు. స్థానిక కాలమానం ప్రకారం ఆదివారం రాత్రి జరిగిన ఈ దాడి జిహాదీల పనిగా అనుమానిస్తున్నట్లు మంత్రి రెమిస్ డాన్జినౌ చెప్పారు. అయితే ఈ దాడిలో ఎంతమంది దుండగులు పాల్గొన్నారన్న దానిపై ఇంకా స్పష్టత రాలేదన్నారు. మరణించిన వారిలో విదేశీయులూ ఉన్నారన్నారు. ఈ రెస్టారెంటు సమీపంలోనే గత ఏడాది అల్‌కాయిదా ఉగ్రవాదులు దాడి చేసి 30 మందిని బలితీసుకున్న కేఫ్ ఉంది.

అస్సాం వరద మృతులు 102

బిహార్‌లో 41 మంది, నేపాల్‌లో 80 మంది మృతి



బిహార్‌లో వరద బాధితుడి కష్టాలు

కఠ్మాండు/ఢాకా/గువాహటి: భారీ వర్షాలు అస్సాం, బిహార్ రాష్ట్రాలకు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. సోమవారం ముగ్గురు సహా ఈ వర్షాకాలంలో అస్సాంలో 102 మంది మరణించారు. బిహార్‌లో మొత్తం 41 మంది చనిపోయారు. అస్సాంలో 3,192 గ్రామాలు, 1.79 లక్షల హెక్టార్లలో పంటలు నీటమునిగాయి. 31.59 లక్షల మందిపై వరద ప్రభావం పడింది. అటు బిహార్‌లో వరద ప్రభావిత ప్రాంతాలను సీఎం నితీశ్ కుమార్ హెలికాప్టర్ నుంచి పరిశీలించారు. అస్సాం, బిహార్‌లలో వరద సరిస్థితిపై ప్రధాని మోదీ ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులతో మాట్లాడారు. కేంద్రం నుంచి అవసరమైన సాయం చేస్తామని అభయమిచ్చారు. బెంగాల్, బిహార్, అస్సాం, పలు ఈశాన్య రాష్ట్రాల్లో వరదల కారణంగా రైలు పట్టాల కింద మట్టి, రాళ్లు కొట్టుకుపోవడంతో దేశంలోని ఇతర ప్రాంతాల నుంచి ఈశాన్య రాష్ట్రాలకు వెళ్లే అన్ని రైళ్లనూ బుధవారం ఉదయం 10 గంటల వరకు రద్దు చేశారు.

నేపాల్‌లో ఒక్కరోజే 14 మంది...
వరదలు పొరుగు దేశాలు నేపాల్, బంగ్లాదేశ్‌లను కూడా వణికిస్తున్నాయి. నేపాల్‌లో సోమవారం కొండచరియలు విరిగిపడి 14 మంది మరణించారు. దీంతో వరద మృతుల సంఖ్య 80కి చేరింది. చితవాన్ జాతీయ పార్కులో చిక్కుకుపోయిన 35 మంది భారతీయులను మచ్చిక ఏనుగుల సాయంతో రక్షించారు. బంగ్లాదేశ్‌లో ఎడతెరిపిలేని వానలు పడుతుండటంతో పలు నదులు పొంగిపొర్లుతున్నాయి. వరదలకు ఇప్పటివరకు బంగ్లాదేశ్‌లో 27 మంది మరణించారు.

భారత్ మార్గం సరైనదే!

సర్వేలో వెల్లడైన దేశ ప్రజల మనోగతం

న్యూఢిల్లీ: భారత్ సరైన దిశలోనే వెళ్తోందని దేశ ప్రజల్లో అత్యధికం విశ్వసిస్తున్నారు. చైనా, సౌదీ అరేబియా దేశాలు కూడా సరైన గమ్యం దిశగానే వెళ్తున్నాయని అక్కడి ప్రజలు అభిప్రాయపడుతున్నారు. 'ప్రపంచాన్ని భయపెడుతున్నదేమిటి?' అన్న ప్రశ్నతో మార్కెట్ పరిశోధన సంస్థ ఇప్సోస్ 26 దేశాల్లో నిర్వహించిన ఆన్‌లైన్ సర్వేలో ఈ విషయం వెల్లడయింది. ప్రపంచ ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తున్న సమస్యల్లో నిరుద్యోగం, ఆర్థిక/రాజకీయ అవినీతి, పేదరికం/సామాజిక అసమానతలు ముఖ్యమైనవిగా ఈ సర్వేలో తేలింది. అవినీతి, నిరుద్యోగం, నేరాలు భారతీయులను తీవ్రంగా కలచివేస్తున్నాయి. నైతిక విలువల పతనం, పర్యావరణం, నిరుద్యోగంపై చైనీయులు.. నిరుద్యోగం, ఉగ్రవాదం, పన్నుల గురించి సౌదీ అరేబియా ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఈ సర్వే ఫలితాల ప్రకారం.. తమ దేశాలు గాడిలోనే నడిస్తున్నాయని చైనా, భారత్, సౌదీ ప్రజలు అత్యంత సానుకూల అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. భారత్‌లో ఇలా విశ్వసించేవారు 74 శాతం మంది, చైనాలో 87 శాతం మంది, సౌదీలో 71 శాతం మంది ఉన్నారు. అయితే అమెరికా, బ్రిటన్, స్వీడన్, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, ఆస్ట్రేలియా పౌరులు తమ దేశాలు గాడి తప్పాయని అభిప్రాయపడ్డారు.

ఐదుగురికి కీర్తిచక్ర

112 శౌర్య పురస్కారాలకు రాష్ట్రపతి ఆమోదం



న్యూఢిల్లీ: ఉగ్రవాదులపై పోరులో అమరులైన ఇద్దరు సైనికులతో పాటు ఐదుగురు భద్రతా దళాల సిబ్బందిని దేశ రెండో అత్యున్నత శౌర్య పురస్కారమైన కీర్తిచక్రకు ఎంపిక చేశారు. 71వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా మొత్తం 112 శౌర్య పురస్కారాలకు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ సోమవారం ఆమోదం తెలిపారు. వీటిలో ఐదు కీర్తి చక్ర, 17 శౌర్యచక్ర, 85 సేనా మెడల్స్(గ్యాలెంట్రీ), మూడు నౌకాదళ సేనా మెడల్స్, రెండు వాయుసేన మెడల్స్ ఉన్నాయి. హవిల్దార్ గిరిస్ గురుంగ్(గూర్ఖా రైఫిల్స్), మేజర్ డేవిడ్ మన్‌లన్(నాగా రెజిమెంట్), ప్రమోద్ కుమార్(సీఆర్‌పీఎఫ్ 49 బెటాలియన్ కమాండెంట్)లు మరణానంతరం కీర్తిచక్రకు ఎంపికయ్యారు. మేజర్ ప్రీతం సింగ్ కున్వర్(గర్వాల్ రైఫిల్), చేతన్ కుమార్ చీతా(సీఆర్‌పీఎఫ్ సీనియర్ అధికారి)లు కూడా ఈ పురస్కారాలకు ఎంపికయ్యారు. దేశ అత్యున్నత శౌర్య పురస్కారమైన అశోక చక్రకు ఎవరినీ ఎంపిక చేయలేదు. మే 20న జమ్మూ కశ్మీర్‌లోని కుప్వారా జిల్లాలో ఉగ్రవాద వ్యతిరేక పోరులో హవిల్దార్ గురుంగ్ అమరుడయ్యారు. తీవ్రంగా గాయపడ్డా.. ధైర్య సాహసాల్ని ప్రదర్శిస్తూ ఉగ్రవాది వైపుకు దూసుకెళ్లి కాల్పులు జరిపారు. జూన్ 6న నాగాలాండ్‌లో తీవ్రవాదులతో ఎదురుకాల్పుల్లో మేజర్ మన్‌లన్ ప్రాణాలు కోల్పోయారు. మే 25న కశ్మీర్‌లో ఉగ్రవాదులతో పోరులో చూపిన తెగువకు మేజర్ కున్వర్ కీర్తిచక్రకు ఎంపికయ్యారు. సాహస పతకాలకు హోం శాఖ 190 మందిని ఎంపిక చేయగా.. వీరిలో ఛత్తీస్‌గఢ్‌లో మావోల దాడిలో అమరులైన 53 మంది సీఆర్‌పీఎఫ్ సిబ్బంది ఉన్నారు.

గోరఖ్‌పూర్‌లో ఆగని మరణాలు

తాజాగా ఆరుగురు చిన్నారుల దుర్మరణం



గోరఖ్‌పూర్: యూపీలోని గోరఖ్‌పూర్ ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రిలో చిన్నారుల మరణాలు ఆగడం లేదు. తాజాగా మెదడువాపు వ్యాధితో మరో ఆరుగురు చిన్నారులు మృత్యువాత పడ్డారు. దీంతో ఈ బాబా రాఘవ్‌దాస్ వైద్య కళాశాల ఆస్పత్రి(బీఆర్డీ)లో గత నాలుగురోజుల వ్యవధిలో మరణించిన చిన్నారుల సంఖ్య 70కి చేరింది. అయితే, చిన్నారులెవరూ చనిపోలేదని, ఈ ఆరుగురు చిన్నారులు కూడా ఆగస్టు 12 నుంచి 14 మధ్యే చనిపోయిన వారేనని ఆరోగ్యశాఖ అదనపు డైరెక్టర్ పుష్కర్ ఆనంద్ పేర్కొన్నారు. ప్రస్తుతం 75 మంది మెదడువాపు వ్యాధిగ్రస్తులకు బీఆర్డీ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నామన్నారు. ఆక్సిజన్ కొరత వల్లే చిన్నారులు చనిపోయారన్న వాదనను ఆనంద్ తోసిపుచ్చారు. మరోవైపు, గోరఖ్‌పూర్ దుర్ఘటనపై రాజకీయ విమర్శలు, ప్రతివిమర్శలు పదునెక్కాయి. స్వాతంత్య్ర ప్రసంగంలో ఈ మరణాలపై ప్రధాని మోదీ క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. యూపీ ఆరోగ్యమంత్రి సిద్ధార్థ నాథ్ సింగ్ తన తాత లాల్‌బహదూర్ శాస్త్రిలా నైతిక బాధ్యత వహించి పదవికి రాజీనామా చేయాలని కాంగ్రెస్ సీనియర్ నేత జ్యోతిరాదిత్య సింధియా డిమాండ్ చేశారు. మృతిచెందిన చిన్నారుల కుటుంబాలను యూపీ మాజీ సీఎం అఖిలేశ్ యాదవ్ పరామర్శించారు. సుల్తాన్‌పూర్‌లోని ప్రభుత్వాసుపత్రిలో చిన్నపిల్లల విభాగం ఏర్పాటుకు ఎంపీ ల్యాడ్స్ నిధుల కింద రూ.5 కోట్లు కేటాయిస్తానని బీజేపీ ఎంపీ వరుణ్ గాంధీ హామీ ఇచ్చారు. మరోవైపు ఈ దుర్ఘటనలో తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న రాష్ట్ర వైద్య, ఆరోగ్య మంత్రి సిద్ధార్థనాథ్ సింగ్ మీడియాతో మాట్లాడుతూ.. ఆస్పత్రిలో చిన్నారుల మరణాలకు అధికారుల లంచగొండితనమే కారణమన్నారు. ఆక్సిజన్ సిలిండర్ల సరఫరా కోసం ప్రభుత్వం రూ.68 లక్షలు విడుదల చేసినా..ఈ నెల 11 నాటికి కేవలం అధికారులు కేవలం రూ.11 లక్షలే ఎందుకు ఖర్చు చేశారని ప్రశ్నించారు. కాగా, బీఆర్డీ ఆస్పత్రి దుర్ఘటనకు బాధ్యునిగా చేస్తు డాక్టర్ ఖఫీల్‌ఖాన్‌ను సస్పెండ్ చేయడంపై ఢిల్లీలోని ఎయిమ్స్ వైద్యులు మండిపడ్డారు. బాధితుల కోసం మానవత్వంతో సొంత డబ్బులు ఖర్చుపెట్టి ఆక్సిజన్ సిలిండర్లు తెప్పించిన ఖఫీల్‌ను బలిపశువు చేయడం సరికాదన్నారు.

ఎన్‌హెచ్‌ఆర్‌సీ నోటీసులు: ఒకే ఆసుపత్రిలో 70 మంది చిన్నారులు చనిపోవడంపై కేంద్ర మానవహక్కుల సంఘం తీవ్రంగా స్పందించింది. నిందితులపై తీసుకున్న చర్యలతో పాటు బాధిత కుటుంబాలకు పునరావాసం కల్పించడంపై నాలుగు వారాల్లోగా నివేదిక ఇవ్వాలని రాష్ట్రాన్ని ఆదేశించింది.

ఇలాంటివి జరుగుతూనే ఉంటాయి



సాక్షి, బెంగళూరు: గోరఖ్‌పూర్‌లోని ఆసుపత్రిలో 60 మందికి పైగా చిన్నారులు మరణించినందుకు నైతిక బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ రాజీనామా చేయాలన్న కాంగ్రెస్ డిమాండ్‌ను బీజేపీ చీఫ్ అమిత్ షా తోసిపుచ్చారు. అదొక ప్రమాదమనీ, ఇంత పెద్ద దేశంలో అలాంటి దుర్ఘటనలు జరుగుతూ ఉంటాయనీ, ఈ తరహా ఘటన జరగడం ఇది మొదటిసారి కాదని షా వ్యాఖ్యానించారు. కర్ణాటకలో పార్టీ బలోపేతానికి, రానున్న శాసనసభ ఎన్నికల వ్యూహరచనకు మూడురోజుల పర్యటన కోసం వచ్చిన ఆయన చివరిరోజు సోమవారం బెంగళూరులో మీడియాతో మాట్లాడారు. నిర్దిష్ట సమయంలోగా విచారణ పూర్తి చేయాల్సిందిగా ఆదిత్యనాథ్ అధికారులను ఆదేశించారని వెల్లడించారు. చిన్నారుల మృతిపై ప్రధాని నరేంద్ర మోదీ తన స్వాతంత్ర్యదినోత్సవ ప్రసంగంలో దేశానికి క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. పసిపిల్లల మరణంతో ఉత్తరప్రదేశ్ శోకంలో మునిగిపోయి ఉంటే క్రిష్ణాష్టమికి 'ఘనంగా' ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించినట్లు వార్తలు రావడంతో విమర్శలు వ్యక్తమయ్యాయి.

కోహ్లి సేన కొత్త చరిత్ర



- విదేశీ గడ్డపై తొలిసారి 3–0తో క్లీన్ స్వీప్
- శ్రీలంకపై ఇన్నింగ్స్ 171 పరుగుల తేడాతో గెలుపు
- మూడో రోజే ముగిసిన చివరి టెస్టు
- అశ్విన్‌కు నాలుగు వికెట్లు

పల్లెకెలె: ఊహించిన ఫలితమే వచ్చింది. సిరీస్ ఆద్యంతం పూర్తి ఆధిపత్యం వహించిన టీమిండియా ఆఖరి టెస్టులో శ్రీలంకను మరింత వణికించింది. సోమవారం మూడోరోజు ఆటలో ఆతిథ్య జట్టు బ్యాట్స్‌మెన్ ఏమైనా పోరాడతారేమోనని భావించినా భారత బౌలింగ్ ధాటికి పేకమేడలా కుప్పకూలారు. కచ్చితంగా చెప్పాలంటే రెండున్నర రోజుల్లోనే లంక మ్యాచ్‌ను అప్పగించింది. దీంతో కోహ్లి సేన మూడో టెస్టులో ఇన్నింగ్స్ 171 పరుగుల తేడాతో నెగ్గింది. తద్వారా ఈ సిరీస్‌ను 3–0తో క్లీన్‌స్వీప్ చేసింది. విదేశాల్లో భారత్‌కు ఈ మాదిరి విజయాన్ని అందించిన తొలి కెప్టెన్‌గా విరాట్ కోహ్లి నిలిచాడు. గతంలో న్యూజిలాండ్‌పై భారత్ నాలుగు టెస్టుల సిరీస్‌ను 3–1తో నెగ్గింది. మరోవైపు ఇప్పటిదాకా జరిగిన మూడు మ్యాచ్‌లు కూడా ఐదు రోజుల పాటు సాగకపోవడం భారత్ ఆధిపత్యాన్ని చూపుతోంది. 74.3 ఓవర్లపాటు సాగిన లంక రెండో ఇన్నింగ్స్ టీ విరామానికి కాస్త ముందు 181 పరుగుల వద్ద ముగిసింది. వికెట్ కీపర్ డిక్‌వెలా (52 బంతుల్లో 41; 5 ఫోర్లు), కెప్టెన్ చండిమాల్ (89 బంతుల్లో 36; 4 ఫోర్లు), మాజీ కెప్టెన్ మాథ్యూస్ (96 బంతుల్లో 35; 2 ఫోర్లు, 1 సిక్స్) మాత్రమే రాణించారు. స్పిన్నర్ అశ్విన్‌కు నాలుగు, షమీకి మూడు వికెట్లు దక్కాయి. హార్దిక్ పాండ్యాకు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్'... రెండు సెంచరీలతో అదరగొట్టిన శిఖర్ ధావన్‌కు 'మ్యాన్ ఆఫ్ ద సిరీస్' అవార్డులు లభించాయి. ఇరు జట్ల మధ్య ఆదివారం నుంచి ఐదు వన్డేల సిరీస్ ప్రారంభమవుతుంది.

తమ టెస్టు క్రికెట్ చరిత్రలో భారత జట్టు చిరస్మరణీయ విజయాన్ని అందుకుంది. అతిరథ మహారథులెందరికో సాధ్యం కాని ఘనతను విరాట్ కోహ్లి సేన సాధించి చూపించింది. దశాబ్దాలుగా అందకుండా ఊరిస్తున్న విదేశీ గడ్డపై మూడు టెస్టుల సిరీస్ క్లీన్‌స్వీప్‌ను అదిరిపోయే రీతిలో దక్కించుకుంది. సిరీస్‌లో చివరిదైన మూడో టెస్టును భారత్ మూడో రోజే ఇన్నింగ్స్ 171 పరుగుల తేడాతో చేజిక్కించుకుంది. అశ్విన్ స్పిన్ మాయకు తోడు షమీ పదునైన బంతులకు శ్రీలంక బ్యాటింగ్ ఆర్డర్ కకావికలమైంది. అలాగే వరుసగా ఎనిమిదో టెస్టు సిరీస్‌ను భారత్ తమ ఖాతాలో వేసుకుంది.

ఓవర్‌నైట్ స్కోరు 19/1తో రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన లంక మూడో ఓవర్‌లోనే రెండో వికెట్ కోల్పోయింది. అశ్విన్ బౌలింగ్‌లో కరుణరత్నే (16) క్యాచ్ ఇచ్చి అవుటయ్యాడు. ఆ తర్వాత షమీ ఎక్స్‌ట్రా బౌన్స్ బంతులతో విజృంభించి తన వరుస ఓవర్లలో పుష్పకుమార (1), కుశాల్ మెండిస్ (12)లను అవుట్ చేసి లంక పతనానికి బీజం వేశాడు. ఈ దశలో చండిమాల్, మాథ్యూస్ ఓర్పుగా భారత బౌలర్లను ఎదుర్కొన్నారు. ఎలాంటి భారీ షాట్‌లకు పోకుండా పూర్తి రక్షణాత్మకంగా ఆడి ఈ జోడి లంచ్ విరామానికి వెళ్లింది. దీంతో తొలి గంటలో మూడు వికెట్లు తీసిన భారత్ ఆ తర్వాత ఒక్క వికెట్ కూడా తీయలేకపోయింది.

లంచ్ బ్రేక్ తర్వాత పది ఓవర్ల పాటు లంక ఇన్నింగ్స్ సజావుగానే సాగింది. కానీ 51వ ఓవర్‌లో నిదానంగా కుదురుకుంటున్న ఈ సీనియర్ ఆటగాళ్ల జోడీని కుల్దీప్ విడదీశాడు. చండిమాల్ షార్ట్ లెగ్‌లో ఇచ్చిన క్యాచ్‌ను రహానే పట్టేయడంతో ఐదో వికెట్‌కు 65 పరుగుల కీలక భాగస్వామ్యం ముగిసింది. మరో మూడు ఓవర్ల తర్వాత మాథ్యూస్‌ను అశ్విన్ ఎల్బీగా అవుట్ చేయడంతో లంక పోరాటం ఆశలు ఆవిరయ్యాయి. అటు డిక్‌వెలా కాస్త ధాటిగా ఆడినా మరో ఎండ్‌లో అతడికి సహకరించే వారు కరువయ్యారు. టెయిలెండర్లను అశ్విన్ చకచకా పెవిలియన్‌కు పంపడంతో పాటు డిక్‌వెలాను ఉమేశ్ యాదవ్ అవుట్ చేయడంతో రెండో సెషన్ ముగియక ముందే లంక వైట్‌వాష్‌కు గురైంది.

స్కోరు వివరాలు

భారత్ తొలి ఇన్నింగ్స్: 487; **శ్రీలంక తొలి ఇన్నింగ్స్:** 135; శ్రీలంక రెండో ఇన్నింగ్స్: కరుణరత్నే (సి) రహానే (బి) అశ్విన్ 16; తరంగ (బి) ఉమేశ్ 7; పుష్పకుమార (సి) సాహా (బి) షమీ 1; కుశాల్ మెండిస్ ఎల్బీడబ్ల్యు (బి) షమీ 12; చండిమాల్ (సి) పుజారా (బి) కుల్దీప్ 36; మాథ్యూస్ ఎల్బీడబ్ల్యు (బి) అశ్విన్ 35; డిక్‌వెలా (సి) రహానే (బి) ఉమేశ్ 41; పెరీరా (సి) పాండ్యా (బి) అశ్విన్ 8; సందకన్ (సి) సాహా (బి) షమీ 8; ఫెర్నాండో నాటౌట్ 4; లాహిరు (బి) అశ్విన్ 10; ఎక్స్‌ట్రాలు 3; **మొత్తం (74.3 ఓవర్లలో ఆలౌట్) 181.**

వికెట్ల పతనం: 1–15, 2–26, 3–34, 4–39, 5–104, 6–118, 7–138, 8–166, 9–168, 10–181.

బౌలింగ్: షమీ 15–6–32–3; అశ్విన్ 28.3–6–68–4; ఉమేశ్ యాదవ్ 13–5–21–2; కుల్దీప్ 17–4–56–1; పాండ్యా 1–0–2–0.

> ఈ సిరీస్ ద్వారా టీమిండియాకు మేలు చేసిన అంశమేదైనా ఉంటే అది హార్దిక్ పాండ్యా జట్టులోకి రావడం. ఈ మూడు మ్యాచ్‌ల్లో అతను పరిణతి చెందిన విధానం ఆకట్టుకుంది. మంచి ఆత్మవిశ్వాసాన్ని కనబరుస్తూ బంతితో పాటు బ్యాట్‌తోనూ చెలరేగి జట్టుకు ఉపయోగపడ్డాడు. ఇది జట్టుకు మంచి సమతూకాన్ని ఇచ్చింది. యువకులతో కూడిన మా జట్టు ఇదే ఆటతీరుతో మున్ముందు సిరీస్‌లలో కూడా ఆడుతుంది. మరో ఐదారేళ్ల పాటు జట్టుకు ఆడగలిగే ఆటగాళ్లు ఉన్నారు.
> **-విరాట్ కోహ్లి, భారత కెప్టెన్**

కౌంటీ క్రికెట్‌లో అశ్విన్



పల్లెకెలె: భారత క్రికెట్ జట్టు అగ్రశ్రేణి ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఇంగ్లండ్‌లో జరిగే కౌంటీ క్రికెట్ చాంపియన్‌షిప్‌లో తొలిసారి ఆడనున్నాడు. అతను వొర్సెస్టర్‌షైర్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తాడు. 'శ్రీలంకతో టెస్టు సిరీస్ ముగియడంతో చతేశ్వర్ పుజారా కౌంటీల్లో నాటింగ్‌హమ్‌షైర్ జట్టు తరపున మళ్లీ ఆడేందుకు వెళ్లనున్నాడు. అశ్విన్‌కు కూడా మేము అనుమతి ఇచ్చాం. వచ్చే ఏడాది ఇంగ్లండ్‌లో భారత జట్టు ఐదు టెస్టులు ఆడనుంది. కౌంటీల్లో ఆడటం ద్వారా అక్కడి పరిస్థితులపై వీరిద్దరికీ అవగాహన ఏర్పడుతుంది' అని బీసీసీఐ సెలెక్షన్ కమిటీ చైర్మన్ ఎమ్మెస్కే ప్రసాద్ తెలిపారు.

1 విదేశీ గడ్డపై మూడు అంతకన్నా ఎక్కువ టెస్టు మ్యాచ్‌లతో నిర్వహించిన సిరీస్‌లో ప్రత్యర్థిని క్లీన్‌స్వీప్ చేయడం భారత్‌కు ఇదే తొలిసారి. ఇంటా బయట కలిపి ఓవరాల్‌గా ఐదోసారి.

1 తొలి ఇన్నింగ్స్‌లో మూడు సార్లు 300+ పరుగుల ఆధిక్యం సాధించడం భారత్‌కు ఇదే తొలిసారి.

9 శ్రీలంకలో భారత్ సాధించిన టెస్టు విజయాలు. ఇక్కడ మరే పర్యాటక జట్టు ఇన్ని విజయాలు సాధించలేదు.

2 విదేశీ గడ్డపై జరిగిన సిరీస్‌లో భారత బ్యాట్స్‌మెన్ అత్యధికంగా ఐదు సెంచరీలు చేయడం ఇది రెండోసారి.

ట్రాక్‌పైకి మళ్లీ రాను: బోల్ట్



లండన్: వీడ్కోలు పరుగును విషాదంగా ముగించిన స్ప్రింట్ దిగ్గజం ఉసేన్ బోల్ట్ రిటైర్మెంట్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశాడు. 'మళ్లీ బరిలోకి దిగను. రిటైరయ్యాక తిరిగి బరిలోకి దిగిన చాలా మందిని నేను చూశాను. తిరిగొచ్చాక వాళ్లు తమ స్థాయిని కోల్పోయి అభాసుపాలయ్యారు. అలాంటి వాళ్ల జాబితాలో నేను ఉండబోను' అని ఆదివారం రాత్రి ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ ముగింపు సందర్భంగా బోల్ట్ అన్నాడు. ఈ చాంపియన్‌షిప్‌లో తన విజయవంతమైన కెరీర్‌ను మోయలేని భారంతో ముగించిన మాట వాస్తవమేనని అతను అంగీకరించాడు. తనతో ఒకరు 'బాక్సింగ్ దిగ్గజం మొహమ్మద్ అలీ కూడా చివరి బౌట్‌లో ఓడాడు. కాబట్టి తీవ్రంగా ఆలోచించకు' అని చెప్పడం ఎంతో కదిలించిందని బోల్ట్ అన్నాడు. తన భవిష్యత్ కార్యచరణపై మాట్లాడుతూ క్రీడలకు అంబాసిడర్‌గా కొనసాగేందుకు సుముఖత వ్యక్తం చేశాడు. దీనిపై ఐఏఏఎఫ్ అధ్యక్షుడు సెబాస్టియన్ కో తో తన సిబ్బంది చర్చలు జరుపుతున్నారన్నాడు. జమైకన్ కోచింగ్ బృందంలో సహాయ పాత్ర పోషించేందుకు సిద్ధమన్నాడు. 30 ఏళ్ల బోల్ట్ తనకు 50 ఏళ్లు వచ్చేసరికి ఎలా ఉంటాడో కూడా వివరించాడు. 'ప్రత్యేకించి ఏ ఆలోచనా లేదు... కానీ పెళ్లి చేసుకొని ముగ్గురు పిల్లల్ని కనాలి. అయితే వారిని స్ప్రింట్‌వైపు తీసుకొస్తానో లేదో తెలీదు. అందరి తల్లిదండ్రుల్లా నా ఆలోచనల్ని బలవంతంగా వాళ్లపై రుద్దను' అని అన్నాడు. ఇక మీ తక్షణ లక్ష్యాలేంటి అన్న ప్రశ్నకు 'పార్టీ చేసుకోవడం, తాగడం, తిరగడం' అని నవ్వుతూ బదులిచ్చాడు. పోటీల చివరిరోజు బోల్ట్ లండన్ ఒలింపిక్ స్టేడియం మొత్తం కలియదిరిగి అభిమానులకు అభివాదం చేశాడు. తాను పరుగెత్తిన ట్రాక్‌ను ముద్దాడాడు. చిన్నారులతో కలిసి ఫొటోలు దిగాడు. ఈ సందర్భంగా 2012 ఒలింపిక్స్‌లో ఇదే వేదికపై మూడు స్వర్ణాలు గెలిచిన బోల్ట్‌కు ఆ ట్రాక్‌లోని భాగాన్ని మెమెంటోగా లండన్ మేయర్ సాదిక్ ఖాన్, ఐఏఏఎఫ్ అధ్యక్షుడు సెబాస్టియన్ కో అందజేశారు.

అమెరికాకు అగ్రస్థానం: ప్రపంచ చాంపియన్‌షిప్‌లో అమెరికా 10 స్వర్ణాలు, 11 రజతాలు, 9 కాంస్యాలతో కలిపి మొత్తం 30 పతకాలు గెలిచి అగ్రస్థానంలో నిలువగా... కెన్యా (5 స్వర్ణాలు, 2 రజతాలు, 4 కాంస్యాలు) 11 పతకాలతో రెండో స్థానం పొందింది.

మరిన్ని సవాళ్లు ఉంటాయి

సునీల్ గావస్కర్

శ్రీలంక తేలిపోవడంతో టీమిండియా లాంఛనాన్ని పూర్తి చేసింది. భారత క్రికెట్ చరిత్రలో విదేశీ గడ్డపై తొలిసారి క్లీన్‌స్వీప్ చేసింది. 1968లో న్యూజిలాండ్ పర్యటనలో భారత్ మూడు టెస్టులు గెలిచింది. అయితే అది నాలుగు టెస్టుల సిరీస్ కావడంతో కివీస్ ఓ మ్యాచ్‌లో నెగ్గింది. లంక తొలి ఇన్నింగ్స్‌ను కుల్దీప్ యాదవ్ దెబ్బతీస్తే... రెండో ఇన్నింగ్స్ అశ్విన్ మాయాజాలానికి కుప్పకూలింది. అతనికి సీమర్ మొహమ్మద్ షమీ అండ లభించింది. లంక బ్యాట్స్‌మెన్ భారత బౌలర్లను పెద్దగా ఇబ్బంది పెట్టలేదు. పేలవమైన ప్రదర్శననే కొనసాగించారు. ఒక్క కరుణరత్నే మినహా మిగతా బ్యాట్స్‌మెన్ ఎవరూ టెస్టుకు సరిపోయే ఇన్నింగ్సే ఆడలేదు. కెప్టెన్ దినేశ్ చండిమాల్, మాజీ సారథి మాథ్యూస్ కాసేపు క్రీజులో నిలబడినా... అదేమంత చెప్పుకోదగ్గ స్కోరే కాదు. అయితే ఈ సిరీస్ మొత్తం శిఖర్ ధావన్, చతేశ్వర్ పుజారాల బ్యాటింగ్... షమీ, అశ్విన్, జడేజాల బౌలింగ్ కోసం గుర్తు పెట్టుకోవాలి. కొత్త కుర్రాళ్లు హార్దిక్ పాండ్యా, కుల్దీప్ యాదవ్‌లు అవకాశమిస్తే మేం నిరూపించుకోగలమని చేతల్లో చూపెట్టారు. భవిష్యత్ భారత క్రికెట్‌కు కొండంత భరోసా కూడా ఇచ్చారు. విదేశీ గడ్డపై ఆట మరీ ఇంత సులభం కాకపోయిన భవిష్యత్‌లో మరిన్ని గట్టి సవాళ్లు ఎదురవుతాయి. అయితే వరుస విజయాల ఉత్సాహంతో తదుపరి సిరీస్‌లను సానుకూల దృక్పథంతో ఆరంభించవచ్చు. జట్టు ఇన్నింగ్స్‌లను నిర్మించడంతోనే ఆటగాళ్ల సత్తా బయటపడుతుంది. ఓవరాల్‌గా కెప్టెన్ కోహ్లి, ఆటగాళ్లు అద్భుతమైన ప్రదర్శనే కనబరిచారు. ఇలాంటి ఓపెనర్లు, కొత్త బంతిని పంచుకునే బౌలర్లతో సెలక్టర్లకు ఇబ్బందే! చక్కని ఆటతీరు కనబరిస్తే... ఎవరిని ఉంచాలి? ఎవరిని తొలగించాలనే తలనొప్పులు సెలక్టర్లకు తప్పవు.

రన్నరప్ బోపన్న జంట



మాంట్రియల్ (కెనడా): కెరీర్‌లో ఐదో మాస్టర్స్ సిరీస్ డబుల్స్ టైటిల్ సాధించాలని ఆశించిన భారత టెన్నిస్ స్టార్ రోహన్ బోపన్నకు నిరాశ ఎదురైంది. రోజర్స్ కప్ ఏటీపీ మాస్టర్స్ సిరీస్ టోర్నీలో రోహన్ బోపన్న–ఇవాన్ డోడిగ్ (క్రొయేషియా) జంట రన్నరప్‌గా నిలిచింది. ఫైనల్లో బోపన్న–డోడిగ్ ద్వయం 4–6, 6–3, 6–10తో హెర్బర్ట్–మహుట్ (ఫ్రాన్స్) జోడీ చేతిలో ఓడింది. రన్నరప్ బోపన్న–డోడిగ్ జంటకు 1,35,630 డాలర్ల ప్రైజ్‌మనీ (రూ. 86 లక్షల 95 వేలు)తోపాటు 600 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి.

Published and Printed by K.Ramachandra Murthy, Editorial Director on behalf of Jagati Publications Limited, Published at Jagati Publications Limited, Survey No. 310, Tadigotla Village, Chintakommadinne Mandal, YSR Kadapa District. 516 003 and Printed at Jagati Publications Limited, Survey No. 310, Tadigotla Village, Chintakommadinne Mandal, YSR Kadapa District. 516 003 EDITOR: V. Murali, Phone No. 08562-200076, 77 RNI Regn No. APTEL/2008/23796.

మావుళ్లమ్మకు విలువైన బంగారు వడ్డాణం



భీమవరం శ్రీమావుళ్లమ్మ అమ్మవారికి అజ్ఞాత భక్తులు సమర్పించిన బంగారు వడ్డాణం

భీమవరం: భక్తుల పాలిట ఇలవేల్పుగా పూజలందుకుంటున్న భీమవరం పట్టణంలోని శ్రీమావుళ్లమ్మ అమ్మవారికి హైదరాబాద్‌కు చెందిన అజ్ఞాతభక్తులు సుమారు రూ.40 లక్షల విలువగల 1.350 కిలోల బరువు కలిగిన బంగారు వడ్డాణాన్ని సోమవారం అమ్మవారి ఆలయానికి అందచేశారు. ముందు భాగంలో లక్ష్మీదేవి రూపుతో తయారుచేసి చుట్టూ రాళ్లు పొదిగిన వడ్డాణం చూపరులను విశేషంగా ఆకట్టుకుంటోంది.

నాపైనే ఎందుకిన్ని ఆంక్షలు

- కాపు జాతికి స్వాతంత్య్రం రాలేదా
- పాదయాత్రను అడ్డుకున్న పోలీసులకు ముద్రగడ ప్రశ్న

కిర్లంపూడి: మాజీ ఎంపీ, కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం తూర్పు గోదావరి జిల్లా కిర్లంపూడి నుంచి నిర్వహించ తలపెట్టిన పాదయాత్రను పోలీసులు సోమవారం కూడా అడ్డుకున్నారు. దీంతో మద్రగడ పోలీసులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రాష్ట్రంలో నేనొక్కడినే సంఘ విద్రోహ శక్తినా, ఎవరికీ లేని ఆంక్షలను నాకెందుకు పెడుతున్నారు. నాకోసం పాదయాత్ర చేసి వస్తున్న వారిని అనుమతిస్తున్నారు, వారికి ఏ అనుమతులూ లేవు, చాలా గౌరవం ఇచ్చారు, సంతోషించాను. అదే పాదయాత్ర నేను చేస్తానంటే నాకెందుకు అనుమతి ఇవ్వడం లేదని ప్రశ్నించారు. పాదయాత్ర అనేది గాంధీజీ ఇచ్చిన స్ఫూర్తి మంత్రం.. నిరసన తెలియజేసే హక్కు, మా జాతిని చైతన్యం చేసే సామాజిక బాధ్యత మాకుంది. పాదయాత్రలో ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే చర్యలు తీసుకునే అధికారం ప్రభుత్వానికి ఉంది.. అసలు పాదయాత్రనే అడ్డుకుని హక్కులు కాలరాస్తే ఎలా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం నల్ల జెండాలతో భారీ ఊరేగింపుగా గేటు వద్దకు చేరుకుని నిరసన తెలియజేశారు. చంద్రబాబుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తక్షణమే పాదయాత్రకు అనుమతివ్వాలని డిమాండ్ చేశారు.



ముద్రగడ పాదయాత్రను అడ్డుకున్న పోలీసులు

'చంద్రబాబుకి గుణపాఠం చెప్పాలి'



చంద్రబాబుకి తగిన గుణపాఠం చెప్పేందుకు కాపుజాతి సిద్ధంగా ఉండాలని సినీ నటి హేమ పిలుపునిచ్చారు. సోమవారం ముద్రగడ పద్మనాభాన్ని కిర్లంపూడిలోని ఆయన ఇంటిలో కలిసి పాదయాత్రకు సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల సమయంలో చంద్రబాబు కాపులకు ఇచ్చిన హామీలను గుర్తు చేయడం కోసం ముద్రగడ పాదయాత్ర చేపడితే అడ్డుకోవడమే కాకుండా కాపు జాతిని అణిచి వేసేందుకు కుట్రపన్నుతున్నారన్నారు. నంద్యాల, కాకినాడ మేయర్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని హడావుడిగా కాపులతో సమావేశం నిర్వహించారు తప్ప కాపులకు మేలు చేసే యోచన బాబుకు లేదన్నారు.

నేడు శ్రీవారి గోకులాష్టమి ఆస్థానం

రేపు ఉట్లోత్సవం, పలు ఆర్జిత సేవలు రద్దు


సాక్షి, తిరుమల: శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని తిరుమలలో శ్రీవారి ఆలయంలో మంగళవారం గోకులాష్టమి ఆస్థానం నిర్వహించనున్నారు బంగారు వాకిలిలో రాత్రి 8 నుంచి 10 గంటల వరకు ఈ వేడుక నిర్వహించనున్నారు. బుధవారం మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం 5 గంటల మధ్య ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఉట్లోత్సవం నిర్వహించనున్నారు. శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి, శ్రీకృష్ణ స్వామివారు తిరుమాడ వీధుల్లో ఊరేగుతూ ఈ ఉట్లోత్సవ వేడుకను తిలకిస్తారు. ఇందులో భాగంగా బుధవారం కళ్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, వసంతోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది.

ఏపీ నర్సు కిడ్నాప్?

కేకే.నగర్ (చెన్నై): తమిళనాడులోని నీలాంగరైలో విహార యాత్రకు వెళ్లిన ఓ నర్సు అదృశ్యం కావడంతో ఆమె అపహరణకు గురైందా అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు ఏపీలోని ఉభయ గోదావరి జిల్లాలకు చెందిన మెర్సీసాయి (23) చెన్నైలోని ఒక ప్రైవేటు ఆస్పత్రిలో నర్సుగా పని చేస్తోంది. వరుసగా 4 రోజులు సెలవులు రావడంతో హాస్టల్ యువతులు 90 మంది విహార యాత్రకు వెళ్లారు. తిరిగి వస్తుండగా వారిలో మెర్సీ కనిపించ లేదు. వెంటనే కానత్తూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ప్రభుత్వాస్పత్రిలో గన్ కలకలం

- వైద్యులను గన్‌తో బెదిరించిన వైద్యాధికారి భర్త
- పోలీసుల విచారణలో డమ్మీ తుపాకీగా నిర్ధారణ



పోలీసుకు ఫిర్యాదు చేస్తున్న శ్రీహరి, స్వాధీనం చేసుకున్న తుపాకీ

యలమంచిలి: ప్రభుత్వాస్పత్రిలో విధుల్లో ఉన్న వైద్యుడిపై శ్రవణ్‌కుమార్‌రెడ్డి అనే వ్యక్తి తుపాకీ గురిపెట్టి హల్‌చల్ చేసిన సంఘటన ఆదివారం పట్టణంలో కలకలం రేపింది. విశాఖ జిల్లా యలమంచిలి ప్రభుత్వాస్పత్రిలో ప్రధాన వైద్యాధికారిణిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ శ్రీలక్ష్మి భర్త శ్రవణ్‌కుమార్‌రెడ్డి శనివారం అర్ధరాత్రి 12 గంటల తరువాత ఆస్పత్రికి తుపాకీతో వచ్చి హల్‌చల్ సృష్టించాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భార్య శ్రీలక్ష్మి కోసం ఆస్పత్రికి వచ్చిన అతను తన భార్య కొద్దిరోజులుగా ఇంటికి రావడంలేదని ఆమె ఎక్కడుందో ఆచూకీ చెప్పాలంటూ ఆస్పత్రిలో డ్యూటీలో ఉన్న డాక్టర్ శ్రీహరిని నిలదీశాడు. ఆయన తనకు తెలియదని చెప్పడంతో పిస్తోలు తీసి బెదిరించాడు. ఆస్పత్రిలో ఉన్న ఎంఎన్‌వో సత్యానారాయణను కూడా ఇదే విషయాన్ని అడిగి తరువాత వెళ్లిపోయాడు. కాగా, తనను ఒక వ్యక్తి పిస్తోలుతో బెదిరించాడని డాక్టర్ శ్రీహరి ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు శ్రవణ్‌కుమార్‌ను అదుపులోకి తీసుకుని విచారించారు. అతని వద్ద నుండి తుపాకీని స్వాధీనం చేసుకొని పరిశీలించగా అది డమ్మీదని తేలింది. ఈ సంఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని ఎస్‌ఐ చక్రధర్ తెలిపారు.

రెండు కుటుంబాల మధ్య ఘర్షణ

తొమ్మిది మందికి గాయాలు ● పాత కక్షలే కారణం



తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులను ఆస్పత్రికి తరలిస్తున్న దృశ్యం

ప్రత్తిపాడు: తూర్పుగోదావరి జిల్లా ప్రత్తిపాడు మండలం ఉత్తరకంచి గ్రామంలో ఇరువర్గాల మధ్య నెలకొన్న వైషమ్యాల కారణంగా సోమవారం చోటుచేసుకున్న ఘర్షణలో తొమ్మిది మంది గాయపడ్డారు. వీరిలో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి... సమీప బంధువుల మధ్య రెండేళ్ల క్రితం జరిగిన యువకుని హత్య నేపథ్యంలో గ్రామంలో సోమవారం ఘర్షణ ఘటన తలెత్తింది. ఉత్తరకంచి గ్రామానికి చెందిన బస్వా వెంకట అప్పారావుకు సతీష్, తాతాజీ, గణేష్ సంతానం. 2015 మే 2వ తేదీ రాత్రి గణేష్ హత్యకు గురయ్యాడు. అదే గ్రామానికి చెందిన వెన్నా సూర్యనారాయణ కుమార్తెతో గణేష్‌కు వివాహేతర సంబంధం ఉందన్న అనుమానంతో సూర్యనారాయణ, అతడి సోదరుడు వెన్నా చిట్టిబాబు కలిసి గణేష్‌ను హత్య చేశారనే ఆరోపణ ఉంది. అప్పట్లో కేసు నమోదు చేసి, 2015 జూన్ 25న నిందుతులు ఇద్దరినీ అరెస్టు చేశారు. వీరిపై ప్రత్తిపాడు కోర్టులో కేసు నడుస్తుండగా సూర్యనారాయణ మృతి చెందాడు. గత సంఘటన ఇలా ఉండగా...ఆదివారం రాత్రి చుట్టలు కొనుక్కొనేందుకు బస్వా వెంకట అప్పారావు సెంటర్‌కు వెళ్లగా గణేష్ హత్యను ప్రస్తావిస్తూ వెన్నా సరస్వతీరావుతో వాగ్వాదం జరిగింది.

కర్రలు, కత్తులు, గడ్డపారలతో దాడి

సోమవారం ఉదయం వెన్నా సరస్వతీ రావు, అతడి కుమారులు వీర వెంకట సత్యనారాయణ, శ్రీనివాసు తదితరులు కూలీ పనులకు వెళుతుండగా ఆ గ్రామ నూకాలమ్మ అమ్మవారి ఆలయ సమీపాన ఉన్న బస్వా వెంకట అప్పారావు, అతడి కుమారులు సతీష్, తాతాజీల మధ్య తిరిగి చోటుచేసున్న వాగ్వాదం తీవ్రరూపం దాల్చి కర్రలు, కత్తులు, గడ్డపారలతో దాడికి తెగబడ్డారు. ఈ సంఘటనలో ఇరు వర్గాలకు చెందిన తొమ్మిది మంది గాయపడ్డారు. ఇందులో తీవ్ర గాయాలైన నలుగురిని కాకినాడ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించారు. ఈ సంఘటనలో ఇరు వర్గాలు ఇచ్చిన ఫిర్యాదుపై ప్రత్తిపాడు ఎస్సై ఎం.అశోక్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనతో గ్రామంలో భయానక వాతావరణం నెలకొంది.

దగ్గుమందు కేసులో సీబీ'ఐ'

- తెలంగాణ ప్రభుత్వానికి ప్రతిపాదించిన డీసీఏ
- సీఐడీ నివేదికపై అసంతృప్తి

సాక్షి, హైదరాబాద్: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన దగ్గుమందు అక్రమ రవాణా వ్యవహారం కొలిక్కి రావట్లేదు. ఇతర దేశాలకు దగ్గు మందు అక్రమ రవాణా వ్యవహారంలో తెలంగాణ నేర పరిశోధన విభాగం (సీఐడీ) సమర్పించిన విచారణ నివేదికపై ఔషధ నియంత్రణ విభాగం (డీసీఏ) అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. దగ్గు మందు అక్రమ రవాణా అంశాన్ని సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) విచారిస్తేనే అసలు విషయాలు వెలుగులోకి వస్తాయని అభిప్రాయపడింది. ఈ మేరకు డీఏసీ తెలంగాణ ప్రభుత్వానికి ప్రతిపాదించినట్లు సమాచారం. సీఐడీ అధికారులు సరిగా దర్యాప్తు చేయలేదని పేర్కొంది. డీసీఏ ప్రతిపాదనపై రాష్ట్ర ప్రభుత్వం ఎలా స్పందిస్తుందనేది ఆసక్తికరంగా మారింది. 2015 అక్టోబర్‌లో అసోంలోని భారత సరిహద్దులో దగ్గు మందు సిరప్‌ను అక్రమ రవాణా చేస్తున్న లారీలను పోలీసులు పట్టుకున్నారు. హిమాచల్‌ప్రదేశ్‌లోని ఓ కంపెనీ ఉత్పత్తి చేసిన ఈ మందుల లారీ హైదరాబాద్ నుంచి వెళ్లినట్లు పోలీసులు నిర్ధారించారు. కొన్ని దుకాణాలు, డీలర్ల వద్ద తనిఖీలు చేసి ఔషధ నియంత్రణ అధికారులు స్వాధీనం చేసుకున్న దగ్గుమందు కొనుగోలు బిల్లులను పరిశీలించగా మందును విక్రయించినట్లు రికార్డుల్లో పేర్కొన్నా, వాటిని ఎక్కడా సరఫరా చేయలేదని విచారణలో తేలింది. నేరుగా ఇతర దేశాలకు తరలించారని నిర్ధారించారు.

విచారణలో లోపాలు: ఈ కేసును ప్రభుత్వం సీఐడీకి అప్పగించింది. ఇక్కడే వ్యవహారం దారితప్పినట్లు తెలుస్తోంది. డీసీఏ విభాగం అధికారులు నమోదు చేసిన అభియోగాలకు అనుగుణంగా ఎలాంటి ఆధారాల్లేవని సీఐడీ విభాగం కోర్టుకు తెలిపింది. దీంతో దీనిపై అభిప్రాయం తెలపాలని డీసీఏకు కోర్టు సూచించింది. దగ్గు మందు అక్రమ రవాణా వ్యవహారంలో సీఐడీ విభాగం సరిగా విచారించలేదని, దాదాపు రూ.300 కోట్ల విలువైన దగ్గు మందు తెలంగాణ నుంచి అక్రమ రవాణా అయిందని రాష్ట్ర ప్రభుత్వానికి డీఏసీ నివేదించింది.

సాక్షి
స్వరాజ్య సప్తతి
స్వాతంత్ర్య దినోత్సవ ప్రత్యేకం
వైఎస్ఆర్ జిల్లా
మంగళవారం ॥ 15-8-2017

జనస్వామ్యం జిందాబాద్



ఇలాంటి పండగ రోజు ఏ దేశమైనా ఒక్కసారి వెనక్కి తిరిగి చూసుకుంటుంది.

1947లో స్వాతంత్ర్యం సిద్ధించాక భారతదేశానికి వెనుకకు తిరిగి చూడాల్సిన అవసరమే లేకపోయింది.

అలాంటి ప్రగతిని సాధించిన భారతావనినే ప్రపంచం తిరిగి తిరిగి చూస్తోంది.

మన సామాన్యులు సామాన్యులు కారు.

అసామాన్య పురోభివృద్ధి గలవారు. దీక్ష గలవారు. కీర్తి సాధకులు.

స్వరాజ్య సప్తతి గుండెల్లో నింపిన ఊపిరితో రెపరెపలాడుతున్న త్రివర్ణ పతాకానికి సలాం.

70 ఏళ్ల జనస్వామ్యానికి జిందాబాద్.

వర్తమాన భారతం

శతాబ్దాలపాటు పరాయిపాలనలో కొనసాగిన భారతదేశం 1947లో స్వాతంత్ర్యం పొంది 70 ఏళ్లపాటు ప్రజాస్వామ్యదేశంగా మనుగడ సాగించడం మానవాళి చరిత్రలోనే ఒక మహత్తర విజయం. ఎందుకంటే వలసపాలన నుంచి బయటపడిన ఎన్నో దేశాలు ప్రజాతంత్ర మార్గంలో ప్రయాణం ప్రారంభించినప్పటికీ ఎక్కువకాలం ప్రజాస్వామ్య దేశాలుగా కొనసాగలేకపోయాయి. వాటి రాజ్యాంగాలు రద్దయ్యాయి. ఎన్నికైన ప్రభుత్వాలు సైనిక తిరుగుబాట్ల ఫలితంగా పతనమయ్యాయి. అక్కడ నియంతృత్వ ప్రభుత్వాలు రూపుదాల్చి పాతుకుపోయాయి. ప్రజాస్వామ్యం కన్నా నియంతృత్వమే మెరుగనే భావన కూడా ఆ దేశాల ప్రజల మనసుల్లో ఎంతోకొంత మేర బలపడింది. అందుకు భిన్నంగా భారతదేశంలో ప్రజాస్వామ్యం బలపడుతూ, పాశ్చాత్య ప్రజాతంత్ర సమాజాల సరసన సమానంగా నిలబడింది. ప్రపంచంలోనే అతి పెద్ద సుదృఢ ప్రజాస్వామ్యంగా మన్ననలందుకుంటోంది. ఇదంతా తేలికగా సాధ్యమవలేదు. గత 70 ఏళ్ల కాలంలో భారతదేశం పలు విషమ పరిస్థితులను ఎదుర్కొంది. అంతర్గత తిరుగుబాటు నెపంతో 1975లో దేశంలో అత్యయికస్థితిని దేశంలో విధించింది నాటి ప్రభుత్వం. స్వతంత్ర సిక్కుదేశం కోసం అకాలీ తీవ్రవాదులు చేసిన ఉద్యమం, పర్యవసానంగా జరిగిన హింసాకాండ దేశసమగ్రతను ప్రశ్నార్థకం చేశాయి. పంజాబ్ కల్లోలం తర్వాత ప్రధాని ఇందిరాగాంధీని కాల్చిచంపారు. మండల్ రిజర్వేషన్ అంశం, మందిర్ వివాదం దేశాన్ని తీవ్ర సంక్షోభంలో పడవేశాయి. ఐరోపా సోషలిస్టురాజ్యాల పతనానంతరం ప్రపంచవ్యాప్తంగా ముందుకొచ్చిన స్వేచ్ఛా విపణివాదానికి అనుకూలంగా దేశ ఆర్థికవ్యవస్థను పునర్నిర్మించాల్సివచ్చింది. ఈ విజయాలకు ప్రధాన కారణం ప్రజాస్వామ్య రాజకీయ పరిపాలనా చట్రం. శాంతిభద్రతలు, ప్రజాభిప్రాయం, ప్రజాసంక్షేమం, వ్యక్తిస్వేచ్ఛలు, ఆర్థికప్రగతి తదితర అంశాల్లో వేటికి ఎంత ప్రాధాన్యం ఇవ్వాలి? అవి ఏ పాళ్లలో ఉండాలి? అనే విషయాలను భారతప్రజలకు నేర్పింది ప్రజాస్వామ్యం.

సామాజిక న్యాయానికి రిజర్వేషన్లు!

సామాజికంగా వెనుకబడిన కులాలవారు విద్య, ఉద్యోగాలు, చట్టసభల్లో తగినంత ప్రాతినిధ్యం పొందడానికి రిజర్వేషన్లు దోహదం చేస్తున్నాయి. పెరిగిన విద్యావకాశాలు, భూసంస్కరణలు, కులవృత్తులు వదలి నచ్చిన వృత్తులు చేపట్టగలిగే అవకాశాలు పెరగడం, రాజకీయ వికేంద్రీకరణ మొదలైన అంశాలు సామాజిక ఐక్యతను పెంపొందించడానికి, నూతన లౌకిక పునాదుల మీద నిలబెట్టడానికి, సామాజిక పరిపుష్టతకూ దారితీశాయి. అత్యున్నత రాజ్యాంగ పదవులైన రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి పదవుల్లో నేడు సామాన్య సామాజిక, కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన నేతలు ఉండడం భారత ప్రజాస్వామ్య విజయపథానికి సంకేతం. అలాగే, కమ్యూనిస్టుపార్టీలు ఎన్నికల ద్వారా అధికారంలోకి రావడం, ప్రభుత్వాలు నడపడం, పార్లమెంటరీ రాజకీయాల్లో ప్రముఖపాత్ర నిర్వహించడం ప్రపంచంలో ఒక్క భారతదేశంలోనే జరిగింది. నేటికీ కొన్ని రాష్ట్రాల్లో కమ్యూనిస్టు పార్టీలు బలంగానే కొనసాగుతున్నాయి. హిందూ సాంస్కృతిక జాతీయవాదం పేరుతో బలపడిన భారతీయజనతా పార్టీ కేంద్రంలో, రాష్ట్రాల్లో అధికారంలోకి వచ్చాక తన భావజాల తీవ్రతను క్రమేపీ తగ్గించుకుంది. పలు సామాజికవర్గాలను కలుపుకోగలిగింది. ఇతర పార్టీలతో జతకట్టింది. అలాగే, కులం, మతం, ప్రాంతం వంటి అస్థిత్వాల ఆధారంగా ఏర్పడిన పార్టీలు అధికారం చేపట్టాక తమ భావజాలంలోని చిక్కదనాన్ని తగ్గించుకున్నాయి. ఇంకా ఇతరులను కలుపుకుపోయే పంథాను అలవరుచుకున్నాయి. ఇవన్నీ భారత ప్రజాస్వామ్య విజయాలే. భారత ప్రజాస్వామ్య ప్రయోగం, విజయం ప్రపంచదేశాలకు కూడా కొన్ని సకారాత్మక సందేశాలు అందించాయి. స్వాతంత్ర్యానంతరం భారతదేశంలో ప్రజాస్వామ్యం సాధ్యమా? అని రాజకీయ పండితులు తర్జనభర్జనలు చేశారు.



ఇండియాలో ప్రజాస్వామ్యం నిలబడుతుందా?

స్వాతంత్ర్యం వచ్చిన మూడేళ్లకే భారత ప్రజలు తమ దేశాన్ని గణతంత్ర ప్రజాస్వామ్యంగా ప్రకటించుకున్నారు. భారత ప్రజాతంత్రవ్యవస్థ పనిచేయడం మొదలైన కొద్ది కాలానికే మళ్లీ రాజనీతి పండితులు 'ఇండియాలో ప్రజాస్వామ్యం నిలబడి, పరిఢవిల్లుతుందా?' అని అనుమానాలు వ్యక్తంచేశారు. భారత ప్రజాతంత్ర వ్యవస్థ తన అంతర్గత వైరుధ్యాలతోనే కుప్పకూలిపోతుందని కూడా వారు జోస్యం చెప్పారు. ఈ రాజనీతికోవిదుల సంశయాలు, జోస్యం తప్పని భారతప్రజాస్వామ్యం నిరూపించింది. ఈ డెబ్బయేళ్లలో చాలా సవాళ్లు ఎదురయ్యాయి. హింసాయుత ఆందోళనలు పుట్టుకొచ్చాయి. వేర్పాటువాద ఉద్యమాలు జరిగాయి. ఈ సమస్యలను బలప్రయోగం –సర్దుబాటు అనే సూత్రం ఆధారంగా భారత్ చాలా వరకు పరిష్కరించగలిగింది. ఒక ప్రాంతం అశాంతితో అట్టుడికిపోతున్నా, మిగతా దేశంలో ప్రజాస్వామ్యబద్ధంగా ప్రభుత్వాలను నడుపుకుపోవడం ప్రజలకు అలవాటయింది. అయితే, భారత ప్రజాస్వామ్యమంతా బ్రహ్మాండంగా ఉందనలేం. ప్రపంచంలోనే పెద్ద ప్రజాస్వామ్యమని చెప్పుకుంటాం. 70 సంవత్సరాలపాటు ప్రజాతంత్ర ప్రక్రియ, ప్రభుత్వాలు విజయవంతంగా కొనసాగుతున్నాయనుకుంటాం. అయితే, ఒక మేలైన ప్రజాస్వామ్యం ఇండియాలో ఉందని చెప్పడానికి ధైర్యం చాలదు. ఇటీవల పెచ్చుపెరిగిన కొన్ని రాజకీయధోరణులు భారతదేశానికి రాజకీయపరంగా పెద్ద సవాళ్లుగా మారాయి.

ప్రజాస్వామ్యానికి మూడు సవాళ్లు

మొదటిది రాజకీయ అవినీతి. రాజకీయాలను, ప్రభుత్వాధికారాన్ని సంపదను పోగుచేసుకునేందుకు మార్గంగా చూడడం చాలామంది రాజకీయనాయకులకు అలవాటు మారింది. ఒక్కొక్కరు పదో ఇరవయ్యో కోట్లు కాదు, వందల కోట్లు కాదు, వేల కోట్ల రూపాయల అక్రమాస్తులు కూడబెట్టుకుంటున్నారన్న ఆరోపణలు నిత్యం మనం రాజకీయనాయకుల నుంచే వింటున్నాం. రాజకీయపక్షాలను స్థాపించినవారు వాటిని తమ సొంత ఎస్టేట్లుగా పరిగణించడం సహజమయింది. రెండో సవాలు వారసత్వ రాజకీయాలు. రాజకీయ అధికారాన్ని సొంతాస్తిలా పిల్లలకు బదలాయించడం తమ హక్కుగా అధినాయకులు భావిస్తున్నారు. తాము ఎలాగైనా అధికారంలోకి రావాలని పిల్లలూ, కుటుంబసభ్యులూ శత విధాలా ప్రయత్నిస్తున్నారు. రాజనీతి పరిభాషకు భారత ప్రజాస్వామ్యం ఓ కొత్త మాటను జోడించింది. దాని పేరే 'అనువంశిక ప్రజాస్వామ్యం' లేదా వారసత్వ ప్రజాస్వామ్యం. ఇక మూడో సమస్య అధికార కేంద్రీకరణ. అధికారాన్ని కేవలం ఒక చోట కేంద్రీకరించడమేకాదు, ఒక వ్యక్తి చేతిలో పూర్తి అధికారం నిక్షిప్తం చేయడం. అంటే కేంద్రీకృత అధికారాన్ని ఒక బృందానికో, కమిటీకో కాకుండా వ్యక్తిపరం చేయడం. ఈ రకమైన ఏకవ్యక్తి నిరంకుశ పాలనను చాలా వరకు రాజకీయపక్షాల్లో, ప్రభుత్వాల్లో చూస్తున్నాం. ప్రజాతంత్ర ప్రభుత్వాలను ఏకచ్ఛత్రాధిపత్యం నెరపే అధినాయకులు నడపడం భారత ప్రజాస్వామ్య వైచిత్రి.

సర్వత్రా ఇవే ధోరణులు!

ఈ ధోరణులు చాలా పార్టీల్లో, అనేక ప్రభుత్వాల్లో దాదాపు అన్ని స్థాయిల్లో మనం చూస్తున్నాం. రాజకీయ అవినీతి, అనువంశిక పాలన, నిరంకుశ అధినాయకత్వం అనే మూడింటికి అంతర్గత అవినాభావ సంబంధముంది. బహుశా సామాజిక వెనుకబాటుతనం, విద్యలేమి, విస్తృత పేదరికం కలగలసి ప్రజాస్వామ్య ప్రక్రియలో ఈ విపరీత ధోరణులకు దారితీసి ఉండొచ్చు. ఈ పరిస్థితిని అధిగమించి ఒక మేలైన, అర్థవంతమైన, సారవంతమైన ప్రజాస్వామ్యవ్యవస్థను ఏర్పరచుకోవడమెలా? అనేదే భారతప్రజల ముందున్న పెద్ద సవాలు. భారత ప్రజాస్వామ్యం గత 70 ఏళ్లలో ఎన్నో సంక్షోభాలను అధిగమించి ముందుకు సాగింది. అదేవిధంగా రాబోయేకాలంలో కూడా భారత ప్రజాస్వామ్యం సవాళ్లను అధగమించి మరింత పరిపుష్టమై ముందుకు సాగుతుందని ఆశిద్దాం.

- కొండవీటి చిన్నయసూరి
ప్రొఫెసర్, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం



ప్రగతి సోపానాలు



1,01,500 కి.మీ మేర నెట్‌వర్క్
7,112 రైల్వేస్టేషన్లు

భారత రైల్వే : దేశ రైల్వే నెట్‌వర్క్‌ను 1951లో జాతీయం చేశారు. ప్రపంచంలో అత్యధిక నెట్‌వర్క్ కలిగిన దేశాల్లో ఒకటిగా భారత్ నిలిచింది.
ప్రతిరోజు 2.3 కోట్ల మంది ప్రయాణీకులను గమ్యస్థానాలకు చేరుస్తోంది. ముంబయిలోని ఛత్రపతి శివాజీ టెర్మినస్‌ను, డార్జిలింగ్ హిమాలయన్ రైల్వే, నీలగిరి మౌంటెన్ రైల్వే, కాల్కా–షిమ్లా రైల్వే (మౌంటెన్ రైల్వేస్ ఆఫ్ ఇండియా)లను ప్రపంచ వారసత్వ కేంద్రాలుగా యునెస్కో ప్రకటించింది.

బంగారం: ప్రపంచంలో అత్యధికంగా బంగారాన్ని దిగుమతి, కొనుగోలు చేస్తున్న దేశాల్లో ద్వితీయస్థానం.
వజ్రాలు: ప్రపంచంలోని 90 శాతం వజ్రాలకు పాలిష్‌తో పాటు ఇతర ప్రక్రియలు నిర్వహిస్తున్న దేశం.
తపాలా: 1,55,618 పోస్టు ఆఫీసులు, 5.66 లక్షల మంది ఉద్యోగులతో ప్రపంచంలోనే అత్యధిక పోస్టల్ నెట్‌వర్క్ ఉన్న దేశం.
అల్లం: ప్రపంచంలోని అల్లం, కుసుమపువ్వు, దొండకాయల ఉత్పత్తిలో ప్రథమస్థానం. బియ్యం, గోధుమల ఉత్పత్తిలో ద్వితీయస్థానం.





మహిళా శక్తి : రాష్ట్రపతి, ప్రధాని, లోక్‌సభ స్పీకర్, ప్రతిపక్షనేత వరకు దేశంలోని ముఖ్యమైన పదవులను మహిళలు అలంకరించారు. అయిదు పెద్ద రాష్ట్రాలకు ముఖ్యమంత్రులుగానూ మహిళలే ఉన్నారు. కేరళలోని కొడస్సెరీ పంచాయతీలో ఎన్నికైన మొత్తం ప్రజాప్రతినిధులంతా మహిళలే.



మధ్యాహ్నభోజనం: దేశవ్యాప్తంగా 12.65 లక్షల పాఠశాలల్లో 12 కోట్ల మంది పిల్లలకు మధ్యాహ్న భోజన పథకం అమలు. ఇది ప్రపంచలోనే పెద్ద పథకంగా నిలుస్తోంది.
టెలికాం: టెలికాం కమ్యూనికేషన్ మార్కెట్‌లో ప్రపంచంలోనే రెండో స్థానం.



సైన్యం: 13 లక్షల మంది సైన్యంతో ప్రపంచంలో మూడోస్థానం.

పండ్లు: అరటి, మామిడి, బొప్పాయి, నిమ్మ, పనస, జామ, దానిమ్మలను అత్యధికంగా పండిస్తున్న దేశం.
అత్యంత ఎత్తయిన మార్గం: లద్దాఖ్‌లోని ఖార్‌డుంగ్ లా 5,600 మీటర్ల ఎత్తులో మోటారు వాహనాలు వెళ్లగలిగిన ప్రపంచంలోనే ఎత్తయిన మార్గం.
సినిమారంగం: ప్రపంచంలోనే అత్యధిక సినిమాలను నిర్మిస్తున్న దేశం.
కుంభ్‌మేళా: ప్రపంచంలోనే అతిపెద్దసంఖ్యలో (3 కోట్ల మంది) ప్రజలు పాల్గొనే తీర్థస్థానం కుంభ్‌మేళా.



సాక్షి

స్వరాజ్య సప్తతి

స్వాతంత్య్ర దినోత్సవ ప్రత్యేకం

హైదరాబాద్ ॥ మంగళవారం ॥ 15-8-2017

''ఎంత అప్పు తీసుకోవాలో... ఎన్ని షేర్లు ఏ రేటుకివ్వాలో నేను నిర్ణయించలేను. బోనస్, డివిడెండ్, ఆఖరికి ఒక సీనియర్ ఎగ్జిక్యూటివ్‌కు ఎంత జీతమివ్వాలో కూడా నేను నిర్ణయించలేను. ఎందుకంటే వాటన్నిటికీ ప్రభుత్వం అనుమతి కావాలి''

- జేఆర్‌డీ టాటా,
టాటా గ్రూప్ వ్యవస్థాపకుడు

ఇష్టమైనవారంతా 'జే'గా పిలిచే జేఆర్‌డీ మాటలు వింటే చాలు. స్వాతంత్య్రం వచ్చిన తొలినాళ్లలో మన ఆర్థిక వ్యవస్థ తీరుతెన్నులు ఇట్టే అర్థమయిపోతాయి. ఎందుకంటే డిమాండ్ ఉండి... మరిన్ని వాహనాలు కావాల్సి ఉన్నా... ఉత్పత్తి సామర్థ్యం కూడా ఉన్నా... ఉత్పత్తి పెంచాలంటే మాత్రం కంపెనీకి లైసెన్సు కావాలి. వెయ్యి స్కూటర్లు ఉత్పత్తి చేసే కంపెనీ మరో వెయ్యి ఉత్పత్తి చేయాలంటే... దానికి ప్రభుత్వం అనుమతి ఇవ్వాలి. అదీ... తొలినాళ్లలో మన లైసెన్స్ రాజ్!!. ఏ ఉత్పత్తికైనా ఇదే పరిస్థితి.

మొబైల్లోనో ఆర్డర్ చేస్తే చాలు!! కావాల్సినవన్నీ ఇంటికే తరలివస్తున్నాయి. స్థూలంగా చెప్పాలంటే... ఇదీ మన 70 ఏళ్ల స్వతంత్ర భారత ఆర్థిక ప్రస్థానం. ఆ ప్రయాణంలో... ఎన్నెన్నో మలుపులు, మరెన్నో ఎగుడు దిగుళ్లు. వాటినొక్కసారి పరికించే ప్రయత్నమే ఇది...

* * *

- స్వాతంత్య్రం వచ్చిన తొలినాళ్లలో నడిచిన లైసెన్స్ రాజ్‌పై ఎన్నో విమర్శలొచ్చాయి. కాకపోతే... యువతరం ఉద్యోగాల కోసం డిగ్రీలు చేతబట్టి కాళ్లరిగేలా తిరుగుతున్న ఆ సమయానికది అనువైన నిర్ణయం.
- 1950ల మధ్యలో జరిగిన పరిశ్రమల జాతీయకరణ, 1969 నాటి బ్యాంకుల జాతీయాకరణపైనా విమర్శలున్నాయి. కానీ... కోట్ల మంది ప్రజలకు ఈ కంపెనీలు, బ్యాంకులు ఉపయోగపడటానికి నాటి నిర్ణయం సరైనదేనన్నది నిపుణుల మాట.
- 1965 నాటి హరిత విప్లవం చిరకాలం కొనసాగేది కాదనే విమర్శలొచ్చాయి. కానీ ఈ హరిత విప్లవం ఆహార కొరతను అధిగమించేందుకు ఉపకరించిందన్నది కాదనలేం.
- 1947 తరవాత ఓ మూడు దశాబ్దాల పాటు భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధిని 'హిందూ వృద్ధి రేటు'గా వర్ణించాయి పాశ్చాత్య దేశాలు. కారణమేంటంటే ఇతర ఆసియా దేశాల వృద్ధితో మనకు ఏమాత్రం పోలిక లేకపోవటం!!.
- ఇక 1991లో ఆర్థిక సంస్కరణలకు తెరతీశాక వ్యవస్థ రూపురేఖలే మారిపోయాయి. ప్రస్తుతం కళ్ల ముందు కనిపిస్తున్న మార్పులన్నీ... ఆ సంస్కరణల ఫలితాలే. అవి వేగం అందుకుంటున్న కొద్దీ... మార్పులు మరింత స్పష్టమవుతున్నాయి.

వాణిజ్య భారతం

లైసెన్స్ రాజ్ టు ఆన్‌లైన్ రాజ్



రెండంకెల వృద్ధిని చేరినా... 2008 సంక్షోభం తరవాత నెమ్మదించింది. ప్రస్తుతం ప్రపంచంలో వేగంగా 7 శాతం వృద్ధిని సాధిస్తున్న దేశంగా భారత్ అవతరించగలిగింది. ఈ 70 ఏళ్లలో వార్షిక తలసరి ఆదాయం రూ.247 నుంచి రూ.1.03 లక్షలకు పెరిగింది. 1950లో రిజర్వు బ్యాంకు వద్ద కేవలం 2 బిలియన్ డాలర్ల విదేశీ మారక నిల్వలుండగా, అవిప్పుడు 350 బిలియన్ డాలర్లకు చేరాయి మరి.

చెల్లింపుల సంక్షోభాల్ని దాటాం ఇలా...

1966, 1981, 1991... ఇవి మన ఆర్థిక చరిత్రలో గుర్తుండిపోయే సంవత్సరాలే!! విదేశాలకు చేయాల్సిన చెల్లింపులు చేయలేక... దివాళా దేశంగా ముద్రపడే ప్రమాదం తలెత్తింది ఇప్పుడే. ప్రపంచబ్యాంకు (ఐఎంఎఫ్) ముందు కొచ్చి డాలర్లలో రుణాలిచ్చి సర్దుబాటు చేయటంతో పరిస్థితి సర్దుమణిగినప్పటికీ... 1991లో ఆర్‌బీఐ దగ్గరున్న 67 టన్నుల బంగారాన్ని ఐఎంఎఫ్ వద్ద తనఖా పెట్టాల్సి వచ్చింది. 1966లోనైతే రూపాయి విలువను దారుణంగా తగ్గించాల్సి వచ్చింది. 1991లో ఈ సంక్షోభం ఫలితంగానే ఆర్థిక సంస్కరణలు మొదలయ్యాయి. కానీ... ఆ తరవాత మళ్లీ సంక్షోభాలు తాకలేదు. 2008లో ప్రపంచంలో తలెత్తిన తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని సైతం ఇండియా తట్టుకోగలిగింది.

ఐదేళ్లు... ఒకో థీమ్!!

దేశ ఆర్థిక వ్యవస్థలో జవసత్వాలు నింపడానికి 1951లో పంచవర్ష ప్రణాళికలు మొదలయ్యాయి. వీటిలో ఒకసారి సాగుపై ఫోకస్ పెడితే... మరోసారి పరిశ్రమలకు ప్రాధాన్యమిచ్చారు. ఇలా... ఒకోసారి ఒకో రంగానికి ప్రాధాన్యమిస్తూ ప్రణాళికలు అమలయ్యాయి. ఇవి అమలు కాని 1967- 68 సంవత్సరాల్ని మినహాయిస్తే... ఇపుడు 2012-2017 ప్రణాళిక 12వది. ఈ ప్రణాళికలో 8.2 శాతం ఆర్థికాభివృద్ధి లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్దేశించుకోగా, అంతర్జాతీయ మందగమనం వల్ల అది సాధ్యంకాలేదు.

రూపాయి విలువ మూడుసార్లు తగ్గించాం!!

1992లో రూపాయి విలువను ఒకే నెలలో మూడుసార్లు తగ్గించడం ద్వారా మొదలైన ఆర్థిక సంస్కరణలు ...పలు కీలక రంగాల్లో విదేశీ పెట్టుబడులకు ద్వారాలు తెరవడం ద్వారా బాగా విస్తరించాయి. కొన్ని కీలక రంగాలు మినహా ఐటీ నుంచి టెలికం వరకూ నూరు శాతం విదేశీ పెట్టుబడులకు ప్రస్తుతం అనుమతి ఉంది. చాలావరకూ పెట్టుబడులకు ఆటోమేటిక్ రూట్లోనే అనుమతి లభిస్తోంది కూడా.

సంస్కరణలతో తేడా వచ్చేసింది...

ఆర్థిక సంస్కరణల నేపథ్యంలో పెద్దఎత్తున విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు తరలివస్తున్నాయి. టెలికం, సాఫ్ట్‌వేర్, ఫార్మా, ఆటోమొబైల్స్ తదితర రంగాల్లో అనువైన పరిస్థితులు, నైపుణ్యం ఉండటంతో 2000-2010 మధ్యకాలంలో 138 బిలియన్ డాలర్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు భారత్‌కు తరలివచ్చాయి.

- గత 25 సంవత్సరాల్లో తలసరి ఆదాయం 500 డాలర్ల నుంచి 1600 డాలర్లకు పెరిగింది. ప్రస్తుత వృద్ధి రేటు ప్రకారం రానున్న 25 సంవత్సరాల్లో తలసరి ఆదాయం 10,000 డాలర్లకు పెరుగుతుందని అంచనా.
- దారిద్య్రరేఖకు దిగువనున్న జనాభా శాతం 45 నుంచి 21.9కి తగ్గింది (2011 గణాంకాలు) పట్టణాల మురికివాడల్లో నివసించే జనాభా శాతం 55 నుంచి 24కు తగ్గింది. (2014 గణాంకాలు)

1969... బ్యాంకులు ప్రభుత్వం చేతికి!

అప్పట్లో ప్రయివేటు బ్యాంకులదే హవా. రైతులకు, ఇతర చిన్న వ్యాపారులకూ రుణాలు దొరకని పరిస్థితి. దీంతో 85 శాతం డిపాజిట్లున్న 14 వాణిజ్య బ్యాంకుల్ని ప్రభుత్వ పరం చేస్తూ 1969లో ఓ ఆర్డినెన్స్ జారీ అయింది. ఆ ఏడాది జులై 19 అర్ధరాత్రి నుంచీ సదరు బ్యాంకులన్నీ ప్రభుత్వ బ్యాంకులైపోయాయి. మరో 6 బ్యాంకుల్ని 1980లో జాతీయం చేయడం ద్వారా... 91 శాతం డిపాజిట్లున్న బ్యాంకింగ్ వ్యాపారాన్ని ప్రభుత్వం తన చేతుల్లోకి తెచ్చుకుంది.

* * *

''జే! నాతో ఎప్పుడూ లాభం గురించి మాట్లాడొద్దు. అదో పనికిమాలిన మాట''

- ఒకానొక సందర్భంలో ప్రభుత్వ కంపెనీలు కూడా లాభాల్లోకి రావాలని జేఆర్‌డీ టాటా సూచించినపుడు తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ అన్న మాటలివి.

* * *

ఈ మాటలు చూస్తే... లైసెన్స్ రాజ్ ఎందుకన్నది ఇట్టే అర్థమైపోతుంది. ఎందుకంటే ప్రభుత్వం అప్పట్లో భారీ పరిశ్రమలు, కుటీర పరిశ్రమలపై ఏకకాలంలో దృష్టిపెట్టింది. భారీ పరిశ్రమలు వీలైనన్ని రావాలని, వాటిద్వారా సాధ్యమైనంత మందికి ఉపాధి దొరకాలన్నది ప్రభుత్వ సంకల్పం. మరి ఒకే కంపెనీ భారీగా ఉత్పత్తి చేసి డిమాండ్‌ను తీర్చేస్తే మిగిలిన కంపెనీలు ఏం చేస్తాయి? ఈ ఉద్దేశంతోనే లాభాల ఊసు పక్కనబెట్టి కంపెనీల ఉత్పత్తిని నియంత్రించిందన్నది ఆర్థిక నిపుణుల మాట.

కాలం ఒక్కో అడుగూ వేస్తూ వచ్చింది. వెనక్కి తిరిగి చూస్తే... ఈ 70 ఏళ్లలో ఎన్నెన్నో పరిణామాలు. 1950ల మధ్యలో... బ్యాంకుల నుంచి భారీ ప్రయివేటు సంస్థలన్నీ జాతీయమయ్యాయి. అంటే! ప్రభుత్వ పరమయ్యాయి. ఆ చర్యలతో ఇండియావైపు చూడటానికే విదేశీ సంస్థలు భయపడ్డాయి. పాతికేళ్ల కిందటి వరకూ ఇదే పరిస్థితి. 1991లో అప్పటి ప్రధాని, ఆర్థికవేత్త పీవీ నరసింహరావు హయాంలో కీలక ఆర్థిక సంస్కరణలకు తెర తీయటంతో... విదేశీ కంపెనీలు భారత్‌లో పెట్టుబడులు పెట్టడం మళ్లీ మొదలయ్యింది. చాలావరకూ పెట్టుబడులు ఆటోమేటిక్ రూట్లోనే అనుమతి పొందే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఫలితం... టెలిఫోన్ల కోసం, వాహనాల కోసం, గ్యాస్ సిలెండర్ల కోసం ఏళ్లకేళ్లు వేచి చూసే పరిస్థితి తప్పిపోయింది. అడిగిన వెంటనే కంపెనీలు ఎగబడి మరీ టెలిఫోన్లు, వాహనాలు, గ్యాస్ సిలెండర్లు సమకూర్చే మార్కెట్ ఆధారిత వ్యవస్థ సాకారమయ్యింది. అంతేకాదు!! అనూహ్యంగా వచ్చిన డిజిటల్ విప్లవంతో కంపెనీల చెంతకు తిరగాల్సిన పరిస్థితీ తప్పింది. ఇంట్లో కూర్చుని కంప్యూటర్లోనో... ప్రయాణంలో ఉండి కూడా చేతిలోని

విదేశీ కరెన్సీకి కటకట కాబట్టే...

విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు

ఒకప్పుడు చేతిలో విదేశీ కరెన్సీ లేక విదేశాల నుంచి విడిభాగాలు కూడా తేలేని పరిస్థితి. అందుకే ఆటోమొబైల్ రంగంలో ఉత్పత్తిపై నియంత్రణల్ని కేంద్రం అత్యంత కఠినంగా కొనసాగించింది. ఎందుకంటే ఎక్కువ ఉత్పత్తి చేయాలంటే ఎక్కువ విడిభాగాలు కావాలి కదా!! వాటికి అధికంగా విదేశీ కరెన్సీ చెల్లింపులు చేయాలి కదా!!

అంతేకాదు!! వైద్యానికైనా, విహారానికైనా, వ్యాపారానికైనా విదేశాలకు వెళ్లాలంటే అవసరమైన విదేశీ మారక ద్రవ్యం కోసం రిజర్వుబ్యాంకు అనుమతి తప్పనిసరి అయ్యేది. ఆర్‌బీఐ దగ్గర తగిన డాలర్లు లేకపోవడంతో పరిమిత విదేశీ ద్రవ్యానికే అనుమతినిచ్చేది.

ఇక విదేశాల నుంచి కారు, కంప్యూటర్, కనీసం వైద్య పరికరాన్ని దిగుమతి చేసుకోవాలన్నా భారీగా 200, 300 శాతం వరకూ దిగుమతి సుంకాలుండేవి. మన క్రీడాకారులు కూడా విదేశాల్లో వచ్చిన బహుమతుల్ని దేశంలోకి తీసుకురావాలంటే భారీ భారీ సుంకాలు చెల్లించాల్సి వచ్చేది కొందరు క్రీడాకారులు తమ బహుమతుల్ని అక్కడే వదిలేసిన సందర్భాలూ ఉన్నాయి!

జీడీపీ: 10వేల కోట్ల నుంచి కోటి కోట్లకు!

ప్రస్తుత ధరలను బట్టి చూస్తే... 1950లో మన స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) విలువ రూ.10 వేల కోట్ల రూపాయలు. ఇప్పుడది ఏకంగా 1.04 కోట్ల కోట్లు. అంటే ఈ 70 ఏళ్లలో అది వెయ్యి రెట్లకు పైగా పెరిగిందన్న మాట.


ఇక అంతర్జాతీయ ద్రవ్య నిధి (ప్రపంచ బ్యాంకు) లెక్కల ప్రకారం చూస్తే 1980లో వాస్తవిక రేటు ప్రకారం మన జీడీపీ 189.44 బిలియన్ డాలర్లు. కానీ ఇప్పుడది ఏకంగా 2457.75 బిలియన్ డాలర్లు. ఇక కొనుగోలు శక్తి తారతమ్యాల (పీపీపీ) ప్రాతిపదికన చూస్తే 1950లో మన జీడీపీ 381.96 బిలియన్ డాలర్లు. ఇప్పుడు మాత్రం అది 14,187.08 బిలియన్ డాలర్లు. అదీ మన వృద్ధి.

స్వాతంత్ర్యానంతరం స్వల్ప వృద్ధికి కూడా కటకటలాడిన ఆర్థిక వ్యవస్థ... 2005-06లో

సంస్కరణల ఫలితంగా ఆయా బ్యాంకుల్లో వాటాను ప్రభుత్వం తగ్గించుకుంటూ వస్తోంది. తరవాత మళ్లీ ప్రయివేటు బ్యాంకులొచ్చాయి. ప్రభుత్వ బ్యాంకుల్ని తలదన్నేలా ఐసీఐసీఐ, హెచ్‌డీఎఫ్‌సీ వంటి దిగ్గజాలు బ్యాంకులుగా అవతరించాయి. ఇపుడు చిన్నచిన్న బ్యాంకులు... ఆఖరికి చెల్లింపులు మాత్రమే చేసే పేమెంట్ బ్యాంకులూ వచ్చేశాయి. అంతేకాదు! స్టార్టప్ సంస్థలు వాలెట్ల పేరిట డిజిటల్ బ్యాంకింగ్ సేవల్లోకి దిగాయి. అందుకే! ఇపుడు చేతిలో మొబైల్ ఉంటే బ్యాంకు ఖాతా, మనీ పర్సు అన్నీ అందులో ఉన్నట్టే!!

125 లక్షల కోట్ల స్టాక్ మార్కెట్!

సంస్కరణల ప్రభావంతో భారత్ క్యాపిటల్ మార్కెట్ శరవేగంగా వృద్ధిచెందింది. లిస్టెడ్ కంపెనీల మార్కెట్ విలువ ఏకంగా రూ.125 లక్షల కోట్లకు చేరింది. తద్వారా అంతర్జాతీయంగా మన షేర్ మార్కెట్ 14వ అతిపెద్ద స్టాక్ మార్కెట్‌గా అవతరించింది. ఆసియాలో 6వ స్థానం మనది.



అన్నం గెలిచింది...
అన్నదాత ఓడుత

రైతు భారతం

ఆకలి చావుల దుర్భర స్థితి నుంచి హరిత విప్లవం దేశాన్ని రక్షించింది. ఆహార ధాన్యాలకు కొరత లేని భరోసానిచ్చింది. అయితే, వేలాది ఏళ్లుగా కొనసాగిన రైతు స్వావలంబన ప్రపంచీకరణ నేపథ్యంలో సడలిపోయింది. పత్తి తదితర వాణిజ్య పంటల రసాయనిక సాగుకు అధిక పెట్టుబడులు అవసరం కావడం, ఆదాయంపై కచ్చితమైన హామీ లేకపోవడంతో రైతులు ఆర్థిక స్థిరత్వానికి లోనయ్యారు. అప్పుల పాలైన అన్నదాతలకు మరోదారి కనిపించని దుస్థితి ఆత్మహత్యలకు పురిగొల్పుతోంది. దేశం వ్యవసాయోత్తుల దిగుబడిలో కొత్త శిఖరాలు అధిరోహిస్తున్నప్పటికీ.. రైతు చేతికందే నికరాదాయం ఘోరంగా తగ్గిపోయింది. కుటుంబ పోషణకు బొత్తిగా సరిపోని స్థితిలో భారతీయ రైతులు ఎడతెగని అప్పుల ఊబిలోకి కూరుకుపోయారు. ప్రతి 36 నిమిషాలకు ఒక రైతు ఆత్మహత్య చేసుకుంటూ ఉంటే.. దేశాభివృద్ధి మేడిపండు చందంగా మారింది. పంట ఎంత పండిందన్న ప్రాతిపదికగా కాకుండా రైతుకు నికరాదాయం ఎంత వస్తున్నదన్న స్పృహ విధాన నిర్ణేతలకు వచ్చేంత వరకు.. అన్నదాతల ఆత్మహత్యలకు అంతే ఉండదు.. విదేశీ చవక ఆహారోత్పత్తులు సృష్టించే పోటీ నుంచి చిన్న, సన్నకారు రైతుల ప్రయోజనాలను కంటికి రెప్పలా కాపాడేలా ప్రభుత్వ విధానాలు సమూలంగా మారాలి. 70 ఏళ్ల ప్రజాస్వామ్య ప్రస్థానం మనకు నేర్పుతున్న గుణపాఠం ఇదే..

భారతమాత స్వేచ్ఛా వాయువులు పీల్చుకునే నాటికి కొన్ని లక్షల మంది బిడ్డలు ఆకలి చావుల పాలుకావడంతో భరించరాని కడుపు కోతతో కుంగిపోతున్నది. అధికారిక గణాంకాల ప్రకారం.. ఆకలి చావుల పాలైంది 20 లక్షల మంది. ప్రభుత్వ లెక్కలోకి రాని మృతుల సంఖ్య మరో 20 లక్షల మంది ఉండొచ్చని అంచనా. అర్ధాకలితో అలమటిస్తున్న నిరుపేదలు, పోషకాహార లోపంతో కుదేలవుతున్న పిల్లలు, కృశిస్తున్న తల్లుల గురించి ఇక చెప్పనక్కరలేదు. 1942లో అప్పటి బెంగాలు రాష్ట్రంలో శిలీంధ్రపు తెగులు వరి ధాన్యం దిగుబడిని తీవ్రంగా దెబ్బతీసింది. పరాయిపాలన, రెండో ప్రపంచ యుద్ధం పూర్వరంగంలో 1943లో బెంగాలు కరువు మరణాలకు ఆహార కొరత కంటే బ్రిటిష్ ప్రభుత్వ అలసత్వం పాత్ర ఎక్కువని అమర్త్య సేన్ వంటి ఆర్థిక వేత్తలు భావించారు. అందరికీ సరిపోయే ఆహారాన్ని పండించుకోవడం అన్నది పెను సవాలుగా దేశం ముందు నిలిచిన రోజులవి. అమెరికా నుంచి ఓడల ద్వారా గోధుమలు దిగుమతి చేసుకొని దేశ ప్రజల ఆకలి తీర్చుకున్నాం.

1947 నాటికి మన దేశ జనాభా సుమారు 34 కోట్లు. ఈ 70 ఏళ్లలో 134 కోట్లకు పెరిగింది. ఆహార ధాన్యాల ఉత్పత్తి 5 కోట్ల టన్నుల నుంచి 30 కోట్ల టన్నులకు పెరిగింది. మనకున్న సాగు యోగ్యమైన భూమి 39 కోట్ల ఎకరాలు. అప్పట్లో 5 కోట్ల ఎకరాలకు సాగు నీటి వసతి ఉండగా ఇప్పుడు ఆ విస్తీర్ణం 15 కోట్ల ఎకరాలకు పెరిగింది.

ఆహార భద్రతనిచ్చిన హరిత విప్లవం..

హరిత విప్లవానికి ఆద్యుడు సర్ నార్మన్ బోర్లాగ్. రెండో ప్రపంచ యుద్ధానంతరం దాదాపు రెండు దశాబ్దాల కృషి ఫలితంగా అధిక దిగుబడినిచ్చే కురచ రకం గోధుమ రకాలు అందుబాటులోకి వచ్చాయి. 'హరిత విప్లవం' సాధించే లక్ష్యంతో తొలుత మెక్సికోలో, తర్వాత మన దేశంలోనూ ఇవి అందుబాటులోకి వచ్చాయి. రసాయనిక ఎరువులతో ఈ రకాలను సాగులోకి తేవడం ద్వారా మన దేశంలో గోధుమ దిగుబడులు భారీగా పెరిగాయి. 1964లో కోటి టన్నుల నుంచి 1969 కల్లా గోధుమ ఉత్పత్తి రెండు కోట్ల టన్నులకు పెరిగింది. గోధుమల్లో అధికోత్పత్తి సాధించిన ఉత్సాహంతో 1970వ దశకంలో ఫిలిప్పీన్స్‌లోని అంతర్జాతీయ వరి పరిశోధనా స్థానం 38 రకాల అధిక దిగుబడులనిచ్చే పొట్టి రకం వరి వంగడాలను రూపొందించింది. అందులో ఐఆర్-8 ముఖ్యమైనది. హరిత విప్లవం సాధించే కృషిలో భాగంగా పెరిగిన సాగునీటి వసతితోపాటు అభివృద్ధి పరచిన గోధుమ, వరి వంగడాలు, రసాయనిక ఎరువులు, పురుగుమందులను అందుబాటులోకి తేవడం వల్ల మన దేశం ఆహార సంక్షోభం నుంచి గట్టెక్కి, ఆహార భద్రత దిశగా వేగంగా అడుగులు వేసింది. ఈ క్రమంలో ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎమ్మెస్ స్వామినాథన్ ఎనలేని కృషి ఇమిడి ఉంది.

వాణిజ్య పంటలతో చుట్టుముట్టిన సమస్యలు

సాగునీరు, మేలైన వంగడాలు, రసాయనిక ఎరువులు, పురుగు మందులు, గ్రామీణ విద్యుద్దీకరణ, వ్యవసాయ యాంత్రీకరణ తదితర హరిత విప్లవానికి పట్టుగొమ్మలుగా నిలిచాయి. హరిత విప్లవం తొలినాళ్లలో రసాయన ఎరువుల వాడకానికి అంతగా ఆసక్తి చూపని రైతులు, అధిక దిగుబడులు రుచి చూసిన తర్వాత రెట్టించిన ఉత్సాహంతో వాటి వాడకానికి నడుం బిగించారు. హరిత విప్లవం మొటుకాక ముందు 1965-66లలో 78 వేల టన్నుల రసాయనిక ఎరువులు వాడేవాళ్లం. నేడు కోటి 43 లక్షల టన్నులకు వీటి వినియోగం పెరిగింది. రైతులు ఆహార ధాన్యాలు, పండ్లు, కూరగాయల వైపు నుంచి వాణిజ్య పంటలైన చెరకు, పత్తి, మిరప, పసుపు సాగు వైపు మళ్లారు. అధిక దిగుబడులు, గణనీయమైన ఆదాయాలను చవిచూశారు. జీవనప్రమాణాలను మెరుగుపరచుకున్నారు. ఈ పరిస్థితులు 1980ల వరకు కొనసాగింది. వాణిజ్య పంటలకు పెరిగిన పెట్టుబడులు, గిట్టుబాటు ధర దక్కని సంక్షోభం, కరువు కాటకాల నేపథ్యంలో రైతులు అప్పుల ఊబిలోకి వెళ్లిపోయారు.

వ్యవసాయంలో శాస్త్ర సాంకేతిక అభివృద్ధి కొత్తపుంతలు తొక్కుతున్న తరుణంలో రైతుల ఆత్మహత్యలు సభ్య సమాజాన్ని ఒకింత ఆశ్చర్యానికి, ఆందోళనకు గురిచేశాయి. అంతా బాగుంది అనుకుంటున్న తరుణంలో ఈ వైపరీత్యం వ్యవసాయాన్ని పెనం మీది నుంచి పొయ్యిలోకి తోసిందా అనిపించింది. నిజమే! ఆకలిపై మనిషి చేసిన పోరాటంలో హరిత విప్లవం ద్వారా మనం 'అన్నం గెలిచి అన్నదాతను కోల్పోయాం'!!


నిస్సహాయ స్థితి.. ఆత్మహత్యలు..

అంతకుముందు పూర్తిస్థాయి ఉత్పత్తి ఉత్పత్తిదారునిగా వెలిగిన రైతు, తన అస్థిత్వాన్ని క్రమంగా కోల్పోతున్నాడు. తాను కూడా ఆహారోత్పత్తులను మార్కెట్‌లో కొనుక్కునే వినియోగదారునిగా మారాడు. కనీసం 5 వేల సంవత్సరాల వ్యవసాయ చరిత్రలో పట్టుతప్పని భారతీయ రైతు ఉత్పత్తి సామర్థ్యం.. హరిత విప్లవం ప్రారంభమైన 50 సంవత్సరాల్లో తునాతునకలైంది. అప్పటి వరకు రైతులు తమ సొంత విత్తనం, చీడపీడల యాజమాన్యంపై ఉన్న పట్టు.. హైబ్రిడ్ విత్తనాలు, రసాయనిక ఎరువులు, పురుగుమందుల రంగ ప్రవేశంతో

క్వింటా ధాన్యం సాగు ఖర్చు రూ. 3,237 కేంద్ర ప్రభుత్వ మద్దతు ధర రూ. 1,550!

మన దేశంలో రైతులు చాలా రకాల పంటలు పండిస్తారు. కానీ, కేంద్ర ప్రభుత్వం 24 రకాల పంటలకు కనీస మద్దతు ధర (ఎం.ఎస్.పి.) నిర్ణయిస్తుంది. ఇందులో ధాన్యం, గోధుమలను మాత్రమే ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. శాంతకుమార్ కమిటీ నివేదిక ప్రకారం 6% రైతులకు మాత్రమే ఎం.ఎస్.పి. వల్ల లబ్ధి కలుగుతోంది. ఏ యే పంటల ఉత్పత్తికి ఎంత ఖర్చవుతున్నదీ ప్రతి ఏటా రాష్ట్ర ప్రభుత్వాలు లెక్కలు సేకరించి, కేంద్రానికి నివేదిస్తాయి. అయితే, చాలా సందర్భాల్లో ఉత్పత్తి వ్యయం కన్నా తక్కువగానే కనీస మద్దతు ధరను ప్రభుత్వం నిర్ణయిస్తున్నది!

ఉదాహరణకు.. 2017-18కి గాను తెలంగాణ రాష్ట్రంలో సాధారణ రకం క్వింటాలు వరి ధాన్యాన్ని పండించడానికి రూ. 1,495లు ఖర్చవుతుందని రాష్ట్ర ప్రభుత్వం అంచనావేసి, కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ. 3, 237 నిర్ణయించాలని కేంద్రాన్ని కోరింది. కేంద్రం రూ. 1,550 మద్దతు ధరగా ప్రకటించింది. పత్తి (మీడియం) ఉత్పత్తి వ్యయం క్వింటాలుకు రూ. 4,625 అవుతుందని రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసి, రూ. 8,005 ధర నిర్ణయించాలని కోరింది. కేంద్రం రూ. 4,020గా నిర్ణయించింది.



సాక్షి
భవిత
III
మంగళవారం 15-8-2017
స్వర్ణయా వర్ధతే విద్య

Machines, robots and AI will soon eat away our jobs



మహేశ్వర్ పెరి
కెరీర్360 మ్యాగజైన్ వ్యవస్థాపకులు

How many times have you heard our leaders talk about Demographic dividend? That we are the youngest nation on earth, with more productive people in the age group of 15-64 than any other nation. You cannot reap any dividend, unless you make investments and India has made nothing to make its people productive and contribute to the nation's growth. And that is where we as a nation – led by our political leadership that lacks vision – aided by a bureaucracy that is short sighted – and our planners who do not have a stake in the future of India – Failed India.

Right after taking over the reins of the country, The Prime Minister said he wants India to follow the Japanese model for skill development. At Madison Square Gardens, he said "India is blessed with democracy, demographic dividend, demand".

The UN defines Demographic Dividend as:

"The demographic dividend is the economic growth potential that can result from shifts in a population's age structure, mainly when the share of the working-age population (15 to 64) is larger than the non-working-age share of the population (14 and younger, and 65 and older)". The best example is Asia which grew 7 times in the last 4 decades against a 2-time growth for Europe.

But The questions that none of the policy makers want to answer are the following:

Q. Are the 65% in the productive age group of 15-64 employable?

Q. If they aren't employable, what are we investing in our human resources to make them employable?

Q. Most importantly, if they indeed are employable, are we enabling an environment to create enough jobs for them?

The fact is, we are failing in each one of the questions raised above. A cursory glance at the data shows that by 2025, we are most likely to have a nightmare in our hands. It is a volcano that is slowly but steadily building up and will erupt within our generation, when each of us is still alive.

We have about 1.52 million schools teaching 260.6 Million students across all levels. Besides this, we have 41000+ colleges and 858+ universities imparting education to 31.52 million students through regular mode and 2.95 million students through Distance Learning Mode. That adds up to 295 million students passing through our education system, as we system. And the total number, if we add skill development, ITIs etc. would be more and not less. This doesn't even include the number of educated unemployed and educated but under employed. And each if them is having a hope for a good career, a job and a bright future.

India has largely failed in having any innovative big idea on education. Look at our best initiatives:

- 1950 - THE first IIT (Kharagpur) started.
- 1956 - AIIMS was born.
- 1959 - The first NIT (called REC) in warangal
- 1961 - The first IIM (Calcutta) started
- 1963 - The first central school (Kendriya Vidyalaya) launched.
- 1963 - Mid Day meal scheme launched in Tamil Nadu by Kamraj.

Post the 60s, the two best initiatives have been National Law University and IISER. Other than that, we created more IITs, more IIMs and more AIIMS. More importantly, the share of private players in higher education has increased from 61% in 2006-07 to 76% in 2014-15. The way this is going, we would be close to 90% by 2025. While we have made good investments in primary and secondary education (Kendriya Vidyalayas, Sarvodaya etc), the government has abandoned its responsibility of creating institutions of greater learning.

According to National Sample Survey (2014), about 45 million undergraduate students between 18 and 24 dropped out and did not pursue higher education as it was unaffordable to them. Global experience also suggests that higher public investment in education yields positive results, according to the mission document of RUSA.

In the last 70 years, India hasn't innovated or thought afresh. The youth of India have been made a promise with no plans to fulfill them. While the cost of education has multiplied manifold (For Ex: IIMs fees has increased from 2.2 lacs to 16 lacs in the last decade), the jobs and salary levels haven't kept pace. The 2005-09 batch of engineers about 360,000 were 100% placed while only 20% of the 2017-21 batch of engineers about 1.7 million are likely to be placed. Machines, robots and AI will soon eat away our jobs. We have more engineering colleges than needs and less medical colleges (just 65000 seats) than needed. Service sector has devoured the core engineering graduates too.

India has failed the youth because we failed in thinking through our education system. And if we don't act fast, the demographic dividend we promise ourselves, will soon turn into a demographic nightmare.

బులెటిన్ బోర్డ్

ఐఐఎస్ఈఆర్-పుణెలో 17 ఖాళీలు

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐఐఎస్ఈఆర్) పుణెలో 17 ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతూ ప్రకటన వెలువడింది. ఇది కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తుంది.

పోస్టుల పేరు-ఖాళీలు: జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్ (మల్టీ స్కిల్)-16 (అన్‌రిజర్వ్‌డ్- 8, ఓబీసీ- 4, ఎస్సీ- 2, ఎస్టీ- 2); ల్యాబ్ టెక్నీషియన్-1 (అన్‌రిజర్వ్‌డ్).

వేతనం: రూ.5,200-రూ.20,200.

అర్హతలు: జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్ పోస్టులకు ఏదైనా డిగ్రీ/ ఇంటర్మీడియెట్; ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులకు బీఎస్సీ (ఫిజిక్స్)/ డిప్లొమా ఇన్ ఇంజనీరింగ్. దీంతోపాటు అన్ని పోస్టులకూ నిబంధనల మేర ఉద్యోగానుభవం తప్పనిసరి.

వయోపరిమితి: జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్ పోస్టులకు 33 ఏళ్లు, ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులకు 39 ఏళ్లు మించకూడదు. రిజర్వేషన్ నిబంధనలు వర్తిస్తాయి.

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

దరఖాస్తులకు చివరి తేదీ: ఆగస్టు 31, 2017.

వెబ్‌సైట్: **www.iiserpune.ac.in**

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రలో 7 ఖాళీలు

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రలో 7 ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతూ ప్రకటన వెలువడింది.

పోస్టు పేరు: రిస్క్ మేనేజ్‌మెంట్ ఆఫీసర్ (స్కేల్- 3/ స్కేల్- 4)

విభాగాల వారీ ఖాళీలు: క్రెడిట్ రిస్క్ ఆఫీసర్-3, ఆపరేషనల్ రిస్క్ ఆఫీసర్ -2, మార్కెట్ రిస్క్ ఆఫీసర్ -2.

వేతనం: స్కేల్-3 రూ.42,020-రూ.51,490/ స్కేల్- 4 రూ.50,030- రూ.60,820.

అర్హతలు: సంబంధిత విభాగాలను అనుసరించి ఏదైనా డిగ్రీతో పాటు ఎంబీఏ/ సీఏ/ ఐసీడబ్ల్యూఏ. దీంతోపాటు నిబంధనల మేర ఉద్యోగానుభవం.

వయోపరిమితి: 2017 జూన్ 30 నాటికి 30-45 ఏళ్ల లోపు ఉండాలి.

ఎంపిక విధానం: షార్ట్ లిస్టింగ్, ఇంటర్వ్యూ.

దరఖాస్తు ఫీజు: జనరల్/ఓబీసీ రూ.600 (అప్లికేషన్ ఫీ+ ఇంటిమేషన్ చార్జెస్); ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగ కేటగిరీలకు రూ.100 (ఇంటిమేషన్ చార్జెస్ మాత్రమే).

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు ప్రింటెడ్ కాపీకి సంబంధిత ధ్రువపత్రాల నకళ్లు తదితర అవసరమైన వాటిని జతచేసి కవరులో ఉంచి 'ది అసిస్టెంట్ జనరల్ మేనేజర్ (ఐఆర్ అండ్ హెచ్ఆర్‌డీ), బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, లోక్‌మంగల్ 1501, శివాజీ నగర్, పుణె-411005' చిరునామాకు గడువులోగా చేరేలా పంపాలి.

ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ: సెప్టెంబర్ 2, 2017.

హార్డ్‌కాపీలు చేరడానికి చివరి తేదీ: సెప్టెంబర్ 12, 2017.

వెబ్‌సైట్: **www.bankofmaharashtra.in**

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్‌లో 21 ఖాళీలు

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్ (ఐటీబీపీఎఫ్) లో 21 ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతూ ప్రకటన వెలువడింది.

పోస్టు పేరు: సబ్ ఇన్‌స్పెక్టర్(ఓవర్‌సీర్)

మొత్తం ఖాళీలు: 21 (పురుషులు- 18, మహిళలు- 3).

వేతనం: రూ.35,400-రూ.1,12,400.

అర్హతలు: ఐటీబీపీఎఫ్ నిబంధనలు అనుసరించి.

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

దరఖాస్తులకు చివరి తేదీ: సెప్టెంబర్ 22, 2017.

వెబ్‌సైట్: **www.itbpolice.nic.in, www.recruitment.itbpolice.nic.in**

ఇంజనీరింగ్.. క్రేజ్ తగ్గుతోందా?



ఇంజనీరింగ్ స్పెషల్

రెండు, మూడు దశాబ్దాల క్రితం

ఇంజనీరింగ్ అంటే ఎంతో క్రేజ్. సొంత రాష్ట్రంలో సీటు అత్యుత్తమ ర్యాంకర్లకే సాధ్యం. తర్వాతి స్థానాలవారు పొరుగు రాష్ట్రాలకు వెళ్లి చదువుకోవాల్సిన పరిస్థితి.

దశాబ్దం క్రితం

మన దగ్గర కళాశాలలు, దానికి తగ్గట్లే సీట్లూ పెరిగాయి. దాంతో ఇంజనీరింగ్ చేయాలనుకున్న విద్యార్థులందరికీ కోర్సుల్లో చేరే అవకాశం సులభంగా దక్కింది. ఫలితం.. వేలాదిమంది ఇంజనీరింగ్ పట్టభద్రులయ్యారు.

ప్రస్తుతం..

పరిస్థితిలో పూర్తి మార్పు. ఆదరణ తగ్గుతున్న బీటెక్ కోర్సులు. ప్రత్యామ్నాయ మార్గాలవైపు యువత దృష్టి. ఐఐటీలు, ఎన్ఐటీల నుంచి సాధారణ ఇంజనీరింగ్ కళాశాలల వరకు భారీగా మిగిలిపోతున్న సీట్లు.

అసలెందుకీ పరిస్థితి..? కారణాలేమిటి..? వాస్తవాలపై విశ్లేషణ..

భర్తీకానివి.. దాదాపు ముప్పై శాతం

రాష్ట్రాల స్థాయిలో ఇంజనీరింగ్‌లో సీట్ల మిగులు దాదాపు ముప్పై శాతం మేర నమోదవుతోంది. నాలుగైదేళ్లుగా ఇదే పరిస్థితి. చివరికి కన్వీనర్ కోటా సీట్లు సైతం భర్తీ కావడం లేదు.

భవిష్యత్తును దృష్టిలో పెట్టుకునే

ఒకప్పుడు బీటెక్ అనగానే విద్యార్థులు రెక్కలు కట్టుకుని వాలిపోయేవారు. ఇప్పుడు ఇంజనీరింగ్‌లో చేరాలంటే.. ఒకటికి నాలుగు సార్లు ఆలోచిస్తున్న పరిస్థితి. ఇండస్ట్రీ అవసరాల్లో రోజురోజుకీ మార్పులు వస్తుండటం.. నిరంతరం కొత్త నైపుణ్యాలు పెంచుకోవాల్సిన ఆవశ్యకత.. కోర్సు పూర్తయ్యే నాటికి ఎలా ఉంటుందో తెలియని జాబ్ మార్కెట్ ట్రెండ్ . ఈ కారణాలతోనే విద్యార్థులు వెనుకంజ వేస్తున్నారని నిపుణులు అంటున్నారు.

మారని కరిక్యులం

ఇంజనీరింగ్‌కు ఆదరణ తగ్గడానికి మూస ధోరణి కరిక్యులం కారణమనే అభిప్రాయం వినిపిస్తోంది. ఓ వైపు విద్యార్థులు భవిష్యత్తు గురించి ఆందోళన చెందుతుంటే.. సంబంధిత నియంత్రణ సంస్థలు టీచింగ్, కరిక్యులంలలో పాత పద్ధతులు వీడటం లేదనే వాదన ఉంది. ఐఐటీలు, ఎన్ఐటీల్లో కరిక్యులంలో ఎప్పటికప్పుడు మార్పులు జరుగుతున్నాయి. కాని యూనివర్సిటీలకు అనుబంధంగా, ఏఐసీటీఈ పరిధిలోని కళాశాలల్లో భిన్నమైన పరిస్థితి ఉంది.

సీట్ల మిగులు ఇలా..

తెలంగాణలో కన్వీనర్ కోటాలో:	12,264
ఆంధ్రప్రదేశ్‌లో కన్వీనర్ కోటాలో:	31,455
జాతీయ స్థాయిలో ఐఐటీల్లో:	121
ఎన్ఐటీల్లో:	187
ట్రిపుల్ ఐటీల్లో:	37
ఇతర కేంద్ర ప్రభుత్వ ఇన్‌స్టిట్యూట్‌లలో:	934

(ఇటీవల ముగిసిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ఎంసెట్ కౌన్సెలింగ్, జాతీయ స్థాయిలో జోసా గణాంకాల ప్రకారం..)

ఆందోళన కలిగిస్తున్న సర్వేలు

ఇంజనీరింగ్, టెక్నాలజీ రంగాల్లో రానున్న రోజుల్లో ఐఓటీ పాత్ర పెరిగి పర్యవసానంగా మానవ వనరుల ప్రమేయం తగ్గనుంది. దీని ప్రభావం మానవ వనరుల నియామకాలపైనా పడుతుందని.. కంపెనీలు ఉన్న ఉద్యోగాలను కూడా తగ్గించే ఆస్కారముందంటూ వస్తున్న పలు సర్వేలు విద్యార్థులను ఆందోళనకు గురి చేస్తున్నాయి. సంస్థలు సైతం తమ వార్షిక నియామకాల ప్రణాళికల్లో తగ్గుదల ఉంటుందని చెబుతున్నాయి. తాజా నైపుణ్యాలు అందుకునే దిశగా కరిక్యులం ఉండటంలేదు. స్వయంగా నేర్చుకోవాలనుకున్నా సంబంధిత వేదికల గురించి అవగాహన కల్పించేవారు లేరు. దాంతో విద్యార్థులు ఇంజనీరింగ్‌లో చేరేందుకు ఆసక్తి చూపడం లేదని విద్యావేత్తలు అంటున్నారు.

మౌలిక సదుపాయాల సమస్య



ఇంజనీరింగ్‌లో చేరుదాం అనుకునే విద్యార్థులకు ఎదురవుతున్న మరో సమస్య.. కళాశాలల్లో మౌలిక సదుపాయాల లేమి. కొన్నిచోట్ల ఏఐసీటీఈ నిబంధనలకు సరితూగే సదుపాయాలు మచ్చుకైనా కనిపించని పరిస్థితి. కళాశాలకు గుర్తింపు కొనసాగుతుందో లేదో తెలియదు. ఉదాహరణకు తెలంగాణ రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కళాశాలలనే పరిగణనలోకి తీసుకుంటే.. దాదాపు 40 కాలేజీలకు ఏఐసీటీఈ గుర్తింపు ఇచ్చినా.. జేఎన్‌టీయూ మాత్రం రద్దు చేసింది.


నచ్చిన బ్రాంచ్‌లో సీటు రాకపోవడం

వ్యక్తిగత కోణంలో విశ్లేషిస్తే పలువురు విద్యార్థులకు సీటు వచ్చినా.. కోరుకున్న బ్రాంచ్ రాకపోవడంతో చేరేందుకు ఇష్టపడటం లేదు. అందుకే ఈ ఏడాది పదుల సంఖ్యలోని కళాశాలల్లో కొన్ని బ్రాంచ్‌ల్లో ఒక్క సీటూ భర్తీ కాలేదు.

ప్రత్యామ్నాయాలపై చూపు

విద్యార్థులు ఇంజనీరింగ్‌కు ప్రత్యామ్నాయంగా, సుస్థిర కెరీర్ అందించే విభాగాలవైపు దృష్టిసారిస్తున్నారు. వాటి ద్వారా ఉద్యోగ సాధనకు కొంత ఎక్కువ సమయం పట్టినప్పటికీ.. ఒక్కసారి కుదురుకుంటే సుదీర్ఘకాలం మనుగడ సాగించొచ్చనే అభిప్రాయంలో ఉన్నారు.

పరిశోధనల దిశగా.. తొలి మెట్టుగా సైన్స్..



భవిష్యత్తులో పరిశోధనలకు తొలి మెట్టుగా భావిస్తూ, ముఖ్యంగా ఇంటర్మీడియెట్‌లో కిశోర్ వైజ్ఞానిక్ ప్రోత్సాహన్ యోజన (కేవైపీవై) ప్రోగ్రామ్‌లలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు సైన్స్ కోర్సులకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఈ విషయంలోనూ ప్రముఖ ఇన్‌స్టిట్యూట్‌లలో (ఐఐఎస్‌సీ, ఐఐఎస్ఈఆర్ తదితర) ప్రవేశమే లక్ష్యంగా సాగుతున్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో సైన్స్ పరిశోధన ఔత్సాహికులకు పలు ప్రోత్సాహకాలు లభిస్తున్నాయి. మేకిన్ ఇండియా, స్కిల్ ఇండియా, స్టార్టప్ ఇండియా కారణంగా పరిశోధనలకు, స్టార్టప్‌లకు అవకాశాలు లభిస్తాయనే అభిప్రాయం కనిపిస్తోంది. ఈ కారణంతోనే విద్యార్థులు సైన్స్‌ను ప్రధాన ప్రత్యామ్నాయంగా ఎంపిక చేసుకుంటున్నారు.

ఎంబీఏపైనా తగ్గుతున్న ఆసక్తి



మన విద్యార్థులకు ఇంజనీరింగ్ తర్వాత అత్యంత క్రేజీగా నిలుస్తున్న కోర్సు మాస్టర్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ (ఎంబీఏ). అయితే.. కొత్త స్పెషలైజేషన్లు, ఇండస్ట్రీ పరంగా ఆవిష్కృతమైన విభాగాలకు అనుగుణంగా యూనివర్సిటీలు అడుగులు వేయకపోవడం, పాత పద్ధతిలోనే బోధన సాగిస్తుండటంతో ఇందులో చేరుతున్న విద్యార్థుల సంఖ్య కూడా కొంత తగ్గుముఖం పడుతోంది. అదే సమయంలో పలు ప్రైవేటు బి-స్కూల్స్ మార్కెట్ అవసరాలను నిరంతరం సునిశితంగా పరిశీలిస్తూ.. కొత్త కోర్సులు ప్రవేశపెడుతున్నాయి. ప్రత్యేకంగా ఒక రంగానికి సంబంధించిన నైపుణ్యాలతో ఫుల్‌టైమ్ కోర్సులను అందిస్తున్నాయి. ఉదాహరణకు ఫ్యామిలీ బిజినెస్ మేనేజ్‌మెంట్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ మేనేజ్‌మెంట్, హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్ తదితర. దీంతో చాలామంది ప్రైవేటు బి-స్కూల్స్ వైపు దృష్టిసారిస్తున్నారు.

ప్రాక్టికాలిటీ లోపం

ఇటు ఇంజనీరింగ్.. అటు మేనేజ్‌మెంట్ రెండు కోర్సుల పట్ల విద్యార్థుల ఆసక్తి తగ్గుతుండటానికి మరో కారణం.. ప్రాక్టికాలిటీ కొరవడటం. వాస్తవ పరిస్థితులతో పాటు ఇండస్ట్రీ వర్గాలు సైతం మన విద్యార్థుల్లో ప్రాక్టికల్ నాలెడ్జ్ తక్కువని చెబుతున్నాయి. ఈ కారణంగానే 70 నుంచి 80 శాతం మంది విద్యార్థులకు ఎంప్లాయబిలిటీ స్కిల్స్ ఉండట్లేదని అంటున్నాయి. వీటన్నిటినీ బేరీజు వేసుకుంటున్న విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రత్యామ్నాయ మార్గాల వైపు దృష్టి సారిస్తున్నారు.

తృతీయ శ్రేణి ఇన్‌స్టిట్యూట్‌లలోనే..

ఇంజనీరింగ్‌లో సీట్లు మిగిలిన పరిస్థితిని విశ్లేషిస్తే.. తృతీయ శ్రేణి కళాశాలలే ఈ జాబితాలో ఎక్కువగా ఉన్నాయి. మౌలిక సదుపాయాల నుంచి పలు అంశాలు ఇందుకు కారణంగా నిలుస్తున్నాయి. విద్యార్థులు కూడా వినూత్నంగా ఆలోచిస్తూ కొత్త అవకాశాల వేదికలను అన్వేషిస్తున్నారు. ఇంజనీరింగ్‌పై క్రేజ్ తగ్గిందనే మాట వాస్తవం కాదు.

-ఎన్.యాదయ్య, రిజిస్ట్రార్,
జేఎన్‌టీయూ-హెచ్

మార్పులు చేస్తున్నాం

ఇంజనీరింగ్ కరిక్యులంలో మార్పులు చేయకపోవడంతోనే విద్యార్థులు చేరట్లేదనే మాట సరికాదు. మొత్తం ప్రోగ్రామ్‌లో మార్పులు లేకున్నా.. కొన్ని కోర్సుల పరంగా మార్పుచేర్పులు చేస్తున్నాం. విద్యార్థుల సంఖ్య తగ్గడానికి, సీట్లు మిగలడానికి మరెన్నో కారణాలున్నాయి. వీటిలో ముఖ్యమైనది జాబ్ మార్కెట్‌పై దూరదృష్టితో ఆలోచిస్తుండటమే.

- ప్రొఫెసర్ సీహెచ్.సాయిబాబా,
ఏపీ ఎంసెట్ కన్వీనర్

విద్య నేటి విద్యలో..
- జనరల్ స్టడీస్: ఇండియన్ జాగ్రఫీ
- బ్యాంక్ పీవోస్, క్లర్క్స్: రీజనింగ్

మీ సలహాలు, సందేహాలు పంపాల్సిన ఈ-మెయిల్
sakshieducation@gmail.com

జాబ్ న్యూస్

3,562 పీవో/ఎంటీ పోస్టులకు నోటిఫికేషన్

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలెక్షన్ (ఐబీపీఎస్).. వివిధ బ్యాంకుల్లోని 3,562 ప్రొబేషనరీ ఆఫీసర్ (పీవో)/మేనేజ్‌మెంట్ ట్రైనీ పోస్టుల భర్తీకి కామన్ రిక్రూట్‌మెంట్ ప్రాసెస్-సీడబ్ల్యూఈ పీవో/ఎంటీ-7 ద్వారా దరఖాస్తులు కోరుతోంది. ఏదైనా డిగ్రీ లేదా తత్సమాన విద్యార్హత కలిగి, వయసు 20-30 ఏళ్ల లోపు ఉన్న అభ్యర్థులు అర్హులు. దరఖాస్తుల ప్రక్రియ 2017, ఆగస్టు 16 నుంచి ప్రారంభమవుతుంది. దరఖాస్తుకు చివరి తేదీ సెప్టెంబర్ 5, 2017. పూర్తి వివరాలకు వెబ్‌సైట్: **www.ibps.in.**

బర్నింగ్ మిర్రర్ అని దేన్ని పిలుస్తారు?

పోటీ పరీక్షల ప్రత్యేకం
జనరల్ సైన్స్

దృక్ సాధనాలు

- స్పష్టమైన దృష్టి కోసం (వస్తువులను స్పష్టంగా చూసేందుకు) ఉపయోగించే సాధనాలను 'దృక్ సాధనాలు' అంటారు.
  ఉదా. మైక్రోస్కోప్, టెలిస్కోప్, కెమెరా తదితరాలు.
- దృక్ సాధనాలను కటకాలు, దర్పణాలు వంటి వాటిని ఉపయోగించి నిర్మిస్తారు.

స్పష్ట దృష్టి కనిష్ట దూరం:
- ఏదైనా ఒక వస్తువును స్పష్టంగా చూసేందుకు ఆ వస్తువు నుంచి కంటికి ఉండాల్సిన కనీస దూరాన్ని 'స్పష్ట దృష్టి కనిష్ట దూరం' అంటారు. ఆరోగ్యవంతుడైన మనిషికి ఇది 25 సె.మీ.గా ఉంటుంది.

దృష్టి కోణం: ఒక వస్తువు కంటి వద్ద చేసే కోణాన్ని 'దృష్టి కోణం' అంటారు. వస్తువు కంటికి దగ్గరగా ఉంటే దాని వల్ల కలిగే దృష్టి కోణం ఎక్కువగా ఉంటుంది. ఫలితంగా ఆ వస్తువు పెద్దగా ఉన్నట్లు కనిపిస్తుంది.

కటకాలు

కటకాలను గాజుతో నిర్మిస్తారు. వీటిని 2 రకాలుగా వర్గీకరించవచ్చు.

కుంభాకార కటకం:
దీనికి రెండు పక్కల ఉబ్బెత్తు ఉపరితలాలు ఉంటాయి. కటక మధ్య బిందువును 'కటక కేంద్రం' అంటారు. దీనిద్వారా ప్రయాణించే సరళరేఖను ప్రధానాక్షం అంటారు. ప్రధానాక్షం ఆధారంగా ఒకదానికొకటి సమాంతరంగా కటకానికి ఒక వైపు పతనమైన కాంతి కిరణాలు వక్రీభవనం చెంది (చొచ్చుకొని పోయిన తర్వాత) రెండో వైపు ఏదైనా ఒక బిందువు వద్ద కేంద్రీకృతమైనట్టు ఉంటాయి. ఆ బిందువును 'ప్రధాన నాభి' అంటారు. దీన్నుంచి కటక కేంద్రానికి గల దూరాన్ని 'నాభ్యంతరం' అంటారు. కుంభాకార కటకంలో కాంతి కిరణాలన్నీ ఒక బిందువు వద్ద కేంద్రీకృతమవడం వల్ల దీన్ని 'కేంద్రీకరణ కటకం లేదా అభిసారి కటకం' అని కూడా పిలుస్తారు. ఈ కటక నాభ్యంతరాన్ని ధనాత్మకంగా తీసుకుంటారు.

పుటాకార కటకం:
దీనికి రెండు పక్కల వాలుగా ఉన్న ఉపరితలాలు ఉంటాయి. కటకానికి ఒక వైపున ఒకదానికి మరొకటి సమాంతరంగా పతనమైన కాంతి కిరణాలు వక్రీభవనం చెంది.. రెండో వైపు వికేంద్రీకృతం అవుతాయి. కాబట్టే పుటాకార కటకాన్ని 'వికేంద్రీకరణ కటకం లేదా అపసారి కటకం' అని పిలిస్తారు. ఈ కటక నాభ్యంతరాన్ని రుణాత్మకంగా తీసుకుంటారు.


సమతల గాజు పలక:
దీనికి ఇరు వైపుల సమతల ఉపరితలాలు ఉంటాయి. ఈ గాజు పలకకు ఒక వైపు సమాంతరంగా పతనమైన కాంతి కిరణాలు వక్రీభవనం చెందిన తర్వాత కూడా సమాంతరంగా ప్రయాణిస్తాయి. ఇవి అనంత దూరం వద్ద ఒకదాంతో మరొకటి ఏకీభవిస్తాయని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఈ కారణంగా దీని ప్రధాన నాభి అనంత దూరం కాబట్టి దీని నాభ్యంతరాన్ని కూడా అనంతంగా తీసుకుంటారు.

గమనిక:
1. నీటిలోని గాలి బుడగ పుటాకార కటకం మాదిరి ప్రవర్తిస్తుంది.
2. పుటాకార కటకాన్ని ఎక్కువ వక్రీభవన గుణకం గల ద్రవంలో ఉంచితే అది కుంభాకార కటకంలా ప్రవర్తిస్తుంది.
3. పుటాకార కటకాన్ని తక్కువ వక్రీభవన గుణకం గల ద్రవంలో ఉంచితే అది పుటాకార కటకంలా పనిచేస్తుంది.
4. పుటాకార కటకాన్ని సమాన వక్రీభవన గుణకం గల ద్రవంలో ముంచినప్పుడు గాజు పలకలా పనిచేస్తుంది.

దర్పణాలు

సమతల దర్పణం: ఒక సమతల గాజు పలకకు రెండో వైపు సిల్వర్ బ్రోమైడ్‌తో పూత పూస్తే అది సమతల దర్పణంగా మారుతుంది. ఈ దర్పణానికి ఎదురుగా కొంతదూరంలో ఒక వస్తువును ఉంచితే దర్పణం లోపల దాని ప్రతిబింబం ఏర్పడుతుంది.

ప్రతిబింబ లక్షణాలు
i. దర్పణం నుంచి వస్తువు, ప్రతిబింబాలు సమాన దూరంలో ఉన్నట్లు కనిపిస్తాయి.
ii. వస్తు, ప్రతిబింబ ఎత్తులు పరస్పరం సమానంగా ఉన్నట్లు కనిపిస్తాయి.
iii. ఒక వ్యక్తి తన పూర్తి ప్రతిబింబాన్ని చూసుకోవాలంటే ఉపయోగించాల్సిన సమతల దర్పణం ఎత్తు ఆ వ్యక్తి ఎత్తులో కనీసం సగం ఉండాలి.
iv. ఒక వ్యక్తి నిశ్చల స్థితిలో ఉన్న సమతల దర్పణం వైపు కదులుతూ తన ప్రతిబింబాన్ని పరిశీలిస్తే ప్రతిబింబ వేగం.. ఆ వ్యక్తి వేగానికి రెండింతలు ఉన్నట్లు కనిపిస్తుంది.



గమనిక: గరుకు ఉపరితలం గల సమతల దర్పణానికి ఎదురుగా ఒక వస్తువును ఉంచితే రెండు ప్రతిబింబాలు ఏర్పడతాయి. మొదటి ప్రతిబింబం గరుకు ఉపరితలం వల్ల ఏర్పడితే, రెండో ప్రతిబింబం లోపల ఉన్న సమతలం వల్ల ఏర్పడుతుంది. అయితే వీటిలో గరుకు ఉపరితలం వల్ల ఏర్పడిన ప్రతిబింబ స్పష్టత కంటే సమతలం వల్ల ఏర్పడిన ప్రతిబింబ స్పష్టత, తీవ్రత ఎక్కువగా ఉంటాయి.

ఏటవాలు దర్పణాలు:
రెండు సమతల దర్పణాలను ఒకదాతో మరొదానిని θ కోణంతో అమర్చితే వాటిని ఏటవాలు దర్పణాలు అంటారు.
- ఈ సందర్భంలో మొదటి దర్పణం, రెండో దర్పణంలో ఏర్పడిన మొదటి ప్రతిబింబాల స్పష్టత, తీవ్రతలు ఎక్కువగా ఉంటాయి. ప్రతిబింబాల సంఖ్య పెరుగుతున్న కొద్దీ కాంతి తీవ్రత క్రమంగా తగ్గుతుంది. అందువల్ల కొన్ని ప్రతిబింబాలను లెక్కించిన తర్వాత మిగిలిన ప్రతిబింబాలు మన కంటికి కన్పించవు.

పుటాకార దర్పణం: పుటాకార దర్పణానికి ఎదురుగా ఒక చిన్న వస్తువును ఉంచితే దాని ప్రతిబింబం పెద్దగా, తలకిందులుగా ఏర్పడుతుంది.

అనువర్తనాలు:
1. చెవి, ముక్కు, గొంతును పరిశీలించేందుకు ఈఎన్‌టీ డాక్టర్లు ఈ దర్పణాన్ని ఉపయోగిస్తారు. కాబట్టే దీన్ని 'డాక్టర్స్ మిర్రర్' అని కూడా అంటారు.
2. దూరంగా ఉన్న వస్తువులను దగ్గరగా, స్పష్టంగా చూసేందుకు ఉపయోగపడే టెలిస్కోప్‌ల నిర్మాణంలో ఉపయోగిస్తారు.
3. సౌరశక్తిని ఒక బిందువు వద్ద కేంద్రీకరించేందుకు సౌరఘటాల్లో ఈ దర్పణాన్ని ఉపయోగిస్తారు. ఈ కారణంగానే పుటాకార దర్పణాన్ని 'బర్నింగ్ మిర్రర్' అని కూడా పిలుస్తారు.
4. దీన్ని షేవింగ్ దర్పణంగా ఉపయోగిస్తారు.
5. టార్చిలైట్లు, వాహనాలు హెడ్‌లైట్లలో పుటాకార దర్పణాన్ని అమర్చుతారు. ఈ దర్పణ ప్రధాన నాభి వద్ద విద్యుత్ బల్బు బిగిస్తారు.

కుంభాకార దర్పణం: ఈ దర్పణంలో పెద్ద వస్తువుల ప్రతిబింబం చిన్నగా, నిటారుగా ఏర్పడుతుంది. కాబట్టే వాహనాల్లో డ్రైవర్ల పక్క అద్దాలుగా వీటిని ఉపయోగిస్తారు.
- ఆగ్రా కోట వద్ద ఏర్పాటు చేసిన కుంభాకార దర్పణంలో తాజ్‌మహల్ పూర్తి ప్రతిబింబం కనిపిస్తుంది.

సూక్ష్మదర్శిని: కంటికి దగ్గరగా ఉన్న చిన్న కణాలను స్పష్టంగా చూసేందుకు సూక్ష్మదర్శిని ఉపయోగిస్తారు. వీటిని రెండు రకాలుగా వర్గీకరించవచ్చు.

సరళ సూక్ష్మదర్శిని: దీన్ని తక్కువ నాభ్యంతరం గల ఒకే కుంభాకార కటకాన్ని ఉపయోగించి నిర్మిస్తారు. ఈ కటకానికి ఒక వైపు చిన్న వస్తువుని ఉంచితే.. దాని ప్రతిబింబం పెద్దగా, నిటారుగా కనిపిస్తుంది.
- దీన్ని ఉపయోగించి చిన్న అక్షరాలను స్పష్టంగా చూడొచ్చు.
- చిన్న అక్షరాలను, గడియారంలోని చిన్న భాగాలను స్పష్టంగా చూసేందుకు ఉపయోగిస్తారు.
- ఈ సూక్ష్మదర్శిని ఉపయోగించి చిన్న అక్షరాలు, వేలిముద్రలు, హస్తరేఖలను స్పష్టంగా పరిశీలించొచ్చు.

సంయుక్త సూక్ష్మదర్శిని:
- ఇందులో తక్కువ నాభ్యంతరాలు గల రెండు కుంభాకార కటకాలను ఉపయోగిస్తారు. వీటిలో కంటికి దగ్గరగా ఉన్న కటకాన్ని అక్షికటకం (f_e) అని, వస్తువుకు దగ్గరగా ఉన్న కటకాన్ని వస్తు కటకం (f_0) అని పిలుస్తారు.
- ఈ రెండు కటకాల మధ్యగల దూరాన్ని 'సంయుక్త సూక్ష్మదర్శిని పొడవు' అని అంటారు.
- ఈ సంయుక్త సూక్ష్మదర్శినిలో చిన్న వస్తువుల ప్రతిబింబం రెండుసార్లు ఆవర్ధనం చెందడం వల్ల చాలా పెద్దగా, తలకిందులుగా ఏర్పడినట్లు కనిపిస్తుంది.
- సరళ సూక్ష్మదర్శినితో పోల్చితే సంయుక్త సూక్ష్మదర్శిని ఆవర్ధన సామర్థ్యం 1000-2000 రెట్లు ఎక్కువ. అందువల్లే సూక్ష్మకణాలను పరిశీలించడానికి దీన్ని ఉపయోగిస్తారు.

ఉపయోగాలు:
- బ్యాక్టీరియా, ఫంగస్, రక్తకణాలు, వృక్షకణాలు, జంతుకణాలు, జీవకణాలు, పుప్పొడి రేణువులు తదితరాలను స్పష్టంగా చూసేందుకు ఈ సూక్ష్మదర్శినిని ఉపయోగిస్తారు.

నోట్:
- ఎలక్ట్రానిక్ మైక్రోస్కోప్ ఆవర్ధన సామర్థ్యం సంయుక్త సూక్ష్మదర్శినితో పోల్చితే 265 రెట్లు ఎక్కువ. అందువల్లే వైరస్ పరిశీలనకు దీన్ని ఉపయోగిస్తారు.

దూరదర్శిని:
- కంటికి దూరంగా ఉన్న వస్తువులను దగ్గరగా, స్పష్టంగా చూసేందుకు దూరదర్శినిలను ఉపయోగిస్తారు.
- వీటిని 16వ శతాబ్దంలో గెలీలియో కనుగొన్నాడు. దీన్ని ఉపయోగించి మొట్టమొదటిసారిగా గురుగ్రహం, దాని ఉపగ్రహాలను పరిశీలించాడు.
- ఉపయోగించే విధానం దృష్ట్యా దూరదర్శినులను 2 రకాలుగా వర్గీకరించవచ్చు.

ఖగోళ దూరదర్శిని:
- వీటిని ఖగోళ వస్తువులను (గ్రహాలు, ఉపగ్రహాలు, సూర్యుడు, నక్షత్రాలు) పరిశీలించేందుకు ఉపయోగిస్తారు.
- వీటిలో తుది ప్రతిబింబం తలకిందులుగా ఏర్పడుతుంది. అయితే ఖగోళ వస్తువులన్నీ గోళాకారంలో ఉండడం వల్ల వాటి పరిశీలనకు ఎలాంటి సమస్య ఉండదు.

భూగోళ దూరదర్శిని:
- భూమి/సముద్రాలపైన దూరంగా ఉన్న వస్తువులను దగ్గరగా, స్పష్టంగా చూసేందుకు వీటిని ఉపయోగిస్తారు.
- వీటిలో తుది ప్రతిబింబం నిటారుగా ఏర్పడుతుంది. నిర్మాణం దృష్ట్యా వీటిని తిరిగి 2 రకాలుగా వర్గీకరించవచ్చు. అవి..

వక్రీభవన దూరదర్శిని: కటకాలను ఉపమోగించి నిర్మిస్తారు. వీటిని గెలీలియో కనుగొన్నాడు.

పరావర్తన దూరదర్శిని:
దర్పణాలను ఉపయోగించి నిర్మించారు. వీటిని జేమ్స్ గ్రెగొరీ ఆవిష్కరించాడు.



సి.హెచ్.మోహన్
సబ్జెక్టు నిపుణులు, ఆర్.సి.రెడ్డి స్టడీ సర్కిల్, హైదరాబాద్

సామాజిక, మత సంస్కరణోద్యమాలు

గ్రూప్స్ ప్రత్యేకం
ఇండియన్ హిస్టరీ

Q దేశంలో జరిగిన సామాజిక, మత సంస్కరణోద్యమాలు, వాటికి కారణాలను తెలపండి. అవి తమ లక్ష్య సాధనలో ఎంతవరకు విజయం సాధించాయో విమర్శనాత్మకంగా వివరించండి.

- సాంస్కృతిక పునరుజ్జీవనం అనేది మొదట ఐరోపాలో చోటుచేసుకున్న పరిణామం. ఐరోపా దేశాలు ఇస్లాం నుంచి క్రైస్తవాన్ని కాపాడుకునేందుకు చేసిన ప్రయత్నాలు ఆ దేశాల్లో సామాజిక, సాంస్కృతిక పునరుజ్జీవనోద్యమానికి దారితీశాయి.
- 19వ శతాబ్దంలో భారతదేశంలో హిందూ మతం అంతర్గత దురాచారాలు, మూఢనమ్మకాలు, పాశ్చాత్యీకరణ, ఇతర మతాల ప్రభావంతో ప్రమాదకర పరిస్థితులను ఎదుర్కొంది.
- అలాంటి పరిస్థితుల నుంచి భారతీయ సమాజాన్ని, హిందూ మతాన్ని సంరక్షించేందుకు కొంత మంది భారతీయ మేధావులు ప్రయత్నించారు. ఇది దేశంలో సామాజిక, మత సంస్కరణోద్యమాలకు దారితీసింది.



కారణాలు
1. ఆంగ్ల విద్యావిధానం ప్రవేశపెట్టడం: దీని వల్ల హేతువాద, మానవతా సంస్కరణ వాదాలు దేశంలో ప్రవేశించాయి. మధ్యతరగతి మేధావి వర్గం అవతరించింది. వీరికి సామాజిక దురాచారాలపై అవగాహన ఉండటంతో వాటి నిర్మూలనకు కృషి చేశారు.
2. **ప్రభుత్వ అభ్యుదయ చట్టాలు:**
   వివిధ సామాజిక సంస్కరణలకు ఆంగ్లేయుల మద్దతు సాధించడం సంస్కర్తల్లో కొత్త ఉత్సాహం నింపేందుకు దోహదపడింది. ఉదా: బెంటింగ్ – సతీసహగమన నిషేధ చట్టం, డల్హౌసీ– వితంతు పునర్వివాహ చట్టం.
3. **1857 సిపాయిల తిరుగుబాటు:**
   1857 సిపాయిల తిరుగుబాటు అనంతరం బ్రిటిష్ ప్రభుత్వం సంస్కరణ వాదం నుంచి విరమించుకుంది. దీంతో సంస్కరణల బాధ్యతను భారతీయ మేధావి వర్గం కొనసాగించాల్సి వచ్చింది.
4. **విదేశీ మేధావుల తోడ్పాటు:**
   కొందరు విదేశీ మేధావులు భారతీయ సంస్కృతిని వెలుగులోకి తీసుకురావడానికి తోడ్పాటు అందించారు. భారతీయుల్లో న్యూనత భావాన్ని తొలగించి ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ప్రయత్నించారు.
   ఉదా: సర్ విలియం జోన్స్ అనే విదేశీయుడు 'రాయల్ ఏసియాటిక్ సొసైటీ ఆఫ్ బెంగాల్' అనే సంస్థను స్థాపించడం.

- అశోకుడి శాసనాల్లోని బ్రాహ్మి లిపిని జేమ్స్ ప్రిన్సెప్ కనుగొనడం.
- మాక్స్‌ముల్లర్ ఇంగ్లిషులోకి రుగ్వేదాన్ని అనువదించడం.
- భగవద్గీతను ఆంగ్లంలోకి సర్ ఛార్లెస్ వికిన్స్ అనువదించడం మొదలైనవి.
- ఆంగ్లేయుల పాలనలో సమాచార, రవాణా వ్యవస్థలు అభివృద్ధి చెందడంతో పాటు దేశమంతా ఒకేరకమైన పాలన, చట్టాలు అమల్లోకి రావడం. ఇవి పరోక్షంగా సామాజిక మత సంస్కరణోద్యమాలకు కారణమయ్యాయి.

సామాజిక, మత సంస్కరణోద్యమాల ప్రాధాన్యం/ఫలితాలు/లక్ష్యాలు:
1. దేశంలో వివిధ సామాజిక చట్టాలు రావడానికి సామాజిక, మత సంస్కరణోద్యమాలే ప్రధాన కారణం.
   ఉదా: రాజా రామ్‌మోహనరాయ్ వల్ల సతీ సహగమన నిరోధక చట్టం, ఈశ్వర చంద్ర విద్యాసాగర్ వల్ల వితంతు పునర్వివాహ చట్టం మొదలైనవి అమల్లోకి వచ్చాయి. ఇవి ఆయా సామాజిక దురాచారాలను అంతం చేయడంలో దోహదపడ్డాయి.
2. పాశ్చాత్య విద్యావ్యాప్తికి అనేక విద్యాసంస్థలు దేశవ్యాప్తంగా ఏర్పడటం.
   ఉదా. కలకత్తాలో బ్రహ్మసమాజ్ ఆధ్వర్యంలో ఏర్పడిన వేదాంత కళాశాల, లాహోర్‌లో ఆర్యసమాజ్ ఆధ్వర్యంలో ఏర్పడిన దయానంద ఆంగ్లో వేదిక్ కళాశాల ప్రజల్లో పాశ్చాత్య విద్యావ్యాప్తికి కృషి చేశాయి.
3. దేశ అభివృద్ధికి పత్రికలు తోడ్పడటం.
   ఉదా. కొందరు సంఘ సంస్కర్తలు, మేధావులు ఏర్పాటుచేసిన పత్రికలు దేశ అభివృద్ధికి తోడ్పాటు అందించాయి. రాజా రామ్‌మోహనరాయ్ స్థాపించిన సంవాద కౌముది,కందుకూరి నెలకొల్పిన వివేకవర్ధని వంటి పత్రికలు వీటిలో ప్రముఖమైనవి.
4. భారతీయ మహిళల్లో విద్యా వికాసానికి అనేక విద్యా సంస్థలు ఏర్పడ్డాయి. స్త్రీ విద్యతోపాటు ఇతర స్త్రీల సమస్యల పట్ల అవగాహన కల్పించడానికి దోహదపడ్డాయి.
   ఉదా. బెంగాల్‌లో ఈశ్వరచంద్ర విద్యాసాగర్ ఆధ్వర్యంలో 35 స్త్రీ విద్యా సంస్థలు ఏర్పాటయ్యాయి. మహారాష్ట్రలో మరో సంస్కర్త డి.కె.కార్వే ఆధ్వర్యంలో దేశంలో తొలి మహిళా విశ్వవిద్యాలయం ఏర్పడింది.
5. ఈ ఉద్యమాలన్నీ జాతీయోద్యమ స్ఫూర్తిని రగిల్చి ప్రజల్లో జాతీయ భావాల ఆవిర్భావానికి కృషి చేశాయి.
   ఇవి తిలక్, లాలా లజపతిరాయ్ వంటి గొప్ప నాయకులను జాతీయోద్యమానికి అందించడమే కాకుండా స్వరాజ్ అనే భావాన్ని తొలిసారిగా ప్రవేశపెట్టింది.
6. శతాబ్దాలుగా సమాజంలో నిర్లక్ష్యానికి గురైన వివిధ వర్గాలు వివక్షతల నుంచి విముక్తి సాధించగలిగాయి.
   ఉదా: స్త్రీలు, అస్పృశ్యులు మొదలైన వారికి సంబంధించిన అనేక చట్టాలు రావడం, వాటికి అనుగుణంగా సామాజిక మార్పు చోటుచేసుకోవడం.
7. మతపెద్దల పెత్తనాన్ని తగ్గించడంతోపాటు మతాన్ని స్వార్థరహిత అంశంగా మార్చడం.

ఉద్యమాల వైఫల్యం/లోపాలు/పరిమితులు
- సామాజిక, మత సంస్కరణోద్యమాలు ప్రధానంగా మధ్యతరగతి వర్గాలకే పరిమితమయ్యాయి. గ్రామాలకు చేరలేదు.
- ఈ ఉద్యమాలు అనుకున్న లక్ష్యాలను నెరవేర్చడంలో పూర్తిగా విజయవంతం కాలేదు.
  ఉదా. సమాజంలో కుల వ్యవస్థతోపాటు మతాల్లోని అనేక దురాచారాలు ఇప్పటికీ కొనసాగుతున్నాయి.
- లక్ష్యసాధనకు ఆంగ్లేయుల పాలనపై ఆధారపడటం.
- ఈ ఉద్యమాల వల్ల దేశంలో మతతత్త్వవాదం ఆవిర్భవించింది. ఇది వేగంగా అభివృద్ధి చెంది దేశవ్యాప్తంగా మత కల్లోలాలకు కారణమైంది. చివరికి దేశ విభజనకు కూడా దారి తీసింది.
- లలిత కళలు వంటి అంశాలను పట్టించుకోకపోవడం ద్వారా మధ్యయుగ భారతదేశాన్ని నిర్లక్ష్యం చేయడానికి దారి తీశాయి.

సామాజిక, మత సంస్కరణోద్యమాలు కొన్ని అంశాల్లో విఫలమైనా.. అనేక ప్రతికూల పర్యవసానాలు ఆవిర్భవించినా..భారతీయ సమాజం ఆధునిక భావాల వైపు ప్రయాణించడానికి కావల్సిన దిశను నిర్దేశించడంలో విజయం సాధించాయని చెప్పొచ్చు.



యాకూబ్ బాషా
సీనియర్ ఫ్యాకల్టీ, విన్-విన్ ఐఏఎస్ అకాడమీ, హైదరాబాద్.

బ్యాంక్ పరీక్షలకు సంబంధించి జనరల్ అవేర్‌నెస్ విభాగానికి ఎలా సిద్ధమవాలి?

కాంపిటీటివ్ కౌన్సెలింగ్

– ఎస్.సృజన్, హైదరాబాద్.

జనరల్ అవేర్‌నెస్‌లో కరెంట్ అఫైర్స్, బ్యాంకింగ్/ఫైనాన్షియల్ అవేర్‌నెస్‌తోపాటు స్టాక్ జీకే నుంచి కూడా ప్రశ్నలు వస్తాయి.

'వర్తమానం' కీలకం

కరెంట్ అఫైర్స్‌లో వార్తల్లోని వ్యక్తులు – ఎంపికలు, నియామకాలు; ప్రదేశాలు; జాతీయ, అంతర్జాతీయ వర్తమాన అంశాలు; వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాలు; దేశాల మధ్య జరిగిన ముఖ్య ఒప్పందాలు; అంతర్జాతీయ సదస్సులు–సభ్య దేశాలు; జాతీయ, అంతర్జాతీయ అవార్డులు; ఇటీవల జరిగిన క్రీడా టోర్నమెంట్లు, వార్తల్లోని క్రీడాకారులు; భారత అంతరిక్ష పరిశోధనలు, ఇటీవల ప్రయోగించిన ఉపగ్రహాలు, రక్షణ వ్యవస్థ, ఇటీవల ప్రయోగించిన క్షిపణులు, యుద్ధ నౌకలు; కమిటీలు– చైర్మన్లు; అణు రంగానికి సంబంధించిన తాజా పరిణామాలు; కేంద్ర మంత్రిమండలి సభ్యులు–వారి శాఖలు, నియోజకవర్గాలు, రాష్ట్రాల ముఖ్యమంత్రులు, గవర్నర్లు మొదలైన అంశాలను చదవాలి.

మాదిరి ప్రశ్నలు




- Vishal Sikka is the CEO of?
  - Infosys.
- Which Union government scheme has entered into Guinness Book of World Records?
  - Pradhan Mantri Jan Dhan Yojana



- Who is the Chairman of the 14th Finance Commission?
  - Dr.Y.V.Reddy.
- Deepika Kumari is associated with the sport of? - Archery
- Joko Widodo is the President of?
  - Indonesia.
- A.B.de villiers is a batsman from?
  - South Africa.
- The cabinet minister for Road transport, Highways and Shipping is?
  - Nitin Gadkari

బ్యాంకింగ్/ఆర్థిక రంగాలకు సంబంధించిన అంశాలను కూడా ఇటీవల జరిగిన పరిణామాలతో అనుసంధానిస్తూ చదవాలి. భారతీయ రిజర్వ్ బ్యాంకు, గవర్నర్, డిప్యూటీ గవర్నర్లు, తాజా పరపతి విధానం, ప్రస్తుత పాలసీ రేట్లు– వాటి నిర్వచనాలు, బ్యాంకింగ్ కమిటీలు–చైర్మన్లు, ఫైనాన్షియల్ ఇంక్లూజన్, జన్‌ధన్ యోజన, ముద్రా బ్యాంకు, నాబార్డ్, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, ప్రభుత్వ రంగ బ్యాంకులు–వాటి ప్రధాన కార్యాలయాలు ఉన్న నగరాలు, భారతీయ స్టేట్ బ్యాంకు, నూతనంగా ఏర్పాటుచేసిన ప్రైవేటు బ్యాంకులు, చెల్లింపు బ్యాంకులు, స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌లు, కరెన్సీ, నాణేలు, ప్లాస్టిక్ కరెన్సీ, బ్యాంకింగ్ పదజాలం, డిపాజిట్లు, చెక్కులు, ఏటీఎంలు, వైట్ లేబుల్ ఏటీఎంలు, నో యువర్ కస్టమర్ విధానాలు వంటి అంశాలను అధ్యయనం చేయాలి.

మాదిరి ప్రశ్నలు




- The Abbreviation CVV stands for
  - Card Verification Value
- The Bank for International Settlements (BIS) is headquartered in? - Basel, Switzerland.
- Which institution has introduced RuPay debit card? - NPCI

ఆర్థిక, స్టాక్ జీకేపై దృష్టి

ఆర్థిక రంగానికి సంబంధించి కేంద్ర బడ్జెట్, సెన్సస్, జీడీపీ వృద్ధి రేటు, సెబీ, స్టాక్ మార్కెట్లు, కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లు, ఇన్సూరెన్స్ రంగం, ముఖ్యమైన అబ్రివేషన్లు, సూక్ష్మరుణ సంస్థలపై అవగాహన పెంచుకోవాలి.
స్టాక్ జీకేలో దేశాలు–రాజధానులు, కరెన్సీలు, పార్లమెంటులు, రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు– రాజధానులు, పుస్తకాలు – రచయితలు, జాతీయ పార్కులు – అవి ఉన్న రాష్ట్రాలు, ఎయిర్‌పోర్టులు, పరిశోధనా సంస్థలు, ముఖ్యమైన కట్టడాలు, జాతీయ, అంతర్జాతీయ దినోత్సవాలు, క్రీడా ట్రోఫీలు, క్రీడలకు సంబంధించిన పదాలు, అంతర్జాతీయ సంస్థలు వాటి ప్రధాన కార్యాలయాలు వంటి అంశాల నుంచి ప్రశ్నలు వస్తాయి.

సొంత నోట్స్‌తో లాభం



బ్యాంక్ పరీక్షలు రాసే అభ్యర్థులు వర్తమాన అంశాలను క్షుణ్నంగా అధ్యయనం చేయాలి. రోజూ ఒకటి లేదా రెండు ప్రామాణిక దినపత్రికలను చదువుతూ, సొంతగా నోట్స్ ప్రిపేర్ చేసుకోవాలి. దినపత్రికలతోపాటు ప్రతి నెలా ఒక మంచి మేగజీన్‌ను కూడా చదువుతూ సాధ్యమైనన్ని ప్రాక్టీస్ పేపర్లు సాధన చేయాలి.

మాదిరి ప్రశ్నలు



- The boundary line between India and Pakistan is?
  - Radcliffe line
- The currency of Cambodia is?
  - Riel
- Which is the capital of Argentina?
  - Buenos Aires.
- Vijay Hazare Trophy is associated with the game of?
  - Cricket



ఎన్.విజయేందర్‌రెడ్డి
జనరల్ అవేర్‌నెస్ సీనియర్ ఫ్యాకల్టీ

న్నాడు



రైతు కుటుంబం ఆదాయం ఎంత?

మన దేశంలోని రైతుల్లో 85 శాతం చిన్న, సన్నకారు రైతులే. ఆర్థిక సర్వే 2016-17 ప్రకారం 17 రాష్ట్రాల్లో సగటు రైతు కుటుంబాల సగటు వార్షిక ఆదాయం రూ. 20 వేలు (అంటే.. నెలకు రూ. 1,666). నేషనల్ శాంపిల్ సర్వే తాజా అంచనాల ప్రకారం దేశంలో సగటు రైతు కుటుంబం నెల ఆదాయం రూ. 6,436 (వ్యవసాయేతర పనుల ద్వారా వచ్చే రూ. 3,345తో కలిపి).

1970 - 2015
మద్దతు ధర పెరుగుదల ఎన్ని రెట్లు?

రైతులకిచ్చే ఆహార ధాన్యాల (గోధుమ) ధర:
19 రెట్లు

ఉపాధ్యాయుల వేతనాలు:
280 & 320 రెట్లు

ప్రభుత్వోద్యోగుల జీతాలు:
120 & 150 రెట్లు

ంజాబ్‌లోనూ.. ైతుల ఆత్మహత్యలు..

ేశంలో గత 21 ఏళ్లలో 3.10 లక్షల మంది రైతులు ఆత్మహ ్యలు చేసుకున్నారు. వర్షాధార సేద్యం, కరువు కాటకాలు ేని చోట్ల కూడా రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. ారతీయ హరిత విప్లవానికి పంజాబ్ ప్రతీక. ఆ రాష్ట్రంలో 8% పొలాలకు సాగు నీటి సదుపాయం ఉంది. ఇంతటి ాగు నీటి భరోసా ఉన్న ప్రాంతం ప్రపంచంలో ఎక్కడా లేదు. మెరికాలో 11.4% సాగు భూమికి మాత్రమే నీటి పారుదల దుపాయం ఉంది. అయినా, రోజూ ముగ్గురు, నలుగురు ంజాబ్ రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. పంట ండించడానికి పెట్టిన పెట్టుబడి కూడా తిరిగి చేతికి రాకపో డమే కారణం.

కరువు కబళిస్తున్న వేళ...

కరువు కాటకాల బెడద 1980వ దశకం నుంచి బాగా పెరిగింది. 1951 -1975 సంవత్సరాల మధ్య ఆరేళ్లు కరువు పరిస్థితులు ఏర్పడగా, 1976 -2000 మధ్యలో 9 ఏళ్లు, 2001 - 2017 మధ్యకాలంలో 5 ఏళ్లు (2015 నుంచి వరుసగా మూడేళ్లు) కరువు విరుచుకుపడింది. ఈ ఏడాది తమిళనాడులో గత 142 ఏళ్లలో కనీవినీ ఎరుగనంత కరువు పరిస్థితులు నెలకొన్నాయి. 1965-1967 మధ్య భీకర కరువు హరిత విప్లవం ప్రారంభానికి దారి తీసింది. 1972లో తీవ్ర కరువు వచ్చినప్పటి నుంచి కరువు సహాయక చర్యల్లో భాగంగా ప్రభుత్వం ఉపాధి కల్పన పనులు చేపట్టడం ప్రారంభమైంది. 1987-1988లలో కరువు నిధులతో పర్యావరణ పరిరక్షణ, వాన నీటి సంరక్షణ పనులు చేపట్టడం ప్రారంభించారు. అయితే, కరువు కాటకాల బెడద తీవ్రమైన 1965-66 నాటి నుంచి ప్రభుత్వం కరువు సహాయక చర్యలతో సరిపెడుతున్నదే తప్ప కరువును రూపుమాపే దిశగా అడుగులు వేయడం లేదు.

దశకం	కరువు పీడిత రాష్ట్రాలు	కరువు పీడిత జిల్లాలు
1960	5	66
1970	5	78
1980	14	238
1990	10	352
2000	22	519
2010	23	405



క్రమంగా సడలిపోయింది.

రసాయనిక ఎరువులు అధిక దిగుబడులనిచ్చి నేలలను పీల్చిపిప్పిచేశాయి. పశువుల ఎరువు వేయకపోయినా పంటలు పండుతుండడంతో ఆలమందలు తరిగిపోయాయి. దుక్కి దున్నే యంత్రాలు రావడంతో ఎడ్లు, కోడెగిత్తల అవసరం కూడా తీరిపోయింది. నిర్జీవమైన నేలలు వాన నీటిని ఇంకింపజేసుకొని, తేమను ఎక్కువ కాలం నిల్వ చేసుకునే శక్తిని కోల్పోసాగాయి. వాతావరణంలో వస్తున్న మార్పులు రుతువులను ప్రభావితం చేస్తున్నాయి. తత్ఫలితంగా రుతుపవనాలలో స్థబ్దత, విరామం, తిరోగమనం వంటి అనూహ్య పరిణామాలు రైతుల తలరాతను శాసిస్తున్నాయి. ఇబ్బడి ముబ్బడిగా పెరిగిన సాగు ఖర్చులు, మార్కెట్ ధరల అనిశ్చితి రైతులను అప్పుల ఊబిలోకి దించాయి. ప్రపంచీకరణ నేపథ్యంలో పెరిగిన విదేశీ ఆహారోత్పత్తుల దిగుమతులు బడుగు రైతును అంతర్జాతీయ విఫణిలో నిస్సహాయంగా నిలబెట్టాయి. నిరాశా నిస్పృహలతో దిక్కుతోచని రైతన్నకు ఆత్మహత్య చేసుకోవడం తప్ప మరో దారి కనపడని దుస్థితి నెలకొంది. గత 21 ఏళ్లలో 3.10 లక్షల మంది అన్నదాతలు నిస్సహాయంగా ఆత్మహత్య చేసుకున్నారు. ప్రతి 36 నిమిషాలకు ఒక భారతీయ రైతు బలవన్మరణం పాలవుతున్నాడు. సంక్షోభంలో చిక్కుకున్న చిన్న, సన్నకారు రైతు కుటుంబాలల్లో 58 శాతం మంది అర్ధాకలితోనే నిద్రకుపక్రమిస్తున్న పరిస్థితి ఇప్పుడు ఉంది.

కరువును జయించిన గ్రామాలు

జలసంరక్షణ చర్యలను పదేళ్ల ప్రణాళికతో 4 దశల్లో చేపట్టడం ద్వారా కరువును తుడిచిపెట్టగలమని అనేక గ్రామాలు రుజువు చేశాయి. తద్వారా రైతుల ఆదాయం అనేక రెట్లు పెరిగింది.

రాష్ట్రం/గ్రామం	ఆదాయంలో పెరుగుదల	పట్టిన కాలం
మహారాష్ట్ర:		
హివరే బజార్	38 రెట్లు	25 ఏళ్లు
కద్వంచి	8 రెట్లు	16 ఏళ్లు
మధ్యప్రదేశ్:		
మజూట్	6 రెట్లు	6 ఏళ్లు
జులువానియా చోట	2 రెట్లు	3 ఏళ్లు
కర్ణాటక:		
నాయ్‌కన్‌హళ్లి	8 రెట్లు	5 ఏళ్లు

రైతుకు ఆదాయ భద్రత.. సమాజానికి పోషకాహార భద్రత..

పంటలు పండించిన రైతు గిట్టుబాటు ధర రాక ఆత్మహత్యకు పాల్పడుతుంటే, రసాయనిక అవశేషాలతో కూడిన ఆహారాన్ని తింటున్న వినియోగదారులు పోషకాల లోపంతో రోగాల బారిన పడుతున్నారు. ఆస్పత్రుల చుట్టూ తిరుగుతూ అప్పుల పాలువుతున్నారు. జన్యుమార్పిడి పంటలు ఇంకెన్ని విపరీత పరిణామాలకు దారితీస్తాయో అన్న ఆందోళన ఉండనే ఉంది. వాతావరణ మార్పుల నేపథ్యంలో భూగర్భ జలాలు, నదులు, నీటి ప్రాజెక్టులు కూడా ఒట్టిపోతూ ఉంది.

ఈ సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవాలంటే, వాననీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు అత్యంత ఆవశ్యకాలు. నేలలో కర్బన శాతాన్ని పెంపొందించాలి. పాడి పశువులను వ్యవసాయానికి మళ్లీ అనుసంధానం చేయాలి. ప్రకృతికి అనుకూలమైన సాగు పద్ధతుల్లో పంటలు పండించాలి. రసాయనిక ఎరువులు, పురుగు మందులు వాడకంలో నియంత్రణ సాధించాలి. రైతులు ఉత్పత్తికి విలువను జోడించడం ద్వారా ధరను నిర్ణయించే అవకాశాన్ని చేజిక్కించుకోవాలి. వినియోగదారులు కూడా ఉత్పత్తిదారులతో నేరుగా అనుసంధానం కావాలి. సమాచార సాధనాలు అందుకు వారధిగా ఉపయోగపడగలవు. విదేశీ చవక ఆహారోత్పత్తులు సృష్టించే పోటీలో చిన్న, సన్నకారు రైతుల ప్రయోజనాలను విత్తనం నుంచి మార్కెటింగ్ వరకు కంటికి రెప్పలా కాపాడేలా ప్రభుత్వ విధానాలు సమూలంగా మారాలి.

- డాక్టర్ గున్నంరెడ్డి శ్యాంసుందర్‌రెడ్డి,
వ్యవసాయ నిపుణులు, ప్లాంట్ డాక్టర్, ఐఐఐటి, హైదరాబాద్


ఆరోగ్య భాగ్య విధాత

స్వస్థ భారతం

స్వాతంత్య్రం వచ్చిన 1947 నాటితో పోలిస్తే ఇప్పటికి ఆరోగ్య రంగంలో గణనీయమైన వృద్ధి చోటు చేసుకుంది. మనదేశ ఆరోగ్యరంగం పురోగతి చోటు చేసుకుందని చెప్పేందుకు చాలా తార్కాణాలే ఉన్నాయి. ఉదాహరణకు ఒకనాడు విదేశాల్లోనే సాధ్యమనుకున్న సంక్లిష్టమైన శస్త్రచికిత్సలు ఇప్పుడు ఇక్కడ కూడా జరుగుతున్నాయి. ఇరవై ఏళ్ల కిందట కూడా ధనవంతులు గుండె ఆపరేషన్ల కోసం విదేశాలకు వెళ్లేవారు. కానీ ఇప్పుడు ఒక మోస్తరు ఆసుపత్రుల్లో కూడా గుండెశస్త్రచికిత్సలు ప్రతిరోజూ పదుల సంఖ్యలో జరుగుతున్నాయి. ఇక గుండె, కాలేయం, కిడ్నీ, ఊపిరితిత్తుల వంటి కీలకమైన అవయవాల మార్పిడి శస్త్రచికిత్సల సంఖ్య ఎంతగానో పెరిగింది. దాంతో అప్పట్లో మనం విదేశాలకు వెళ్లడం మానేయడం అనే పరిణామం ఎలా ఉన్నా... విదేశీయులే ఇక్కడికి రావడం అనే ఒక ట్రెండ్ మొదలైంది. దాంతో హెల్త్ టూరిజం ఎంతగానో అభివృద్ధి చెందింది. ప్రజల ఆయుఃప్రమాణం దాదాపు రెట్టింపు కంటే ఎక్కువే అయ్యింది. మందులను దిగుమతి చేసుకునే స్థాయి నుంచి మనమే అనేక దేశాలకు మందులను, వ్యాక్సిన్లను ఎగుమతి చేసే స్థితిలో ఉన్నాం. మశూచీ లాంటి మహమ్మారులను పూర్తిగా నిర్మూలించాం. ఇక వైద్య పరీక్షలను చేసే ఉపకరణాల తయారీ విషయానికి వస్తే... దాదాపు 90 శాతం చిన్న చిన్న వైద్యపరీక్షా సాధనాలను మనమే తయారు చేసుకుంటున్నాం. వైద్య విద్య కూడా గణనీయంగానే అభివృద్ధి చెందింది. స్వాతంత్రం వచ్చే నాటితో పోలిస్తే వైద్య కళాశాలల సంఖ్య ఈ 70 ఏళ్లలో ఇరవై రెట్లు పెరిగింది. అలాగే ఒకనాడు చిన్న చిన్న వైద్య అవసరాల కోసం విదేశాలకు వెళ్లే పరిస్థితి నుంచి విదేశీయులే వారికి ఇక్కడ చవగ్గా లభ్యమవుతున్న వైద్య సదుపాయాల కోసం ఇక్కడికే పెద్ద ఎత్తున తరలి వస్తున్నారు. అయితే ఈ పురోభివృద్ధి సామాన్యుడికి ఏమేరకు అందిందనే అంశం మాత్రం ఇంకా ప్రశ్నార్థకమే. శీర్షికలవారీగా ఆయా అంశాలను పరిశీలిస్తే...

ఆయుః ప్రమాణాలు పెరిగినప్పటికీ...

ఆరోగ్యరంగంలో వచ్చిన మార్పులతో మన దేశవాసుల ఆయుఃప్రమాణం బాగానే పెరిగింది. స్వాతంత్య్రం వచ్చిన తొలి రోజుల్లో భారతీయుల ఆయుఃప్రమాణం 32



ఏళ్లు మాత్రమే. కానీ తాజాగా ఇప్పుడు 2016 నాటి లెక్కల ప్రకారం మన దేశవాసుల ఆయుఃప్రమాణం 68.3 ఏళ్లు. దీన్ని బట్టి మన ప్రజలకు మంచి ఆరోగ్యం అందుతోందనే భావన వస్తుంది. కానీ వాస్తవ పరిస్థితి మాత్రం వేరు. బొగ్గు, పెట్రోలియం, విద్యుత్ వంటి శక్తి వనరుల వినియోగాలతో క్రమంగా అన్ని రకాల కాలుష్యాలు పెరుగుతున్నాయి. ప్లాస్టిక్ వినియోగం విపరీతమైంది. శారీరక శ్రమ చేయడం నామోషీ అయ్యింది. మొక్కలు నాటకపోవడం, చెట్లు నరకడంతో అనర్థాలు పెరుగుతున్నాయి. వీటి కారణంగా ఊబకాయం, అధిక రక్తపోటు, రక్తనాళాల్లో అధిక కొలెస్ట్రాల్, డయాబెటిస్, గుండెజబ్బులు, పక్షవాతం, దీర్ఘకాలిక కిడ్నీ జబ్బుల వంటి నాన్‌కమ్యూనికబుల్ డిసీజ్‌లు బాగా పెరిగిపోయాయి. నేటి సమాజంలో పైన పేర్కొన్న జబ్బుల్లో ఏదో ఒకదానితో బాధపడే వారు ప్రతి ఇంట్లోనూ ఉన్నారంటే అది అతిశయోక్తి కాదు. దీన్ని బట్టి జబ్బులు తగ్గాయా లేక పెరిగాయా అనేది ఆలోచించాల్సిన అంశం.

మందుల లభ్యత మంచికా... చెడ్డకా?

కొన్ని కొత్త మందులు కనిపెట్టాక అవి రోగనిరోధక శక్తికి బాసటగా నిలవడంతో కొన్ని జబ్బులు పూర్తిగా అదుపులోకి వచ్చాయి. ఉదాహరణకు... మశూచీ వ్యాక్సిన్ కనిపెట్టాక ఆ రోగం పూర్తిగా మటుమాయం అయ్యింది. అలాగే అనేక రకాల వ్యాక్సిన్లు, మందుల కారణంగా ఇప్పుడు పోలియో పూర్తిగా అదుపులో ఉంది. ధనుర్వాత మరణాలు, క్షయ రోగుల సంఖ్య దాదాపుగా అదుపులోకి వచ్చింది. ప్లేగు లాంటి జబ్బులు కనబడటం లేదు. కలరా, టైఫాయిడ్ వంటి జబ్బులకు సమర్థమైన మందులు అందుబాటులో ఉన్నాయి. 70 ఏళ్ల కిందట మన దేశం అనేక ఔషధాలను దిగుమతి చేసుకునే స్థితిలోనే ఉంది. ఇప్పుడు చాలా మందులను ఎగుమతి చేసేంతగా దేశం అభివృద్ధి చెందింది. అయితే 2000 సంవత్సరంలో డబ్ల్యూటీఓ (వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్)లో చేరి మన ప్రాసెస్ పేటెంటు చట్టాన్ని ప్రాడక్ట్ పేటెంట్‌గా మార్చుకున్నందున చాలా నష్టపోయాం. అయి

నప్పటికీ మనదేశం ఇంకా మందులను ఎగుమతి చేసే పరిస్థితుల్లోనే ఉండటం విశేషం. అయితే మందుల లభ్యత ఇంత విశేషంగా ఉన్నా ఇక్కడ మన దేశ విధాన రూపకర్తలు ఆలోచించాల్సిన కీలకమైన అనేక జటిల అంశాలు ఎన్నో ఉన్నాయి. ఉదాహరణకు ప్రజలకు అవసరమైన మందులను గురించి వివరిస్తూ... 116 ఔషధాలు ఉంటే ప్రజారోగ్యానికి అవి చాలని 1975లో హాథీ కమిటీ పేర్కొంది. అయితే ఆ సంఖ్య 150గా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ చెప్పింది. అన్ని జబ్బుల వైద్య చికిత్స కోసం మొత్తం 256 మందులు అవసరమని డబ్ల్యూహెచ్ఓ చెబుతోంది. కానీ ప్రస్తుతం మన దేశ మార్కెట్‌లో 85,000 ఫార్ములేషన్లు అందుబాటులో ఉన్నాయి. వాటిలో చాలావరకు అవసరమైన, అర్థరహితమైన కాంబినేషన్లు, ప్రమాదకరమైన మందులే ఉన్నాయి. ఈ దృష్టి కోణంలో ఆలోచించినప్పుడు మందుల లభ్యత

అన్నది అభివృద్ధేనా లేక ప్రతికూల అంశమా అన్నది కీలక చర్చనీయాంశం.

వైద్యపరీక్ష ఉపకరణాల విషయంలో...

ఇక వైద్య ఉపకరణాల విషయానికి వస్తే... దాదాపు 90 శాతం చిన్న చిన్న వైద్యపరీక్ష సాధనాలను మనమే తయారు చేసుకునే స్థాయికి వచ్చాం. కానీ సీటీ స్కాన్, ఎమ్మారై, పెట్ స్కాన్ వంటి అనేక పైస్థాయి వైద్య పరీక్ష సాధనాలను మాత్రం ఇంకా విదేశాలనుంచి దిగుమతి చేసుకుంటూనే ఉన్నాం. నగర ప్రజల అవసరాలను మినహాయిస్తే... పట్టణాలు, మారుమూల గ్రామాలకు వాటి లభ్యత ఇంకా చేరువ కాలేదు. ఆ మాటకొస్తే కొన్ని జిల్లా కేంద్రాల్లోనూ అత్యున్నత స్థాయి వైద్య నిర్ధారణ పరీక్ష ఉపకరణాలు అందుబాటులో లేవు.

వైద్య విద్య - మెడికల్ కాలేజీలు...

ఈ 70 ఏళ్లలో మన దేశంలో ప్రైవేటు వైద్యకళాశాలల సంఖ్య పెరిగింది, స్వాతంత్య్రం వచ్చిన నాటికి మన దేశంలో మొత్తం 23 మెడికల్ కాలేజీలు ఉండేవి. కానీ ఇప్పుడు (2016) నాటికి వాటి సంఖ్య 439కి పెరిగింది. స్వాతంత్య్రం వచ్చిన నాటితో పోలిస్తే మెడికల్ కాలేజీల సంఖ్య దాదాపు 20 రెట్ల అభివృద్ధి కనిపిస్తున్నా ఇది సరిపోదు. ప్రస్తుతం ప్రతి 2000 మంది రోగులకు ఒక పడక మాత్రమే అందుబాటులో ఉంది. దాదాపు ప్రతి ఏడాది 50,000 మంది డాక్టర్లు అందుబాటులోకి వస్తున్నారు. అయినా ఈ సంఖ్య సరిపోదు. 2034 నాటికి 35 లక్షల పడకలు అవసరమవుతాయనేది ఒక ఉజ్జాయింపు లెక్క. ప్రజల ఆరోగ్యానికి బాధ్యత వహించేలా చేసే 'సోషల్ అండ్ ప్రివెంటివ్ మెడిసిన్' అనే అంశం మీద వైద్యవిద్యార్థులకు ప్రేమా, గౌరవం రెండూ ఉండటం లేదు. కుప్పలు తెప్పలుగా డబ్బులు సంపాదించి పెట్టే స్పెషలైజేషన్ మీదే ఇప్పుడు వైద్య విద్యార్థుల దృష్టి ఉంటోంది.

ఇక 70 ఏళ్ల వైద్య భారతాన్ని గొప్పగా ఆవిష్కరించుకుంటూ... ఇంతగా అభివృద్ధి చెందిందని మనం గొప్పలు చెప్పుకుంటున్న వేళ ఆక్సిజన్ అందక యూపీలో సుమారు 70 మంది చిన్నారులు మృతిచెందడం ఒక మాయనిమచ్చ.

- డాక్టర్ వి. బ్రహ్మారెడ్డి,
ప్రముఖ వైద్య నిపుణులు



హెల్త్ టూరిజం పెరుగుతూనే ఉన్నప్పటికీ...

ప్రస్తుతం దేశంలోని ఆసుపత్రుల్లో కార్పొరేట్ రంగ ప్రభావం విస్తృతమవుతోంది. ఆరోగ్య పర్యాటకం అనే అంశంలో ఒకనాడు దాదాపు ఏమీ లేని పరిస్థితి నుంచి ఇప్పుడు మనదేశం రూ. 19, 226 కోట్లు (మూడు బిలియన్ల అమెరికన్ డాలర్లు) ఆర్జించే స్థితిలోకి వచ్చింది. 2020 నాటి అంచనా లెక్కల ప్రకారం ఇది రూ. 51,270 కోట్లు (8 బిలియన్ యూఎస్ డాలర్లు)కు చేరనుంది. అయితే కార్పొరేట్ రంగంలో హార్ట్, లంగ్ ట్రాన్స్‌ప్లాంటేషన్స్, మూత్రపిండాల మార్పిడి చికిత్సలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. మెదడులోని అత్యంత సున్నితమైన సర్జరీలు వీలుకాని చోట్లలోనూ రేడియేషన్ ఇవ్వగల స్టీరియోటాక్టిక్ రేడియేషన్ చికిత్సలను అందించగల అత్యాధునిక స్థాయి వైద్యకేంద్రాలు ఇక్కడ కొత్తవి ఎన్నో వస్తున్నాయి. దాంతో పాశ్చాత్యదేశాలకు వెళ్లి చికిత్స చేయించుకునే చాలా మంది విదేశీయులు సైతం భారత్‌కే తరలి వస్తున్నారు. కానీ మన దేశస్తులకే వాటిని అందిపుచ్చుకునేంత ఆర్థిక స్తోమత లేదు. అంటే విదేశీయుల కరెన్సీలతో పోల్చుకున్నప్పుడు వాళ్లకు చాలా చవకగా లభ్యమయ్యే చాలా ఆధునాతన వైద్య సదుపాయాలు స్వదేశీయులకు మాత్రం అందడం లేదు.

అందరికీ ఆరోగ్యం కోసం జరగాల్సిందేమిటి?

చిన్న చిన్న అంశాలపై ప్రభుత్వాలు దృష్టి కేంద్రీకరించడం ద్వారానే చాలా ఆరోగ్యరంగంలో పెద్ద పెద్ద మార్పులు వచ్చే అవకాశం ఉంది. దాంతో సమాజమూ ఆరోగ్యంగా మారే అవకాశమూ ఉంది. ఉదాహరణకు...

- అందరికీ పుష్టికరమైన పోషకాహారం లభ్యత ద్వారా ఆరోగ్యం బాగుటుంది. అయితే సమాజంలోని 30 శాతం మందికి ఆహార లభ్యత లేని కారణంగా రోగ నిరోధక శక్తి తగ్గి జబ్బులు వస్తున్నాయి. మరో 30 శాతం మందికి ఆహారం ఎక్కువైన కారణంగా డయాబెటిస్, రక్తపోటు, ఊబకాయం వంటి వ్యాధులు వస్తున్నాయి. అందుకే అందరికీ సమతులాహారం అందేలా విధానాల రూపకల్పన జరగాలి.
- చాలా గ్రామాల్లో ఇప్పటికీ రక్షిత మంచినీళ్లు దొరకడం లేదు. దాంతో చిన్న చిన్న గ్రామాల్లోనూ 'సీసాలలో మంచినీళ్లు' కొనుక్కోవాల్సిన పరిస్థితి. కాబట్టి 'కొనుక్కోగలిగితేనే నీళ్లు' అనే ప్రస్తుత పరిస్థితి నుంచి 'ఆరోగ్యం కోసం అందరికీ నీళ్లు' అనే విధంగా ప్రభుత్వాలు సురక్షితమైన మంచినీరు అందించాలి.
- మంచినీళ్లు లభ్యం కావడం లేదు కానీ... అలాంటి చోట్ల కూడా జబ్బులను ప్రేరేపించే మద్యం, సారాయి వంటివి మాత్రం విరివిగా దొరుకుతున్నాయి. ప్రభుత్వాలే మద్యాన్ని ఒక లాభదాయకమైన ఆదాయ వనరుగా చూస్తూ, మద్యం మీద భారీగా వ్యాపారం చేస్తున్నాయి. ఇది సరికాదు. అలాగే పొగతాగడం హానికరం అనే సూచనను మరింత బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సి ఉంది.
- పనిచేసే అలవాటును మరింతగా ప్రోత్సహించాలి. పనిచేయడం వల్ల ఆదాయం వస్తుంది. ఆదాయం బాగుంటే ఆరోగ్యానికి అవసరమైన అన్ని సౌకర్యాలూ, అంశాలను కొనుక్కోవచ్చు. కానీ మనం మన పిల్లలను స్కూలు దశ నుంచే క్రమంగా శారీరక శ్రమకు దూరం చేస్తున్నాం. దాంతో పని అలవాటుతో పాటు వ్యాయామాలు సైతం కొరవడి జబ్బులు వస్తున్నాయి.

ఆహారం, నీళ్లు, పని, దురలవాట్లు దూరం చేయడం అనే ఈ ప్రాథమిక అంశాలతోనే చాలావరకు సమాజాన్ని ఆరోగ్యవంతం చేయడంతో పాటు... అనేక రుగ్మతలను మొదట్లోనే తుంచేయవచ్చు. అనేక జబ్బులను సమర్థంగా నివారించవచ్చు.

సాక్షి 70 స్వరాజ్య సప్తతి

స్వాతంత్ర్య దినోత్సవ ప్రత్యేకం

టెక్నో ఇండియా



సాంకేతిక భారతం

స్వాతంత్ర్యం వచ్చే నాటికి భారతదేశం రసం పీల్చేసిన చెరకు గెడ! వనరులన్నింటినీ ఊడ్చేసి పాలకులు బ్రిటన్‌కు తరలిస్తే.. మనకు మిగిలింది దరిద్రం.. ఆకలి! పాలపొడి, గోధుమలు, పోషకాహారం, టీకాలు.. ఇలా అప్పట్లో మనం దిగుమతి చేసుకోని వస్తువు లేదు. మరి ఇప్పుడు.. మన తిండి మనమే పండించుకుంటున్నాం. పాల ఉత్పత్తిలో ఒకటవ స్థానానికి ఎదిగాం. హాలీవుడ్ సినిమా బడ్జెట్ కంటే తక్కువ ఖర్చుతో కోటానుకోట్ల మైళ్ల దూరంలో ఉన్న అరుణ గ్రహాన్ని అందుకోగలిగాం! శాస్త్ర, పరిశోధన రంగాలపై నాటి పాలకులు దూరదృష్టితో పెట్టిన నమ్మకమిప్పుడు ఫలితాలిస్తోంది. ప్రపంచస్థాయి విశ్వవిద్యాలయాల జాబితాలో భారతీయ సంస్థలకు స్థానం లేకపోవచ్చునేమో గానీ... టాప్ -5 టెక్ కంపెనీలను నడుపుతున్నది మాత్రం మనవాళ్లే!

అణు విద్యుత్తు...

దేశ విద్యుదుత్పత్తిలో అణుశక్తి వాడకం నాలుగైదు శాతానికి మించకపోవచ్చుగానీ.. దేశ రక్షణ అవసరాల దృష్ట్యా చూస్తే ఈ రంగంలో మన సాధన ఆషామాషీ ఏం కాదు. శాంతియుత ప్రయోజనాలకు మాత్రమే అణుశక్తిని వాడతామని అంతర్జాతీయ వేదికలపై ఎన్ని వాగ్దానాలు చేసినా పాశ్చాత్య దేశాలు మనల్ని నమ్మకపోవడమే కాదు.. వీళ్ల చేతిలో అణుశక్తి పిచ్చోడి చేతిలో రాయి చందమన్న తీరులో హేళన చేసిన సందర్భాలూ అనేకం. ఈ నేపథ్యంలోనే హోమీ జహంగీర్ బాబా వంటి దార్శనికుల కృషి ఫలితంగా భారత అణుశక్తి కార్యక్రమం మొదలైంది. దేశంలో విస్తృతంగా అందుబాటులో ఉన్న థోరియం నిల్వలను సమర్థంగా వాడుకోవడం లక్ష్యంగా ఈ మూడంచెల కార్యక్రమం మొదలైంది. పరిమితస్థాయిలో ఉన్న సహజ యురేనియం నిల్వలతో ప్రెషరైజ్డ్ హెవీవాటర్ రియాక్టర్లను అభివృద్ధి చేసి విద్యుత్తు అవసరాలు తీర్చుకోవడం మొదటి దశ కాగా.. ఈ దశలో వ్యర్థంగా మిగిలిపోయే ప్లుటోనియంను మెటల్ ఆక్సైడ్‌ల రూపంలో ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్ల ద్వారా విద్యుదుత్పత్తికి వాడుకోవడం రెండో దశ. ప్రపంచ నిల్వలో నాలుగో వంతు ఉన్న థోరియం ఇంధనంగా పనిచేసే అడ్వాన్స్‌డ్ హెవీ వాటర్ రియాక్టర్లను అందుబాటులోకి తేవడం మూడోదశ. అణు ఒప్పందంతో ప్రస్తుతం మనకు ఇతరదేశాల నుంచి యురేనియం చౌకగా అందుతున్న నేపథ్యంలో మూడోదశ అణు కార్యక్రమం అమలయ్యేందుకు ఇంకో 15 ఏళ్లు పట్టవచ్చు.

సమాచార రహదారిపై రయ్యి మంటూ..

''అరువు తెచ్చుకున్న టెక్నాలజీల ఆధారంగా గొప్ప దేశాలను తయారు చేయలేము'' ఈ మాటన్న శాస్త్రవేత్త పేరు విజయ్ పురంధర భట్కర్! ఈయన ఎవరో మనలో చాలామందికి తెలియకపోవచ్చుగానీ.. 'పరమ్ 8000' పేరుతో దేశంలోనే మొట్టమొదటి సూపర్‌కంప్యూటర్‌ను తయారు చేసి ఒకరకంగా ఐటీ రంగానికి బాటలు వేసిన వ్యక్తి అని చెప్పుకోవచ్చు. 1960లలోనే పాశ్చాత్యదేశాల్లో కంప్యూటర్లు అందుబాటులోకి వచ్చేశాయి.. మనకు మాత్రం 80లలోగానీ తెలియలేదు. అయితే ఆ తరువాతి కాలంలో మాత్రం ఈ రంగంలో మనం అపారమైన ప్రగతినే సాధించాం. 1967లో టాటా సంస్థ తొలి సాఫ్ట్‌వేర్ ఎగుమతుల కంపెనీని మొదలుపెట్టినా.. 1991లో డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికాం దేశవ్యాప్తంగా సాఫ్ట్‌వర్ టెక్నాలజీ పార్కుల ఏర్పాటుతో ఐటీ ప్రస్థానం వేగమందుకుంది.

1998 నాటికి స్థూల జాతీయోత్పత్తిలో ఐటీ వాటా కేవలం 1.2 శాతం మాత్రమే ఉండగా.. 2015 నాటికి ఇది 9.5 శాతానికి పెరిగిపోయిందంటేనే పరిస్థితిని మనం అర్థం చేసుకోవచ్చు. దేశంలోని యువతకు ఈ రంగం సృష్టించిన ఉపాధి అవకాశాల గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన అవసరమే లేదు.

అరచేతిలో ప్రపంచం.. సెల్‌ఫోన్!

ఇంటికి టెలిఫోన్ కావాలంటే.. నెలల తరబడి వెయిటింగ్ లిస్ట్‌లో ఉండాల్సిన కాలం నుంచి అనుకున్నదే తడవు ప్రపంచాన్ని మన ముందు తెచ్చే సెల్‌ఫోన్ల వరకూ టెలికమ్యూనికేషన్ల రంగంలో దేశం సాధించిన ప్రగతి అనితర సాధ్యమంటే అతిశయోక్తి కాదు. దేశ జనాభా 130 కోట్ల వరకూ ఉంటే.. మొబైల్‌ఫోన్ కనెక్షన్లు 118 కోట్ల వరకూ ఉండటం గుర్తించాల్సిన విషయం. కేవలం సమాచార సాధనంగా మాత్రమే కాకుండా.. ఉత్పాదకతను పెంచుకునేందుకు తద్వారా ఎక్కువ ఆదాయం ఆర్జించేందుకు అవకాశం కల్పించిన సాధనంగా మొబైల్‌ఫోన్‌ను సామాన్యుడు సైతం గుర్తిస్తున్నాడు. ఆర్థిక సరళీకరణల వరకూ ప్రభుత్వం అధిపత్యంలోనే నడిచిన టెలికమ్యూనికేషన్ల శాఖ.. ఆ తరువాత కార్పొరేటీకరణకు గురికావడం.. ప్రైవేట్ సంస్థలు రంగంలోకి దిగడంతో వినియోగదారులకు మేలు జరిగింది.

- ప్రణవ మహతి

హేతువుకు చోటు కావాలి!

శాస్త్ర, సాంకేతిక రంగాల్లో దేశం సాధించిన ప్రగతి మనందరికీ గర్వకారణమే. అందులో సందేహమేమీ లేదు. అయితే అదే సమయంలో మన రాజ్యాంగం నిర్దేశించిన ఆదేశిక సూత్రాల్లో ఒకటైన శాస్త్రీయ దక్పథం లేమి పౌరులుగా మనకు అంత శోభనిచ్చేది మాత్రం కానేకాదు. భారతీయ శాస్త్రవేత్తలకు గత 85 ఏళ్లలో నోబెల్ బహుమతి రాకపోయేందుకు ఇదే ప్రధాన కారణమని పద్మభూషణ్.. దివంగత పుష్ప మిత్ర భార్గవ వ్యాఖ్యానించడం వాస్తవ పరిస్థితికి అద్దం పడుతుంది. మనిషి తయారు చేసే కంప్యూటర్‌ను తొలిసారి ఆన్ చేస్తూ కొబ్బరికాయలు కొట్టడం.. రాకెట్ ప్రయోగాలకు ముందు దేవాలయాల్లో పూజలు ఈ శాస్త్రీయ దృక్పథ లేమికి అద్దం పట్టేవి. మతం ఒక విశ్వాసం. దానికి శాస్త్రాన్ని జోడించడం అంత సరికాదన్నది కొంతమంది శాస్త్రవేత్తల అభిప్రాయమైతే.. మత విశ్వాసం తమకు సానుకూల దక్పథాన్ని అలవరచి.. చేసే పని విజయవంతమయ్యేందుకు దోహదపడితే ఎలా తప్పు పడతారని ఇంకొందరు అంటూ ఉంటారు. అవయవ మార్పిడి పురాణాల్లోనే ఉందని.. కౌరవులు కుండల్లో పుట్టారు కాబట్టి.. అప్పటికే టెస్ట్‌ట్యూబ్ బేబీల టెక్నాలజీ ఉందని వాదించడం శాస్త్రీయ దృక్పథం ఎంత మాత్రం అనిపించుకోదు. పురాణ కాలంలోనే విమాన నిర్మాణ శాస్త్రం ఉందని 102వ జాతీయ సైన్స్ కాంగ్రెస్‌లో ఒక పరిశోధన వ్యాసం ప్రచురితమవడం ఎంత దుమారానికి దారితీసిందో తెలియంది కాదు. ఒకవేళ ఇవన్నీ నిజంగానే ఉన్నాయని కొందరు నమ్మితే.. వాటిని ఈ కాలపు ప్రమాణాలతో రుజువు చేయాల్సిన బాధ్యతా వారిపైనే ఉంటుంది. అలా కాకుండా కేవలం ప్రకటనలకు పరిమితమవడం.. తర్కబద్ధమైన విశ్లేషణకు తావివ్వకపోవడం సరికాదు.

అంతరిక్షాన్ని జయించాం...

1963 నవంబరు 21వ తేదీకి ఓ ప్రత్యేకత ఉంది. తిరువనంతపురం సమీపంలోని తుంబా ప్రాంతంలోని ఒక చర్చి కార్యశాలగా... ఆ పక్కనే ఉన్న బిషప్ రెవరెండ్ పీటర్ బెర్నర్డ్ పెరీరియా ఇల్లే ఆఫీసుగా.. సైకిళ్లు, ఎద్దుల బండ్లే రవాణా వ్యవస్థలుగా భారత అంతరిక్ష ప్రయోగాలకు శ్రీకారం పడింది ఈ రోజునే. సాంకేతిక పరిజ్ఞానం విషయంలో విదేశీ సాయం ఏమాత్రం లేకుండా... విక్రం సారాభాయ్, ఏపీజే అబ్దుల్ కలాం వంటి దిగ్గజాలు మొదలుపెట్టిన ఈ కార్యక్రమం నేడు ఎంత బహుముఖంగా విస్తరించిందో.. విస్తరిస్తూ ఉందో మన కళ్లముందు కనిపిస్తూనే ఉంది. అంతరిక్ష ప్రయోగాలను ఆధిపత్య పోరు కోసం కాకుండా జన సామాన్యుడి అవసరాలు తీర్చేందుకు మాత్రమే ఉపయోగిస్తామన్న గట్టి వాగ్దానంతో మొదలైన ఇస్రో దశలవారీగా ఎస్ఎల్వీ, పీఎస్ఎల్వీ, జీఎస్ఎల్వీ రాకెట్ల దశకు చేరుకుంది. టెలిఫోన్లు, టీవీ కార్యక్రమాలు, ప్రకృతి వనరుల నిర్వహణ, విపత్తు సమయాల్లో ఆదుకునేందుకు ఇలా.. అనేక రంగాల్లో అంతరిక్ష ప్రయోగాలు మనకు అక్కరకొస్తున్నాయి. ఇవన్నీ ఒక ఎత్తు అయితే.. చంద్రయాన్ -1, మంగళ్‌యాన్ ప్రయోగాలు మరో ఎత్తు. సాంకేతిక పరిజ్ఞానం విషయంలో మనం ఎవరికీ తీసిపోమని ప్రపంచానికి చాటి చెప్పినవి ఇవే. పోఖ్రాన్ అణు పరీక్షలను నిరసిస్తూ అమెరికా క్రయోజెనిక్ ఇంజిన్ల టెక్నాలజీ మనకు దక్కకుండా రష్యాను నిలువరించినా.. కొంచెం ఆలస్యంగానైనా అదే ఇంజిన్‌ను మనం సొంతంగా అభివృద్ధి చేసుకోవడం భారతీయులుగా గర్వించదగ్గ విషయమే.






మహా మహిళ

మహిళా భారతం

స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు అవుతోంది.. ఇన్నేళ్ల మహిళా ప్రగతి గురించి మాట్లాడుకుందాం. ముందు సానుకూలతల నుంచి మొదలుపెడదాం! రాజ్యాంగం మహిళలకు కల్పించిన సమాన హక్కులు చారిత్రాత్మకం. దీనికోసం ఇతర దేశాల్లో చాలా పోరాటాలే జరిగాయి. జరుగుతున్నాయి కూడా! అయితే మన దగ్గరా ఇవి అంత ఆషామాషీగా ఏమీ రాలేదు. జాతీయోద్యమంలో స్వతహాగా మహిళలు చూపిన చొరవ, వహించిన నేతృత్వమే తర్వాత రాజ్యాంగంలోని సమానహక్కులకు ప్రాతిపదిక, ప్రేరణ అయింది. కుల, మత, జాతి, వర్గ విభేదాలకు అతీతంగా జాతీయోద్యమం చూపిన స్ఫూర్తి, చాటిన విలువ సమానత్వమే. అదే రాజ్యాంగంలో ప్రతిఫలించింది. రాజకీయాల్లో మహిళలు సాధించిన సమానత్వం అనగానే ప్రధాని, రాష్ట్రపతి, లోక్‌సభ స్పీకర్లు, ముఖ్యమంత్రులు, గవర్నర్లుగా పనిచేసిన మహిళానేతలు గుర్తుకొస్తారు. ఇంకెందరో రాష్ట్ర, కేంద్ర కాబినెట్లలో మంత్రులుగా బాధ్యతలు నిర్వర్తించారు. 33 శాతం నుంచి యాభై శాతం రిజర్వేషన్‌తో స్థానిక ప్రభుత్వాలలో కూడా మహిళలు అధికారంలో పాలుపంచుకుంటున్నారు. మొదట్లో పురుషులే వారి తరఫున నిర్ణయాలు తీసుకున్నా ఇప్పుడు స్వతంత్ర నిర్ణయాలు తీసుకునే సమర్థులుగా మహిళలు తమ ఉనికిని చాటుతున్నారు. అన్ని రంగాల్లో రాణిస్తున్నారు.

1970ల్లో మొదలైన స్త్రీవాద ఉద్యమం మధ్యతరగతి కుటుంబాల్లోని స్త్రీలకు ప్రశ్నించడం నేర్పింది. వారి భాగస్వామ్యాన్ని పెంచింది. బడ్జెట్‌లో ఏయే శాఖలు స్త్రీ సంక్షేమానికి ఎంతెంత కేటాయించాయని అడిగేలా చేసింది . చివరకు మహిళల కోసం సపరేట్ బడ్జెట్ ఏర్పాటుకు ప్రధాన కారణమైంది . చాలా దేశాలు సాధించలేని మనకు మాత్రమే సొంతమైన ఘనత ఇది. తదుపరి 1990 దశకంలో దేశంలోని చాలా ప్రాంతాల్లో పరిచయమైన స్వయం సహాయక గ్రూపులు కూడా మహిళా సాధికారతకు ఎంతో తోడ్పడ్డాయి. అనేక చోట్ల పని కోసం కాక ఒక మీటింగ్‌కోసం స్త్రీలు ఇంటి నుంచి బయటకు వచ్చే వీలు కల్పించాయి. తమ గురించి చర్చించుకునే వేదికనిచ్చాయి. మహిళలంతా ఏకమవడానికి ఉపయోగపడ్డాయి. ఇవికాక సారాకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమాలు కూడా మహిళా ఐక్య శక్తికి, సాధించిన విజయానికి నిదర్శనాలే.



ఇవన్నీ ఒకెత్తయితే స్త్రీలకు సంబంధించి చట్టాల్లో మార్పు తెచ్చుకోగలగడం గర్వించదగ్గ పరిణామం! డొమెస్టిక్ వయొలెన్స్ యాక్ట్, యాంటిడౌరీ యాక్ట్, క్రిమినల్ లా అమెండ్‌మెంట్ యాక్ట్, నిర్భయ యాక్ట్, పోక్సో (ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఎగైనెస్ట్ సెక్సువల్ వయొలెన్స్ ఆఫెన్సెస్) మొదలైన ఎన్నో కీలకమైన చట్టాలు మహిళల సమానత్వం, సాధికారత గురించి పాటుపడేవే! అయితే ఇవన్నీ అవలీలగా వచ్చినవి కావు. ఎన్నో పోరాటాల వల్ల చేకూరిన విజయాలు.

వీటితోనే అన్నీ సాధించేసినట్టా? కాదు. ఇంకా పోరాడాల్సిన అంశాలు చాలా ఉన్నాయి. ఎక్కడెక్కడ సమస్యలు, సవాళ్లున్నాయో ఆ రంగాలన్నిటినీ పరిశీలిద్దాం. ఉదాహరణకు కార్మికశక్తి (లేబర్‌ఫోర్స్)లో మహిళాభాగస్వామ్యం చూస్తే 25 శాతమే ఉంది. పురుషుల భాగస్వామ్యం 75 శాతం. వర్క్‌ఫోర్స్‌లో స్త్రీల భాగస్వామ్యం ఇంత తక్కువగా ఎందుకు ఉంది? నేను చెప్పేది పెయిడ్ లేబర్ ఫోర్స్ గురించే. ఎందుకంటే ఇంట్లో చేసే పనికి లెక్కేలేదు. లెక్కకట్టలేరు కూడా.

మహిళల పై హింస, మద్యానికి బానిసలైన పురుషుల పేద కుటుంబాల పరిస్థితీ చాలా దారుణంగా ఉంది. పిల్లల చదువు మొదలు ఇంటిని నడిపే బాధ్యత దాకా ఆర్థికభారం స్త్రీలదే. అదీగాక మొగుళ్ల ఆరోగ్యం, వీళ్ల ఆరోగ్యం గురించి కూడా ఆ ఆడవాళ్లే ఆలోచించాలి, చూసుకోవాలి. వీటిన్నటికీ తోడు గృహ హింస ఒకటి. అదనంగా అప్పుల కష్టాలు. మద్యం ద్వారా ఆదాయాన్ని సమకూర్చుకోవాలనుకునే ప్రభుత్వాల ఆరాటం ఈ స్త్రీల ప్రాణానికి సంకటంలా మారుతున్నాయి. ఇలాంటప్పుడే ఏ సమానత్వం గురించి మనం పోరాడుతున్నామో ఆ సమానత్వానికి అర్థమే లేకుండా పోతుందనిపిస్తోంది. ఇదేమీ అట్టడుగు వర్గాలకే పరిమితమైందికాదు. మధ్యతరగతిలోనూ సర్వసాధారణం!

విద్యారంగానికి వస్తే... 65 శాతం మంది అబ్బాయిలు పదవ తరగతి పూర్తిచేసుకుంటుంటే అమ్మాయిల్లో కేవలం 35 శాతం మందే పది దాటగలుగుతున్నారు. ఈ డ్రాప్ అవుట్స్‌కి, సమాజంలో ఉన్న లింగ వివక్షకు సంబంధం లేకపోలేదు. బాల్య వివాహాలు కూడా మరో కారణం. బేటీ బచావో, బేటీ పడావో, కళ్యాణ లక్ష్మి అంటూ కార్యక్రమాలు పెడుతున్నాం. తల్లిదండ్రులకు ఆడపిల్ల పెళ్లి భారం తగ్గించాలనే ఉద్దేశంతో మొదలైన ఈ పథకం వల్ల మంచికన్నా చెడే ఎక్కువ. కోట్ల రూపాయలను కళ్యాణ లక్ష్మికి కేటాయించే బదులు ఆ డబ్బును ఆడపిల్ల చదువుకు పెడితే అమ్మాయిలకు ఆర్థికస్వావలంబనైనా చేకూరుతుందని ఒక సదస్సులో బాలికలు డిమాండ్ చేశారు. చదువుకునేందుకు సౌకర్యాలు విస్తృతం చేయాలని, ఉచితంగా బస్‌పాస్‌లు ఇవ్వాలని, హాస్టల్స్‌పెంచాలని, అమ్మాయిలకు భద్రత కల్పించాలని నినదించారు.

మధ్యతరగతికి వస్తే... స్త్రీ, పురుషులిద్దరూ పనిచేస్తేకాని గడవని పరిస్థితులు ఇప్పుడు. ఇద్దరూ బయటకు వెళ్లి పనిచేస్తున్నప్పుడు ఆ ఇద్దరూ ఇంట్లో పనిని కూడా సమానంగా పంచుకోవాలి. ఆ సంప్రదాయం మనకు ఇంకా రాలేదు. మగవాళ్లు డొమెస్టిక్ వర్క్‌ను కూడా సమానంగా షేర్‌చేసుకోవాలి. వంట దగ్గర్నుంచి పిల్లలను చూసుకోవడం వరకు ప్రతిపనిని సమానంగా పంచుకోవాలి. ఇక పోతే పార్లమెంటు, అసెంబ్లీలలో కూడా మహిళా ప్రాతినిధ్యం పెరగాలి. లోక్‌సభలో 33 శాతం రిజర్వేషన్ కావాలని ఏళ్ల తరబడి అడుగుతున్నా అంగుళం కూడా ముందుకు కదల్లేదు. మహిళ ఆరోగ్య సమస్యలు, ఉపాధి, రక్షణ, విద్య సౌకర్యాల మీద దృష్టి సారించాలి.

మొత్తమ్మీద రాజ్యాంగ నిర్మాతలు ఏ సదుద్దేశంతో పౌరులందరికి సమానహక్కులు పొందుపరిచారో వాటిని కాపాడుకునే బాధ్యత మనందరిపైనా ఉంది. పురుషాధిక్య భావజాల వ్యతిరేక పోరాటం అంటే పురుషులను వ్యతిరేకించడం కానేకాదు. స్త్రీలతో కలిసి పురుషులు ఈ పోరాటానికి సిద్ధంకావడమని. అలా ఐక్యపోరాటంతో స్త్రీ, పురుష సమానతవ సాధిద్దామని ఈ సందర్భంగా ప్రతిన బూనుదాం.

- శాంతాసిన్హా, విద్యావేత్త,
రామన్ మెగసేసె అవార్డు గ్రహీత

అంబేద్కర్ దీప్తి

దళిత భారతం

దళితుల విముక్తికి.. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌కు మధ్య విడదీయలేని సంబంధం 20వ శతాబ్దంలోనే మొదలుకాగా.. అది ఇప్పటికీ కొనసాగుతోంది. అంబేద్కర్ భావజాలమొక్కటే తమను ముందుకు తీసుకెళ్లగలదన్న దశకు దళిత ఉద్యమం చేరుకుంది. అసమానతలు బలంగా వేళ్లూనుకున్న భారతీయ సమాజంలో నిరంతరం సమానత్వం కోరుతూండటమే దళిత సాధికారత.

సుమారు 500 ఏళ్ల క్రితం దళితుల విముక్తి కోసం భక్తి ఉద్యమం ద్వారా తొలి ప్రయత్నం జరిగింది. దేవుడి ముందు అందరూ సమానమేనని.. గుడి, పూజారీ వంటి మధ్యవర్తుల అవసరం లేదన్న భావనతో మొదలైన భక్తి ఉద్యమనం తరువాతి కాలంలో భిన్న వర్గాలు, మతాలుగా విడిపోయాయి. బసవణ్ణను ఆరాధించేవారు లింగాయతుల్లో వెనుకబడిన తరగతివారిగా మారిపోతే.. రవిదాస్‌ను అనుసరించే వారు రవిదాసీల పేరుతో దళితులుగా రూపాంతరం చెందారు. కబీర్‌ను పూజించే వారు కబీర్ పంతి పేరుతో దళితులయ్యారు. మొత్తమ్మీద చూస్తే భక్తి ఉద్యమం సమాజంలో సమానత్వం తేవడంలో విఫలమైందని చెప్పాలి.



20వ శతాబ్దంలో మహార్, మాల, పల్లన్, పరాయణ్, పులయ, హోలియా, దుషాద్ వర్గాల వారికి స్థానిక పాలేగాళ్లు, రాజుల సైనిక దళాల్లో ప్రాతినిధ్యం లభించడంతో దళిత అభ్యున్నతిపై కొన్ని ఆశలు రేకెత్తాయి. ఛత్రపతి శివాజీ సైన్యంలో మహార్లను ప్రాతినిధ్యమున్న విషయం తెలిసిందే. అంతేకాకుండా సైనికులుగా తమ ధీరత్వం సామర్థ్యాలతో బ్రిటిష్ పాలకులనూ మెప్పించడంతో తమకు మరిన్ని అవకాశాలు అందుబాటులోకి వస్తాయని దళితులు ఆశించారు. క్రైస్తవ మిషనరీల రాక కూడా ఈ విషయంలో పెద్ద భూమికనే పోషించింది. ఆది ఆంధ్ర, ఆది హిందు, ఆది ద్రావిడ, ఆది కర్ణాటక ఉద్యమాలు, పంజాబ్‌లో ఆది ధార్మి ఉద్యమం 20వ శతాబ్దం తొలి దశకాల్లో వచ్చాయి. ఆది ఆంధ్రులను వర్గీకరించి ఒకశాతం రిజర్వేషన్ కల్పించేందుకు 2000లో జరిగిన ప్రయత్నం వారి ఉనికినే ప్రశ్నార్థకం చేసింది.

దళితుల విముక్తి కోసం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మూడు వ్యవస్థలతో సంప్రదింపులు జరుపుతూ వచ్చారు. 1947 వరకూ దేశాన్ని ఏలిన బ్రిటిష్ పాలక వర్గం ఇందులో ఒకటైతే.. ఇంకోకటి మహాత్మగాంధీ! మహాత్మా గాంధీ వ్యతిరేకించినప్పటికీ 1932 నాటి రౌండ్ టేబుల్ సమావేశాలు, పూనా ఒప్పందాల ద్వారా చట్టసభల్లో దళితులకు కొన్ని సీట్లు రిజర్వ్ చేసే అవకాశం కల్పించాయి. వైస్రాయ్స్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడిగా (1942 – 1946) అంబేద్కర్ దళితులకు ఉద్యోగాల్లోనూ రిజర్వేషన్లను ప్రవేశపెట్టగా అవి ఇప్పటికీ కొనసాగుతూ ఉన్నాయి. 1944లో అంబేద్కర్ ప్రవేశపెట్టిన పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్ పథకం కూడా ఇప్పటికీ కొనసాగుతోంది. నెహ్రూ కేబినెట్‌లో న్యాయశాఖ మంత్రిగా తొలి రాజ్యాంగ సవరణ ద్వారా రాజ్యాంగంలోని ఆర్టికల్ 15 (4) రూపంలో విద్యాసంస్థల్లో దళితులకు సీట్లు రిజర్వ్ చేయించిన ఘనత కూడా అంబేద్కర్‌దే. ఇక అంబేద్కర్ పోరాడిన మూడో వ్యవస్థ హిందూమతం. విపరీతమైన విమర్శల తరువాత 1956లో అంబేద్కర్ బౌద్ధమతాన్ని స్వీకరించారు. అదే సంవత్సరం మహా పరినిర్వాణం చెందారు.

స్వాతంత్ర్యం తరువాత దేశంలో దళిత ఉద్యమం, సాధికారత అన్నవి అంబేద్కర్ సృష్టించిన రాజ్యాంగ నిబంధనల సాయంతోనే నడుస్తున్నాయి. చట్టసభల్లో దళితుల రిజర్వ్‌డ్ సీట్లకు 1960తోనే ముగింపు పలకాల్సి ఉండగా జవహరలాల్ నెహ్రూ కొనసాగించాలని నిర్ణయించారు. ఆ తరువాత ఇందిరాగాంధీ తదితరులూ నెహ్రూ మార్గాన్ని అనుసరించాల్సి వచ్చింది. 2017 నాటికీ కొనసాగుతున్న ఈ రిజర్వేషన్లను ఇప్పుడు తొలగించడం, సవరించడం దాదాపుగా అసాధ్యం.

1955లో అస్పృశ్యతపై నిషేధంతో వచ్చిన 'ద అన్‌టచబిలిటీ అఫెన్సెస్ యాక్ట్', 1976 నాటికి పౌరహక్కుల పరిరక్షణ చట్టంగా మారిపోయింది. దళిత ఉద్యమం కారణంగా 1989లో ఎస్సీ, ఎస్టీ ప్రివెన్షన్ ఆఫ్ అట్రాసిటీస్ చట్టం రాగా కె.రాజు, సిరివెళ్ల ప్రసాద్ వంటి వారి రెండు దశాబ్దాల ఉద్యమం ఫలితంగా 2013లో ఈ చట్టానికి శక్తిమంతమైన మార్పులు, చేర్పులు చోటు చేసుకున్నాయి. పారిశుద్ధ్య కార్మికుల హక్కులు, మనుషులతో పారిశుద్ధ్య పనులు చేయించడంపై బెజవాడ విల్సన్ నిరంతర పోరు కారణంగా 2013లో పారిశుద్ధ్య కార్మికుల పునరావాస చట్టం వచ్చాయి.

దాదాపు 70 ఏళ్ల దళిత ఉద్యమంలో అత్యున్నత ఘట్టం 2013లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎస్సీ, ఎస్టీ, గిరిజనుల కోసం ప్రత్యేకంగా ఉప ప్రణాళికలను అమలు చేయడం. సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్ ఆధ్వర్యంలో దళిత ఉద్యమకారుడు, జర్నలిస్ట్ మల్లెపల్లి లక్ష్మయ్య పదిహేనేళ్లపాటు జరిపిన పోరాటం ఫలితమిది. తాజాగా 2017 కేంద్ర బడ్జెట్ తరువాత తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ చట్టంలోనూ తగు మార్పులు చేసేలా లక్ష్మయ్య జాగ్రత్తలు తీసుకున్నారు.

అయినా దళితులపై అత్యాచారాలు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. అంటరానితరం, వివక్ష పలు రూపాల్లో ఇప్పటికీ అస్తిత్వంలో ఉన్నాయి. ఆర్థిక సరళీకరణలు నాణ్యమైన విద్య, ఉపాధి అవకాశాలను ప్రభుత్వ రంగం నుంచి దూరం చేయగా దళితులకు ఈ రెండూ దక్కడం దుర్లభమవుతోంది. ఏడు దశాబ్దాల తరువాత పరస్పర విరుద్ధ పరిస్థితులన్న దశకు చేరుకున్నాం. దళిత బాలిక టీనా దాబీ ఐఏఎస్ పరీక్షల్లో తొలి ర్యాంకు సాధించినా.. గరగపర్రు లాంటి సంఘటనలు అత్యద్భుతమైన రాజ్యాంగం, చట్టాలు ఉన్నప్పటికీ దళితుల విముక్తికి 70 ఏళ్ల సమయం చాలా తక్కువన్న అంశాన్ని సమాజానికి, పాలకవర్గాలకు గుర్తు చేస్తూనే ఉంటుంది.

- రాజశేఖర్ వుండ్రు, ఐఏఎస్
(రచయిత నేషనల్ లా స్కూల్ నుంచి అంబేద్కర్‌పై పీహెచ్‌డీ చేశారు)

వాణిజ్య భారతం

లైసెన్స్ రాజ్ టు ఆన్‌లైన్ రాజ్



సంస్కరణలతో తేడా వచ్చేసింది...

ఆర్థిక సంస్కరణల నేపథ్యంలో పెద్దఎత్తున విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు తరలివస్తున్నాయి. టెలికం, సాఫ్ట్‌వేర్, ఫార్మా, ఆటోమొబైల్స్ తదితర రంగాల్లో అనువైన పరిస్థితులు, నైపుణ్యం ఉండటంతో 2000–2010 మధ్యకాలంలో 138 బిలియన్ డాలర్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు భారత్‌కు తరలివచ్చాయి.

- గత 25 సంవత్సరాల్లో తలసరి ఆదాయం 500 డాలర్ల నుంచి 1600 డాలర్లకు పెరిగింది. ప్రస్తుత వృద్ధి రేటు ప్రకారం రానున్న 25 సంవత్సరాల్లో తలసరి ఆదాయం 10,000 డాలర్లకు పెరుగుతుందని అంచనా.
- దారిద్ర్యరేఖకు దిగువనున్న జనాభా శాతం 45 నుంచి 21.9కి తగ్గింది (2011 గణాంకాలు) పట్టణాల మురికివాడల్లో నివసించే జనాభా శాతం 55 నుంచి 24కు తగ్గింది. (2014 గణాంకాలు)

* * *

''జే! నాతో ఎప్పుడూ లాభం గురించి మాట్లాడొద్దు. అదో పనికిమాలిన మాట''
– ఒకానొక సందర్భంలో ప్రభుత్వ కంపెనీలు కూడా లాభాల్లోకి రావాలని జేఆర్‌డీ ...

విదేశీ కరెన్సీకి కటకట కాబట్టే...

విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు

1969... బ్యాంకుల ప్రభుత్వం చేతికి!

జీడీపీ: 10వేల కోట్ల నుంచి కోటి కోట్లకు!

125 లక్షల కోట్ల స్టాక్ మార్కెట్!

చెల్లింపుల సంక్షోభాల్ని దాటాం ఇలా...

ఐదేళ్లు... ఒకో థీమ్!!

రూపాయి విలువ మూడుసార్లు తగ్గించాం!!

అన్నం గెలిచింది... అన్నదాత ఓడుతున్నాడు



రైతు భారతం

రైతు కుటుంబం ఆదాయం ఎంత?

మన దేశంలోని రైతుల్లో 85 శాతం చిన్న, సన్నకారు రైతులే. ఆర్థిక సర్వే 2016–17 ప్రకారం 17 రాష్ట్రాల్లో సగటు రైతు కుటుంబాల సగటు వార్షిక ఆదాయం రూ. 20 వేలు (అంటే.. నెలకు రూ. 1,666). నేషనల్ శాంపిల్ సర్వే తాజా అంచనాల ప్రకారం దేశంలో సగటు రైతు కుటుంబం నెల ఆదాయం రూ. 6,436 (వ్యవసాయేతర పనుల ద్వారా వచ్చే రూ. 3,345తో కలిపి).

1970 - 2015
మద్దతు ధర పెరుగుదల ఎన్ని రెట్లు?

రైతులకిచ్చే ఆహార ధాన్యాల (గోధుమ) ధర:
19 రెట్లు

ఉపాధ్యాయుల వేతనాలు:
280 & 320 రెట్లు

ప్రభుత్వోద్యోగుల జీతాలు:
120 & 150 రెట్లు


నిస్సహాయ స్థితి.. ఆత్మహత్యలు..

అంతకుముందు పూర్తిస్థాయి ఉత్పత్తి ఉత్పత్తిదారునిగా వెలిగిన రైతు, తన అస్థిత్వాన్ని క్రమంగా కోల్పోతున్నాడు. తాను కూడా ఆహారోత్పత్తులను మార్కెట్‌లో కొనుక్కునే వినియోగదారునిగా మారాడు. కనీసం 5 వేల ...

క్వింటా ధాన్యం సాగు ఖర్చు రూ. 3,237 కేంద్ర ప్రభుత్వ మద్దతు ధర రూ. 1,550!

మన దేశంలో రైతులు చాలా రకాల పంటలు పండిస్తారు. కానీ, కేంద్ర ప్రభుత్వం 24 రకాల పంటలకు కనీస మద్దతు ధర (ఎం.ఎస్.పి.) నిర్ణయిస్తుంది. ఇందులో ధాన్యం, గోధుమలను మాత్రమే ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. శాంతకుమార్ కమిటీ నివేదిక ప్రకారం 6% రైతులకు మాత్రమే ఎం.ఎస్.పి. వల్ల లబ్ధి కలుగుతోంది. ఏ యే పంటల ఉత్పత్తికి ఎంత ఖర్చవుతున్నదీ ప్రతి ఏటా రాష్ట్ర ప్రభుత్వాలు లెక్కలు సేకరించి, కేంద్రానికి నివేదిస్తాయి. అయితే, చాలా సందర్భాల్లో ఉత్పత్తి వ్యయం కన్నా తక్కువగానే కనీస మద్దతు ధరను ప్రభుత్వం నిర్ణయిస్తున్నది!

ఉదాహరణకు.. 2017–18కి గాను తెలంగాణ రాష్ట్రంలో సాధారణ రకం క్వింటాలు వరి ధాన్యాన్ని పండించడానికి రూ. 1,495లు ఖర్చవుతుందని రాష్ట్ర ప్రభుత్వం అంచనావేసి, కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ. 3, 237 నిర్ణయించాలని కేంద్రాన్ని కోరింది. కేంద్రం రూ. 1,550 మద్దతు ధరగా ప్రకటించింది. పత్తి (మీడియం) ఉత్పత్తి వ్యయం క్వింటాలుకు రూ. 4,625 అవుతుందని రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసి, రూ. 8,005 ధర నిర్ణయించాలని కోరింది. కేంద్రం రూ. 4,020గా నిర్ణయించింది.



ఆహార భద్రతనిచ్చిన హరిత విప్లవం..

వాణిజ్య పంటలతో చుట్టుముట్టిన సమస్యలు

పంజాబ్‌లోనూ.. రైతుల ఆత్మహత్యలు..

దేశంలో గత 21 ఏళ్లలో 3.10 లక్షల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. వర్షాధార సేద్యం, కరువు కాటకాలు లేని చోట్ల కూడా రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. భారతీయ హరిత విప్లవానికి పంజాబ్ ప్రతీక. ఆ రాష్ట్రంలో 98% పొలాలకు సాగు నీటి సదుపాయం ఉంది. ఇంతటి సాగు నీటి భరోసా ఉన్న ప్రాంతం ప్రపంచంలో ఎక్కడా లేదు. అమెరికాలో 11.4% సాగు భూమికి మాత్రమే నీటి పారుదల సదుపాయం ఉంది. అయినా, రోజూ ముగ్గురు, నలుగురు పంజాబ్ రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. పంట పండించడానికి పెట్టిన పెట్టుబడి కూడా తిరిగి చేతికి రాకపోవడమే కారణం.

... జిలో నిస్సహాయంగా నిలబెట్టాయి. నిరాశా నిస్పృహలతో దిక్కుతోచని రైతన్నకు ఆత్మహత్య చేసుకోవడం తప్ప మరో దారి కనపడని దుస్థితి నెలకొంది. గత 21 ఏళ్లలో 3.10 లక్షల మంది అన్నదాతలు నిస్సహాయంగా ఆత్మహత్య చేసుకున్నారు. ప్రతి 36 నిమిషాలకు ఒక భారతీయ రైతు బలవన్మరణం పాలవుతున్నాడు. సంక్షోభంలో చిక్కుకున్న చిన్న, సన్నకారు రైతు కుటుంబాలల్లో 58 శాతం మంది అర్థాకలితోనే నిద్రకుపక్రమిస్తున్న పరిస్థితి ఇప్పుడు ఉంది.

కరువును జయించిన గ్రామాలు

జలసంరక్షణ చర్యలను పదేళ్ల ప్రణాళికతో 4 దశల్లో చేపట్టడం ద్వారా కరువును తుడిచిపెట్టగలమని అనేక గ్రామాలు రుజువు చేశాయి. తద్వారా రైతుల ఆదాయం అనేక రెట్లు పెరిగింది.

రాష్ట్రం/గ్రామం	ఆదాయంలో పెరుగుదల	పట్టిన కాలం
మహారాష్ట్ర:		
హివరే బజార్	38 రెట్లు	25 ఏళ్లు
కద్వంచి	8 రెట్లు	16 ఏళ్లు
మధ్యప్రదేశ్:		
మజూట్	6 రెట్లు	6 ఏళ్లు
జులువానియా చోట	2 రెట్లు	3 ఏళ్లు
కర్ణాటక:		
నాయ్‌కన్‌హళ్లి	8 రెట్లు	5 ఏళ్లు

కరువు కబళిస్తున్న వేళ...

కరువు కాటకాల బెడద 1980వ దశకం నుంచి బాగా పెరిగింది. 1951 –1975 సంవత్సరాల మధ్య ఆరేళ్లు కరువు పరిస్థితులు ఏర్పడగా, 1976 –2000 మధ్యలో 9 ఏళ్లు, 2001 – 2017 మధ్యకాలంలో 5 ఏళ్లు (2015 నుంచి వరుసగా మూడేళ్లు) కరువు విరుచుకుపడింది. ఈ ఏడాది తమిళనాడులో గత 142 ఏళ్లలో కనీవినీ ఎరుగనంత కరువు పరిస్థితులు నెలకొన్నాయి. 1965–1967 మధ్య భీకర కరువు హరిత విప్లవం ప్రారంభానికి దారి తీసింది. 1972లో తీవ్ర కరువు వచ్చినప్పటి నుంచి కరువు సహాయక చర్యల్లో భాగంగా ప్రభుత్వం ఉపాధి కల్పన పనులు చేపట్టడం ప్రారంభమైంది. 1987–1988 లలో కరువు నిధులతో పర్యావరణ పరిరక్షణ, వాన నీటి సంరక్షణ పనులు చేపట్టడం ప్రారంభించారు. అయితే, కరువు కాటకాల బెడద తీవ్రమైన 1965–66 నాటి నుంచి ప్రభుత్వం కరువు సహాయక చర్యలతో సరిపెడుతున్నదే తప్ప కరువును రూపుమాపే దిశగా అడుగులు వేయడం లేదు.

దశకం	కరువు పీడిత రాష్ట్రాలు	కరువు పీడిత జిల్లాలు
1960	5	66
1970	5	78
1980	14	238
1990	10	352
2000	22	519
2010	23	405




రైతుకు ఆదాయ భద్రత.. సమాజానికి పోషకాహార భద్రత..

– డాక్టర్ గున్నంరెడ్డి శ్యాంసుందర్‌రెడ్డి, వ్యవసాయ నిపుణులు, స్వాల్ దర్శి, వఓవా, హైదరాబాద్

సాక్షి 70 స్వరాజ్య సప్తతి
స్వాతంత్య్ర దినోత్సవ ప్రత్యేకం

స్వస్థ భారతం

ఆరోగ్య భాగ్య విధాత



మందుల లభ్యత మంచిదా... చెడ్డదా?

వైద్యపరికరాల ఉపకరణాల విషయంలో...

వైద్య విద్య - మెడికల్ కాలేజీలు...

ఆయుః ప్రమాణాలు పెరిగినప్పటికీ...

ఇక 70 ఏళ్ల వైద్య భారతాన్ని గ్రీ వ్యగా ఆవిష్కరించుకుంటూ... ఇంతగా అభివృద్ధి చెందిందని మనం గొప్పలు చెప్పుకుంటున్న వేళ ఆక్సిజన్ అందక యూపీలో సుమారు 70 మంది చిన్నారులు మృతిచెందడం ఒక మాయనిమచ్చ.

– డాక్టర్ వి. బ్రహ్మారెడ్డి, ప్రముఖ వైద్య నిపుణులు



హెల్త్ టూరిజం పెరుగుతూనే ఉన్నప్పటికీ...

ప్రస్తుతం దేశంలోని ఆసుపత్రుల్లో కార్పొరేట్ రంగ ప్రభావం విస్తృతమవుతోంది. ఆరోగ్య పర్యాటకం అనే అంశంలో ఒకనాడు దాదాపు ఏమీ లేని పరిస్థితి నుంచి ఇప్పుడు మనదేశం రూ. 19, 226 కోట్లు (మూడు బిలియన్ల అమెరికన్ డాలర్లు) ఆర్జించే స్థితిలోకి వచ్చింది. 2020 నాటి అంచనా లెక్కల ప్రకారం ఇది రూ. 51,270 కోట్లు (8 బిలియన్ యూఎస్ డాలర్లు)కు చేరనుంది. అయితే కార్పొరేట్ రంగంలో హార్ట్, లంగ్ ట్రాన్స్‌ప్లాంటేషన్స్, మూత్రపిండాల మార్పిడి చికిత్సలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. మెదడులోని అత్యంత సున్నితమైన సర్జరీలు వీలుకాని చోట్లలోనూ రేడియేషన్ ఇవ్వగల స్టీరియోటాక్టిక్ రేడియేషన్ చికిత్సలను అందించగల అత్యాధునిక స్థాయి వైద్యకేంద్రాలు ఇక్కడ కొత్తవి ఎన్నో వస్తున్నాయి. దాంతో పాశ్చాత్యదేశాలకు వెళ్లి చికిత్స చేయించుకునే చాలా మంది విదేశీయులు సైతం భారత్‌కే తరలి వస్తున్నారు. కానీ మన దేశస్తులకే వాటిని అందిపుచ్చుకునేంత ఆర్థిక స్తోమత లేదు. అంటే విదేశీయుల కరెన్సీలతో పోల్చుకున్నప్పుడు వాళ్లకు చాలా చవకగా లభ్యమయ్యే చాలా ఆధునాతన వైద్య సదుపాయాలు స్వదేశీయులకు మాత్రం అందడం లేదు.

అందరికీ ఆరోగ్యం కోసం జరగాల్సిందేమిటి?

చిన్న చిన్న అంశాలపై ప్రభుత్వాలు దృష్టి కేంద్రీకరించడం ద్వారానే చాలా ఆరోగ్యరంగంలో పెద్ద పెద్ద మార్పులు వచ్చే అవకాశం ఉంది. దాంతో సమాజమూ ఆరోగ్యంగా మారే అవకాశమూ ఉంది. ఉదాహరణకు...

- అందరికీ పుష్టికరమైన పోషకాహారం లభ్యత ద్వారా ఆరోగ్యం బాగుటుంది. అయితే సమాజంలోని 30 శాతం మందికి ఆహార లభ్యత లేని కారణంగా రోగ నిరోధక శక్తి తగ్గి జబ్బులు వస్తున్నాయి. మరో 30 శాతం మందికి ఆహారం ఎక్కువైన కారణంగా డయాబెటిస్, రక్తపోటు, ఊబకాయం వంటి వ్యాధులు వస్తున్నాయి. అందుకే అందరికీ సమతులాహారం అందేలా విధానాల రూపకల్పన జరగాలి.
- చాలా గ్రామాల్లో ఇప్పటికీ రక్షిత మంచినీళ్లు దొరకడం లేదు. దాంతో చిన్న చిన్న గ్రామాల్లోనూ 'సీసాలలో మంచినీళ్లు' కొనుక్కోవాల్సిన పరిస్థితి. కాబట్టి 'కొనుక్కోగలిగితేనే నీళ్లు' అనే ప్రస్తుత పరిస్థితి నుంచి 'ఆరోగ్యం కోసం అందరికీ నీళ్లు' అనే విధంగా ప్రభుత్వాలు సురక్షితమైన మంచినీరు అందించాలి.
- మంచినీళ్లు లభ్యం కావడం లేదు కానీ... అలాంటి చోట్ల కూడా జబ్బులను ప్రేరేపించే మద్యం, సారాయి వంటివి మాత్రం విరివిగా దొరుకుతున్నాయి. ప్రభుత్వాలే మద్యాన్ని ఒక లాభదాయకమైన ఆదాయ వనరుగా చూస్తూ, మద్యం మీద భారీగా వ్యాపారం చేస్తున్నాయి. ఇది సరికాదు. అలాగే పొగతాగడం హానికరం అనే సూచనను మరింత బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సి ఉంది.
- పనిచేసే అలవాటును మరింతగా ప్రోత్సహించాలి. పనిచేయడం వల్ల ఆదాయం వస్తుంది. ఆదాయం బాగుంటే ఆరోగ్యానికి అవసరమైన అన్ని సౌకర్యాలూ, అంశాలను కొనుక్కోవచ్చు. కానీ మనం మన పిల్లలను స్కూలు దశ నుంచే క్రమంగా శారీరక శ్రమకు దూరం చేస్తున్నాం. దాంతో పని అలవాటుతో పాటు వ్యాయామాలు సైతం కొరవడి జబ్బులు వస్తున్నాయి.

ఆహారం, నీళ్లు, పని, దురలవాట్లు దూరం చేయడం అనే ఈ ప్రాథమిక అంశాలతోనే చాలావరకు సమాజాన్ని ఆరోగ్యవంతం చేయడంతో పాటు... అనేక రుగ్మతలను మొదట్లోనే తుంచేయవచ్చు. అనేక జబ్బులను సమర్థంగా నివారించవచ్చు.